


విశ్వజనప్రియ-వినాయక

"శుక్లాంబర ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయే త్సర్వ విఘ్నోప శాంతయే".

అంటూ వినాయకుని సుందర రూపాన్ని భక్తితో కీర్తిస్తే ఆ స్వామి కరుణా కటాక్ష వీక్షణాలతో సర్వ కార్యాలూ నిర్విఘ్నంగా సాగిపోతాయి. ఈ శ్లోకంలో విష్ణు అంటే వినాయకుడు అని అర్థం."వ్యాప్నోతి విష్ణు, వ్యాపకత్వాత్ విష్ణు". విష్ణు శబ్దం సర్వ వ్యాపకత్వాన్ని సూచిస్తుంది. ప్రకృతి పురుషులకు పూర్వమే ఉద్భవించిన విశ్వ వ్యాప్తమయిన ప్రణవ స్వరూపమే గజాననుడు. ఆ రూపము నుండే సత్వరజస్తమో గుణములు, త్రిమూర్త్యాది దేవతలు, సకల చరాచర జగత్తు ఆవిర్భవించినట్లు అధర్వణ వేదం గానం చేస్తుంది.

ఏకాత్మతకు సంకేతమయిన వినాయకుడు విశ్వవ్యాపి విశ్వజన ప్రియుడు. మానవుని తమస్సును తొలగించి, అభ్యుదయ పథంలో నడిపించగల చైతన్య శక్తి తేజాన్ని అనుగ్రహించే మహత్తర వైజ్ఞానిక సత్యమే వినాయకుడు. "గ" అంటే బుద్ధి, "ణ"అంటే జ్ఞానం. గణాధిపతి అయిన వినాయకుడు "బుద్ధి"ని ప్రసాదిస్తే "సిద్ధి" తనకు తానుగా ప్రాప్తించగలదు.

ధర్మ పరిరక్షణకు గాను త్రిపురాసురుని సంహరించిన శివుడు, మహిషాసురుని మర్దించిన పార్వతీదేవి వినాయకుని సేవించి విజయులైన వారే. ఇతిహాస యుగంలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు గణేశుని ఆరాధించితమ కార్యాలు నిరాటంకంగా సాధించుకున్నారు. చరిత్రలో కుషానులు, గుప్తులు, పల్లవులు, దాదాపు అందరూ గణేశ ఆలయాలను నిర్మించుకొని ఆయనను అర్చించిన వారే.

అద్వైత ఘనధ్వజ జయకేతనాన్ని ఎగుర వేసిన జగద్గురు శంకరులవారు

"ముదాకరాత్త మోదకం సదా విముక్తి సాధకం
కళాధరావతంసకం విలాస లోక రక్షకమ్" అంటూ గణేశుని మనోహరంగా కీర్తించారు.

"శ్రీ గణపతిని సేవింప రారే" అంటూ త్యాగరాజు" శ్రీ మహా గణపతి రవతుమాం" అని ముద్దుస్వామి దీక్షితులు ఇలా వాగ్గేయకారులందరూ సంగీత సామ్రాజ్యంలో, భక్తి గానామృత ధారలతో వినాయకుని అభిషేకించారు.

"శ్రీ రమణి నిందు వర్ణుని
చారు సితాంబరుని, సుప్రసన్న ముఖాబ్జున్
సారస చతుర్భుజా విష్ణు, న
వారిగ సేవింతు విఘ్న నివారణమునకై" అని
రామాయణ ప్రారంభంలో భాస్కరుడు.

"ఇంచిన బాలకేళి పరమేశ్వరు
జూట కిరీటకోటి గిలించిన చంద్రలేఖ కబళింపగ
మదిం లకించి గౌరి లీలాంచిత ఫాలవీథి
వికటాకృతిగా
గదియించి ముద్దులన్ మించ నటించు దంతి
ముఖునిం
బ్రణుతించెద నిష్ట సిద్ధికిన్" - అంటూ కవి సార్వభౌముడు శ్రీనాథుడు ఇలా కవిశేఖరులందరూ తమ తమ సాహిత్య సౌందర్య దివ్య శిఖరాలలో గణేశుని ప్రతిష్ఠించి ప్రస్తుతించారు.

జాతి ప్రగతిని, ఐక్యతను దృష్టియందుంచుకొని సమర్థ రామదాసు గణేశ పూజలను సామూహికంగా నిర్వహించేవారు. స్వతంత్ర పోరాట సమయంలో భారతీయులకు ధార్మిక, సామాజిక, జాతీయ, దేశభక్తియుత ప్రబోధానికిగాను "తిలక్" గణేశ ఉత్సవాలను జరిపించారు.

కర్షకులకు అతి ప్రీతికరమయిన దైవం విఘ్నేశ్వరుడు.

"ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య" అంటూ చిన్న పిల్లలందరూ తమ పాఠ్య పుస్తకాలను వినాయకుని సన్నిధిలో ఉంచి పూజించుకుంటారు.

వివిధ ప్రదేశాలలో వివిధ రూపాలలో పూజింప బడుతున్నాడు విఘ్నేశ్వరుడు. మధురైలో ఒక చేతియందు పద్మాన్ని ధరించి, వ్యాఘ్ర పాద గణేశునిగా దర్శనమిస్తాడు. మైసూరు హాలేబీడు హొయసలేశ్వర ఆలయంలో విష్ణువర్ధనుడు నిర్మించిన బంగారు ఛాయగల నాట్య గణపతి సాక్షాత్కరిస్తాడు. సిద్ధి గణపతి, శక్తి గణపతి, విద్యాగణపతి, వీర గణపతి ఇలా నానా రూపాలతో భక్తులను అనుగ్రహిస్తాడు.

మనదేశంలోనే కాదు, విదేశాలలో కూడా వినాయకుని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. మెక్సికోలో ధాన్య దేవతగా, బోర్నియోలో మహాబినిగా, చైనాలో కాంగిలిన్ అంటే బుద్ధి సమృద్ధి నిచ్చు దైవంగా వినాయకుని ఆరాధిస్తున్నారు. అమెరికా, టిబెట్, జపాన్, కంబోడియా, పెరు అన్ని దేశాలలో గణేశారాధన జరుగుతోంది.

ఉత్తర అమెరికాలోని ఇదుగాన్‌జీలో విశ్వకర్మ నిర్మిత గణేశుడు మహా ప్రసిద్ధుడు.

హేరంబుడై విఘ్నాలను తొలగిస్తూ, లంబోదరుడై జగత్తును రక్షించే విశ్వ కల్యాణమూర్తి విఘ్నేశ్వరుడు.

జ్ఞాన దేవత గజాననుడు మానవుని మనో బుద్ధులను సృజనాత్మకంగా సంస్కరించి ప్రస్తుత ఆధునిక సమాజ జీవన గమనంలో ప్రతి వ్యక్తికీ భౌతిక, మానసిక, వైజ్ఞానిక, అధ్యాత్మిక వ్యక్తిత్వాలలో పరిపూర్ణ తృప్తిని ప్రసాదించు గాక!

— పి. ఆదిలక్ష్మి


ఒకసారి చదవండి అదే మిమ్మల్ని మళ్ళీ చదివిస్తుంది.
మారిన
మయూరి
చూశారా?
మయూరి
సచిత్ర వారపత్రిక
సీరియల్స్ స్పెషల్ ఫీచర్స్. మహిళలకు, యువతీ యువకులకు, బాలలకు స్పెషల్ ఫీచర్స్. ప్రత్యేక వ్యాసాలు. వార్తలు, ఇవిగాక ఇంకా ఎన్నో
ఒకసారిచదివితే తిరిగి మిమ్మల్ని చదివిస్తుంది.

ముఖచిత్రం

నగు మోము తీరు
చంద్ర బింబాన్ని మరపింపగా
చిగురాకు చెక్కిళ్ళలో
సిగ్గు మొగ్గలను దాచి
వాలు చూపుల విసురుతో
వలపు తలుపులను తెరచి
అరవిరిసిన చిరునగవుతో
హృదిని సమ్మోహన పరచి
అమృతాధరముల తోడ
సుధారస ధారలు చిలికిస్తూ
ఏమెరుగని ముగ్ధలా
చెక్కిట చేయి చేర్చి
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ముఖచిత్రమై ఒదిగి యున్న 'చిత్ర'
సోయగాల విందులతో
మది మురిపించి మైమరపించెన్

-మంతెన విజయలక్ష్మి, విజయవాడ

★ ★ ★

ముఖచిత్రం చాలా ఆకర్షణీయంగా మమ్మల్నందరిని ఆనందంతో ముంచెత్తింది

-చోడిశెట్టి శ్రీనివాస్, పాలకొల్లు

వేయిపడగలు

బాల్యము నుండియు ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదువుతున్న పాఠకులలో నేనొకడిని

నా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో కవిసామ్రాట్ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణగారి వేయిపడగలు పునః ప్రచురిస్తున్నందుకు చాల సంతోషం! వేయిపడగలు ఓ గొప్ప నవల! ఓ విజ్ఞాన సర్వసం! నాగరికత ముసుగులో ఆంధ్ర సంస్కృతి సంప్రదాయాలు మరిచిన ఆంధ్రజాతికి మేలుకొలుపు పాడుతూ జాగృతి చేసిన నవల వేయిపడగలు" వేయి దీపాల వెలుగులు!

విశ్వనాథ వారిని బాల్యము నుండియు ఎరుగుదును ఆంధ్ర సాహిత్య చరిత్రలో కృషి చేసిన పొగడదగ్గ మహామనీషి! మా మాతామహుడు గూడూరు వియ్యన్నగారింటికి తరుచూ వస్తూ వుండేవారు మాట పెళుసు మనసు వెన్నపూస! బుగ్గన కిళ్ళీతో అనర్గళంగా మాట్లాడుతూ వుండేవారు ఆయనే ఓ విజ్ఞాన సర్వసం! ఆయన నవల వేయిపడగలు విజ్ఞాన సర్వసం అంటే అతిశయోక్తి కాదు గదా! ఈ నవలను చదివి ముగ్ధులయిన వారు ఎందరో!"

ఈ మహామనీయుని వేయిపడగలు నవల పండిత పామరులందరికి చదివే అవకాశం కలిగించిన సంపాదక వర్గానికి నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలి"

-చావలి విశ్వనాథం, హైదరాబాద్

★ ★ ★

పత్రికారంగం ప్రముఖ వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో కేవలం పాఠకుల బలహీనతల్ని ఆధారం చేసుకున్న రచనలకే ప్రాధాన్యం ఉంది ఇది

ఉత్తరాలు

అతిశయోక్తి ఎంత మాత్రము కాదనే నా అభిప్రాయం

ఈ తరుణంలో మీరు సాహిత్యపు విలువల్ని గుర్తుంచుకొని శ్రీ విశ్వనాథ వారి వేయి పడగలు (పాఠకులకు) మరొక్కసారి చదివే అవకాశం కలిగిస్తున్నందుకు ఆంధ్ర పాఠకులు ధన్యులు మీరు చేస్తున్న ఈ సాహిత్య సేవ చిరస్మరణీయం

-కారంచేడు బుచ్చి పార్థసారథి, ఏనుగొండ

సీరియల్స్

ఆదూరి సావిత్రి గారి సీరియల్ డి యస్ పి విజయ్ అద్భుతం ఇంత మంచి సీరియల్‌ను అందిస్తున్న రచయిత్రి గారికి మా అభినందనలు

-గొల్లపత్తిని నారాయణ, బాలహంస, బొంబాయి

★ ★ ★

సీరియల్స్‌లో డి ఎస్ పి విజయ్ చాలా వెరైటీగాను, ఇంట్రెస్టింగ్‌గాను వుంది ఇటువంటి మంచి సీరియల్స్‌ను పాఠకులకు అందించి ఆనందపరుస్తున్నందులకు ఎడిటర్ గారికి మా ధన్యవాదాలు

-దువ్వాడ శ్రీకాంత్, కాశీబుగ్గ

★ ★ ★

ప్రముఖ రచయిత్రి రావినూతల సువర్నా కన్నన్ గారి క్రొత్త సీరియల్ మంజీర నాదం మొదట్లోనే నన్నాకర్షించింది అరవింద్ పరిశోధన మరియు బాను గుహ గురించి వివరంగా తెల్పడం మాకు కూడా తెలుసుకోవాలని కుతూహలం కల్గుతుంది

-పోలోజు వెంకటాచారి, కైకలూరు

★ ★ ★

రావినూతల సువర్నాకన్నన్ గారి మంజీర నాదం సీరియల్ ఎంతో బాగుంది తీపి గురుతు సీరియల్ ముగింపు ఊహించని విధంగా ఎంతో బాగుంది

-కుమారి పెయ్యేటి చాముండేశ్వరి, చిలకలూరిపేట

★ ★ ★

కొత్త సీరియల్ మంజీర నాదం మమ్మల్ని రెండోసారి చదివించేలా బావుంది రావినూతల గారికి అభినందనలు

-వి నాగేశ్వరరావు, సత్తుపల్లి

ధర్మపథం

'నటి చిత్ర' ముఖచిత్రం జనరంజకంగా వుండి మమ్మల్ని ఎంతగానో ఆకర్షించింది

లభించిన దానితో తృప్తిపడాలే గాని ఎక్కువ ఆశపడితే మొదటికే మోసం కలగవచ్చు యీ సందేశాన్ని తన ధర్మపథం శీర్షిక ద్వారా శ్రీ బులుసు వేంకట రమణయ్యగారు చక్కగా వివరించారు

-జిట్టా రమణి మోహన్, కడప

(116 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938-1972)
28 ఆగస్టు-3 సెప్టెంబరు, '87
శ్రీ ప్రభవనామ సం. భాద్రపద శు. చవితి
సంపుటము 80 : సంచిక 1
ముఖ్య సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు
మతుకుమల్లి మాధవరావు
విడిప్రతి వెల రు. 3-50
ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం
శ్రీ విఘ్నేశ్వరుడు
(చిత్రం : ఎస్. కాశీ విశ్వేశ్వరరావు)

వి.పి.సింగ్‌ని నమ్మవచ్చా?

న్యూఢిల్లీలేఖ



డా. జయదుబాషి

విశ్వనాద ప్రతాప్‌సింగ్‌కు ముప్పాతిక అభినందనలు జాగ్రత్తగా చూడండి పూర్తి అబినందనలు కాదు, ముప్పాతిక అబినందనలే పూర్తి అబినందనలు అందుకోవడానికి ఏ కాంగ్రెస్ వాదికీ అర్హతలేదు విశ్వనాద ప్రతాప్ సింగ్ ఇంకా కాంగ్రెస్‌వాదే

ఆయన కాస్త వేరే రకమయినటువంటి కాంగ్రెస్ వాది అనుకోండి తప్పులు చేసిన వాడే గాని ఇప్పుడు ప్రజల్లో ఆ తప్పులకు పశ్చాత్తాపం ప్రకటిస్తున్నాడు పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ తన పైవాళ్ళు ఏపనులు చేశారని శ్రీ సింగ్ చెపుతున్నారో, వాటిలో దాదాపు ప్రతి పనీ ఆయన పార్టీలోనూ ప్రభుత్వం లోనూ ఉండగా జరిగినవే అది బోఫోర్సు గానీ, జలాంతర్గాములు గానీ ఇతర వ్యవహారాలు గానీ, ఏదైనా విశ్వనాద ప్రతాప్‌సింగ్ రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో ఉన్నప్పుడే చర్చించబడ్డాయి అప్పుడే ఆ ఒప్పందాలు కుదిరాయి పైగా ఆయన అప్పుడు కేవలం మంత్రి మాత్రమే కాదు దేశపు కోశాగారానికి బాద్యత వహిస్తూ, దాదాపు ద్వితీయ స్థానంలో ఉన్న మంత్రి అన్ని వివరాలు ఆయనకు సన్నిహితంగా తెలిసి ఉండక పోవచ్చుగాని, ఈ వ్యవహారాల గురించి ఆయనకు తెలియదని మాత్రం నేను నమ్మడానికి నిరాకరిస్తున్నాను కాని అప్పుడు ఆయన ఏమీ చెయ్యక పోవడం మాత్రమే గాక కొరడా పట్టుకొనివ్యాపార, పారిశ్రామికవేత్తల వెంటపడ్డారు రాజీవ్ మంత్రివర్గంలోని చాలామంది సభ్యులకంటే గౌరవనీయులైన ఎస్ ఎల్ కిర్లోస్కర్ వంటి పారిశ్రామికవేత్తలను వేదించి ప్రజలను మాయ చేశారు రాజీవ్ మంత్రివర్గంలో ఉన్న రెండు సంవత్సరాలలోనూ విశ్వనాద ప్రతాప్ సింగ్ రాజీవ్ గాంధీ ఆటనే ఆడారు ఆ ఆటను ఆడడం మానేసిన వెంటనే ఆయన ప్రభుత్వం నుంచి తోసి వేయబడ్డారు

నేను మొదటిసారి శ్రీ సింగ్‌ను ఆయన వాణిజ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కలిశాను ఆయన నన్నేమి ఆకర్షించలేదని చెప్పక తప్పదు ఆయన అప్పుడు బాద్యత వహిస్తున్న ఎగుమతుల గురించి ఆయనకు చాలా విషయాలు తెలుసు కాని ఆయన దృక్పథం చాలా సంకుచితమయినది ఎప్పుడూ ఆయన సమస్య అదే ఏకపక్ష ఆలోచనా దోరణి రాజకీయ ఆర్థిక దృక్పథంలో సంకుచితత్వం ఆయన లక్షణాలు ఆయన ఆర్థికశాఖ మంత్రిగా మారిన తర్వాత నేనాయనను మరొకసారి కలుసుకున్నాను

ఆయనో ఆయన మనుషులో కిర్లోస్కర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళ్ళిన తరువాత ఒకటి రెండు రోజుల్లో ఈసమావేశం జరిగింది 'దీర్ఘకాల ద్రవ్య విదానం అనే నిస్సారమయినపత్రాన్ని పార్లమెంట్‌కు సమర్పించి తన కార్యాలయానికి తిరిగి వచ్చిన తర్వాత నార్త్ బ్లాక్‌లో ఆయనను కలుసుకున్నాను (ఆద్రవ్య విదాన పత్రంపై ఇప్పుడు మంత్రిత్వ శాఖ గోదాముల్లో దుమ్ము పేరుకుపోతూ ఉంటుంది)

నిజమయిన నేరస్తులు రాజకీయవాదులని అందరికీ తెలిసినట్టుగానే ఆయనకు కూడా తెలిసిఉండగా పారిశ్రామికవేత్తలను అటువంటి పద్ధతిలో ఎందుకు వేటాడుతున్నారని నేను ఆయనను అడిగాను ఆతర్వాత కూడా అదే విదంగా అడుగుతూ వస్తున్నాను హఠాత్తుగా అతి శక్తివంతు లయినటువంటి, సోవియట్ యూనియన్‌కు బియ్యం ఎగుమతులతో సహా అన్నిరకాల వ్యవహారాలలోను సొమ్ము చేసుకుంటున్నటువంటి, రాజీవ్‌గాంధీ మిత్రులు కొంచం వెంట ఆయన ఎందుకు పడడం లేదని పేర్లు ప్రస్తావించకుండానే, నేనడిగాను

అది నా పరిదిలోని విషయంకాదు పన్నుల చెల్లింపుల్లో మోసాలు చేస్తున్న వారిపైనే నేను దాడి చేస్తున్నాను అన్నాడాయన


డబ్బు సంపాదించి,దాన్ని ప్రకటించని వాళ్లెవరైనా పన్నుల చెల్లింపులో మోసాలు చేస్తున్నట్టేనని నేనన్నాను

రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా ఆదారాలేమీ లేవు ఆదారాలు లేకుండా నేను ఏ చర్యా తీసుకోజాలను అని ఆయన అన్నాడు

ఆదారాలు చెట్లకు కాయవని నేను చెప్పాను వాటి కోసం వెతుకుతూ వెళ్లాలి మీరుగాని, మీ వాళ్ళుగాని రాజకీయ నాయకుల వెంట పడడం లేదంటే, మీకు ఆ పని చెయ్యడం ఇష్టం లేదనే అర్థం ఇక్కడ సమస్య చట్టానికి సంబందించినది గానీ, సాక్ష్యాదారాలకు సంబందించినది గానీ కాదు మీ రాజకీయ సహచరులను గాయ పరచేటందుకు మీరు సిద్ధపడతారా లేదా అనేది మీరు మీ దాడులకు గురి చేయదలచుకున్న వారిని జాగ్రత్తగా ఎంచుకుంటున్నారు ఎన్నడో ఒక రోజు మిరు ఇబ్బందిలో పడక తప్పదు అని నేనాయనకు చెప్పాను

ఇది జరిగింది 1985 డిసెంబరులో ఒక సంవత్సరం లోపుగానే ఆయన కాళ్ల కిందికే నీళ్ళు వచ్చాయంటే నేనేమి ఆశ్చర్యపోలేదు విశ్వనాద ప్రతాప్ సింగ్ తమ అస్త్రాలని పారిశ్రామికవేత్తల మీద ఎక్కుపెట్టినంత కాలం ఆయనకు ప్రశంసలు అందాయి కాని ఆయన దృష్టి రాజకీయవేత్తల వైపు' ముఖ్యంగా అమితాబ్ బచ్చన్ వేపు, మళ్లగానే చెల్లని నాణెంలాగ ఆయన విసిరివేయబడ్డారు

నేనింతకు ముందే చెప్పినట్టు సింగ్‌ది ఏకపక్ష ఆలోచనా దోరణి అందువల్లనే ఆయన ఎంత పైకి ఎదగగలడా అనేటటువంటి విషయంలో నాకు సందేహాలున్నాయి లంచగొండితనం చెడ్డదనే మాట నిజమే కాని లంచగొండితనం రాత్రికి రాత్రే పుట్టుకొచ్చి ఈ స్థాయికి పెరగలేదు శ్రీమతి




ఇందిరాగాంధీ అవినీతి పరురాతే కాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ ఆమెను పల్లెత్తు మాట అనడంలేదు మరో వైపు, ఈ క్షణాన బహిరంగంగా అంటూ ఉండక పోయినప్పటికీ, మొత్తంమీద ఆమెకు తాను నమ్మకమయిన అనుచరుణ్ణని చెప్పుకుంటున్నారు.

ఆ మాట నిజమే. కాంగ్రెస్ అధికారం ఆమె కొడుకు చేతులకు కాక తన చేతికి అందాలని ఆయన కోరుకుని ఉంటారు. పార్టీ నుంచి తొలగించబడే వరకూ ఆయనే స్వయంగా రాజీవ్‌గాంధీ తమ నాయకుడని చెప్పుకున్నారు. ఇప్పటికీ అంతరంగికంగా ఆ మాట అంటున్నారని నేను విన్నాను. విశ్వనాథ ప్రతాప్ సింగ్ నిజాయితీపరుడైన వ్యక్తి కాని ఆయన రాజకియవేత్త కూడా కాకపోతే ఆయనకు ఇతరుల కున్నంత అధికార దాహం లేక పోవచ్చును కాంగ్రెస్‌ను శుద్ధి చేయడానికి సింగ్ ప్రయత్నిస్తున్నారు. పార్టీలోనూ, దాని విధానాలలోనూ ఏ తప్పూ లేనట్టు, ఇందిరాగాంధీ మరణించిన తర్వాత దాన్ని అంటుకున్న మురికి తొలగిస్తే అంతా సజావుగా ఉంటుందన్నట్టు ఆయన భావిస్తున్నారు. సింగ్ రాజీవ్‌గాంధీకి వ్యతిరేకం కాదు ఆయన పార్టీకి వ్యతిరేకం కాదు. ఆయన పార్టీ మీద తిరగబడడంలేదు. ఆయన ఆ పతాకాన్ని వదలబోవడం లేదు. శ్రీ సింగ్ ఇంకా కాంగ్రెస్ వాదిగానే ఉన్నారు కాని ఆ పార్టీ శుద్ధి అయ్యేటంత వరకూ ఆయనమళ్లీ దాంట్లో చేరరు. రాజీవ్‌గాంధీ బోఫోర్స్ నుంచి డబ్బు తీసుకున్నానని ప్రకటించి, మర్యాదగా రాజీనామా చేస్తే పార్టీ క్షాళన జరిగినట్టేనని ఆయన ఉద్దేశ్య మనుకుంటాను.

ఇదంతా సుపరిచితమయిన గాంధేయ భాష. శ్రీ సింగ్ ఇంత ప్రాచుర్యంలోకి రావడానికి, కొందరు ప్రతిపక్ష నాయకులు ఆయనను తమ నాయకుడిగ అంగీకరించేటందుకు సిద్ధం కావడానికి ఇది ఒక కారణం. ఈ ప్రతిపక్షాల వారు కొన్నాళ్ల క్రితం వరకూ సింగ్‌తో తమకేమీ సంబంధం లేనట్టే ఉన్నారు ఇంకా కాంగ్రెస్‌వాది గానే ఉన్న విశ్వనాథ ప్రతాప్ సింగ్ వెనుక ప్రతిపక్ష నాయకులు పరుగెత్తడం కన్న హాస్యాస్పదమైనటువంటి విషయం ఇంకేది నేను ఊహించ లేకపోతున్నాను ఆయన స్వచ్ఛమయిన కాంగ్రెస్‌వాదిగానే ఉన్నారు జవహర్‌లాల్ నెహ్రూను, ఇందిరా గాంధీని ఆరాధిస్తున్నారు. ఆయన కాంగ్రెస్ విధానాల గురించి, అత్యవసర పరిస్థితి గురించి ఒక్క మాట మాట్లాడలేదు. అత్యవసర పరిస్థితిలో ఆయన శ్రీమతి ఇందిరాగాంధీకి నమ్మకమయిన వందిమాగధుడుగా ఉన్నారు పార్టీని ఒక కుటుంబం హస్తగతం చేసుకోడం గురించి, ఆ కుటుంబం దేశంలోనూ, విదేశాలలోనూ పోగు చేసుకుంటున్న సంపద గురించి, అట్లా సంపద పోగు చేసుకునేందుకు ఆ కుటుంబం విశ్వనాథ ప్రతాప్ సింగ్ వంటి మనుషులను వాడుకుంటున్నటువంటి పద్ధతి గురించి ఆయన పల్లెత్తి ఒక్క ముక్క చెప్పలేదు సమస్య కాంగ్రెస్‌లో ఉన్నటువంటి మురికికి సంబంధించినది కాదు, కాంగ్రెస్‌కు సంబంధించినదే. ఫిలిప్పైన్స్‌లో ప్రజలు మార్కోస్‌ను, ఆయన కుటుంబాన్ని ఎట్లా తోసేశారో, అదే విధంగా ఈ పార్టీనీ, దాని లంచగొండి నాయకులనూ అరేబియా సముద్రంలో తోసేసే దాకా ఈ దేశం బాగుపడటం అసాధ్యం.

బోఫోర్స్ గురించి, ఇతర వ్యవహారాల గురించి విశ్వనాథ ప్రతాప్ సింగ్‌కు చాలా విషయాలు తెలుసు. ఐనా ఆయన ఒక్క మాట కూడా చెప్పలేదనేది గమనించవలసిన విషయం. ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారు? ఆయనకు తెలిసిన దాన్నంతా బహిరంగంగా ఎందుకు చెప్పడం లేదు? ఠక్కర్ కమిషన్ **ముందు** వాంగ్మూలం ఇవ్వడం ఆయనకు ఇష్టం లేకపోతేసరే. ఆయన ఆ వాంగ్మూలం ఎందుకివ్వాలో నాకూ అర్థంకాలేదు. కాని కనీసం ఆయన ప్రజాసంఘం ఒకదాని ముందయినా సాక్ష్యం చెప్పాలి. ఏదో ఒక పార్టీ, లేదా ఎవరో కొందరు న్యాయవాదులు ముందుకొచ్చి అటువంటి కమిషన్‌ను ఏర్పరచడం మంచిది అప్పుడు మనం దాని ముందుకి బోఫోర్స్ వాళ్లను, స్వీడిష్ రేడియోతో సహా స్వీడన్‌లోని ఇతర సంస్థలను, విశ్వనాథ ప్రతాప్ సింగ్‌ను కూడా ఆహ్వానించవచ్చు. అప్పుడు, అప్పుడు మాత్రమే మనం విశ్వనాథ ప్రతాప్ సింగ్‌తో కలిసి కూచుని విందు ఆరగించవచ్చు ☐



పూర్తి నవల


ప్రేమసింధువు

కె.తాయారమ్మ

రాత్రి నిశ్శబ్దాన్ని సంతరించుకుంటోంది. గోడ గడియారం పన్నెండు సార్లు మ్రోగి, టిక్ టిక్ అంటూ మళ్ళీ యథా ప్రకారం కొట్టుకో సాగింది.

గాజు కిటికీలకి కట్టిన సిల్కు తెరలు గాలివాటుకి రెపరెపలాడుతున్నాయి.

అది అధునాతనంగా అలంకరించిన గది. ఆ గదిలో ఓ వైపు ఓ టేబుల్, దాని ముందో కుషన్ ఛైర్, టేబుల్ లైటు అమర్చి వున్నాయి.



టేబుల్ నిండా పేపర్లు పరచి వున్నాయి. ఆ చైర్లో కూర్చుని టేబుల్ మీదికి వంగి ఏదో రాస్తోంది మందాకిని.

పైన సీలింగ్ ఫ్యాన్ గిర్రున తిరుగు తోంది ఆమె ఏకాగ్రచిత్తురాలై వున్నది ముఖం మీద సయ్యాటలాడే ముంగురులను సుతారంగా ఎడం చేత్తో సర్దుకుంటూ కుడిచేత్తో రాస్తోంది. మధ్య – మధ్య క్షణకాలం ఏదో ఆలోచిస్తోంది మళ్ళీ అంతలోనే చకచక రాస్తోంది



ప్రేమ సింధువు

రాత్రి కరిగి పోతోంది

పేపర్లు అక్షర విన్యాసంతో నిండి పోతున్నాయి

ఈ రాత్రి ఇది పూర్తి కావాలి! దృఢమైన నిర్ణయంతో మందాకిని చేతిలోని కలం సాగిపోతోంది

మమ్మీ ఇప్పుడు టైమెంతయిందో తెలుసా? ముద్దు- ముద్దుగా మందలించింది హరిణి

నువ్వు నిద్రపో మై స్వీట్ బేబీ! నాకు బోలెడంత పని వుంది ఈ రాత్రి యిది పూర్తయి పోవాలి! అంటూ తన పనిలో తాను నిమగ్నురాలై పోయింది మందాకిని

మమ్మీ స్వీట్‌కిస్ ఒకటిస్తే నిద్రపోతాను! అంటూ మళ్లీ గునిసింది హరిణి

మైడియర్ బేబీ నిద్రపో! అంటూ గాలిలో ఓ ముద్దు విడిచి పెట్టింది తన సీట్లోంచి కదలకుండానే

ఇలా అయితే నీ ఆరోగ్యం ఎంత దెబ్బ తింటుందో ఆలోచించావా మమ్మీ? అంటూ నిద్రలోకి జారి పోయింది హరిణి

మందాకిని కూతురి వైపు ఒక్కసారి చూసి చిన్నగా నవ్వుకుని మళ్లా రాయసాగింది

ఒక మహత్తర నిర్మాణాన్ని సాగిస్తోంది ఆమె ఆ రాత్రితో అది పూర్తికాకపోతే గడువు తేదీ దాటి పోతోంది ఒక ప్రసిద్ధ పత్రిక పదివేల రూపాయల బహుమతి ప్రకటించింది ఉత్తమ నవలకు కాని ఇంతవరకు రాయడానికే కుదర లేదు ఆమెకి నాలుగు రోజుల క్రితమే మొదలు పెట్టింది దాన్ని రాత్రీ పగలూ రాస్తోంది మొత్తం మూడు వందల పేజీలు రాయాలి! దీనితో తను హిమాలయ శిఖరాన్ని అదిరోహించదూ? చిన్న నవ్వు వెలిగింది మందాకిని పెదవుల మీద

ముక్కు మీదికి జారుతున్న కళ్ల జోడుని ఓసారి చూపుడు వేలితో సరి చేసుకుని దారావాహికంగా రాస్తోంది

నాలుగు గంటలు కొట్టింది గడియారం

రాస్తున్నది పూర్తయ్యింది అమ్మయ్య! నిశ్చింతగా ఊపిరి పీల్చుకుంది మందాకిని

కనురెప్పలు బరువుగా వాలిపోతున్నాయి

నాలుగు రోజులై నిద్రాదేవిని దూరంగా వుంచింది- ఆకలి అనే పదాన్ని మరిచి పోయింది అప్పుడు తెలిసింది తన ఒంట్లోని నిస్సత్తువ

గది నలు వైపులా పరికించింది ఒక్కసారి క్రితం రోజే పబ్లిషర్లు పంపించిన నవలలు గుట్టలు గుట్టలుగా పడి వున్నాయి అవి ప్రేమ సిందువు నవల తాలూకు కాపీలు

ప్రేమ సిందువు ప్రేమ సిందువు ఏ వైపు చూసినా అవే తన జీవితం వీటి మధ్యే గడిచి పోతున్నదా?

ఓ పుస్తకాన్ని చేతుల్లోకి తీసుకుంది నీలి సముద్రంలోంచి ఎర్రని సూర్యుడు ఉదయిస్తున్నాడు నాయికా నాయకులు ఆ సాగరం వైపు సాగి పోతున్నారు చెట్టా పట్టా లేసుకుని

ఎంతటి మనోజ్ఞ శిల్పం? ఎంత చక్కని బావన? తన రచనలకు చక్కని ముఖచిత్రం వెయ్యాలని ఎప్పటి నించో అనుకుంటున్నాడు యువ చిత్రకారుడు బార్గవ అది ఈ నాటికి తీరింది ఇతనికి మంచి బవిష్యత్తు వుంది! అనుకుంది మందాకిని ఒక్కసారి

ఒళ్లంతా నీరసంగా తూలిపోతోంది

ఫ్లాస్కులోని పాలు గ్లాసులో వంపుకు తాగింది టేబుల్ మీద కాగితాలన్నీ బొత్తిగా సర్దింది రేపు ఎన్నో పత్రికలకి ఉత్తరాలకి జవాబులివ్వాలి! ఎందరో అబిమానుల ఉత్తరాలకి జవాబులివ్వాలి వీటన్నిటినీ వాయిదా వేస్తూ వచ్చింది ఇలా చేస్తే తన పేరు మాసిపోతుంది తన మార్కెట్ పడిపోతుంది తన మీద పాఠకుల కుండే ఆరాదన తగ్గిపోతుంది దేనికైనా కొంత పబ్లిసిటీ అవసరం

ఇంతలో ఒక్క విషయం గుర్తొచ్చింది ఆమెకి తెల్లారితే తనకి శ్రీ వాణీ

థియేటర్‌లో ఘన సన్మానం జరగబోతోంది

ప్రేమ సింధువు నవల మంచిపేరు తెచ్చి పెట్టింది తనకి సీరియల్‌గా ఓ ప్రముఖ వారపత్రికలో మొదలైంది వేలాది అభిమానులు తయారయ్యారు మేము మేమంటూ పబ్లిషర్సు ఎగపడ్డారు సినిమాగా రూపు దిద్దుకుంది ఇంకా సీరియల్ పూర్తి కాకుండానే

సినిమా ఘన విజయాన్ని సాధించింది శతదినోత్సవం జరుపుకుంటుం దంటున్నారు అందరూ

సినిమా రిలీజయిన్నాడు థియేటర్ యజమాని తనకి ఫోన్ చేశాడు రమ్మని తను వెళ్తే బ్రహ్మరథం పట్టారు వాళ్ళు

ఒక్కసారి గర్వం లాంటిది కలిగింది తనకి

ఎలాగైనా ప్రేమ కథలకి వుండే గిరాకీ మరి దేనికీ వుండదు అవి ఏ యుగంలోనైనా ఒకేలా మనస్సుని స్పందింప జేస్తాయి తను ఎక్కువగా ప్రేమకథలే రాస్తుందా?'

చిన్నగా నవ్వుకుంది మందాకిని

ప్రేమ సింధువు నవల చేతిలోకి తీసుకుంది నీలిసముద్రం వైపు సాగిపోతున్న స్త్రీ పురుషుల్ని చూసింది వీళ్ళిద్దరు ఎవరు? ప్రేమికులా? ప్రేమ సిందువు వైపు సాగిపోతున్నారా? ఈ చిత్ర జగత్తుతో వారికి పని లేనట్టుంది' తను రాసిన రచన మీద తనే విమర్శకు పూనుకున్నట్టుంది మందాకిని

మెల్లగా హరిణి గదిలోకి ప్రవేశించింది హరిణి ఈ లోకంతో సంబంధం లేనట్టు నిద్ర పోతూంది

ఆమె పక్కని ఓసారి కూచుంది మందాకిని వాత్సల్యం వెల్లువలా పొంగుకొచ్చింది

మై స్వీట్ బేబీ' అంటూ వంగి హరిణి పెదవుల మీద ముద్దు పెట్టుకుంది

హరిణి ఒక్కసారి కదిలి పక్కకు తిరిగి పడుకుంది

అక్కడినించి కదిలింది మందాకిని మరి కొద్ది పేపట్లో తెల్లవారుతుంది కాని ఇప్పుడు తనకి రాత్రిలా వుంది

తన గదికి ఆనుకుని వున్న గది తాలూకు కర్టెన్ ఓ సారి తొలగించి చూసింది

భర్త రాఘవరావు గాఢ నిద్రా పరవశుడై వున్నాడు

భర్తతో కూడా ఒక్కమాట మాట్లాడడానికి కుదరటంలేదు బర్తకంటే బిజీ తను

తన గదిలోకి వచ్చింది ఓ వైపు రేడియో గ్రామ్ మీద అమర్చిన పాలరాతి రాధాకృష్ణ విగ్రహాన్ని చూసింది

ఒక్కసారి మనస్సు స్పందించింది మృదువుగా ఆ విగ్రహాన్ని స్పృశించింది ప్రేమకు సంకేతం వీళ్ళిద్దరు కల్మషం ఎరగని నిర్మల ప్రేమికులు వీళ్ళిద్దరి ప్రేమ దైహికాతీతం అంటారు అందరు

అవును' స్వచ్ఛంద నిర్మల ప్రణయకావ్యానికి అక్కరకు మాలిన, తుచ్ఛమైన కోరికలెందుకు?

అంతర్లీనంగా సాగిపోయే రాగ జలధి వైపు సాగి పోవాలి దానికి వయోరూప గుణాలు అక్కరలేదు

ఏవిధంగానైనా ప్రేమ సిందువును అధిగమించవచ్చు

ప్రేమ ప్రేమ ఈ పదానికే దాసులై పోతున్నారు మనుష్యులు కాని ఇది శాశ్వతం కావాలి' అచంచలం కావాలి' క్షణికం కాకూడదు' బ్రతుకు వున్నంత వరకూ సాగిపోవాలి'

ప్రేమసిందువు ప్రేమ సింధువు' ఎటు చూసినా అదే' దీనికి తీరం లేదా? సాగరానికి చెలియలి కట్టని అధిగమించే శక్తి వుందా? ఒక వేళ అధిగమిస్తే ప్రళయం సంభవించదూ'

ఆలోచనల మీద ఆలోచనలు సాగిపోతున్నాయి మందాకినిలో

మందాకిని అంత పవిత్రురాలివి నువ్వు' అంటాడు భర్త రాఘవరావు

కాని తను ? తన మనస్సుకి ఏ పంకిలం అంటలేదా? కాదు కాదు అది పంకిలం కాదు మనస్సు ఎన్నుకున్న మార్గం

తన వయస్సుతో పాటే పెరిగి పెద్ద దయిన మనోరథం. ఝురీ వేగంతో ప్రేమసింధువుని సమీపించి, దానిలో లయం కావాలనుకుని ఒడ్డుకి విసిరి వేయబడింది కాని మనస్సు మాత్రం అక్కడే నిలచి పోయింది దానికి భూత భవిష్యద్వర్తమాన కాలాలులేవు అది ప్రేమ సిందువు ప్రేమ సిందువు అస్పష్టంగా గొణుక్కుంటూ మంచం మీద గాఢసుషుప్తిలో మునిగి పోయింది ప్రఖ్యాత రచయిత్రి మందాకిని

2

సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఓ నీలి రంగు కారు వచ్చి ఆగింది మందాకినీ నిలయం ముందు

ఆ ఇంటికి రాఘవరావు ఇష్టపడి పెట్టుకున్న పేరు అది


రాఘవరావు ఆ ఊర్లో పేరు పొందిన లాయర్

రచయిత్రి మందాకిని వచ్చి కార్లో కూర్చుంది ఆమె వెనుకె బర్త రాఘవరావు, కుమార్తె హరిణి కూడా వచ్చి కార్లో కూర్చున్నారు

కారు మెత్తగా సాగిపోతోంది

వదులుగా చెంపల మీదుగా జారిన జుత్తు గాలికి తమాషాగా ఎగురుతోంది దాన్ని సుతారంగా సర్దుకుంటోంది మందాకిని

నుదుట పెద్ద కుంకుమబొట్టు, చెవులకి రవ్వల దుద్దులు ముక్కుకి ఒంటిరాయి రవ్వ పుడక, ఎప్పుడూ ఏవో అనిర్వచనీయమైన బావాల్ని ద్యోతకం చేసే సోగకళ్ళు, ఆలోచనలకి దీటుగా సాగి పోయే పెదవుల కదలికలు మందాకిని వ్యక్తిత్వాన్ని చాటి చెప్తూ వుంటాయి



నీలి రంగు పట్టుచీర కొద్దిపాటి బంగారు నగలు దరించింది మందాకిని ఆ రోజు

మందాకినీ ఇప్పుడు నువ్వు పద్దెనిమిదేళ్ళ పడుచు పిల్లలా వున్నావు' తెలుసా? గుసగుసగా అన్నాడు రాఘవరావు మందాకిని చెవిలో

బేబీ అంటూ కోపంగా చూసింది మందాకిని బర్త వైపు

కార్లోంచి బైటికి చూస్తోంది హరిణి

ఈ మాటలు ఆమెకు వినపడినట్టు లేవు

మందాకిని ముఖంలోకే చూస్తున్నాడు రాఘవరావు ఆరాదనగా

గోల్డుఫ్రేము కళ్ళద్దాలు అతనికి ఓ వింత సోయగాన్నిస్తున్నాయి

మందాకిని ఇక్కడ లేదు ఆమె ఆలోచనలు ఏ సుదూర తీరాలలోనో విహరిస్తున్నాయి

రాఘవరావు బార్య మీద అచంచలమైన ప్రేమ హరిణికి తల్లి అంటే అవ్యాజమైన భక్తి బావన ఆ ఇద్దరి దృష్టిలో మందాకిని ఓ దేవత కారణ జన్మురాలు

కాని మందాకిని

ఆ అంతరంగపు లోతులలో ఎ అగాధాలు దాగి వున్నాయో?

ఉన్నట్టుండి ఒక్కసారి ఇటు తిరిగింది హరిణి మమ్మీనీ కూతురుగా పుట్టడం నాకెంత గర్వంగా వుందో తెలుసా? మా కాలేజీలో అందరూ ప్రఖ్యాత

ప్రేమ సింధువు

రచయిత్రి మందాకిని కూతురు' అంటూ వుంటారు

ఆ క్షణంలో నా మనస్సు ఎంత ఆనందంగా వుంటుందో తెలుసా? హరిణి కళ్ళు మిలమిల మెరిశాయి

ఔను బేబీ నన్ను కూడా అందరూ ప్రఖ్యాత రచయిత్రి మందాకిని గారి బర్త అంటున్నారు నేనొక లాయర్‌ని అన్న సంగతే గుర్తించటం లేదు ఎవరూ' అన్నాడు రాఘవరావు అదోలా మొహం పెట్టి

మందాకిని పెదవుల మీద చిరు దరహాసం వెలిగింది

తండ్రీ కూతురూ ఒక్కసారి మందాకిని ముఖంలోకి చూసి గలగల నవ్వారు

కారు వచ్చి వాణీ థియేటర్ ముందు ఆగింది హాలుయజమానులు, సన్మాన కర్తలు అందరూ కారు దగ్గరికి వచ్చి సాదరంగా ఆహ్వానించారు, మందాకినిని, బర్త కుమార్తెలను

వారి వెంట లోపలికి నడిచింది మందాకిని

అందులో ప్రేమ సిందువు సినిమా ఆడుతోంది ఆవేళ నటీనటులు మొదలైన వారు కూడా వస్తారు ఆ ఊరు రచయిత్రి కనుక వారు మందాకినికి సన్మానం చెయ్యాలనుకుంటున్నారు

ప్రఖ్యాత సినీనటి సుదాబిందు చేతి మీదుగా మందాకినికి సన్మానం జరుగుతుంది లోగడ మందాకిని రచించిన ఎన్నో నవలా సినిమాలలో హీరోయిన్‌గా నటించి ఆ నవలకే మంచి పేరు తెచ్చిపెట్టింది సుదాబిందు

మందాకినికీ సుదాబిందుకీ మంచి స్నేహం కూడా వుంది ఎన్నోసార్లు మద్రాసు వెళ్ళినప్పుడు సుదాబిందు ఇంట్లోనే విడిది చేసింది మందాకిని ఇద్దరూ తరుచు ఉత్తరాలు రాసుకుంటూ వుంటారు

త్వరలోనే మరో నవలా చిత్రం తియ్యబోతున్నారనీ, దానికి మాటలు మందాకినే రాయాలని సుదాబిందు ఈ మధ్య ఉత్తరం రాసింది

త్వరలోనే మళ్ళా మందాకిని మద్రాసు వెళ్ళబోతోంది


సినిమా ప్రారంభమయ్యింది అందరూ బాల్కనీలో కూచున్నారు మరెవ్వర్నీ అందులోకి ఎలవ్ చెయ్యలేదు ఆవేళ

మందాకినికి ఓ వైపు బర్త, కూతురు కూర్చున్నారు ఇంకొక వైపు సుదాబిందు, సినీ హీరో ప్రశాంత్ కూర్చున్నారు ఇంకా చాలా మంది చుట్టు పక్కల కూర్చున్నారు

ఇంటర్‌వెల్ టయిములో సన్మానాలు జరుగుతాయి అందరూ ఆ సమయం కోసం నిరీక్షిస్తున్నారు

మందాకినీ నేనెంతో అదృష్ట వంతుణ్ని!' మెల్లగా అన్నాడు రాఘవరావు

చిన్నశబ్దం చేస్తూ నవ్వింది మందాకిని



సుదాబిందు, ప్రశాంత్ ఏవేవో మాట్లాడుకుంటున్నారు

ఇంటర్ వెల్ ఇచ్చారు

అందర్నీ స్క్రీన్ ముందుకి ఆహ్వానించారు గౌరవ పురస్కారంగా

అంతా కుర్చీలలో ఆశీనులయ్యారు

అబిమానులంతా నిశ్శబ్దంగా కూచున్నారు సుదాబిందుకోసం అర్రులు చాచే వాళ్ళు కొందరైతే, ప్రశాంత్ అంటే వెర్రెత్తి పోయే వాళ్ళు కొందరు సంగీత సాహిత్యాల్ని అబిమానించే వాళ్ళు కొందరైతే, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రశంసించే వాళ్ళు కొందరు

మందాకిని మీద ప్రత్యేకమయిన అబిమానం వున్నవాళ్ళు చాలా మంది వచ్చారు

సన్మాన సబ ముగిసింది

ప్రేమ సిందువు' ప్రేమ సిందువు' వరదలై ప్రవహిస్తోంది యువతీ యువకులు, ప్రేమికులు, వయసుపై బడ్డ వాళ్ళు, వయసు మళ్ళిన వాళ్ళు అంతా అటువైపు పరుగులు తీస్తున్నారు

ప్రేమ సిందువు' వలయాలుగా స్క్రీన్ అంతా తిరుగుతున్నాయి ఆ పేర్లు

మళ్ళా కథ మొదలయ్యింది టైటిల్ సాంగ్ చివరి వరకూ బ్యాగ్రౌండ్ సాంగ్‌గా వినిపిస్తూనే వుంటుంది

ప్రేమ అనే పదానికి ఇంత విలువ వుందా?

మందాకినీ పద వెళ్దాం' ఆమె బుజాల చుట్టూ చెయ్యి వేస్తూ అన్నాడు రాఘవరావుగారు

అప్పుడే సినిమా పూర్తయ్యిందా? బర్త వెంట మెల్లగా థియేటర్ వెలుపలికి వచ్చింది

అప్పటికే సినిమా వాళ్ళంతా కార్ల దగ్గర నిలబడి వున్నారు

'మేడమ్ మిరు ఈ కార్లో కూర్చోండి' మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాం' అన్నాడు సన్మాన కర్తలలో ఒక వ్యక్తి వచ్చి

అతను రొప్పుతున్నాడు–

అంతవరకూ హడావిడి పడడం చేత వీడ్కోళ్ళు ముగిశాయి కార్లో ఎక్కి కూచుంది మందాకిని

మరోసారి చెయ్యివూపి తాను కూడా ఇంకో కారు ఎక్కింది సుదాబిందు

మందాకిని సీటుకి చేరబడి కూచుంది

కారు కదలడానికి సిద్ధంగా వుంది

హలో హరిణీ' అంటూ పలకరించాడు ఓ పద్దెనిమిదేళ్ళకి ఇరవైకి మధ్య వున్న కుర్రాడు

హలో సుదీర్ నువ్వూ వచ్చావా? నువ్వు వస్తున్నట్టు ముందు చెప్పలేదేం? కార్లోంచి వంగి మాట్లాడసాగింది హరిణి

ముందు అనుకోలేదు హరిణీ' కాని తరువాత ఓ ఫ్రెండు బలవంతం వల్ల వచ్చాను'

నాకంటే ఆ ఫ్రెండ్ ఎక్కువయ్యాడన్న మాట నీకు' కినుక వహిస్తూ అంది హరిణి

సారీ' హరిణీ'

డ్రైవర్ కారు పోనీ' అంది మందాకిని ఆ మాటలో కాస్త కటుత్వం గోచరించింది

కారు మెత్తగా సాగిపోతోంది

ఎవరూ మధ్యలో మాట్లాడుకోలేదు మందాకిని ఎదలో ఇంకా ప్రేమ సిందువు సినిమా గిర్రున తిరుగుతోంది

నిజంగా తనే వ్రాసిందా ఆకథని? నమ్మశక్యం కావటం లేదు' డైరక్టర్ నైపుణ్యం కూడా కొంత వుండబట్టి సినిమా రాణించింది

ఆలోచనల మీద ఆలోచనలు కదిలి పోతున్నాయి తన బ్రతుక్కీ ప్రేమ సిందువుకి ఏదైనా సంబంధం వుందా?'

ఏమో? తల పగిలిపోతోంది

మందాకినీ నిలయం ముందాగింది కారు

అందరూ లోపలికి నడిచారు

మౌనంగా తన గదిలోకి వెళ్ళి తలుపులు మూసుకుంది మందాకిని


"లవంగ నూనె లేని టూత్ పౌడరు నాకు పనికిరాదు"



"నాకిష్టమైన టూత్‌పౌడరు ప్రామిస్. ఎందుకేమిటి, దీన్లో లవంగ నూనె ఉంది! అందుకే ఇది ఊరూరా పేరు మోసింది. లవంగ నూనెలో రెండు గొప్ప సుగుణా లున్నాయి. ఇది చిన్నచిన్న బాధలనుంచి పళ్లను సదా కాపాడుతుంది. పైగా పళ్లకు చెడుపుచేసే సూక్ష్మజీవులు దీనిదెబ్బకు నశించిపోతాయి.

ఇందువల్ల పళ్లు గట్టిగా ఉంటాయి. దీని మరొక గొప్ప గుణమేమిటంటే, ఇది నోటిని తాజాగా, సువాసనగా ఉంచుతుంది. అంటే మనం మాట్లాడుతుంటే ఎదుటి వాళ్లు మొహం తిప్పుకోరన్నమాట!

మరొక ముఖ్య విషయమేమిటంటే, ప్రామిస్‌లోని సద్గుణాలతో పోలిస్తే దీని వెల చాల తక్కువ. దీనిపైన పెట్టిన పైసపైసకూ మనకు ఫలితం దక్కుతుంది.



నన్నడిగితే ప్రామిస్ టూత్‌పౌడరే తెచ్చుకోమంటాను. ఇది లవంగ నూనెతో నిండినది. బల్సారా వారు ఎంతో ఆలోచనతో సృష్టించినది".

30 గ్రా. పౌచ్‌లో కూడా లభిస్తుంది.

లవంగ నూనెతో అద్భుత సృష్టి

ప్రామిస్ టూత్‌పౌడర్



బల్సారా—
టూత్ పేస్ట్ విశేషజ్ఞులు

CHAITRA-B BLS 828 TEL

ప్రేమ సింధువు

మమ్మి స్వీట్ కిస్' ఆ మాటలు గాలిలో కలిసి పోయాయి

మైడియర్ బేబీ నువ్వు నిద్రపో? మరలా వేగం లేచి చదూకోవాలి' అన్నాడు రామవరావు హరిణి భుజం మీద చెయ్యివేసి

ఒక్కొక్కసారి చాలా వింతగా ప్రవర్తిస్తూ వుంటుంది మందాకిని

సర్దుకు పోవటం అలవాటు రామవరావుకి

చూపుడు వేలితో సుతారంగా కళ్లజోడు సర్దుకున్నాడు అది అతనికి అలవాటు అతని పెదవుల వంపులో ఏదో వింత సోయగం వుంది

మైడియర్ బేబీ గుడ్‌నైట్' అంటూ తన గదిలోకి తాను వెళ్లిపోయాడు రామవరావు

తల్లితండ్రుల ప్రవర్తన తనకి దిగ్భ్రాంతి కలిగించగా, క్షణ కాలం అలా నిలబడి చూస్తూ వుండిపోయి, తరువాత మెల్లగా తన గదిలోకి నడిచింది హరిణి

*   *   *   *   *

మమ్మి మా కాలేజీలో నీకు సన్మానం చెయ్యాలనుకుంటున్నారు' అంది హరిణి ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్నప్పుడు

వాడెవడు? అంది మందాకిని కళ్లజోడు సర్దుకుంటూ

ఎవరూ?

ఆ రోజు వాణీ థియేటర్ దగ్గర నిన్ను పలకరించాడే, అతగాడు!

ఓ! నా బాయ్ ఫ్రెండ్ సుధీర్ చాలా మంచివాడు మమ్మీ' అంది నేతి గారెను చట్నిలో ముంచుకుంటూ

ఆ రోజు వంటావిడ మాణిక్యమ్మ నేతి గారెలు చేసింది అవంటే ఇంట్లో అందరికీ చాలా ఇష్టం

మై స్వీట్ బేబీ నీకు బోయ్ ఫ్రెండ్స్ కూడా వున్నారా? అంది మందాకిని దిగ్భ్రాంతురాలవుతూ


ఏం మమ్మీ బోయ్ ఫ్రెండ్స్ వుండకూడదా? ఛైల్డిష్‌గా ప్రశ్నించింది హరిణి

ఉండ కూడదని కాదు బేబీ! అది శృతి మించుతే ప్రమాదం! అయినా నాకు ఇలాంటివి నచ్చవు! నువ్వు ఆ అబ్బాయితో స్నేహం తగ్గించు! అండర్‌స్టాండ్?

బేలగా చూస్తూ వుండిపోయింది హరిణి

ప్రేమ సింధువులాంటి రచన చేసిన మందాకినా ఈమె? రచయిత్రిగా మరో అవతారం ఎత్తుతూ వుంటుందా ఈమె? సాధారణంగా ప్రతీ తల్లికీ వుండే భయం, ఆతృత, పిరికితనం ఈమెలో కూడా వున్నాయా? తనేమైపోతుందో అన్న బెంగ ఆమె ముఖంలో ద్యోతకమవుతోంది

మైడియర్ మమ్మీ ఎంత తెలివి తక్కువదానివి? అనుకుంది మనస్సులో



నీకు సన్మానం జరుపబోతున్నట్లు **సుధీర్** చెప్పాడు' పోర్షవిటా సిప్ చేస్తూ అంది హరిణి

పదే పదే వాడి గురించి నా ముందు **చెప్పకు**' ఇలా చెప్పి చెప్పి తరువాత ప్రేమ, దోమ, అంటావు' అంది మందాకిని కాస్త కటువుగా

సుధీర్ అంటే మమ్మీకి ఎందుకంత కోపం? కాస్త ముఖం చిన్నబుచ్చుకుంది, హరిణి

ఇవేమీ గమనించకుండా ఎటో చూస్తూ కాఫీ సిప్ చెయ్యసాగింది మందాకిని

తల్లీ కూతుళ్ల సంభాషణని మౌనంగా వినసాగేడు రామవరావు

వాళ్లు కలిసేది ఈ బ్రేక్‌ఫాస్టు సమయంలోనే మళ్లా రాత్రి పది గంటల వరకూ ఎవరికీ ఖాళీ వుండదు

రామవరావుకి క్లయింట్స్ కోర్టు వ్యవహారాలు వీటితో సరిపోతుంది మందాకిని రచనలు, పబ్లిషర్స్, నిర్మాతలతో ఫోన్‌లో మాటలు, అభిమానుల ఉత్తరాలకి జవాబులు వీటితో అసలు టైమే వుండదు

హరిణి కాలేజీకి వెళ్లి ఐదు గంటలకి తిరిగి వచ్చినా ఇంట్లో ఎవరూ వుండరు

మాణిక్యమ్మ ఇచ్చిన కాఫీ, టిఫెన్ తీసుకుని మళ్లా ఎటో వెళ్లిపోతుంది

ఈ ఒంటరితనం ఆమెను సుధీర్‌కి దగ్గర చేసింది

తల్లి ఉమెన్స్ కాలేజీలో జాయిన్ చేస్తానన్నా, తండ్రి ఒప్పుకోలేదు కో-ఎడ్యుకేషన్ కాలేజీలో ఇంగ్లీష్ మీడియంలో చేర్పించాడు

కొండంత తండ్రి అండ తనకి వుంది' ఆలోచనలలోంచి తేరుకునేసరికి తల్లి మందాకిని అక్కడలేదు

తండ్రి రాఘవరావు మాత్రం తన వైపే వాత్సల్యంగా చూస్తూ కూర్చున్నాడు

చెయ్యి తుడుచుకుని లేచి నిలబడింది హరిణి మైడియర్ బేబీ పద! అంటూ భుజంమీదుగా చేతులువేసి నడిపించుకుపోయాడు కూతుర్ని రామవరావు

3

సాయంత్రం ఐదున్నర గంటలయ్యింది సూరీడు పడమట కొండలలోకి జారిపోతున్నాడు

నీరెండలో సముద్రపు ఇసుక రేణువులు తళతళలాడుతున్నాయి

ఎన్నో రకాలవాళ్లు కూచున్నారు సముద్రం ఒడ్డున అందర్నీ సేద తీరుస్తుంది సముద్రం

ఆ సముద్రం ఒడ్డున ఇసుకలో చెట్టాపట్టాలు వేసుకుని నడుస్తున్నారు హరిణీ, సుధీర్‌లు

సముద్ర కెరటాలు ఒడ్డును తాకి అంతలోనే విపరీతకృతమవుతున్నాయి

అలా చూస్తూ మౌనంగా నడుస్తున్నారు వాళ్లిద్దరు

వేడి వేడి పల్లీలు అమ్ముతున్నాడు ఓ కుర్రాడు వాడికి పదేళ్లుంటాయి అప్పుడే జీవనభృతి కోసం వాడి పాట్లు' జాలిలాంటిది కలిగింది హరిణికి

ఇదే మమ్మీ అయితే ఓ కథ అల్లదూ? ఆ కథ పేరు జాలి! దాని థీమ్ సామాజికస్పృహ

వేడి వేడి పల్లీలు చేతిలో పోశాడు సుధీర్

అమ్మో! అంది చెయ్యి చురుక్కుమనగానే

ఏమిటి అమ్మాయిగారు అంత పరధ్యానంగా వున్నారు?' నవ్వుతూ ప్రశ్నించాడు సుధీర్

పల్లీలు నోట్లో వేసుకు నములుతూ అంది హరిణి ఏమిటో సుధీర్! మా మమ్మీ ప్రవర్తన ఒక్కొక్కసారి వింతగా వుంటుంది ప్రేమంటే అసలు కిట్టదు! ప్రేమ దోమ లేదంటుంది విసుగ్గాకోపంగా

ప్రేమ సింధువు రచయిత్రికి ప్రేమంటే కోపమా? నాన్సెన్స్!' అన్నాడు సుధీర్ నవ్వుతూ

ప్రేమ కథలు రాసినంతమాత్రాన ప్రేమను ఆమోదించాలని ఎక్కడ వుంది? ఆవిడ రచయిత్రి! ఆవిడ ఇష్టం వచ్చినట్టు ఆవిడ రాస్తుంది!' అంది హరిణి కాస్త ఆవేశంగా ఇక్కడ కూచుందాం హరిణీ! అన్నాడు సుధీర్

వద్దు! ఇలా ఈ ఒడ్డున నడుస్తూ వుంటేనే నాకు బావుంటుంది! అంది సముద్రంవైపు చూస్తూ

ఐతే మన ప్రేమను మీ మమ్మీ అంగీకరిస్తారంటావా?

ఏమో? హరిణి సాదారణంగా అన్నా సుధీర్ గుండెలమీద సమ్మెట పోటులా ధ్వనించింది ఆ మాట

అయితే మీ మమ్మీ మన పెళ్ళికి అంగీకరించరనుకో! నేను దేవదాసుని కావలసిందేనా? హరిణి ముఖంలోకిచూస్తూ అన్నాడు సుధీర్

ఏ సమాదానం చెప్పలేనట్టు మౌనంగా వుండిపోయింది హరిణి

సముద్రపు అలల తాకిడికి ఒకోసారి వాళ్ళపాదాలు తడుస్తున్నాయి

లేత ఆకుపచ్చ పంజాబీ దుస్తులు, పైన వల్లెవాటు, మెడకత్తిరింపులో వయసు పొంకాలు, హరిణి ముగ్ధమోహనంగా వుంది

ఆమె వైపు చూస్తూ నడుస్తున్నాడు సుధీర్

ఆమె మాట్లాడుతున్నప్పుడల్లా లేతాకు పచ్చక్రిష్టల్స్ లోలకులు మిలమిల మెరుస్తున్నాయి అప్పుడప్పుడే విస్తృతిని సంతరించుకుంటున్న వయసు పొంకాలమధ్య లేతాకు పచ్చ రంగు క్రిష్టల్స్ లాకెట్ వ్రేలాడుతోంది, సన్నని గొలుసులోంచి

చూడు సుదీర్ మా మమ్మీకి మన కాలేజీలో సన్మానం అన్నావుకద! ఆ సంగతికి అంత ప్రాముఖ్యం ఇవ్వలేదు మా మమ్మీ! అంది హరిణి అక్కడ ఇసుకలో చతికిలపడుతూ

నడుస్తూవుంటేనే బావుంటుందన్నావుగా? నడు మరి! అన్నాడు సుదీర్

కాళ్ళు పీకుతున్నాయి సుదీ! రా ఇక్కడ కూచో! అంది తన పక్కన చోటు చూపిస్తూ

సుదీర్ వచ్చి కూచున్నాడు

తెలుగు లెక్చరర్ రామశర్మగారు అన్నారు- ఈసారి ఒక మంచి రచయిత్రినిగాని రచయితని కాని సన్మానిస్తే బావుంటుందని నేను మీ మమ్మీ పేరు సూచించాను

అవును! ఆమె చాలా పెద్ద రచయిత్రి! ఆమెను సన్మానిస్తే బావుంటుందన్నారు ఆయన

ప్రిన్స్‌పాల్‌గారు అంగీకరించారు

అందుచేత మీ మమ్మీకి సన్మానం తప్పదు! నవ్వాడు సుధీర్

ఏమో మా మమ్మీ మొండిఘటం ఒప్పుకుంటుందో ఒప్పుకోదో? మొన్న వాణీ థియేటర్‌లో సన్మానానికే అంగీకరించలేదు డాడీ మెల్లిగా ఒప్పించారు!

హరిణీ మీ మమ్మీ జీవితానికి ప్రేమ సింధువు నవలకీ ఏదైనా సంబంధం వుందేమో అనిపిస్తోంది నాకు! అన్నాడు సుదీర్ ఇసుకలో పిచ్చి గీతలు గీస్తూ

వాట్? సుదీర్ నువ్వేం మాట్లాడుతున్నావో నీకు అర్థం అవుతోందా? ఆమె రచయిత్రి సమాజాన్ని వివిద కోణాల్నించి పరిశీలించి రాయగల శక్తి ఆమెకి వుంది ప్రతీ సంఘటన ఆమె జీవితానికి అన్వయించవలసిన అగత్యం లేదు! పైగా మా మమ్మీకి మా డాడీ అంటే ఎంతో గౌరవాదరాలున్నాయి నేనంటే ప్రాణం!తెలుసా?

మౌనం వహించాడు సుదీర్

ఇద్దరూ లేచారు ఇంటికి వెళ్ళడానికి

సమయం ఏడు గంటలు దాటింది

మా డాడీ! అంది హరిణి నలుగు రైదుగురు మనుష్యులమధ్య నడిచి వెళుతున్న రాఘవరావుని చూపిస్తూ

అదే సమయంలో ఇటువైపు తిరిగిన రాఘవరావు ఒక్క క్షణం కూతురి వైపు అలా చూస్తూ వుండిపోయి, వెను వెంటనే వాళ్ళతో సాగిపోయాడు

మీ డాడీ కోప్పడతారా? సుదీర్ ప్రశ్నించాడు

కోప్పడరు! ఆయన మౌనమే నాకు మహత్తర సందేశం!

ఓఁ! మీ డాడీ పెద్ద ప్రవక్త అన్నమాట

సుదీర్ ఏ పదం ఎప్పుడు వాడాలో కూడా నీకు తెలియదు! ప్రవక్త అనే పదానికి అసలు అర్థం తెలుసా?

ఏమో నాకు తెలియదు! రేపు తెలుగు లెక్చరర్ రామశర్మగార్ని అడుగుతాను

ఇలా మాట్లాడుకుంటూ మందాకినీ నిలయం వరకు వచ్చారు ఇద్దరు


వస్తాను సుదీర్! అంటూ లోపలికి నడిచింది హరిణి

శ్రీ విఘ్నరాజు

గీ. భాద్రపదశుద్ధ చవితి ప్రభాత మనుచు
పూలు పత్రులతో నిన్ను పూజ చేయ
వేచియున్నాము కదర శ్రీ విఘ్నరాజ
ఎలుక వాహన మెక్కి నీ విటకు రమ్ము.

గీ. కుడుములుండ్రాళ్ళు వడ పప్పు కొబ్బరరటి
పండ్లు, అప్పాలు గారెలు పాయసమును
ఇష్టమని నీకు చేసియే యుంచినాము
బొజ్జ నిండను తినవయ్య గుజ్జు రూప.

గీ. పాల కడవలో చంద్ర రూపంబు తాను
చూడ శ్రీకృష్ణునకె నింద సోకె కదర
నిన్ను పూజించగా యపనింద పోయె
వెలుగు రాకతో చీకటి తొలగినటుల.



గణేశ్వరుడు
(చిత్రం : సాయినిరాజు)

గీ. తల్లి కోరిక తీర్పగ దశముఖుండు
నిన్ను గొల్వకయె వెడలె మున్నయనుచు
ఆత్మలింగము చిక్కియుయంత మరల
చిక్కకుండగ వానికి చేయలేదె.

గీ. ధర్మరాజు సాంబుడు దేవదానవులును
ఇంద్ర భగీరథ శ్రీరామచంద్రులపుడు
తొలుతనే నిన్ను భక్తితో గొలచి జయము
నందెకద? నన్ని కార్యములందు వారు.

గీ. అట్టి వారలె నిన్నును పట్టి కొల్వ
నరులమైనట్టి మేమెంత వారమయ్య
ఎల్లవారిని చల్లగా నేలుకొనుచు
విఘ్నములు బాపి రక్షించు విఘ్నరాజ.

—రాయప్రోలు వామనమూర్తి

ప్రేమ సింధువు

తన ఇంటి వైపుగా నడిచాడు సుదీర్

హరిణి లోపలికి వెళ్ళేసరికి తల్లి ఎవరి తోనో మాట్లాడుతోంది

స్క్రీన్ తొలగించి ఓ సారి లోపలికి తొంగి చూసింది అక్కడ కుర్చీలో ఓ మధ్య వయస్కుడు కూర్చునివున్నాడు అతన్ని ఎక్కడో చూసినగుర్తు ఓసారి అతన్ని తమ కాలేజీ వార్షికోత్సవానికి చీఫ్ గెస్టుగా పిలిచారు అతను తెలుగు వెల్లువ పత్రిక ఎడిటర్ పురుషోత్తమరావు మంచి రచయిత, వక్త

నమస్కారం సార్' అంది లోపలికి నడుస్తూ

ఎవరన్నట్లు ప్రశ్నార్థకంగా చూశాడు పురుషోత్తమరావు

మై డాటర్' కాలేజ్‌లో బి ఏ చదువుతోంది' అంటూ పరిచయం చేసింది మందాకిని

అతను మందాకినిని బ్రతిమాలు తున్నాడు ఒక్క సీరియల్ మా పత్రికకి ఇవ్వండి' మా సర్క్యులేషన్ బాగా పెరుగుతుంది' మీ పేరంటే ప్రజలు వెర్రెత్తి పోతారు' ఇదిగో డబ్బు' ఒక నోట్ల కట్ట తీసి టేబుల్ మీద పెట్టాడు

వీలవదుసార్' ఇప్పటికే బిజీగా వున్నాను' నేను అందించాల్సిన రచనలు చాలా వున్నాయి ఎందరో పబ్లిషర్లు ఎడ్వాన్స్‌లిచ్చి వెళ్ళారు' ఏ వైనా డైరక్ట్ నవలలు రాసిమ్మని వాళ్ళ పబ్లికేషన్స్ పేరు ప్రఖ్యాతుల కోసం వారు తాపత్రయ పడుతున్నారు' నాలుగైదు పత్రికలకి సీరియల్స్ ఇస్తున్నాను' ఇంక నాకు ఖాళీ ఎక్కడిది? ఈ సారికి నన్ను క్షమించండి' అంది మందాకిని ఎవరో ఫోన్ చేస్తే ఎత్తుతూ

ప్లీజ్' నన్ను కనికరించండి' ఈ పదివేలు తీసుకుని మీకు తోచినన్ని పేజీలు వారం వారం పంపండి' వస్తాను' అంటూ లేచాడతను

ఫోన్ గట్టిగా కందని పెడుతూ అందామె వాహిని మాస పత్రిక సీరియల్ రాస్తున్నాను' క్రితం నెల ఏవో కారణాంతరాల చేత సకాలంలో అందించ లేక పోయాను' దాన్ని గురించి ఎడిటర్ గంగా దరరావుగారు ఫోన్ చేశారు' ఇందు చేత నా ఆరోగ్యం దెబ్బ తింటోంది'

ఏమైన తప్పదు' మీ రచన ఒకటి మా పత్రికకి కావాలి' ఇదిగో మరో ఐదువేలు' అంటూ టేబుల్ మీద వుంచి కదిలాడు పురుషోత్తమరావు


నిస్త్రాణంగా కుర్చీకి చేరిగిల పడి తల పట్టుకుంది మందాకని

హరిణి ఎప్పుడు వెళ్ళిపోయిందో తెలియదు కట్టుకున్న బర్తకి కన్న బిడ్డకి తనేమయినా న్యాయం చెయ్య గులుగుతోందా?

ఏమిటీ జీవితం? కనురెప్పలు బరువుగా వాలిపోయాయి

రామవరావు వచ్చి బార్యని మంచం మీదకు చేర్చాడు గాడ సుషుప్తిలో మునిగిపోయిన ఆమెకి దుప్పటి కప్పి తన గదిలోకి తాను వెళ్ళి పోయాడు

* * * * * *



కాలింగ్ బెల్ అదేపనిగా మ్రోగుతోంది సీరియస్‌గా ఏదో రాస్తున్న మందాకిని ఒక్కసారి లేచి వెళ్ళి తలుపు తీసింది

ఎదురుగా ఎవరో నిలుచుని వున్నారు బగవాన్' మళ్ళీ ఏ పబ్లిషర్ అన్నా, ఎ పత్రిక ఎడిటర్ అన్నా రాలేదు కద' అనుకుంటూ ఎవరూ? అంది కళ్ళజోడు సర్దుకుంటూ

నాపేరు రామశర్మ' ఇక్కడ కాలేజీలో తెలుగు లెక్చరర్‌ని' అన్నాడు తనని తాను పరిచయం చేసుకుంటూ అతను

రా మ శ ర్మ 'ఒకొక్క అక్షరాన్నే ఒత్తి పలుకుతూ అతని ముఖంలోకి పరిశీలనగా చూసి, త్రుళ్ళిపడింది మందాకిని

అవదానీ నువ్వా? ఎన్నాళ్ళకి కనుపించావు' ఇన్నాళ్ళూ ఎక్కడున్నావు? దుర్గాపురంలో అంతా కులాసాయేనా? ఎన్నాళ్ళయ్యింది ఈ వూర్లోకి వచ్చి? ప్రశ్నల మీద ప్రశ్నలు వేస్తూ ఉన్మాదిలా ఊగిపోతూ, మూర్ఛితురాలై రామశర్మ ఒడిలో వాలిపోయింది మందాకిని

నిశ్చేష్టుడై ఆమె ముంగురులను సవరిస్తూ వుండిపోయాడు రామశర్మ

మై స్వీట్ బేబీ ఈ డ్రస్ చూస్తే మమ్మీ నిన్నూ నన్నూ కలిపి ఉతికి ఆరేస్తుంది' అని నవ్వుకుంటూ ఇంట్లో అడుగు పెట్టారు హరిణి రామవరావులు

అక్కడ దృశ్యం వారిద్దర్నీ చిత్తరువులుగా మార్చింది

సోపాలో రామశర్మ కూర్చుని వున్నాడు అతని ఒడిలో మందాకిని తెలివి తప్పి పడివుంది

క్షణకాలం అలా అప్రతిభుడై వుండి, తరువాత తనని తాను సంబాళించుకుని, మూపుడు వేలితో కళ్ళజోడు సర్దుకుంటూ ఎంత సేపయింది మీరు వచ్చి? అని ప్రశ్నించాడు రామవరావు రామశర్మను ఉద్దేశించి

ఇప్పుడే వచ్చాను' ఈమె కళ్ళు తిరిగి పడిపోతుంటే పట్టుకున్నాను'

ఐసీ' ఈమె ఈ మద్య చాలానీరసంగా వుంటోంది సార్' రాత్రీ పగలూ అనకుండా రచనలు సాగిస్తూ తనని గురించి తానే మరచి పోతోంది ఒక్కోసారి వేళకి తిండీ నిద్రాలేక శుష్కించి పోతోంది' నేను ఎంత చెప్పినా వినిపించుకోదు'" అంటూ మందాకినిని లేవనెత్తి మంచం మీదకు చేర్చాడు రామవరావు

క్షణకాలం అలాచూస్తూ వుండిపోయి ఉన్నాడు రామశర్మ మా కాలేజీ తరపున మందాకిని గారికి మన సన్మానం జరిపించాలనుకుంటున్నాం' అందుకు ఆమెను ఆహ్వానించ డానికివచ్చాను నేను' కాని ఇలా జరిగింది' తల వంచుకున్నాడు రామశర్మ

పరవాలేదు' జరిగినదాంట్లో మీ తప్పేముంది' తరువాత మందాకిని అనుమతి తీసుకుని మీకు ఫోన్ చేస్తాను' అన్నాడు రామవరావు అతని ప్రతీ మాటలో సౌజన్యం హుందాతనం వుట్టిపడుతున్నాయి

అలాగే' అన్నాడు రామశర్మ అతని ఎదద ఏదో ప్రశాంతతను సంతరించుకుంది

కాఫీ తీసుకోండి మాస్టారూ' హరిణి వచ్చి ఎదురుగా నిలుచుని కప్పు చేతికి అందించింది

ముద్దు గుమ్మలా నిలుచున్న హరిణిని చూస్తూ వుంటే ఏవో జ్ఞాపకాలు కదిలాయి అతనిలో

అచ్చం హరిణి మందాకినిగారి పోలికే అనుకున్నాడు కాఫీ సిప్ చేస్తూ

ఏదో కొంచెం సేపు మాట్లాడి, తరువాత వారి దగ్గర వీడ్కోలు తీసుకుని కదిలాడు రామశర్మ

హరిణి రామవరావులు ఒకరి ముఖాలొకరు చూసుకుని, తరువాత నిశ్శబ్దంగా ఎవరి గదుల్లోకి వారు నడిచారు

* * * * * *

నాలుగు రోజులు దొర్లాయి

ఆరోజు హారిణి పుట్టినరోజు ఇంత వరకు తన డ్రస్సు తల్లికి చూపించనే లేదు కొత్త డ్రస్ వేసుకొని ఆశీర్వదించు మమ్మీ' అంటూ ఎదురుగా వెళ్ళింది

అన్యమనస్కంగానే అక్షింతలు జల్లి ఆశీర్వదించింది మందాకిని

ఈమద్య అదోలా వుంటోంది మందాకిని ఎప్పుడూ ఏదో ఆలోచన ఏదో

పొగొట్టుకున్న అనుభూతి ఏమిటో ఈ మమ్మీ? అని నవ్వుకుంది హరిణి

ఈసారి అత్యంతాధునికమైన డ్రస్ కొనుక్కుంది హరిణి అదేదో హిందీ సినిమాలో ఆ హీరోయిన్ ఇలాంటి డ్రస్సే వేసుకుంది మరో సారయితే తల్లి కోప్పడేదే! ఈ సారెందుకో ఊరుకుంది

ఏమే నీకూ మీ డాడీకి ఇలాంటి డ్రస్సులు ఎక్కడ దొరికాయి? అంటుంది ఒక్కోసారి

ఒక్కగా నొక్క బిడ్డ దాని సరదా తీర్చకపోతే ఏం బావుంటుంది చెప్పు డియర్? అంటూ తండ్రి వాతావరణాన్ని ప్రశాంతంగా మారుస్తూ వుంటాడు

ఈ ఇంట్లో నేను లెక్కకాదు! అంటూ తన పనిలో తాను మునిగిపోతుంది మందాకిని

సాయంత్రం ఫంక్షన్‌కి సుధీర్‌ని కూడా పిలుస్తాను మమ్మీ! ముద్దు ముద్దుగా అడిగింది హరిణి

ఏకళనుందో ఒప్పుకుంది మందాకిని

సాయంత్రం అయిదుగంటలకి ఫంక్షన్ గ్రాండ్‌గా జరిగింది

సుధీర్ చురుకుగా తిరుగుతున్నాడు రామవరావుకి సుధీర్‌ని చూస్తూ వుంటే చాలా ముచ్చటగా వుంది

హరిణి లాంటి అమ్మాయికి ఇలాంటి అబ్బాయుంటే సరిపోతాడు! ఈడూ బావుంది! అయినా మందాకిని అంతరంగపు లోతుల్ని స్పృశించడం తనతరం కాదు!

హరిణికి ఆ రోజుతో పద్దెనిమిది నిండాయి

4

ఎన్ని ఆహ్వానాలు వచ్చినా, ఎందరు బ్రతిమాలినా కాలేజీలో సన్మానానికి అంగీకరించలేదు మందాకిని ఈ టెంపర్‌మెంట్ ఎవరికీ అర్థం కాలేదు

ప్రఖ్యాత రచయిత్రిగా ఆమెకు ఎంత గుర్తింపు వున్నా ఈ ప్రవర్తన మాత్రం హర్షించదగ్గదిగా లేదు

రామవరావు ఆలోచనలో పడ్డాడు

యువ హృదయాల్ని ఉయ్యాల లూగించే ప్రసిద్ధ రచయిత్రికి కాస్త గర్వంపాలు హెచ్చు! అన్న నానుడి బయలుదేరింది

ఇవేవీ పట్టించుకో లేదు మందాకిని అనుక్షణం ఏదో ఆలోచనలో మునిగి పోతోంది గతం, వర్తమానం భవిష్యత్తు అన్నీ కలగాపులగంగా చేరి ఆమెను చిత్తు చేస్తున్నాయి

రచనా వ్యాసంగం మందగించింది తను ఎందుకిలా అయిపోతోంది?

మందాకినీ ఒంట్లో బాగాలేదా? ఈ మధ్య అదోలా వుంటున్నావు? రెండు మూడు సార్లు అడిగాడు రామవరావు

ఆ అడగటంలో ప్రేమ వుంది లాలనవుంది, మార్దవం వుంది!

నేను మామూలుగానే వున్నాను! అంటూ తప్పించుకుంటోంది మందాకిని

ఫోన్ల మీద ఫోన్లు, ఉత్తరాల మీద ఉత్తరాలు వచ్చి పడుతున్నాయి ఏవేవో సమాధానాలు చెప్తోంది మందాకిని

తనే వ్రాసి పంపిస్తున్న సీరియల్స్ నట్టుపడ్డాయి

అమ్మా మా మిచ పాఠకులు దండెత్తుతున్నారు! త్వరగా సీరియల్స్ వ్రాసి పంపండి! కావలిస్తే మరో రెండు మూడు వేలు రెమ్యూనరేషన్ తీసుకోండి! అంటూ ఎడిటర్లు మొత్తుకుంటున్నారు

అయ్యో! నేనూ ఒక మనిషినే! నాకు ఒక మనసుంటుంది! శారీరకమైన రోగాలూ రొచ్చులూ వస్తూ వుంటాయి! దయ వుంచి నన్ను కొన్నాళ్ళు ఇబ్బంది పెట్టకండి! కావాలంటే ఇంకొక రచయిత్రి చేత రాయించుకోండి! నాకు అభ్యంతరం లేదు! మీ రెమ్యూనరేషన్ మీకు పంపిస్తాను! అంటూ విసుక్కుంటుంది

రెండు మూడు పత్రికలు అనివార్య కారణాల వల్ల మందాకిని గారి సీరియల్‌ని ప్రస్తుతానికి ఆపు చేస్తున్నాం! అని ధైర్యంగా చెప్పాయి

పాఠకులు నిరుత్సాహ పడ్డారు

మందాకిని గారి ఇంటి ముందు ధర్నా చేస్తామన్నారు కొందరు

మరి కొందరు తెలివి గల ఎడిటర్లు మరో ఇద్దరు ముగ్గురు రచయిత్రులను సంప్రదించి మిగిలిన భాగాలను పూర్తి చేయించి దానికి గొలుసు నవల అని పేరు పెట్టారు

ఈ ప్రపంచంతోటే సంబంధం లేనట్టు ప్రవర్తిస్తోంది మందాకిని

ఈ ప్రవర్తన హరిణికి, రామవరావుకి కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది

ఇది వరలో అయితే మమ్మీ నెలకొకసారైనా తనతో డాడీతో సినిమాకో షాపింగుకో బీచ్‌కో వస్తూ వుండేది! కాని ఇప్పుడు ఎప్పుడూ ఏదో ఆలోచనలో మునిగి వుంటోంది అనుకుంది హరిణి ఒక రోజు

తల్లి గదిలోకి తొంగి చూసింది పైకప్పు కేసి చూస్తూ ఏదో ఆలోచిస్తోంది మందాకిని

ఎడతెగకుండా రాసే తల్లి ఎందుకిలా తయారయ్యింది?


ఆరోజు సంఘటన గుర్తుకొచ్చింది హరిణికి

తనూ తండ్రీ ఇంటి కొచ్చేసరికి రామశర్మ గారి ఒడిలో తల్లి తెలివి తప్పి పడివుంది

ఆ సంఘటన తల్లిని మార్చిందా? లేక రామశర్మగారు ఇదివరకే తల్లికి తెలుసా? అసలు రామ శర్మగారెవరు? మందాకిని ఎవరు?

ఒక వేళ సుధీర్ చెప్పినట్టు ప్రేమించుదువు నవలకి, తన తల్లి జీవితానికి ఏదైనా సంబంధం వుందా?

అప్పుడు రాత్రి పదిగంటలు దాటింది తన గదిలోకి వచ్చి పుస్తకాలు ముందేసుకు కూచుంది హరిణి



ఒక్క అక్షరం కూడా బుర్రకెక్కటం లేదు శ్రీనాథుడి శృంగార నైషధం తెలుగు అసలేరాదు ఎంత ఇంగ్లీషు మీడియం అయినా తెలుగు పేపర్ ఒకటి వుంటుందిగా! పుస్తకం అక్కడ పడేసి తండ్రిగదిలోకి నడిచింది

డాడీ! టేబుల్‌లైటు ముందర కూచుని ఏదో లా పుస్తకం తిరగవేస్తున్నాడు రామవరావు పుస్తకంలోంచి తలపైకెత్తకుండానే ఏం బేబీ నిద్రరావటం లేదా? అన్నాడు

నాకు తెలుగు సబ్జెక్ట్ బోర్‌గా వుంది డాడీ! అంది నెమ్మదిగా

అయితే ఏం చేద్దాం?

"ఎవరిదగ్గరైనా నేర్చుకుంటే బావుంటుంది!

క్షణకాలం ఆలోచించి చూపుడు వేలితో కళ్ళజోడు సర్దుకుంటూ అన్నాడు రామవరావు రామశర్మగారితో మాట్లాడమంటావా బేబీ! అని

రామశర్మ గారితో నా?

అవును! ఆయన మంచి లెక్చరర్ అని విన్నాను! సరే ఆయనని బాగా చూసొస్తాయి! రేపే ఆయన్ని కలుస్తాను! మై స్వీట్ బేబీ ఇంక నిద్రపో! చాలా రాత్రయ్యింది అన్నాడు మళ్ళీ పుస్తకంలో తల దూరుస్తూ

ముఖ్యమైన కేసుగురించి వాదించాల్సి వుంది అతను

హరిణి మళ్ళీ తన గదిలోకి నడిచింది

ఏ తెల్లవారు ఝామునకో నిద్రపట్టింది ఆమెకి

* * * * * *

పంచెకట్టు కర్లీలాల్చీ, పక్కపాపిట తీసి ఓ పక్కకి ఎత్తుగా దువ్విన ఉంగరాల క్రాపింగు, మెడలో సన్నని బంగారు గొలుసు చేతివేళ్లకి రెండు బంగారు ఉంగరాలు, ఆలోచనలకి జీవం పోసిన కళ్ళు, సూటి ముక్కు, పలుచని పెదవులు ఇదీ రామశర్మరూపం

అప్పుడప్పుడు కిళ్లీ వేసుకుంటూ వుంటాడు నుదుట, కనుబొమ్మల మధ్య చిన్న ఎర్రటి బొట్టు పెట్టుకుంటాడు మొదటి నించీ అతనికి అది అలవాటు

తమాషాగా నవ్వుతాడు రామశర్మ ఆ నవ్వులో ఎంతో వేదాంతం వుంటుంది జీవితాన్ని కాచి వడపోసిన జిజ్ఞాస వుంటుంది

చామన చాయలో వుంటాడు రామశర్మ

తెలుగు పండితుడికి కావలసిన లక్షణాలన్నీ వున్నాయి రామశర్మలో

ఆరోజు ఆదివారం సాయంత్రం ఐదుగంటల ప్రాంతంలో సముద్రం ఒడ్డున ఒంటరిగా నడుస్తున్నాడు రామశర్మ

అతని అంతరంగ తరంగాలు సముద్ర కెరటాల కంటే తీవ్రంగా ఎగిసి పడుతున్నాయి

జీవితంలో తాను ఏం అనుభవించాడు? ఏదో చెయ్యాలని, ఎన్నో ఊహించుకుని చివరికి ఒంటరిగా మిగిలి పోయాడు

అతని పాదాల తాకిడికి ఇసుక రేణువులు ఎగిరిపడుతున్నాయి

అనుకోని పరిస్థితులలో తానామెను చూశాడు ఆమె ఎవరు?

గంగా? తనని చూసి ఎందుకలా మూర్ఛపోయింది? ఈ జీవితగమనంలో ఇదొక విచిత్రమా?'

బావనాజలదిలో ఓలలాడిపోతున్నాడు రామశర్మ

అతని అడుగులు అలా సముద్రం వైపు సాగిపోతున్నాయి

రామశర్మగారూ! ఎవరో పిలిచినట్టయి వెనుదిరిగాడు

అక్కడ రాఘవరావు నిలుచుని వున్నాడు ఓ. మీరా? ఇక్కడి కొచ్చారేమిటి? కోర్టు వ్యవహారాలేమీలేవా? అంటూ నవ్వాడు రామశర్మ

బలేవారండీ! నేనెంత లాయర్నయినా నాకూ కొంత- మానసికమైన రిలీఫ్ వుండాలి కదండీ'

ఇద్దరూ నవ్వుకున్నారు

రండి ఇద్దరం కలిసి కాఫీ తాగివద్దాం' సముద్రం ఒడ్డునేవున్న హోటల్‌కి దారి తీశాడు రాఘవరావు అతన్ని అనుసరించక తప్పలేదు రామశర్మకి

రాఘవరావుతో పరిచయం అతి స్వల్పమైనా, ఎందుకో అతనితో ఎన్నో ఏళ్ల అనుబంధంవున్నట్టు అనిపిస్తోంది రామశర్మకి

ఎప్పుడూ నవ్వుతూ వుంటాడు రాఘవరావు

తెల్లగా, ఒడ్డూ పొడుగ్గా వుంటాడు చిన్న లక్క పిడతలా వుంటుంది నోరు గోల్డుఫ్రేము కళ్లద్దాలు అతనికి వింత సోయగాన్ని ఇచ్చాయి

ఒత్తయిన క్రాపు, ఖరీదైన దుస్తులు, జామిపండులా మెరిసిపోతూ వుంటాడు రాఘవరావు

కాఫీ సిప్ చేస్తూ అన్నాడు రాఘవరావు రామశర్మగారూ మీరు లెసన్స్ బాగా చెప్తున్నట్టు వినికిడి! అందునా ప్రేమ పద్యాలు చెప్తున్నప్పుడు మిమ్మల్ని మీరే మరచిపోతారట కదూ?

నేను తెలుగు సాహిత్యం చదువుకున్నాను అందులో తాదాత్మ్యం చెందడం వింతకాదని నా అభిప్రాయం'

మీరు మంచి విమర్శకులు కూడా అని విన్నాను'

చిన్నగా నవ్వాడు రామశర్మ

"మందాకిని రచనలన్నీ చదువుతారా? ప్రేమసిందువు నవలపై మీ అభిప్రాయం? రామశర్మ ముఖంలోనికి పరిశీలనగా చూస్తూ ప్రశ్నించాడు రాఘవరావు

ఆ నవల సినిమాకి బాగుంది' టీనేజ్ పిల్లలు చదువుకుంది॰

వాపుంది'కాని సంప్రదాయపరమైన కట్టుబాట్లు లేపంచులో ప్రేమ పేరుతో సాంఘిక శృంఖలాలను తెంచుకుని స్వేచ్ఛావిహంగాల్లా ఎగిరిపోయే స్త్రీ పురుషుల కథ ఇందులో పర్శీలించబడింది ఒకప్పుడు చలాన్ని సంఘం ఎలా చూసింది? సమకాలీనులు ఎప్పుడూ గుర్తించరు' తరువాత సంగతి మాట దేవుడెరుగు'

రామశర్మలో ఓ మహోన్నత వ్యక్తిత్వం గోచరించింది రామవరావుకి

క్షణకాలం అలా చూస్తూ వుండిపోయాడు

తరువాత ఇద్దరూ వచ్చి సముద్రపు ఇసుక తిన్నెలమీద కూర్చున్నారు

సముద్రం వింత సోయగాలతో ఎగిసి ఎగిసి పడుతోంది

చూశారా రామశర్మగారూ, సముద్రం ఎలా త్రుళ్ళి-తుళ్ళి పడుతోందో పైగా చాలా అందమైనది కూడా సుమండీ' అన్నాడు రామవరావు గుప్పెడు ఇసుక తీసి మళ్లా క్రిందికి జారవిడుస్తూ

అవును రామవరావుగారూ' మనిషి మనస్సుకీ, ఈ అనంత సాగరానికీ ఏదో అవినాభావ సంబంధం వున్నట్టనిపిస్తుంది నాకు అప్పుడప్పుడు ఇక అందం సంగతంటారా? ప్రబంధకారుడు తన అష్టాదశ వర్ణనలలో సముద్రాన్ని కూడా చేర్చాడు' అన్నాడు రామశర్మ నీలి కెరటాలవైపు చూస్తూ

మా బేబీకి తెలుగు అంటే సరదా వుంది కాని, అది సరిగ్గా ఒంటపట్టడం లేదు' ఇప్పుడు మీరన్నారు చూడండి, ప్రబంధకారులని వాళ్ల రచనలు మీలాంటి పండితులకే కాని మాబోటివారికి అర్థం కావు' అందుచేత మీరు శ్రమ అనుకోకుండా, మీకు వీలున్నప్పుడల్లా మా బేబీకి కొంచెం బోధించండి' అన్నాడు రామవరావు చూపుడు వ్రేలితో సుతారంగా కళ్లజోడు సర్దుకుంటూ

ఆలోచనలో పడ్డాడు రామశర్మ హరిణి క్లాసులో చురుకుగానే వుంటుంది పాఠాలు శ్రద్ధగా వింటుంది కాని టెస్టు పెట్టినప్పుడు మాత్రం మార్కులు తక్కువ వస్తున్నాయి

విషయాన్ని విపులీకరించి రాయాలి హరిణీ' అన్నాడు ఒకటి రెండుసార్లు

సారీసర్' నేను డెవలప్ చేసి రాయలేను"

రామశర్మ మనస్సులో నే నవ్వుకుంటూ వుంటాడు

దారావాహిక నవలా రచయిత్రి కూతురు రాయలేననడం ఆశ్చర్యం కదూ?

కొద్దిక్షణాల తరువాత రామవరావు లేచాడు వెళ్లడానికి

రామశర్మా శ్రమ అనుకోకుండా మా ఇంటికి రండి' అని చెప్పి వడివడిగా అడుగులువేస్తూ వెళ్లి రోడ్డుమీద పార్కు చేసివుంచిన కారులో ఎక్కి లో స్టార్ట్ చేశాడు

కారు వెళ్లిన శబ్దం సముద్రపు హోరులో కలిసి రామశర్మకి వినిపించనే లేదు

అతను కూడా కొంతసేపు కూచుని తరువాత అలా తన రూమ్ వైపుగా సాగిపోయాడు

5

ఆ రోజు ఉదయం తలారా స్నానం చేసి వచ్చి సీలింగ్ ఫ్యాన్‌క్రింద కురులు ఆరబెట్టుకుంటోంది మందాకిని

గదినిండా కాగితాలు, పుస్తకాలు అన్నీ చిందర వందరగా పడివున్నాయి

ఎందుకో వీటన్నిటి గురించీ పట్టించుకోవాలనిపించడం లేదు తను ఒక జడ పదార్థంలా తయారయ్యింది మనస్సు అలజడికి లోనయ్యింది ఇంకా రెండు మూడు పత్రికలు తనమీద అభిమానాన్ని విడవలేక తను ఎప్పుడు రాస్తే అప్పుడు వాటిని ప్రచురిస్తామంటున్నాయి ఇవాళ ఎలాగైనా రెండు, మూడు సీరియల్స్ తాలూకు ఇన్‌స్టాల్‌మెంట్ మేటర్ రాసి పంపించాలి'

వంట మనిషి తెచ్చిన కాఫీ తాగుతూ కుర్చీలో కూచుంది మందాకిని

ప్రేమ సిందువు, ప్రేమ సిందువు చుట్టూ ప్రేమ సింధువు తాలూకు నవలలు గుట్టలు గుట్టలుగా పడి వున్నాయి ఇవన్నీ పబ్లిషరు తనకి పంపించిన కాపీలు అప్పుడే మార్కెట్టులో ఈ కాపీలు దొరకడమే లేదు'

ఎంత ప్రాచుర్యం లభించింది ఈ నవలకి' క్రిందికి వంగి ఓ నవల చేతిలోకి తీసుకుంది మృదువుగా పెదవులకి ఆనించుకుంది జలజల కన్నీళ్ళు రాలాయి పుస్తకం మీదుగా

తన గుండె నిండిన ప్రేమ వెల్లువలా ప్రవహించి రూపుదాల్చింది ఇది తన నిర్మాణమా?"

ప్రేమ అనంతమైన సింధువులాంటిది కాని బ్రతుకు మాత్రం అందులో ఓ నీటిబొట్టు లాంటిది' మనిషి జీవిత పరిమాణంకంటే ప్రేమ పరిమాణం కోటి రెట్లు అధికమైనదని ప్రణయ జీవులు చెప్తారు ఎన్నో ప్రణయ కావ్యాలు విషాదాంతాలే అవుతున్నాయి పరువు ప్రతిష్ఠ అంటూ ప్రేమజీవులను విడదీస్తున్నారు చాలామంది పెద్దలు చిన్నవాళ్లు వాళ్ళు ఆడే జూదంలో పావులు అవుతున్నారు

ఒక్కసారి ఆమె అంతరంగంలో రామశర్మ మెదిలాడు ఒకనాటి అవదాని ఇప్పుడు రామశర్మగా మారాడా? ఇంత ఉన్నతిని ఎప్పుడు సంపాదించాడు?


జీవితాన్ని గురించి అవగాహన లేని రోజుల్లో అనంత ప్రణయ సాగరంలో తేలియాడారు తను అవదాని ఆ రోజులు వేరు ఆ బ్రతుకు వేరు స్వచ్ఛంద ప్రణయ సామ్రాజ్యానికి ప్రతీక తమ ప్రేమ పట్టం

అవదాని ఆనాడు అలా చేసి వుండకపోతే తను ఈపాటికి అతని ఇల్లాలయివుండేది' కాని అవదాని తొందరపాటు మనిషి ఉద్రేకపూరితుడు

ఇంతకీ అవదాని పెళ్లి చేసుకున్నాడో లేదో? తన తెలివితక్కువతనం కాని అతను బ్రహ్మచారిగా వుండాల్సిన కర్మ ఏం పట్టింది?

అవదానిని ఒకసారి కలుసుకోవాలి' మనస్సులో సన్నని ఆలోచన కదలాడింది

తల చిక్కు తీసుకుని వదులుగా జడ అల్లుకుంది నుదుట గుండ్రని పెద్ద



బొట్టు పెట్టుకుంది ఒత్తయిన జుట్టు చెవులను కప్పుతూ వుంటే వింత సోయగంతో వెలిగిపోతోంది మందాకిని

మమ్మీ హౌ ఆర్ యూ? అంటూ వచ్చింది హరిణి

ఇలారా మై స్వీట్ బేబీ' హరిణిని దగ్గరగా తీసుకుంది

హరిణి గువ్వలా ఒదిగిపోయింది తల్లి దగ్గర

మమ్మీ మనం ఎక్కడికైనా పిక్నిక్‌కి వెళ్దాం' గోముగా పలికింది హరిణి గొంతు

ఎందుకో మందాకినికి కూడా ఎక్కడికైనా వెళ్లాలనిపిస్తోంది తనకీ కొంత మార్పు కావాలి? అనుకుంది మనస్సులో

రేపే వెళ్దాం బేబీ' అంది ఉత్సాహంగా తల్లి ఇంత వేగంగా అంగీకరిస్తుంది అనుకోలేదు హరిణి

డాడీ' గట్టిగా అరిచింది

టై కట్టుకుంటూ వచ్చాడు రామవరావు డాడీ రేపు మనం పిక్నిక్ వెళుతున్నాం' మమ్మీ పర్మిషన్ ఇచ్చింది' అంది హరిణి

నువ్వూ, నేనూ వెళుతున్నామా బేబీ? నిరుత్సాహం ధ్వనించింది రామవరావు గొంతులో

కాదు డాడీ మమ్మీ కూడా వస్తోంది' అంది హరిణి తండ్రి ముఖంలోకి చూస్తూ

ప్రేమ సింధువు

మనం చాలా అదృష్టవంతులం బేబీ' అన్నాడు రామవరావు కళ్లజోడు సుతారంగా సర్దుకుంటూ ఆశ నిరాశలు తారట్లాడాయి అతని ముఖంలో భార్య ప్రవర్తన అతన్ని ఈమధ్య క్రుంగదీస్తున్నది

ఏం డాడీ అలా వున్నారు?

ఏం లేదు బేబీ' ఏదో కోర్టు వ్యవహారం ఆలోచిస్తున్నాను' అన్నాడు నెమ్మదిగా

ఈ పిక్నిక్‌లో తమతోపాటు సుధీర్ కూడా వుంటే ఎంతో బావుంటుంది' అనుకుంది హరిణి "కాని అదెలాసాధ్యం? తల్లి భద్రకాళి అవతారం ఎత్తుతుంది

ఇంతలో ఫోను గణగణమ్రోగింది మందాకిని ఫోను అందుకుంది అవతలనించి సుదాబిందు మాట్లాడుతోంది

హల్లో మందాకినీ ఎలా వున్నారు? ఈమధ్య మీ దగ్గరనించి ఎలాంటి ఉత్తరాలూ లేవు' ఒంట్లో బావుందా'

ఒంట్లో బావుంది' కాని మనస్సే ఏమీ బాగా లేదు' మందాకిని సమాదానం చెప్పింది

రామవరావు హరిణి ఒకరిముఖా లొకరు చూసుకున్నారు

క్షణకాలం అలావుండి వెంటనే లేచి అక్కడనించి వెళ్లిపోయాడు రామరావు

ఆ వెంటనే హరిణి కూడా వెళ్లిపోయింది కాలేజీ టైమ్ అయ్యిందంటూ

ఇవేవీ పట్టించుకోలేదు మందాకిని కొంతసేపు ఫోన్లో సుదాబిందుతో మాట్లాడి తరువాత కొన్ని కాగితాలు తీసుకుని టేబుల్ ముందుకు నడిచింది

తెలుగు వెల్లువకి సీరియల్ ఇన్‌స్టాల్‌మెంటు తయారు చెయ్యాలి' ఆమె చేతిలో కలం చకచక సాగిపోతోంది

కాలం జరిగి సాయంత్రం అయ్యింది

లేడీస్ క్లబ్ వాళ్లు ఏదో ఫంక్షనుకి ఆహ్వానించారు' వెళ్లాలి' అనుకుంటూ లేచి చక్కగా తయారయ్యి రోజ్‌కలర్ వెంకటగిరి చీర కట్టుకుని బయలు దేరింది

నల్లని తారు రోడ్డుమీద మెత్తగా సాగిపోయింది ఖరీదయిన ఫియట్ కారు


* * * * * * * * * * * *

కార్తీకమాసపు తొలి రోజులు ఉదయకాలపు మంచు గాలులు సరాల్ని జివ్వుమనిపిస్తున్నాయి

ఆ సమయంలో పుణ్యగిరి వైపుగానే ఫియట్ కారు సాగిపోతోంది

అది మందాకిని కారు

డ్రైవింగ్ సీట్లో రామవరావు కూర్చుని వున్నాడు



అతను ఊలు స్వెట్టరు తొడుక్కుని వున్నాడు తలకి మప్లరు కూడా చుట్టుకున్నాడు

వెనక సీట్లో మందాకిని హరిణి కూర్చున్నారు ఖరీదైన కాశ్మీర్ శాలువా కప్పుకుంది మందాకిని హరిణి మాత్రం ఫుల్‌స్వెట్టరు దరించింది

మమ్మీ అది చూడు, ఇది చూడు' అంటూ బైట ప్రకృతి దృశ్యాల్ని చూపిస్తోంది హరిణి

గడ్డిపోచలమీద జారిన తుషార బిందువులు ఎండ తాకిడికి కరిగి నీరవుతున్నాయి జీవితం కూడా ఇంతేనా? వేదాంతంతో కూడిన హాసరేఖ వెలిగింది మందాకిని పెదవులమీద

దూరంగా మంచు పొరలు విడవడుతున్న పుణ్యగిరి కనుపిస్తున్నది

విశాఖకు పుణ్యగిరి చాలా దగ్గర అయినా తను ఇంతవరకూ చూడలేదు కారణం ఇది అని చెప్పలేదు తను ఒక్కసారి ఏదో సినిమా షూటింగు వుందని తనని రమ్మంది సుదాబిందు కాని తను ఆ సమయంలో వెళ్లలేకపోయింది

పుణ్యగిరి మీదికి నేరుగా వెళ్లడానికి బస్సు రూట్ లేదు కొండపైకి రెండు మూడు మైళ్లు నడిచే వెళ్లాలి'

రోడ్డుమీద కారు పార్క్ చేశాడు రామవరావు మందాకినీ హరిణీ దిగారు

పదార్థాలన్నీ తయారుచేసి తరువాత బస్సులో పట్టుకొస్తానంది వంట మనిషి మాణిక్యమ్మ కాఫీ ఫ్లాస్కు మాత్రం బజానికి తగిలించుకుంది హరిణి

ముగ్గురూ కొండ వైపుగా నడుస్తున్నారు హరిణిలో ఉత్సాహం ఉరకలు వేస్తోంది

ఆ వయస్సు అలాంటిది' అనుకున్నాడు రామవరావు

మందాకిని మౌనంగా నడవసాగింది

భార్య ఉదాసీనం క్షణం క్షణం బాధ కలిగిస్తోంది

మందాకినీ నీ ఒంట్లో బాగాలేదా? అన్నాడు భార్య భుజం మీదుగా చెయ్యి వేస్తూ

ఒక్కసారి భర్త ముఖంలోనికి చూస్తూ తల దించుకుంది మందాకిని ఆమె నేత్రాలు జలజల అశ్రువులను స్రవించాయి

మందాకినీ' ఆశ్చర్యం, ఆవేదన ముప్పిరిగొనగా పలికాడు రామవరావు

నన్నేమీ అడగొద్దు ప్లీజ్' గబగబ అడుగులు వెయ్యసాగింది మందాకిని

సరే' మౌనంగా ఆమెను అనుసరించాడు రామవరావు

బాలభానుడు తూర్పు కొండమీంచి నిక్కి నిక్కి చూస్తున్నాడు ముందు హరిణి నడుస్తోంది వెనుక మందాకినీ, రామవరావులు నడుస్తున్నారు

సిరిసంపదలకు, మమతానురాగాలకి లోటులేని చిన్ని కుటుంబం తమది కలతలు, కల్మషాలులేని ఆ ప్రశాంత వాతావరణంలో చిన్న తుఫాను గాలులు వీచాయా? అనుకున్నాడు రామవరావు భార్య వైఖరి గమనించి

ఎందుకో మందాకిని బాధపడుతోంది' దీనికి తీర్పు కాలమే చెప్పాలి'

అలా కొండమీదికి ఎక్కుతూవుంటే ఎంతో థ్రిల్లింగ్‌గా వుంది

ఒకవైపు ముత్యాల సరాల్లాంటి జలపాతాలు, ఇంకొకవైపు ఎత్తైన కొండ చరియ, పేరు తెలియని వృక్షాలు, కొండమీంచి క్రిందికిచూస్తే కళ్లు తిరిగేలాంటి లోయలు, దూరంగా పచ్చని పంట పొలాలు ఎంతో మనోజ్ఞంగా వున్నాయి ఆ పరిసరాలు

కెమేరాతీసి ఏంగిల్స్ చూడసాగింది హరిణి మందాకినీ రామవరావులు హరిణికి వెనుకగా నిలుచున్నారు

కొండ దిగువగా కొంచెం దూరంలో ఓ బస్సు వచ్చి ఆగింది అందులోంచి బిలబిల లాడుతూ మనుష్యులు దిగసాగేరు

బ్యాగ్‌లోంచి బైనాక్యులర్ తీసింది హరిణి ఒక్కసారి దాన్లోంచి క్రిందికి చూసింది కాలేజీ లెక్చరర్స్, స్టూడెంట్స్ అంతా కొండ ఎక్కసాగారు

అదుగో సుధీర్' గట్టిగా అరిచింది హరిణి'

ఒక్కసారి హరిణి వైపు కోపంగా చూసి అంతలోనే చూపు మరల్చుకుంది మందాకిని

"డియర్! ఆ వయస్సు కేవలం జలపాతం లాంటిది' ఏమంటావు? అంటూ కొంటెగా చూశాడు రాఘవరావు భార్య భుజం మీదుగా చెయ్యివేసి

ఆ చెయ్యి విసురుగా తోసివేసింది మందాకిని

రామవరావు మనస్సు విప్పుక్కు మంచి

ముందు రామశర్మగారు ఆ వెనుక సుధీర్ ఇంకా కొంచరు అబ్బాయిలు నవ్వుకుంటూ ఎక్కుతున్నారు

రామశర్మగారి ప్రియ శిష్యుడు సుధీర్ ఆయన ఎక్కడుంటే అతను అక్కడుంటాడు

సుధీర్ అనుకోకుండా వచ్చాడు ఆశపోయిన తీర్థం ఎదురయ్యింది! హృదయం ఆనంద తరంగితమయ్యింది హరిణి కన్నులలో కోటి జ్యోత్స్నలు వెలిగాయి

తల్లీ తండ్రీ మౌనంగా నడుస్తున్నారు తమ పిక్నిక్‌లు ఎప్పుడూ ఇలాగే వుంటాయి

ఆవిడేమో పెద్ద రచయిత్రి ఈయనేమో అంతకంటే పెద్ద లాయర్ ఇద్దరూ ఎవరి ఆలోచనల్లో వాళ్ళు తేలిపోతూ వుంటారు

తల్లీ తండ్రీ తను ఈ ఎక్సక్‌ఏం థ్రిల్లింగ్‌గా వుంటుంది?

ఆలోచిస్తూనే నెమ్మదిగా అడుగులు వేస్తోంది హరిణి

బారెడు పొద్దెక్కింది నును వెచ్చని ఎంత శరీరాన్ని గిలిగింతలు పెట్టింది

ఇంతలో వంట మనిషి మాణిక్యమ్మ ప్యూన్ రంగయ్య వచ్చారు క్యారేజీలు టార్పాసులు అవీ పట్టుకుని

మాణిక్యమ్మగారు ఆయాసంతో రొప్పుతోంది మీరు ఈ కొండ ఎలా ఎక్కగలిగారు? అసలే భారీ మనిషి! అంటూ నవ్వింది హరిణి

అవును తల్లీ ఇదంతా నా కోసమే! అంటూ ఓ చోట చతికిలబడింది మాణిక్యమ్మగారు

అందరూ నవ్వారు

మాణిక్యమ్మ వంట బాగా చేస్తుంది అందరిచేతా కొసరి కొసరి తినిపిస్తుంది ఇంట్లో మనిషిలాగే మందాకినికి వంటింటి చాయలకెళ్ళే అవసరమే కలగదు! అందునా ఎప్పుడూ బిజీగా వుంటుంది

ఆ రోజు మాణిక్యమ్మగారు నిమ్మకాయ పులిహోర ఆవడ గులాబ్‌జామ్ మైసూరుపాక్ చేసి తీసుకు వచ్చింది

రెండు ఫ్లాస్కులనిండా కాఫీ, ఒక క్యారేజీతో ఇడ్లీ, చట్నీ పట్టుకున్నాడు రంగయ్య

కొండపైకెక్కి ఓ మంచి ప్రదేశం చూసుకుని వీళ్ళు ముగ్గురూ కూచున్నారు వాళ్ళకి కొంచెం దూరంలో పదార్థాలకి కాపలా కాస్తూ కూచున్నారు మాణిక్యమ్మ రంగయ్యలు

కాలేజీ వాళ్ళంతా మీదిక వచ్చి మైకులూ అవీ ఎరేంజ్ చేసుకున్నారు

కార్డ్స్ ఆడుదామా? అన్నాడు రామవరావు మనం ముగ్గురం అయితే ఏం బావుంటుంది? డాడీ సుధీర్‌ని పిలవనా?

పిలువు బేబీ!' భార్య అనుమతి తీసుకోకుండానే పర్మిషనిచ్చాడు రామవరావు

మందాకిని క్షణకాలం నొసలు చిట్లించి అంతలోనే సర్దుకుంది

పది నిముషాలలోనే సుధీర్‌ని వెంటపెట్టుకు వచ్చింది హరిణి

మందాకిని ఒక్కసారి అటు చూసింది సుధీర్ చూడ ముచ్చటగా వున్నాడు హరిణికి ఇలాంటి వాడైతే సరిపోతాడు! అనుకుంది ఒక్కసారి కాని అంతలోనే ఆమె మనస్సు మారిపోయింది

వాళ్ళు నలుగురూ కాఫీలు, టిఫిన్లు తీసుకున్నారు

కార్డ్స్ వేశాడు రామవరావు

నలుగురూ ఉత్సాహంగా ఆడుతున్నారు

ఒక వైపు మైక్‌లోంచి రికార్డ్స్ చెవులు బద్దలు చేస్తున్నాయి ఒక వుదుటున లేచింది మందాకిని ఆమె ముఖంలో విసుగు స్పష్టంగా కన్పిస్తోంది

శాలువాతీసి పక్కన పెట్టింది అలా లేచి దూరంగా నడవ సాగింది ఏమిటో ఆమె మానసిక స్థితి విచిత్రంగా వుంది ఈ రాగద్వేషాలకీ ఈ పరిసరాలకి అన్నిటికీ దూరంగా సాగిపోవాలని వుంది ఎక్కడికి?

డాడీ మమ్మీ ! హరిణి అంది

ఆవిడ ఒకపెద్ద రచయిత్రి! ఏ ఊహాలోకాలలో విహరిస్తున్నదో?

ఈ పిక్నిక్ ఆమెచేత ఎన్ని కళాఖండాల్ని సృష్టింపజేస్తుందో, మనం

ప్రేమ సింధువు

ముగ్గురం ఆడుదాం' అన్నాడు రామవరావు సుతారంగా కళ్లజోడు సర్దుకుంటూ

మందాకిని అలా నడిచి వెళ్లింది అది నిర్జన ప్రదేశం ఒక సెలయేటి ప్రక్కగా రాళ్లమీంచి దిగితే అక్కడే ఎంతో మనోజ్ఞంగా వుంటుంది జలజల ప్రవహిస్తోంది సెలయేరు మెల్లగా దిగసాగింది మందాకిని

కొన్ని రాళ్ళు జారుగా వున్నాయి

క్రిందికి దిగింది చుట్టూ మనోజ్ఞ వాతావరణం మీదికి చూస్తే ఎత్తైనకొండ తను అంతమీదనించి ఇంత క్రిందికి వచ్చిందా?

ఆలోచిస్తూ నిలుచున్న ఆమె చూపులు రక్కున ఓచోట ఆగిపోయాయి సెలయేటికి ఆవల గుబురుగావున్న పొదమాటున ఓ మానవాకారం కనుపిస్తున్నది

అటు కదిలింది మందాకిని

ఎవరో పురుషుడు కూర్చుని వున్నాడు అక్కడ తనలాగే ఒంటరితనాన్ని కాంక్షించి వచ్చి వుంటాడతను' అనుకుంది తను ఇక్కడవుంటే ఏం బావుంటుంది? అనుకుని అంతలోనే ఎవరూ? అంటూ ప్రశ్నించింది

అతను ఇటు తిరిగాడు

గతుక్కుమంది మందాకిని

అతను రామశర్మ

అవదానీ నువ్వా? ఇక్కడ ఇలా ఒంటరిగా?

గలగల నవ్వాడు రామశర్మ ఏం నువ్వు మాత్రం ఒంటరితనాని' కాంక్షించికాదా ఇంత దూరం వచ్చింది?

మౌనంగా తల వంచుకుంది మందాకిని

ఇద్దరిమధ్యా మౌనం రాజ్యం చేస్తోంది సెలయేటి గలగలలు మాత్రం మధుర మంజుల నిస్వనాలను ఒలికిస్తున్నాయి చుట్టుపక్కలనించి ఏవేవో వింత పక్షులు కిలకిల అరుస్తున్నాయి

రామశర్మ మందాకినివైపే చూస్తున్నాడు

మందాకిని చూపులికి కన్నీటి పొరలు అడ్డుపడుతున్నాయి

అవదానీ ఎలా వున్నావు? గద్గదస్వరంతో ప్రశ్నించింది మందాకిని

చూస్తున్నావుగా' సన్నని నవ్వు వెలిగింది రామశర్మ పెదాలమీద

'అంటే?"

హాయిగా వున్నాను

మందాకిని గుండె నెవరో పిండినట్టయ్యింది

అవదాని హాయిగా వున్నాడా?' ఎలా వుండగలుగుతున్నాడు? భర్త, బిడ్డ, చక్కటి సంసారం, సిరీ, సంపదా అన్నీ వున్న తను హాయిగా వుండగలుగుతోందా?

అవధానీ పిల్లలెందరు?

వెయ్యిమంది!

జోక్ చేస్తున్నావా?

నేను అధ్యాపకుణ్ణి' అందుచేత నాకు వెయ్యిమంది పిల్లలుండడం ఆశ్చర్యం కాదుగా'

ఐతే అవదానీ నువ్వు ?

అవివాహితుణ్ణి' ఈ ప్రపంచంలో నా అని చెప్పుకునేది ఏదీ లేదు' సన్నని నీటి తెర కదిలింది రామశర్మ కన్నులలో

అవదాని కూడా తనలాగే పెళ్లి చేసుకుని హాయిగా పిల్లా పాపలతో వున్నాడని భావించింది తను కాని అవదాని తన జీవితాన్ని నిర్ధకంగా చేసుకుని మోడులా జీవిస్తున్నాడు అవదానీ నిన్ను నువ్వే ఎందుకలా శిక్షించుకున్నావు? రామశర్మ ముఖంలోకి చూస్తూ ప్రశ్నించింది మందాకిని ఆమె గొంతులో ఆవేదన తొణికిసలాడింది

'నిజం చెప్పమంటావా గంగా? నాకున్నది ఒక్కటే మనస్సు' దాన్ని ముక్కలు చేసి ఇంకొకళ్లకి పంచలేను'

ఆ క్షణంలో ఎంతో ఉన్నతుడిగా కనుపించాడు రామశర్మ తన మనస్సు రెండుగా విభజించిందా? అసలు తను రాఘవరావుకి మనసిచ్చిందా? తనమీదవుండే పిచ్చి ప్రేమచేత అతనే సర్దుకుపోతున్నాడు దేవుడికి మారు రూపు రాఘవరావు' తను ఆ దేవుడికి ద్రోహం చేస్తోందా?

"ఏధైనా మాట్లాడు గంగా!" ఆ కొండలని ప్రకృతిని, జలపాతాల్నీ చూస్తూ అన్నాడు రామశర్మ

"చూడు అవధానీ మన బ్రతుకులు ఎలా తారుమారు అయ్యాయో? ఎన్ని ఆశా సౌధాలు నిర్మించుకున్నాం' ఎన్ని బాసలు చేసుకున్నాం, ఎన్ని కలలు కన్నాం' కానీ అవన్నీ ఇప్పుడు ఏమయ్యాయి? కాలంతోపాటు కరిగిపోయాయి' అవునా?"

వేదాంతిలా నవ్వాడు రామశర్మ

"నువ్వు నీదనే ఓ జీవితాన్ని ఏర్పరచుకున్నావుగా' ఇంక గతాన్ని తలపోయవలసిన అగత్యం ఏముంది గంగా? ఒకనాడు వెయ్యి ఆశలతో, శతకోటి ఊహలతో శిక్ష పూర్తి చేసుకుని ఊళ్లో అడుగు పెట్టాను' కాని ఏం జరిగింది?అప్పటికే నీకు పెళ్లి జరగడం ఒక బిడ్డ తల్లివి కావడం జరిగాయి!" "ఎంత నిరాశతో వేగిపోయానో తెలుసా? కాని నిన్ను ఒక మంచి వ్యక్తి వివాహం చేసుకున్నాడని తెలిసి చాలా సంతోషించాను' నా గంగైనా సుఖంగా ఉండాలని దేముడికి దణ్ణం పెట్టుకున్నాను' మరొక వ్యక్తికి నా జీవితంలో స్థానం ఇవ్వాలనిపించలేదు' ఇలా ఒంటరిగా మిగిలిపోయాను!"

"అవదానీ! ' ఒక్కసారి అతని ఒడిలో వాలిపోయింది మందాకిని

ఆమె వీపు నిమురుతూ వుండిపోయాడు రామశర్మ

ఇద్దరి కన్నులు ఏరులై ప్రవహించి ఒక్కటిగా కలిసిపోయాయి మహా సాగరంలోనికి సాగిపోతున్నాయి బాహ్య ప్రపంచంతో సంబంధం లేనట్టు ఉండిపోయారు వారిద్దరూ "గంగా" అంటే, "అవదానీ" అంటూ

"ఏమిటి బేబీ మీ మమ్మీ ఇంకా రాలేదు? ఏ నవలైనా రాస్తూ వుండిపోలేదు కద!" అంటూ సుధీర్‌తో హరిణితో కలిసి వెతుకుతూ ఇక్కడకు వచ్చిన రాఘవరావు ఈ దృశ్యం చూసి మ్రాన్పడిపోయాడు అతని ముఖంలో నీలి తెరలు జారాయి "తన బిడ్డ ముందర ఒక పరాయి కుర్రాడి ముందర తన బ్రతుకు ఎంత అపహాస్యంపాలయ్యింది' ఆ క్షణంలో తనను తాను నిలువునా కాల్చుకోవా లనిపించింది ఈ వయసులో తన పరువు ప్రతిష్ఠలన్నీ ఇలా మంట గలిసిపోతూ వుంటే తనెలా సహించగలడు? ఎలా భరించగలడు .?" కళ్ల జోడు చూపుడు వ్రేలితో సుతారంగా సర్దుకుంటూ వెనుదిరిగాడు రాఘవరావు

"రండి డాడీ వెళ్దాం!" హరిణి ఒక వైపు, సుధీర్ ఒక వైపు చేతులు పుచ్చుకు నడుస్తూ వుంటే అక్కడ నుండి కదిలాడు రాఘవరావు

6

రాఘవరావు ఈ మధ్య కోర్టుకెళ్లడం లేదు అనుక్షణం ఏదో ఆలోచిస్తూ తన గదిలోనే గడుపుతున్నాడు గడ్డం బాగా మాసింది తిండీ, నిద్రా సరిగ్గా ఉన్నాయో లేదోగాని, కళ్ళు మాత్రం బాగా లోతుకు పోయాయి సిగరెట్ మీద సిగరెట్ ముట్టించి దీర్ఘాలోచనలో మునిగిపోతూ వుంటాడు

"డాడీ మీరేదోలా అయిపోతున్నారు!" ఒకటి రెండుసార్లు అంది హరిణి

"నీ చదువు నువ్వు చూసుకో బేబీ! నీకవన్నీ ఎందుకు?" ఒకటి రెండు సార్లు కోప్పడ్డాడు

హరిణి లేత హృదయం గిలగిలలాడింది తండ్రి అలా అయిపోవడం భరించలేకపోతోంది సాధారణంగా ప్రతీ ఆడపిల్లకీ తల్లి దగ్గర చనువుంటుంది కాని తనకి? తండ్రే సమస్తం అతనికే విధమైన బాధ కలిగినా తను భరించలేదు

కాలేజీకి వెళ్లి వస్తోంది అప్పుడప్పుడు సుధీర్‌తో కూడా కలిసి సినిమాకో, షికారుకో వెళ్తోంది ఇదివరలో కసిరి కొట్టినా, విసిరి కొట్టినా సహించి ఊరుకొనే వాడు కాని ఇప్పుడు గొప్ప మానసిక సంఘర్షణకి లోనై బాధపడుతున్నాడు

"భగవాన్ ఏమిటీ జీవితం?" గుండె మీద పుస్తకం పెట్టుకుని ఇంటి పైకప్పుకేసి చూస్తూ అనుకుంది, హరిణి

అప్పుడు రాత్రి తొమ్మిది గంటల సమయం రోజూ తను నిద్రపోయే

ముందు"మమ్మీ స్వీట్ కిస్!" అని అడగటం పరిపాటి.

తల్లి నవ్వుతూ వచ్చి వెళ్ళిపోతుంది ముద్దిచ్చి. ఒక్కోసారి బిజీగా వుంటే "నువ్వు నిద్రపో బేబీ! నాకు చెయ్యిముులగా పని వుంది!" అంటుంది.

అయినా తనకు కోపం రాదు! తనకు తల్లి ముద్దిచ్చినప్పుడు, తండ్రి బుంగమూతి పెడతాడు. తల్లికి అతని బుగ్గ చూపిస్తాడు. ఆమె కళ్ళు ఎర్ర జేస్తుంది.

తను మాత్రం హాయిగా నిద్రలోకి జారిపోతుంది.

"నిన్నటి వరకు తమది స్వీట్‌హోమ్! కాని ఇప్పుడో!"

తలుపు కిర్రున చప్పుడయ్యింది.

"మమ్మీ వచ్చినట్టుంది. ఎన్నాళ్ళకి తన గదిలోకి వచ్చింది మమ్మీ! ఇప్పుడు మమ్మీతో అసలు మాట్లాడకూడదు!" వెనుదిరిగింది హరిణి.

ఎంతకీ అలికిడి వినపడకపోయేసరికి మళ్ళీ ఇటు తిరిగింది. ఎదురుగా కర్టెన్ తొలగించి ద్వారాన్ని రెండు చేతులతో పట్టుకుని నిలుచున్నాడు రాఘవరావు. అతను దీనంగా వున్నాడు. ముఖంలో నీలి నీడలు కదలాడుతున్నాయి. పెదవులు పొడారి వున్నాయి.

హరిణి హృదయం దేవినట్టయ్యింది.

ఒక్కసారి లేచి మంచం మీద కూచుంది. "రండి డాడీ! అక్కడే నిలబడిపోయారేం?" అంది తండ్రి వంక ఆప్యాయంగా చూస్తూ.

రాఘవరావు వచ్చాడు. హరిణి పక్కన కూచున్నాడు.

ఇది వరకు ఎంతో సరదాగా వుండేవాడు తండ్రి. నవ్వుతూ నవ్విస్తూ ఎంత కలుషిత వాతావరణాన్ని అయినా తేలికపరుస్తూ వుండే వాడు. కాని ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి.

ఎంతో సేపు మౌనంగా కూచున్నాడు రాఘవరావు. హరిణి తండ్రి ఒడిలో




ప్రేమ సింధువు

తల పెట్టుకుని పడుకుంది ఇంతలో ఏదో జ్ఞప్తికి వచ్చిన వాడిలా అన్నాడు రాఘవరావు "అన్నట్టు చెప్పడం మరిచాను! రేపటినించీ రామశర్మగారు వస్తానన్నారు బేబీ!"

"రామశర్మగారా? వద్దు డాడీ!" అంది హరిణి హృదయంలో సన్నని అగ్నిజ్వాల కదలాడగా

నవ్వాడు రాఘవరావు "బేబీ నువ్వు చిన్నదానివి! నీకు లోకం తెలియదు! రామశర్మగారు మంచి విద్యా బోధకులు! ఆయన కోచింగు నీకెంతైనా అవసరం!" అన్నాడు

"కాని ఆయన ?"

"నువ్వు మరేమీ మాట్లాడకు బేబీ! నిద్రపో!" అంటూ అక్కడ నుండి కదిలాడు వెళ్ళడానికి

"నిద్ర రావడం లేదు డాడీ!"

"జోలపాడమంటావా బేబీ?"

మౌనంగా వుండిపోయింది హరిణి

ఆ రాత్రి వ్యధాభరితంగా గడిచింది

*   *   *   *   *

రాత్రి పన్నెండు గంటలయ్యింది వెన్నెల పుచ్చ పువ్వులా కాస్తోంది

ఆ సమయంలో మేడ మీద నిలబడి ప్రకృతి పరిశీలన చేస్తోంది మందాకిని ఆమెకి అది అలవాటే ఏదైనా రచన కొనసాగిస్తున్నప్పుడు దాని తాలూకు ఆలోచనలతో అలా ఒంటరిగా మేడ మీద తిరుగుతూ వుంటుంది

ఇది తెలిసిన రాఘవరావు ఆమెకి ఎలాంటి ప్రతిబంధకమూ కలుగజేయ డు

కాని రాఘవరావు ఆమె కలిసి మాట్లాడుకొని రెండు మూడు నెలలయ్యింది ఆలోచనల మధ్య మౌనంగా వుండిపోతున్నాడు రాఘవరావు గతానికీ వర్తమానానికీ మధ్య కొట్టుమిట్టాడుతోంది మందాకిని

చల్లని పిల్ల తెమ్మెర ఒంటిని సోకగానే హాయిగా ఫీలయ్యింది మందాకిని

ఈ మధ్య తనకి రచనలు చేయాలనిపించడంలేదు తను అస్త్ర సన్యాసం చేసిందా? ఊపిరి తీసుకోవడానికి కూడా టైము లేని బిజీ రైటర్ తను కాని ఇప్పుడు ?

తెల్లని చందమామని నల్లని మబ్బులు కమ్మివేశాయి

ఈ మబ్బులు విడివడతాయా? వర్షం వచ్చే సూచనలు కనుపిస్తున్నాయి

తనకు వెన్నెలంటే ఎంతో ఇష్టం ఒకనాడు ఈ వెన్నెలలోనే అవధానిని వెతుక్కుంటూ బయలుదేరింది అవధాని ఎక్కడా కనిపించలేదు



రాయుడిగారి కొడుకు హరిప్రసాద్ తనని కాటు వెయ్యబోయాడు కాని ఎక్కడనించి వచ్చాడో అవధాని హరిప్రసాద్‌ని ఎదిరించాడు ఆ పెనుగులాటలో హరిప్రసాద్ బుర్ర ఓ పెద్ద రాయికి గుద్దుకుంది అక్కడికక్కడే అతని ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి పర్యవసానం అవధానికి జైలు శిక్షపడింది ఆ విధంగా దూరమయ్యాడు అవధాని తనకు

మందాకిని చెంపల మీదుగా జల జల కన్నీరు స్రవించింది

తమ ఊరు, దుర్గ గుడి, నీలి సముద్రం, అన్నీ గుర్తుకు వచ్చాయామెకి ఆనాడు అలా జరిగి వుండకపోతే ఈనాడు తను తన ప్రేమ సామ్రాజ్యంలో తేలియాడుతూ వుండేది

కాని విధి వికటాట్టహాసం చేసింది

జీవితానికి సమగ్రమైన అవగాహన లేని రోజుల్లోనే రాఘవరావు ఇల్లాలయ్యింది తనని, తన ప్రేమ కథని అందరూ అవహేళన చేశారు తన మాటకి విలువ నివ్వలేదు ఈ ప్రేమా దోమా అనేవి వట్టి బూటకాలన్నారు ఇవన్నీ వయసు ఆకర్షణలన్నారు "కాని తను ఆ ప్రేమ కథను మరిచిపోగలిగిందా?" ఇన్నాళ్ళూ అంతర్వాహినిగా ప్రవహించిన ఆ ప్రేమ సిందువు, ఇప్పుడు మళ్ళీ ఉరకలు పరుగులతో, తరంగ విజృంభణతో చెలియలి కట్ట దాటడానికి సిద్ధపడుతోంది

"సిందువు చెలియలి కట్ట దాటితే ప్రళయం సంభవించదూ?" మస్తిష్కం మొద్దుబారసాంది

వివేకం నశించి ఆ స్థానంలో ఏదో విప్లవం చోటు చేసుకుంది ఏదో జ్ఞప్తికి వచ్చిన దానిలా క్రిందకు దిగి తన గదిలోకి వచ్చింది డ్రాయరు సొరుగు లాగి ఓ కాగితం తీసి చూసింది అడ్రసు సరిగ్గానే వుంది

నీరవ నిశ్శబ్దం వెంకటగిరి జరీ చీరని తల మీంచి నిండుగా ముసుగు వేసుకుంది నెమ్మదిగా మేడ మెట్లు దిగింది

ఆ వెనుకే ఏవో అడుగులు ఆమెను అనుసరిస్తున్నాయని ఆమెకు తెలియదు

గ్యారేజ్ లోంచి కారు బైటికి తీసి స్టార్ చేసింది

ఆ నిశి రాత్రిలో మెత్తని తారు రోడ్ను మీదుగా కారు సాగిపోయింది

అంత వరకు ఆమెను అనుసరించిన కాళ్ళు రక్కున ఆగిపోయాయి "మమ్మీ ఎక్కడికి వెళ్ళినట్టు?" అనుకుంటూ వెనుదిరిగింది ఆ ఆకారం ఆమె హరిణి

ఆ చిన్ని హృదయం గిల గిల కొట్టుకుంది "అసలు మమ్మీ ఉద్దేశ్యం ఏమిటి? ఆమెఎందుకిలా తయారయ్యింది ఇది ఏ ప్రళయానికి నాంది?" ముఖంలో అనేక భావాలు కదలాడుతుండగా మెల్లగా మేడ మెట్లు ఎక్కసాగింది

మేడపై మెట్ల మీద సిగరెట్ తాగుతూ నిలబడి వున్నాడు రాఘవరావు

తండ్రిని చూసి గతుక్కుమంది హరిణి "నిద్ర రాకపోతే అలా తోటలో కెళ్ళాను డాడీ!" అంది అతి సాధారణంగా

తండ్రి తననే గుచ్చి చూస్తున్నాడు తను సి ఐ డి పని చేస్తోందని అతనికి కోపంగా వుంది

క్షణ కాలం అలా నిలబడి తన గదిలోకి పారిపోయింది హరిణి రాఘవరావు అలా ఎంతసేపు నిలబడిపోయాడో అతనికి తెలుసు

7

రామశర్మ రాఘవరావు ఇంటికి రెండు మూడుసార్లు వచ్చాడు హరిణికి పాఠాలు బోధించడానికి

హరిణి శ్రద్ధగా వింటోంది

అతను పాఠాలు చెప్తూ మధ్యలో ఏదో ఆలోచిస్తూ వుండిపోతాడు

"మాస్టారూ!" అంటూ మళ్ళీ అతన్ని ఈ లోకంలోనికి తీసుకు వస్తుంది హరిణి

ఒకటి రెండుసార్లు "గంగా! గంగా!" అంటూ హరిణి కళ్ళల్లోకి చూస్తూ ఉన్మాదిలా ప్రవర్తించసాగాడు

రామశర్మ ఈ వింత ప్రవర్తనకి ఆశ్చర్యపోతోంది హరిణి అసలు రామశర్మగారి ఉద్దేశ్యం ఏమిటి? ఆ రోజు పుణ్యగిరిలో సంఘటన గుర్తొచ్చింది రామశర్మగారు, తన తల్లి మందాకిని బాహ్య ప్రపంచాన్ని విస్మరించి మరి

ఊహించలేకపోయింది హరిణి

ఆ రోజు జరిగిన సంఘటన గురించి సుధీర్ కూడా తనని ఏమీ ప్రశ్నించలేదు చాలా హుందాగా ప్రవర్తిస్తున్నాడు సుధీర్ ఔన్నత్యం చూస్తూ వుంటే తనకెంతో ముచ్చటగా వుంది

ఈ విషయాన్ని గుర్చి తనూ తండ్రీ ఏమని మాట్లాడుకుంటారు? ప్రతీ విషయాన్నీ స్నేహితుల్లా మాట్లాడుకునే తాము ఈ విషయంలో మాత్రం మూగవారిలా ఉండిపోతున్నారు

కాల వైపరీత్యం అంటే ఇదే కాబోలు? ఎదిగీ ఎదగని ఆ మనస్సులో వెయ్యి ఆలోచనలు కదలాడుతున్నాయి

"డాడీ మనం ఎక్కడికైనా దూరంగా వెళ్ళిపోదాం!" ఓ రోజు తండ్రితో అంది హరిణి

వేదాంతిలా నవ్వాడు రాఘవరావు

"డాడీ!" అతని వైపు అలా చూస్తూండిపోయింది హరిణి

ఆమె తల నిమురుతూ వుండిపోయాడు రాఘవరావు కూడా

ఓ రోజు సాయంత్రం ఇంట్లో బోర్‌గా వుందని కాలేజ్ నుంచి రాగానే బీచ్‌కి బయలుదేరింది హరిణి

అప్పుడప్పుడు తన కోసం బీచ్‌లో వెయిట్ చేస్తూ వుంటాడు సుధీర్ ఆ ఆశతోనే ఈ రోజు కూడా బయలుదేరింది కాని సుధీర్ ఎక్కడా కనుపించలేదు. అలా సముద్రం ఒడ్డున నడవసాగింది

సంధ్య ఎర్ర చీర సింగారించుకుంటోంది ఇసుకలో నడుస్తూ వుంటే కాళ్ళు పీకుతున్నాయి హరిణికి "సుదీర్ వస్తే బావుణ్ను!" అనుకుంది ఓసారి వాచ్‌కేసి చూసుకుంటూ

కాని సుధీర్ రాలేదు

విసుగొచ్చింది

ఇసుకలో ఓ చోట కూలబడింది హరిణి మెల్ల మెల్లగా చీకట్లు వ్యాపిస్తున్నాయి చేతిలో ఇసుక తీసి మళ్ళీ క్రిందికి జారవిడుస్తున్నది

అంతలో మళ్ళీ నలు వైపులా పరికించసాగింది అలా పరిశీలిస్తున్న ఆమె కళ్ళు రక్కున ఓ చోట ఆగిపోయాయి దూరంగా నీటికి దగ్గరగా ఓ మగ ఓ ఆడ కూర్చుని వున్నారు

అవి తనకు చిరపరిచితాలైన పోలికలలా అనిపిస్తున్నాయి "వారు ఎవరై వుంటారు?" ఒకరు తన తల్లి మందాకిని ఇంకొకరు ఆయన రామశర్మగారు "ఎంత తెగింపు! తన గుండెలో ఆరని చిచ్చు రగులుకుంటోంది!" కొద్ది రోజుల క్రితం సుదీర్ అన్నాడు "అర్ధరాత్రి మీ మమ్మీ, రామశర్మగారింట్లోకి వెళ్ళటం చూశాడు తను"అని

అతడి చెంప చెళ్ళుమనిపించింది తను

చెంప పట్టుకుని క్షణ కాలం వుండిపోయి తిరిగి అన్నాడు సుధీర్, "అవును హరిణీ! నేను మా అక్కయ్యని ట్రైన్ ఎక్కించి తిరిగి వస్తున్నాను! ఆ సమయంలో మందాకినిగారు, రామశర్మగారి ఇంట్లోకి వెళ్లారు సందేహం తీరక వీదిలో పార్క్ చేసి వున్న కారు చూశాను అది మీ మమ్మీగారి కారో" అంటూ

తను సిగ్గుతో తల వంచుకుంది

"కాని ఇప్పుడు ఏం జరిగింది?"

హరిణిలో దుఃఖం ఉవ్వెత్తుగ ఎగిసి పడుతోంది

లేచి నిలుచుంది పంజాబీ డ్రస్ మీద వేసుకున్న చున్నీ తీసి తల మీంచి వేసుకుని ఓ కొస మెడకి చుట్టుకుంది

ఆమె అడుగులు భారంగా పడుతున్నాయి ఎవరెవరో పక్క నుంచి నడిచి పోతున్నారు ఎవరెవరివో మాటలు స్పష్టాస్పష్టంగా వినిపిస్తున్నాయి

"ఆమె ప్రఖ్యాత రచయిత్రి మందాకిని కదూ?"


"అవును! ప్రేమ సింధువు రచయిత్రి!"

"ఆ ప్రక్కన వున్న ఆయన ఎవరు?"

"ఏమో?"

"ఆమె భర్తా?"

"కాదు! ఆమె భర్త పేరు మోసిన లాయర్! పచ్చగా హుందాగా వుంటాడు!"



ప్రేమ సింధువు

అయితే ఈ అన్న్యాన్యగాబెయరు 'ఆమె ఎప్పార్ కాలోలు'

పగలబడి నవ్వుకున్నారు వాళ్ళు

తేళ్ళూ, జెర్రులు ఒంటి మీద పాకుతున్న అనుభూతి కలిగింది హారిణికి

మెల్లగా నడుస్తోంది

ఎదురుగా సుదీర్ కనుపించాడు

"సుదీర్ ఎంత సేపయ్యింది నువ్వు వచ్చి?'

"చాలాసేపైంది!"

'ఇంత వరకూ నాకు కనుపించలేదేం?' అతనికి చేరువగా వస్తూ ప్రశ్నించింది?

'నిన్ను బాధ పెట్టడం ఇష్టం లేక!"

"సుదీర్!' అంటూ అతని గుండెలో ఒదిగిపోయి వెక్కి వెక్కి ఏడ్చింది హారిణి

సుదీర్ ఏదో గ్రహించిన జ్ఞానిలా వుండిపోయాడు

కొద్ది క్షణాల తరువాత హారిణిని ఇంటి వరకు దింపేసి, తనదారిని తాను పోయాడు సుదీర్

* * * * *

కాలం వేసే పరుగు పందెంలో మారి కొన్ని రోజులు వారాలూ, నెలలూ గడిచిపోయాయి

ఇప్పుడు మందాకిని పూర్తిగా రచనా వ్యాసంగాన్ని విడిచి పెట్టింది ఏదో భావ సమాధిలో వుండిపోతోంది అనుక్షణం


సాదారణంగా తన గది విడిచి రాదు ఒక వేళ వచ్చినా భర్తతో, కుమార్తెతో ఏమీ మాట్లాడదు

జీవితం ఎంత విచిత్రమైనది?

నిన్నటి వరకు నవ్వుల జల్లులు కురిసిన ఇంట్లో ఇప్పుడు కేవలం శూన్యం ఆవరించుకుంది

ఆ ఇంట్లో ముగ్గురివీ మూడు తోవలైపోయాయి ఇప్పుడా ఇంట్లో ఫోను గణగణలు వినిపించడం లేదు ఆమె ఇంటర్వ్యూ కోసం పడిగాపులు పడే ఎడిటర్లుగాని, పబ్లిషర్లు కాని, నిర్మాతలుగాని లేరు పాఠకుల దగ్గర నుండి ఉత్తరాలే రావడం లేదు ఇది వరకు గది నిండా గుట్టలు గుట్టలుగా పడి వుండేవి ఉత్తరాలు

అంత పెద్ద రచయిత్రికి ఓ సెక్రెటరీ వుండటం సహజం కాని మందాకిని మాత్రం సెక్రటరీని ఏర్పాటు చేసుకోలేదు అన్ని బాధ్యతలూ తనే నిర్వహించు-



-కునేది

కాని ఇప్పుడు ఇలా ఒక మూగపోయిన వేణువులా, శృతి తప్పిన వీణలా తయారయ్యింది ఆమె బ్రతుకు

ఇప్పుడు తరచూ రామశర్మ, మందాకినీ కలుసుకుంటున్నారు చాలామంది కళ్ళబడ్డారు కూడా

అక్కడక్కడ గుస గుసలు బయలుదేరాయి తల్లి ఈ వింత ప్రవర్తన జుగుప్సని కలిగిస్తోంది హారిణికి "దేవుడిలాంటి తన తండ్రిని మోసగిస్తున్నదా తల్లి? పాల కడలి లాంటి తండ్రి జీవితంలో విష బిందువులను చిలికిస్తున్నదా?

ఆ తండ్రీ బిడ్డలకు రాత్రి నిద్రే కరువయ్యింది ఆ రోజు హారిణి ఇంటికి వచ్చేసరికి తల్లి గదిలోంచి మాటలు ఏవో వినిపిస్తున్నాయి

ఇంట్లో తండ్రి వున్నట్టు లేదు

మాటల్ని శ్రద్ధగా ఆలకించసాగింది

"అవదానీ నన్ను ఎక్కడికైనా తీసుకుపో! ఈ జీవితం వద్దు! ఈ కట్టుబాట్లూ వద్దూ! ఏమీ వద్దూ!" ఉన్మాదిలా మాట్లాడుతోంది మందాకిని

"గంగా ఒకప్పుడు మనిద్దరం ప్రేమించుకున్న మాట వాస్తవం! బ్రతికి వున్నన్నాళ్ళూ ఒకటిగానే వుందామనుకున్న మాట నిజం! కాని మన దారులు వేరయ్యాయి! ఈ జన్మకి ఇంత కంటే గత్యంతరం లేదు! కాని మళ్ళీ జన్మ అంటూ వుంటే మనని ఒక్కటిగా చెయ్యమని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను!"

"నువ్వు ఒకనికి ఇల్లాలివి! ఒక బిడ్డకి తల్లివి! ఈ సంగతి మరిచిపోతున్నావు గంగా!" వేదన మిళితమై వుంది రామశర్మ గొంతులో

"వేదాంతం బోధిస్తున్నావా అవధానీ?"

"వేదాంతం కాదు! జీవిత సత్యం చెప్తున్నాను!"

నిరసనగా నవ్వింది మందాకిని

"పిరికివాడివి! ప్రేమకి నిర్వచనం తెలియని మూర్ఖుడివి! ఎంత నిర్బంధంగా ఈ జీవితంలో నికి అడుగు పెట్టానో తెలుసా!" దుఃఖం ఉబికి వస్తూండగా అంది మందాకిని

"నా ప్రేమకి నువ్వు ఏ పేరు పెట్టుకున్నా అభ్యంతరం లేదు! ఎన్నో సంఘటనలకి సజీవ రూపకల్పన చేసిన నువ్వే ఇలా మాట్లాడుతూ వుంటే నాకు ఆశ్చర్యంగా వుంది! జీవితాన్ని గురించిన సరియైన అవగాహన నీకు లేదు! గంగా ఈ దారులు మరి కలుసుకోవు! ఇవి సమాంతర రేఖలు! పైగా మన వయస్సులు కూడా పటమటకి జారిపోతున్నాయి!"

"అవదానీ నేను ఇది భరించలేను! ఈ చరమాంకంలో నీ సన్నిధిలోనే నా బ్రతుకు గడిచిపోవాలి!"

మరి రామశర్మ మాటలు వినపడలేదు తలుపులు తెరుచుకుని బైటకు వచ్చాడు హారిణి అతనికి కనుపించకుండా పక్కకి తప్పుకుంది

అతను వడి వడిగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయాడు స్థాణువులా నిలుచుండిపోయింది హారిణి

8

ఉదయం తొమ్మిదిన్నర గంటల సమయం కాలేజీకి వెళ్ళే స్టూడెంట్సుతో రోడ్లన్నీ సందడిగా వున్నాయి

బ్రతుక్కి ఆనందాన్నీ, ఆహ్లాదాన్నీ కలిగించేది కాలేజీ ఒక్కటేనేమో?

హారిణి పుస్తకాలు చేతపట్టుకుని వడివడిగా నడుస్తోంది

ఇంట్లో స్వంత కారున్నా కాలేజీకి నడిచే వెళ్తుంది హారిణి అది ఆమెకు అలవాటు దర్పం, డాబూ అంటే ఆమెకు అసహ్యం

కాలేజీకి కొంచెం ముందే కనుపించాడు సుధీర్

"సుధీర్ నాకోసమే ఎదురు చూస్తున్నావా?" ఉత్సాహంగా ప్రశ్నించింది హారిణి

మౌనంగా తల వంచుకున్నాడు సుధీర్

"ఏం సుధీర్ అలా వున్నావు?" సుధీర్ భుజం తట్టి ప్రశ్నించింది హారిణి

"ఏం లేదు హారిణీ! మనం కాలేజీకి వెళ్ళవద్దు! పద పోదాం!" అన్నాడు

"ఏం?"

"నేనేమీ చెప్పలేను హారిణీ! ఈ రోజు కాలేజీకి వెళ్ళకపోతేనే మంచిదని నా అభిప్రాయం!" అన్నాడు ఎటో చూస్తూ

మనస్సులో ఏదో బావం కదలాడగా "మనం ఈరోజుకు కాలేజ్‌కి వెళ్ళి తీరాల్సిందే సుదీర్!" అంటూ ముందుకు నడిచింది హరిణి

ఆమెను అనుసరించాడు సుదీర్

కాలేజ్ ముందు గుంపుగా చేరి ఏవేవో మాట్లాడుకుంటున్నారు స్టూడెంట్స్

ఆ గుంపుని తప్పించుకుని అటు వైపుగా వెళ్ళిన హరిణి త్రుళ్ళిపడింది అక్కడ గోడల నిండా అసభ్యకరమైన బొమ్మలు అసభ్యకరమైన రాతలు కనుపించాయి

"తాతయ్య పెళ్ళి!" అంటూ గోడ మీద తాటికాయలంత అక్షరాలతో రాసి వుంది

ఇంకా "ప్రఖ్యాత రచయిత్రి మందాకినిగారితో తెలుగు లెక్చరర్ రామశర్మగారి ప్రేమాయణం"

"అవురా! ఏమి ఈ కాల వైపరీత్యం?" అంటూ బుగ్గలు నొక్కుకున్నారు ఓ స్టూడెంట్ చిన్న హాస్యాన్ని మేళవించింది

"అందాలబామ హరిణి మీద కన్ను వెయ్యకుండా, ఆమె తల్లికే ఎసరు పెట్టాడురా గురుడు!" ఇంకొకడు అన్నాడు

ఒక్క క్షణం కూడా అక్కడ వుండలేకపోయింది హరిణి గిర్రున వెనుదిరిగింది

ఆమె వెనుకే బయలుదేరాడు సుదీర్

దార్లో రామశర్మ ఎదురైనా ఆ ఇద్దరూ విష్ చెయ్యలేదు

హరిణి అడుగులు బరువుగా పడుతున్నాయి దుఃఖోద్వేగంతో గుండె వేగంగా కొట్టుకుంటోంది నీరు నిండిన కనులకి దారి అగమ్యగోచరంగా వుంది

"అది రోడ్డు కాకపోతే సుదీర్‌ని వాటేసుకుని వుండేది! తనకి సుదీర్ దగ్గర ఓదార్పు లభిస్తుంది దుఃఖోపశమనం లభిస్తుంది కాని సుధీర్ మాత్రం వయస్సులో ఏమంత పెద్దవాడు? తనకంటే ఒకటి రెండు ఏళ్ళు మాత్రం వయసులో పెద్ద వాడైవుంటాడు "

ఎందుకో సుధీర్ ముఖం చూడాలంటే సిగ్గుగా వుంది తల్లి అనే పదానికి ఓ పవిత్రమైన అర్థం వుంటుంది కానీ తన తల్లి విషయంలో అది లోపించింది! విధి వైపరీత్యం అంటే ఇదే కాబోలు?

సన్నని వేదాంతం చోటు చేసుకుంది ఆమె అంతరంగంలో

ఎందుకో ఇంటికి వెళ్లాలనిపించలేదు

"సుధీర్ ఏ మార్నింగ్‌షోకి అయినా వెళ్ళిపోదాం!" అంది

"ఒద్దు! మా ఇంటికి పోదాం!" అన్నాడు సుదీర్

ఎప్పుడు తన ఇంటికి తీసికెళ్లమన్నా ఏవో కారణాలు చూపించేవాడు సుధీర్ కాని ఈ రోజు తనని ఆహ్వానిస్తున్నాడు

అతని వెంటే అతని ఇంటికి నడిచింది

ఇంట్లోకి అడుగు పెడుతూనే "అమ్మా ఎన్నాళ్ళుగానో మన ఇంటికి తీసుకు వస్తానంటున్నానే హరిణిని ఆమె ఈ అమ్మాయే!" అంటూ ఓ నడి వయస్కురాలికి పరిచయం చేశారు సుధీర్

హరిణి ఆమెకి నమస్కరించి అక్కడే వున్న సోఫాలో కూర్చుంది

"బంగారు బొమ్మలాంటి ఆ పిల్ల తమ కోడలైతే ఎంతో బావుంటుంది!" అన్న భావం ఆమె ఎదలో కదలాడినా, బైటికి మాత్రం గంభీరతని సడలనివ్వలేదు

"అమ్మా మా ఇద్దరికీ వడ్డించు!" అన్నాడు సుధీర్ డైనింగ్ హాల్లోకి నడుస్తూ ఎందుకో ఆ రోజు హరిణి భోజనం చేసి రాలేదనిపించింది అతనికి

ఆమె కొసరి కొసరి తినిపిస్తూ వుంటే కడుపు నిండా భోజనం చేసింది హరిణి

"తన తల్లి ఎప్పుడైనా ఇలా తినిపించిందా?"

సుధీర్ తల్లి ధనవంతురాలు సుధీర్ పుట్టిన కొద్ది రోజులకే భర్త మరణిస్తే అప్పటినించీ కంటికి రెప్పలా కాపాడుతోంది సుధీర్‌ని

సుధీర్ ఏది అడిగినా లేదనడం ఆమెకి చేతకాదు

సాయంత్రం వరకూ అక్కడే వుండి యింటికి బయలుదేరింది హరిణి.

* * * * *

బీచ్‌లో జనం పలుచబడుతున్నారు. రాత్రిచాలా పొద్దుపోయింది

నిశాకాంత నీలాల నింగిలో చుక్కల ముగ్గు పెడుతోంది ఆ సమయంలో రామశర్మ ఒడిలో తల పెట్టుకుని పడుకుని ఆకాశపు సొయగాలు తిలకిస్తోంది మందాకిని

నిర్మానుష్యంగా తయారయింది ఆ ప్రదేశమంతా

ఒక్క సముద్రపు హోరు తప్ప మరేమి వినిపించటం లేదు

"గంగా నువ్వు ఇలా వచ్చినందుకు రాఘవరావుగారు బాదపడతారు! నువ్వెళ్ళు!" అన్నాడు రామశర్మ మందాకినిని లేపుతూ

"అవదానీ సమాజపరంగా రాఘవరావుగారు నా భర్త! రాగం వుందో లేకో ఆయనతో కాపురం చేసిన దానికి ఫలితంగా బిడ్డ తల్లినయ్యాను! అంత మాత్రం చేత ప్రేమని విడిచిపెట్టాలా? ఇలా నిన్ను చూస్తూ యుగాలు గడిచిపోనీ అవధానీ!" అతని మెడ చుట్టూ రెండు చేతులు వేస్తూ అంది మందాకిని

మౌనంగా వుండిపోయాడు రామశర్మ రామశర్మలో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి


"తను ఉద్యోగ రీత్యా ఈ ఊరు రావడం పొరపాటైందా? తను ఏనాడో పోగొట్టుకున్న పెన్నిధానం మళ్లా తన కళ్ల పడింది! కాని అది తనకు అందుబాటులో లేదు అది ఇంకొకరి ఆదీనంలో వుంది ఇప్పుడు తన కర్తవ్యం?"

"అవదానీ ఏమిటి ఆలోచిస్తున్నావు?"

"ఏం లేదు!"

"అవధానీ మనిద్దరం ఇలా ఎక్కడికైనా పారిపోదామా?" ఉన్మత్తురాలిలా ప్రశ్నించింది మందాకిని

గల గల నవ్వాడు రామశర్మ



"మరి కొన్నాళ్ళు పోనీ గంగా కాషాయ వస్త్రాలు కట్టుకుని మరీ పారిపోదాం!"

"హేళనగా వుందా అవధానీ?"

"లేదు! జీవిత సత్యం చెప్తున్నాను ఒకనాటి మన ప్రేమసామ్రాజ్యం విచ్ఛిన్నమయ్యింది! కాలగమనంలో బ్రతుకు బాటలు వేరయినాయి! మనస్సులు కరుడు కట్టి చైతన్యాన్ని కోల్పోయాయి బ్రతుకులు పటమటికి జారిపోతున్న ఈ తరుణంలో మనం ఏ పని చేసినా హాస్యాస్పదంగా వుంటుంది గంగా! అందుచేత నన్ను మరచిపో! సుఖవంతమైన నీ సంసార జీవితాన్ని నందన వనం చేసుకో! అనుక్షణం మనం ఇలా కలుసుకోవడం అంత మంచిది కాదు! నేను ట్రాన్స్‌ఫర్ అప్లయి చేశాను అది వస్తే ఏ దూర తీరాలకో వెళ్లిపోతాను తియ్యగా సాగిపోతున్న నీ సంసారిక జీవితంలోకి అపశృతిలా వచ్చిన నన్ను నేనే నిందించుకుంటున్నాను ఓ విధంగా సిగ్గు పడుతున్నాను కూడా!"

"అవధానీ ఒకనాటి మన ప్రేమ కథని మరిచిపోయావా?"

"అది కరిగిపోయిన కల!"

"అది తిరిగి చిగురించకూడదా!"

"అది అడియాసే అవుతుంది!"

మందాకిని మాట్లాడలేదు రామశర్మ ఒడిలోంచి లేచి కూచుంది వాతావరణం స్తబ్దంగా వుంది

ప్రేమ సింధువు

"ఇంక మనం వెళ్దాం!" అన్నాడు రామశర్మ

అతన్ని మౌనంగా అనుసరించింది మందాకిని కారు కదిలే వరకూ వుండి, తన రూమ్ వైపు నడిచాడు రామశర్మ

9

"మమ్మీ మా డాడీ అంటే ఇష్టం లేదా?" మేడ పై మెట్టు మీద నిలబడి అడిగింది హరిణి

ఏదో ఆలోచనా సరళిలో తేలిపోతూ ఈజీ చైర్లో కూర్చున్న మందాకిని గతుక్కుమంది

"ఏం మమ్మీ మాట్లాడవు? అందరూ మా డాడీని దేవుడంటారో! నా దృష్టిలో కూడా ఆయన దేవుడే! మరి నీ దృష్టిలో ఆయన ఎవరై వుంటారు?" ఆ మాటలు మెత్తగా వున్నా పదునుగా వున్నాయి

తనతో సమానంగా ఎదిగిన కూతురు తనని నిలదీసి ప్రశ్నిస్తూ వుంటే కుచించుకుపోసాగింది మందాకిని ఒక్కసారి లేచి నిలబడింది వెళ్ళడానికి

"నా ప్రశ్నలకు సమాధానం ఇచ్చి వెళ్ళు మమ్మీ! నువ్వు మా డాడీని మోసగించినా, దైవాన్ని మోసగించలేవు! డాడీ ఎంత చిత్రహింస అనుభవిస్తున్నారో నీకెలా తెలుస్తుంది మమ్మీ!" హరిణి గొంతు సన్నగా వణికింది

"బేబీ నువ్వు చిన్న పిల్లవి! అక్కరకు మాలిన ప్రశ్నలతో నీ బుర్ర పాడు చేస్కోవద్దు! నీ చదువు చూసుకో!"

"ఇలాంటి వాతావరణంలో చదువు ఎలా బయట పడుతుంది మమ్మీ? కొద్ది రోజుల క్రితం వరకూ ప్రఖ్యాత రచయిత్రి మందాకినిగారి కూతురు అంటే ఎంతో గర్వంగా ఫీలయ్యాను! కాని ఇప్పుడు ఇప్పుడు రామశర్మగారి ప్రేయసివి అంటే సిగ్గుతో చితికిపోతున్నాను"

మందాకిని కన్నులలో నిప్పులు కురిశాయి ఏం కూశావే? చిన్నపిల్లవి-కదాని ఊరుకుంటూవుంటే మితిమీరిపోతున్నావూ! అసలు ప్రేమ అనే పదానికి నిర్వచనం నీకు తెలుసా?

నాకెలా తెలుస్తుందిమమ్మీ! ప్రేమ సిందువు రచయిత్రివి! నీకు తెలియాలి మమ్మీ ప్రేమంటే! అదోలా పలికింది హరిణి గొంతు

అవును! నీకు తెలియదు! అది ఒక మహత్తరమైన బావన దానికి వయో రూప గుణ భేదాలు లేవు! వయసు పొంగులో వున్న నీకు ప్రేమ అనే పదం కేవలం ఒక ఆకర్షణ మాత్రమే! కాని అది ఒక రసవాహిని ప్రేమని ఒకే కోణంలోంచి చూస్తావు నువ్వు! వివిద కోణాలనుంచి చూస్తాను నేను!

అయితే ఆ ప్రేమని పట్టుకుని పోలేకపోయావూ? మా డాడీ బ్రతుకుని ఎందుకు బుగ్గి చేశావు? సన్నని జ్వాల రేగుతుండగా ప్రశ్నించింది హరిణి

గుడ్డు వచ్చి పిల్లని వెక్కిరించినట్టువుంది నీ వరస! నా యిష్టం వచ్చిన మార్గంలో నేను నడుచుకుంటాను! నువ్వెవరు నన్ను సాదించడానికి? గిర్రున వెనుదిరిగి వెళ్ళిపోయింది మందాకిని

విది వైపరీత్యం అంటే ఇదే కాబోలు! రామవరావు వచ్చి కూతురి బుజాలచుట్టూ చెయ్యి వేసి నడిపించుకుపోయాడు

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

కారు సుదీర్ ఇంటి దగ్గర పార్క్ చేసి లోపలికి నడిచాడు రామవరావు

ఎదురుగా సుదీర్ తల్లి కమలాదేవి కూర్చునివుంది

నా పేరు రామవరావు! లాయర్ని! అంతకంటే చెప్పాలంటే హరిణి తండ్రిని! తనని తాను పరిచయం చేసుకున్నాడు

నమస్కారం! అలా కూర్చోండి! అంది ఆమె

ఆమెకి ఎదురుగా కూర్చున్నాడు రామవరావు

ఇద్దరిమద్యా కొద్దిసేపు మౌనం రాజ్యం చేసింది

తరువాత రామవరావే అన్నాడు చూపుడువేలితో కళ్ళజోడు సర్దుకుంటూ

మీ అబ్బాయి సుదీర్ నాకు తెలుసు! అన్ని విదాలా యోగ్యుడు! పైగా నాకు నచ్చాడు! అందుచేత మీరు అంగీకరిస్తే మా హరిణిని మీ అబ్బాయికిచ్చి వివాహం జరిపించాలని నా ఉద్దేశ్యం!

నాకూ సమ్మతమే! కాని వాళ్ళిద్దరూ ఇంకా చిన్న పిల్లలు! అప్పుడే వాళ్ళ పెళ్ళికి ఏం తొందర వచ్చింది? అన్నది కమలాదేవి రామవరావుకి చల్లని పానీయాన్ని అందిస్తూ

కాదనకండి అక్కయ్యగారూ! మీ ఒక్కగానొక్క బిడ్డ సుధీర్, నా ఒక్కగానొక్క బిడ్డ హరిణి! వీళ్ళిద్దరినీ ఒక్కటిచేసి ఆనందిద్దాం! ఏమంటారు?

సరే!

నేను త్వరలోనే స్టేట్స్‌కి వెళ్లాలనుకుంటున్నాను! బిడ్డని మీ చేతులలో పెడితే నాకూ నిశ్చింతగా వుంటుంది!

మీబార్య ?

ఈమద్య ఆమె మెంటల్‌గా మరి మాట్లాడలేకపోయాడు రాఘవరావు

అర్థమైనదానిలా వూరుకుంది కమలాదేవి

ఇంతలో సుధీర్ వచ్చాడు

బాబూ మామయ్యగారికి సమస్కారం చెయ్యి! అని ఆజ్ఞాపించింది

నమస్తే అంకుల్! ఈ సంబోధన అతనికేకొత్తగా వినిపించింది

రామవరావు నేత్రాలలో ఆనంద బాష్పాలు తొణికిసలాడాయి

ఒస్తాను అక్కయ్యగారూ! అంటూ అక్కడనించి కదిలాడు రాఘవరావు

తరువాత తల్లి వలన సంగతి అంతా విని ఎగిరి గెంతేశాడు సుధీర్

తన తల్లి అనుమతి లబించింది ఇక ప్రేమ సామ్రాజ్యంలో ఓలలాడడం తమ వంతు ఈ సంగతి హరిణికి చెప్పాలి! అంటూ ఒక్క ఉదుటున వీధిలోకి పరుగెత్తాడు సుదీర్

చిన్నగా నవ్వుకుంది కమలాదేవి

10

హలో! రామశర్మగారున్నారా? కాలేజీకి పోను చేసింది మందాకిని

ఎవరూ? చెవిటి ప్రిన్సిపాల్ సుబ్బరామయ్య మళ్ళీ అడిగాడు

తెలుగు లెక్చరర్ రామశర్మగారు! కొంచెం గట్టిగా అంది

అమ్మా ఇంతకీ తమరెవరు?

మందాకినిని!

ఓ ప్రేమ సిందువు రచయిత్రిగారా? నమస్కారం అమ్మా! అదోలా నవ్వాడు అతను

ఇంతకీ రామశర్మగారు ?

ఆయన ఉద్యోగానికి రిజైన్ చేశారమ్మా!

ఎక్కడికి వెళ్లారూ?

ఏమో?

కరంటు షాకు తిన్నట్టయ్యింది మందాకిని ఫోన్ ఆమె చేతిలోంచి జారిపోయింది

ఇతను ఎక్కడికి వెళ్ళినట్టు? గబగబ మేడ దిగింది గ్యారేజ్‌లోంచి కారు బయటికి తీసి స్టార్ట్ చేసింది అది రామశర్మ ఇంటి వైపుగా దూసుకుపోయింది

ఎన్నోసార్లు రామశర్మ యింటికి వెళ్ళింది అందుచేత ఆమెని ఎవరూ కొత్తగా చూడలేదు! కాని రామశర్మవుండే పోర్షన్ ముందు టులెట్ బోర్డ్ తగిలించివుంది

దిగ్భ్రాంతి చెందింది మందాకిని

ఇతను ఎందుకు వెళ్ళిపోయినట్టు? మాట మాత్రంగానైనా తనతో చెప్పలేదు! ఇంకెక్కడయినా ఉద్యోగం దొరికిందా? లేక ఎటయినా వెళ్ళిపోయాడా? ఏం జరిగింది?

క్షణకాలం అలా కారుని ఆనుకుని నిలబడింది

ఇంతలో ఓ పదేళ్ళ పాప వచ్చి, ఆంటీ మీరు వస్తే ఈ చీటీ మీకు ఇమ్మన్నారు మాస్టారు! అంటూ ఓ కాగితం అందించి తుర్రుమందాపిల్ల

కాగితం మడత విప్పింది మందాకిని

గంగా! నేను వెళ్ళిపోతున్నాను! నా గురించి వెతకద్దు! ప్రేమే పెన్నిధిగా బ్రతికిన మనం ఏ క్షణంలో ఏమి చేస్తామో తెలియని పరిస్థితి ఏర్పడింది వచ్చుని

నీ కాపురం ఎండి ఎడారి కాకుండానే, నీ జీవితంలోంచి తప్పుకుంటున్నాను నేను!కేవలం ఉన్మత్తురాలిగా ప్రవర్తించక చక్కని గృహిణిగా బ్రతుకుని కొనసాగించు'

ఇక ఉంటా

ఇట్లు

అవధాని

ఉత్తరం చదవడం ముగించిన మందాకిని కన్నులనుండి వెచ్చని నీటి బిందువులు రాలాయి అవదాని వెళ్ళిపోయాడు తను ప్రస్తుతం జీవితంలో రాజీపడగలదా?

కారు ఎక్కి స్టార్ట్ చేసింది

అది మందాకినీ నిలయంముందాగింది పుట్టకుట్టికా ప్రబాత న్యాయం అంటే ఇదే కాబోలు?

ఎవరితో మాట్లాడకుండా తన గదిలో కెళ్ళి తలుపులు మూసుకుంది మందాకిని

ఉప్పెనలా దుఃఖం పొంగుకొస్తుండగా మంచంమీద వాలిపోయింది

వెచ్చని కన్నీటితో తలగడ తడిసిపోతోంది ఆమె వయస్సు, మెదస్సు, ఇంగితం అన్నీ ఆ క్షణంలో ఎటుపోయాయో తెలియడంలేదు

సుదూర తీరాలలో ప్రేమ సింధువు కనుపిస్తోంది రక్తగడ్డలాంటి సూరీడు సింధువులోంచి పైకొస్తున్నాడు

అసలు అవధాని ఎవరు? తను ఎవరు? ఇది ఏనాటి అనుబంధం? అలా అలా మనస్సు గతంలోకి జారిపోయింది

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

గుడి గంటలు మ్రోగాయి దుర్గ గుడిలో అర్చన జరుగుతూన్నట్టుంది కాలియందెలు సందడి చేస్తుండగా గుడి వైపు పరుగెత్తింది గంగ

పెద్ద జరీ బార్డరున్న పట్టు పరికిణీ కుచ్చెళ్ళు కాలికి అడ్డుపడుతున్నాయి పలుచని జరీ వల్లెవాటు గాలికి ఎగురుతోంది

కటి ప్రదేశంమీద బంగారు జత కుచ్చులు మనోజ్ఞంగా కదలాడుతున్నాయి

గంగ వయసు పదహారు

ఏయ్ పిడుగూ ఎటు పరుగెడుతున్నావు? గుడికి కొంచెం దూరంలో ఉన్న వెలగచెట్టుమించి దూకాడు అవదాని

నీ కోసమే! పద ప్రసాదం తీసుకుందాం!' అంది అవధాని చెయ్యి అందుకుంటూ

ఎప్పుడూ తిండి గొడవే! వినాయకుడిమీదభక్తా! ఉండ్రాళ్ళమీదబక్తా అన్నట్టు!' ఇంతకీ మీ నాన్న దూర్వాసులుగారు నిన్నేమీ అనలేదా?

"మా నాన్న ఎవరితోటో మాట్లాడుతున్నారు ఈ అదును చూసుకుని మా అమ్మని మభ్యపెట్టి గుడికి అని చెప్పి వచ్చాను!

'ఓహో? ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నాడు అవదాని

ఏమిటి ఆలోచిస్తున్నావు?

ఏంలేదు! మా నాన్న రాజమహేంద్రవరం వెళ్ళి విద్వాన్ చదువుకో-మంటున్నాడు! నాకేమో ఇంగ్లీషు చదువులు చదవాలని వుంది కాని ఆర్థిక స్తోమత అంతగాలేని మా నాన్న నన్ను అంత పెద్ద చదువులు చదివించరు ఈ చదువు అయితే ఉచిత బోజన వసతులు లభిస్తాయి!' సన్నని జీర ధ్వనించింది అవదాని గొంతులో

నీ ప్రయాణం ఎప్పుడు?

మరొక నెల రోజులలో'

అయితే వెళుతున్నావా?

క్షణకాలం మౌనం వహించి, తరువాత అన్నాడు అవదాని నా చదువు కనీసం అయిదు సంవత్సరాలు పడుతుంది! మా అమ్మేమో ఈ గుడి పూజారిగానే వుండిపోమంటున్నది! మా నాన్న కూడా పెద్దవాడైపోతున్నాడు! దుర్గ గుడి పూజారిగానే మిగిలిపోవాలని వుంది నాకు! ఈ చదువులు కూడు పెడతాయా గుడ్డ పెడతాయా?"

నిరాశ ధ్వనించింది అవదాని గొంతులో

ఈ చదువురాని మొద్దాబ్బాయిని ఎవరు పెళ్ళి చేసుకుంటారు? అంటూ నవ్వింది గంగ

నేను చదువుకుని తిరిగి వచ్చేసరికి ఏ రాజకుమారుడైనా ఈ అందాల



ప్రేమ సింధువు

బొమ్మని వరిస్తే?

వరిస్తే ఏమౌతుంది? చక్కగా ఏ డాక్టరు భార్యగానో, లాయరు భార్యగానో చెలామణి అవుతాను!

అవునులే! నామీద నాప్రేమమీద నీ కింత నమ్మకం అన్నమాట? ఉడుకుమోత్తనం ధ్వనించింది అవధాని గొంతులో

అవదాని ముఖంలోకి ఓసారి పరిశీలనగా చూసి, అవదానీ ఏనాటికైనా ఈ గంగ నీదే! ఈ అభిప్రాయానికి తిరుగుండదు! గంగ గొంతులో దృఢత్వం చోటు చేసుకుంది

నా గంగా! అంటూ చేతులు చాచి పిలిచాడు అవదాని

గంగ అతని గుండెమీద తల ఆనించింది ఏదో తన్మయత్వానికి లోనవుతూ

అవధానికి పద్దెనిమిదేళ్ళుంటాయి నుదుట విభూతి రేఖలు, చిన్న పిలక జుట్టు, ధోవతి, పైఉత్తరీయం ధరిస్తాడు

రెండు పూటలా సంధ్యవారుస్తాడు శబ్దాలు, అమరం వల్లెవేస్తాడు దుర్గాష్టకం పఠిస్తాడు తండ్రి ఒంట్లో అస్వస్థతగావుంటే గుడిలో అమ్మవారి అర్చన జరిపిస్తాడు

ఒక్కోసారి పూజారిగారూ! అంటూ వుంటుంది గంగ నువ్వు దుర్గ పూజారివి! నేను నీ పూజారిణిని! అంటూ నవ్వుతూ వుంటుంది

అవధానీ, గంగా స్వయానా మేనత్త మేనమామ బిడ్డలు ఊహ తెలిసిన నాటినుండీ కలిసి మెలిసి తిరుగుతున్నారు వారి వయస్సుతో పాటే వారి ప్రేమ కూడా దినదిన ప్రవర్ధమానం అవుతోంది

కాని నిత్య దరిద్రం వరిస్తూంది అవధాని కుటుంబాన్ని దుర్గ పూజ తప్ప మరేమీ మిగలని నిరుపేద కుటుంబం వారిది నలుగురు ఆడపిల్లలమధ్య అవధాని ఒక్కడే వీరిని కన్నందుకు అనుక్షణం బాద పడుతూ వుంటాడు సూరన్న అవధాని


పూర్వీకులు సంపాదించిన కొంత మాగాణి తరువాత స్వయంగా సంపాదించుకొన్నది కొంత గంగ తండ్రిది

గంగ తండ్రి జగన్నాధ అవదాని ధనం డాబూ దర్పం గలవాడు ఇద్దరే సంతానం కొడుకు లక్ష్మణ కూతురు గంగ

చెల్లెలన్నా, బావఅన్నా చిన్న చూపు జగన్నాధం అవదానికి రెండు కుటుంబాలకి తీరని వైరం

"చాలా రోజులైఆ ఇంటిమీద కాకి ఈ ఇంటిమీద వాలడంలేదు '

కాని గంగా, అవదానులది ఒకేమాట, ఒకే బాష, ఒకే హృదయం వారిది మనోజ్ఞ ప్రేమ సామ్రాజ్యం! ఆ ప్రేమ సామ్రాజ్యం సుస్థిరతను పొందుతుందో, లేక విచ్ఛిన్నతను పొందుతుందో కాలమే నిర్ణయించాలి!



11

రాత్రి తెల్ల చీర సింగారించుకుంటోంది కాలియందెలు చిరు సవ్వడి చేస్తుండగా దుర్గ గుడి దాటి సాగరం వైపుగా నడుస్తోంది గంగ

బాట కిరువైపులా మొగలి డొంకలున్నాయి అవి కమ్మని వాసనలను వెదజల్లుతున్నాయి ఎందుకో గుండె గుబగుబలాడుతున్నది దూరంగా సముద్రపు ఘోష వినిపిస్తోంది

సముద్రపు ఒడ్డుకి అవదాని ఒస్తానన్నాడు తనని రమ్మన్నాడు ఎలాగో ఇంట్లోంచి తప్పించుకొచ్చింది తండ్రి ఏదో పనిమీద పట్నమెళ్లాడు తెల్లారితేగాని రాడు! తల్లి నిదురలోకి జారిపోయింది

ఇదే అదననుకుని తను బయలు దేరింది అవదానితో పెళ్ళి సంగతి చర్చించాలి! ఎవరైనా అడ్డువస్తే వారిని తప్పించుకుని తామిద్దరూ స్వేచ్ఛా విహంగాల్లా ఎగిసిపోవాలి!

మనం పారిపోతే ఎలా బ్రతుకుతాం? అంటాడు అవదాని

గాలి పీలుస్తూ బ్రతుకుదాం! అంటుంది తను

ఇలా ఆలోచిస్తూ నడుస్తున్నది గంగ

మొగలి డొంకల్లో ఏదో జరజరలాడినట్టయ్యింది ఏ మిన్నాగో? గుండె గుబగుబలాడింది

ప్రేమికులకి ఇలాంటివి ఏవీ అడ్డుకావేమో? తొందర తొందరగా నడుస్తూంది

అంతలో ఓ బలమైన చెయ్యి గంగ భుజంమీద పడింది అవధానీ ఏమిటిది? ఆశ్చర్యంగా ప్రశ్నించింది అవధాని ఎప్పుడూ ఇలా ప్రవర్తించడు ఆ మోటుతనం కొత్తగా వుంది

ఆ చెయ్యి అలా భుజంమీద బిగుసుకుంటోంది అవదానీ! అంటూ వెనక్కి తిరిగిన గంగ నిర్ఘాంతపోయింది

అతను అవదాని కాదు

హరిప్రసాద్

రాయుడుగారి కొడుకు

చిగురుటాకులా కంపించిపోయింది గంగ ఈ ఊరు వచ్చిన దగ్గరనుంచి చూస్తున్నాను! ఈ సౌందర్యాన్ని చేజిక్కించుకోవాలని! ఇవాళకి అవకాశం లభించింది! అంటూ గంగని దగ్గరగా పొదువుకోసాగాడు

అతని దగ్గర గుప్పున మందు వాసన కొడుతున్నది

గంగ పెనుగులాడసాగింది అతను గంగని మొగలి డొంకలలోనికి లాగసాగాడు అరుస్తోంది, గిచ్చుతోంది గంగ అయినా తన పట్టు విడువలేదు హరిప్రసాద్

ఆ సమయంలో ఎక్కడనించి వచ్చాడో అవదాని! అతన్ని ఎదిరించాడు ఆ పెనుగులాటలో ఓ బండరాయికి హరిప్రసాద్ తల గుద్దుకుంది అతని ప్రాణాలు అప్పటికప్పుడే అనంతవాయువుల్లో కలిసిపోయాయి

తరువాత అవదానికి జైలుశిక్ష పడింది

సూరన్న అవదాని వచ్చి బ్రతిమాలాడు జగన్నాదాన్ని బావా! నా బిడ్డని కాపాడు! రేపో మాపో నీకు అల్లుడు కావలసినవాడు! అంటూ

పగలబడి నవ్వాడు జగన్నాధం ఒక హంతకుడు నా. అల్లుడా? పైగా కూటికి గతిలేనివాడు!

నీ కూతుర్ని రక్షించడం కోసమేగా నా బిడ్డ జైలుపాలయ్యాడు!

నిజమే! కానీ నీ కొడుకులాంటి ఆవేశపూరితుడు నా బిడ్డకి భర్త కావడానికి వీలు లేదు! నిరసన ధ్వనించింది జగన్నాధం గొంతులో

అచేతనంగా నిలబడిపోయాడు సూరన్న

* * * * * * * * *

నడుముకి కట్టు, నోట్లో తాంబూలం, చేతికి పచ్చ గాజులు, బాలింతరాలు గంగ మెరిసిపోతోంది

రాఘవరావు మురిపెంగా చూశాడు భార్యని మందాకినిలాంటి భార్య లభించడం నా అదృష్టం! అన్నాడు గంగ కళ్లలోకి చూస్తూ

పెళ్ళినాడే గంగ పేరు మందాకినిగా మార్చాడు రామవరావు

రాఘవరావు పట్నంలో లాయర్‌గా వుంటున్నాడు ఏదో పెళ్ళిలో గంగను చూసి ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాడు

అవధాని ,బెడద తప్పినందుకు రాఘవరావులాంటి అల్లుడు తమకి లభించినందుకు చాలా సంతోషించారు జగన్నాధం దంపతులు

గంగ గతాన్ని మరువలేక ప్రస్తుత జీతంతో రాజీ పడలేక సతమత మవుతున్నది

అయినా ఓ బిడ్డకి జన్మ నిచ్చింది

ఆరోజు పాపకి బారసాల

బిడ్డ నెత్తుకుని పీటలమీద కూచోబోతోంది

"అక్కో" పక్కయింటి బుజ్జిగాడు పిలిచాడు ఎందుకన్నట్టు చూసింది

అవధాని మామయ్య జైలునించి తిరిగి వచ్చాడు' ఆ మాట చెప్పి తుర్రుమన్నాడు వాడు

ఒక్క ఉదుటున వెళ్ళి అవదాని ఒడిలో వాలిపోవాలనివుంది! కాని కాని ఈ సాంఘిక శృంఖలాలు తనని బలంగా బందించివైచాయి!

సన్నని నీటి తెర మెరుస్తుండగా పీటమీద కూర్చుంది

పాపకి హరిణి అని పేరు పెట్టాడు రాముపరావు

అదేమీ పట్టించుకోకుండా కూచుంది మందాకిని

రెండు రోజులు దొర్లాయి

రామవరావు పట్నం వెళ్ళిపోయాడు

గంగా అవధానికి ప్రాయశ్చితం చేస్తున్నారట' అంది వదిన శ్రీదేవి

ప్రాయశ్చిత్తమా? ఎందుకూ?

జైలులో వుండి వచ్చాడుకదమ్మా! అయినా ఇవన్నీ నీ కెందుకులే' అంటూ మాట మార్చింది శ్రీదేవి

ఓసారి అవదానిని చూస్తే బావుణ్ణు' అనుకుంది

ఆ సాయంత్రం కప్పను మొక్కడానికి గుడి దగ్గరవున్న తామర కొలనుకి వెళ్లారు అందరు

కొలను అవతల ఒడ్డున వున్నాడు అవదాని దుఃఖం వెల్లువలా పొంగింది ఏమీ మాట్లాడకుండా మౌనంగా యింటికి తిరిగి వచ్చింది

మరో నాలుగు రోజులు దొర్లాయి

అవదాని ఇల్లు వదిలి వెళ్ళిపోయాడుట గంగా' శ్రీదేవి చెప్పింది

అచేతనంగా వుండిపోయింది గంగ

తరువాత భర్తతో కలిసి పట్నం వచ్చింది

ఏ మానసిక సంఘర్షణో, ఏ హృదయోద్వేగమో కాని ఆమెను రచయిత్రిని చేశాయి

ఒకనాటి పల్లెటూరుపిల్ల గంగ ప్రఖ్యాత రచయిత్రి మందాకినిగా మారింది

కాలగమనంలో ఎన్నో ఏళ్ళు గతించిపోయాయి

ఇప్పుడీ వైపరీత్యం ఏమిటి? ఒకసారి గతంలోంచి వర్తమానంలోకి వచ్చింది మందాకిని

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది

అలా బాల్కనీలోకి నడిచింది

12

రోజులు నిర్లిప్తంగా దొర్లిపోతున్నాయి కేవలం సమాధి స్థితిలో వున్నట్టుంది మందాకిని

ఓ దృఢ నిశ్చయానికి వచ్చిన వాడిలా సంచరిస్తున్నాడు రాముపరావు

అతని గుండె నిండుగా వేదాంతం ప్రవహిస్తోంది త్వరలో నే అతను దేశాన్ని వదిలిపెట్టిపోతాడు అతను తీసుకున్న నిర్ణయం ఎంత కఠినతరమో, కర్కశమో అతనికే తెలియదు

ఒకనాటి తమ స్వీట్‌హోమ్ ఇప్పుడు ఎంత చేదుగా తయారయ్యింది?

చూపుడు వ్రేలితో కళ్ళజోడు సర్దుకుంటూ అలా మందాకిని గది వైపు నడిచాడు అతను

గోడ వైపు తిరిగి పడుకు నివుంది మందాకిని

మందాకినీ! మృదువుగా పిలిచాడు రాముపరావు

దిగ్గున లేచి కూచుంది మందాకిని

మందాకినీ! చాలా రోజులై నీతో మనసువిప్పి మాట్లాడాలనుకుంటున్నాను కాని కుదరటంలేదు ఇవాళ మాట్లాడుతాను!

మందాకినీ! ఒకనాటి నీ ప్రేమ కథ తెలియనినేను నిన్ను నా భార్యగా స్వీకరించాను! ఎంతో ప్రేమించాను! నువ్వు కూడా నన్ను ప్రేమిస్తున్నావనీ అనుకున్నాను! కాని ఇంతకాలం నిన్ను నువ్వే మోసం చేసుకుని నాతో కాపురం చేశావు నిజానికి నన్ను కూడా మోసగించావు! ఈ విషయం ముందుగానే నాతో చెప్పివుంటే నా చేతులతో నేనే నిన్ను ఆ వ్యక్తికి అప్పగించివుండేవాడిని! కాని ఎక్కడో పొరపాటు జరిగింది! ఇప్పటికైనా మించిపోయింది లేదు! నీకు కావలసిన రీతిలో నువ్వు నడుచుకోవచ్చు! ఆ ఏర్పాటు చేశాను! ఇంద ఇవి తీసుకో! ఎప్పటికీ నీ మార్గానికి అడ్డు రాను! అన్నాడు కళ్లజోడు ఓసారి తీసి మళ్ళీ తుడిచి పెట్టుకుంటూ

అవి విడాకులకి సంబంధించిన కాగితాలు

ఓసారి వాటి వైపు పరిశీలనగా చూసి నిర్లిప్తంగా వుండిపోయింది మందాకిని

మందాకినీ ఒక్కమాట! నేను ఆర్జించిన ఆస్తినంతా బేబీ పేర రాశాను! నీ ఆస్తినంతా నీ యిష్టం వచ్చినట్టు చేసుకోవచ్చు!



క్షణకాలం ఆగాడు రాముపరావు ఇంకొక్క విషయం కూడా విను మందాకిని మన వైవాహిక బందానికి చిహ్నం బేబీ! దానిమీద మన ఇద్దరికీ సర్వాధికారాలూ వున్నాయి!

బేబీకి సుధీర్‌తో పెళ్ళి నిశ్చయించాను! మరొక్క వారం రోజులలో పెళ్ళి ముహూర్తం! తిరుపతిలో జరుగుతుంది పెళ్ళి! నీకు అభిమతమైతే పెళ్ళికి వచ్చి రెండు అకింతలు వెయ్యి! అంటూ అటునుండి కదిలాడు రాముపరావు

ఆ గదిలో ప్రకృతి స్తంభించినట్టయ్యింది

* * * * * * * * *

హరిణిని సుధీర్ చేతులలో పెట్టి నిశ్చింతగా ఊపిరి తీసుకున్నాడు రాఘవరావు

తా మిద్దరూ హరిణిమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నారు ఒకప్పుడు?

హరిణి పెళ్ళి ఇంత నిరాడంబరంగా జరిగిపోతుందని కలలో కూడా అనుకోలేదు తను! ఇదే కాబోలు విధి నిర్ణయం అంటే?

పెళ్ళికి మందాకిని రాలేదు

రాముపరావు సజలనయనాలతో అత్తవారింటికి దిగపెట్టాడు హరిణిని కమలాదేవి కన్నబిడ్డలా చేరదీసింది హరిణిని

13

రాఘవరావు మందాకినిల సంబంధం పూర్తిగా తెగిపోయినట్టే

ప్రేమ సింధువు

అనిపిస్తోంది రాఘవరావు మేడ పై అంతస్థులో వుంటున్నాడు క్రింద గదులలో మందాకిని వుంటున్నది ఇద్దరికీ మాణిక్యమ్మగారే వండి పెడుతున్నది

ఇద్దరి దారులూ వేరయినాయి

ఇద్దరి ఆలోచనలూ, అభిరుచులూ భిన్నమైనాయి ఒకనాటి చైతన్య స్రవంతిలాంటి మందాకినీ నిలయం ఇప్పుడు ఎడారిలా తయారయ్యింది

"ఇదే కాబోలు కాల వైపరీత్యం అంటే?

రాఘవరావు తన గదిలో పడుకు ని ఆలోచిస్తున్నాడు

ఒక్కగానొక్క బిడ్డ హరిణి అత్తవారింటికి వెళ్ళిపోయింది ప్రాణ సమానంగా ప్రేమించిన మందాకిని తనకి మానసికంగా దూరమయ్యింది ఇంకా తను ఇక్కడ ఎందుకు?

ఒకనాడు తను ఎన్నో ఊహించుకున్నాడు హరిణి పెళ్ళికి తామిద్దరూ పట్టు బట్టలు కట్టుకొని హాస్యాలు ఆడుకుంటూ, అప్పగింతలప్పుడు కన్నీరు నింపుకుంటూ అంతలోనే తమను తాము ఓదార్చుకుంటూ, తరువాత బేబీ లేని ఇంట్లో వుండలేక బాధపడుతూ ఇలా రోజులు దొర్లిపోతాయనుకున్నాడు కాని అందుకు భిన్నంగా జరిగింది

బేబీ లేని ఇంట్లో తానూ, భార్యా వేరు వేరుగా కేవలం ఏ సంబంధం లేనట్టు జీవిస్తున్నారు అయినా ఇంకా ఆమెతో తనకేం సంబంధంవుంది? ఆమెకు అనుకూలంగా విడాకులు ఇచ్చాడు

ఎప్పటికో కన్నులు మూతలు పడ్డాయి

★ ★ ★ ★ ★ ★ ★

దరాపురంలో బస్సుదిగి గుడివైపుగా నడవసాగింది ఇప్పుడు ఊరు చాలా మారింది దుర్గగుడి కూడా కొత్త అందాలను సంతరించుకుని వెలిగిపోతోంది

మొగలి దొంకల మధ్య బాట లోంచి నడుస్తోంది మందాకిని '

దూరంగా సముద్ర ఘోష వినిపిస్తోంది

ఒకప్పటి తమ ప్రేమ సంకేతాలు ఇవన్నీ!" అనుకుంది కొన్ని ప్రదేశాలు చూస్తూ

దుర్గగుడిలోంచి జయగంటలు వినిపిస్తున్నాయి వీనుల విందుగా

అవధాని ఎక్కడున్నాడో?"

ఒకనాటి సూరన్న అవదాని గారి ఇల్లు ఇప్పుడు శిథిలమ య్యింది' ఎవరూ అక్కడ లేరని వినికిడి

తమ తల్లితండ్రులు కాల గర్భంలో కలిసి పోయారు అన్న గవర్నమెంట్ ప్లీడరుగా ఎక్కడికో వెళ్ళిపోయాడు

ఆనాటి తమ ఇల్లు ఇప్పుడు ఆసుపత్రి భవనంగా మారిపోయింది గాడమైన నిట్టూర్పు వెలువడింది మందాకిని నుండి

అవదానిగారి ఇల్లు ఎక్కడ? అంది ఎవర్నో ఉద్దేశించి

ఏ అవధానిగారు?

సూరన్నగారి అబ్బాయి రామావధాని' రామావదాని ఇంకొక పేరు రామశర్మ

అదిగో అంటూ ఓ పూరిపాక చూపించి అతను వెళ్ళిపోయాడు

అవదాని వున్నాడా? లోపల వున్న ఎవర్నో ప్రశ్నించింది చంకలో ఓ బిడ్డ, చేతిలో ఒక బిడ్డతో వచ్చింది ఒక స్త్రీ ఎవరూ? అంటూ

గతుక్కుమంది మందాకిని– అవదాని పెళ్ళి చేసుకున్నాడా? ఎంత మోసం!

గిర్రున వెనుదిరిగింది

దుర్గగుడి వైపుగా నడిచింది ఆమెకన్నులు అరుణి మను దాల్చాయి తను బంగపడిందా? తనకీ శిక్ష తగినదే' బంగారం లాంటి బిడ్డ, దేవుడిలాంటి భర్త, తియ్యని కాపురాన్ని విడిచి పెట్టి ప్రేమ పేరుతో ఇలా పరిగెత్తుకొచ్చింది

గుడిలోకి అడుగు పెట్టింది

ఎదురుగా వస్తున్న వ్యక్తిని చూస్తూనే గతుక్కుమంది

నుదుట విభూతి రేఖలు, వాటి మద్య ఎర్రనికుంకుమ, పిలకజుట్టు, దోవతి ఉత్తరీయం, చేతిలో ప్రసాదం పాత్ర అపరపాలాక్షుడిలా వున్న అతను అతను అవదాని

అ వ దా నీ ! ఒక్కొక్క అక్షరాన్నే వత్తి పలుకుతూ పిలిచింది మందాకిని

నువ్వా గంగా? ఆశ్చర్యం మిళితమైన స్వరంతో ప్రశ్నించాడు అవదాని

'నువ్వు పెళ్ళి చేసుకున్నావా? సూటిగా ప్రశ్నించింది

లేదు'

ఆమె ఎవరు?

"ఆమె అంటే?

'నీదనుకునే ఆ కుటీరంలో నివశిస్తున్న ఆమె

ఓ!' ఆమె ఒక అభాగ్యురాలు' భర్త ఒదిలి పెట్టాడు' నా అనుకునే ఎవరూ లేరు' నేను ఆశ్రయం ఇచ్చాను'

"అవదానీ' లోకంలో ఎందరో అభాగ్యురాళ్ళుంటారు' అందరికీ ఆశ్రయం ఇవ్వగలమా' అయినా ఒంటరివాడివి'

పగలబడి నవ్వాడు అవధాని

అనాథలకి, అన్నీ పోగొట్టుకున్న-వారికి ఆశ్రయం ఇవ్వవచ్చు' కాని సమస్తం వుండి అవివేకంగా తమ జీవితాలనే అవహేళన చేసుకునే వారికి ఆశ్రయం ఇవ్వడం నా అబిమతం కాదు'

అవధానీ'

అవును గంగా' నేను ఎవరికీ తెలియకుండా ఇక్కడికి వస్తే, నువ్వు నన్ను మరచిపోతావనుకున్నాను' నీ తియ్యని కాపురాన్ని నిలబెట్టుకుంటా వనుకున్నాను కాని అందుకు బిన్నంగా ప్రవర్తించావు' దేవుడు లాంటి రాఘవరావు గారినే కాదనే నీ తెలివి తక్కువ తనానికి నవ్వాలో ఏడవాలో తెలియడం లేదు' పైగా' లాలన, బుజ్జగింపు ధ్వనించింది అవధాని గొంతులో


ఆయన నాకు విడాకులిచ్చారు తలవంచుకుని నెమ్మదిగా అంది మందాకిని


గంగా ' అవధాని చేతిలోని ప్రసాదం పాత్ర క్రింద దబీమని పడింది

తను ఎవరికాపురం బాగు చెయ్యాలని మంచి ఉద్యోగాన్నీ పేరు ప్రతిష్ఠలని విడిచి పెట్టి ఇంత దూరం పారిపోయి వచ్చాడో, మళ్ళా అదే ఎదురై అవహేళన చెయ్యసాగింది

ఎంత పని జరిగింది గంగా? నేను నిజంగా నిన్ను ఆదరిస్తాననే అనుకున్నావా? గాలివాటుకు వీగిపోయే గాలివాన మొక్కలాంటి వాణ్ణి నేను' నాతో జీవితాన్ని ఎలా ఊహించుకున్నావు? ఏదో మహత్తర మైన పొరపాటు జరిగింది అన్నట్టు బాధపడ సాగాడు అవదాని

అవదానీ ఒకప్పుడు మనం ప్రాణాదికంగా ప్రేమించుకున్నాం' ఆ ప్రేమ వెల్లువ మద్యలో ఇంకిపోయి, మళ్ళీ ఇన్నేళ్ల తరువాత ఝరీవేగంతో ప్రవహించ




ఉచితం
మీరు కొనుగోలుచేసే ప్రతి
ఆక్సో డ్రాయరుకు ఆక్సో బనియన్ ఉచితం!
రెండు ఆక్సో బనియన్లకు
ఒక ఆక్సో బనియన్ ఉచితం!!
OXO
BRIEFS & VESTS
CDC OA16

ప్రేమ సింధువు

సాగింది' ఇక నేను ఎక్కడికీ వెళ్ళను' న సమక్షంలో ఇక్కడే వుండ పోతాను' ఇంతకు మించిన జీవిత సార్థక్యం నాకు మరి లేదు' ఆమె గొంతులో దృఢత్వం ధ్వనించింది

క్షణకాలం దిగ్భ్రాంతుడై, అటు తరువాత మౌనం వహించాడు అవదాని

రోజులు దొర్లుతున్నాయి

అవధాని దుర్గ గుడిలో నిత్యార్చనలు జరిపిస్తూ కాలం వెళ్ళ బుచ్చు కుంటున్నాడు ఇప్పుడు అతను ఎవరితో టీ మాట్లాడడు

గంగ దేవాలయంలోనే వుండి పోయింది రోజూ అవదాని ఇచ్చే దైవ ప్రసాదాన్నే ఆహారంగా స్వీకరిస్తోంది కటిక నేల మీద నిద్రిస్తోంది ఆమె తీసుకున్న ఈ నిర్ణయం ఎంత సమంజసమైనదో, ఆమెకే తెలియదు

ఉదయం సాయంకాలాలు దుర్గా సహస్రం వల్లె వేస్తూ వుంటాడు అవదాని ధ్వజస్థంబం దగ్గర కూచుని

అతనికి అనతి దూరంలో నే కూచుని పువ్వుల మాలలు కడుతూ వుంటుంది గంగ ఈ వైపరీత్యం ఏమిటి?

ఇద్దరి ఊహల పరిదిలో ప్రేమ సిందువు పరిదులు దాటి ప్రవహిస్తున్నట్టే అనిపిస్తుంది

కావిరంగు పట్టుచీర, నుదుట విభూతి దానిక్రింద పెద్ద కుంకుమ బొట్టు, పిరుదుల వరకు వ్రేలాడే పొడవైన జుత్తు, ఏదివ్య శక్తులనో సంతరించుకున్న కళ్ళు గంగ మూర్తీభవించిన శక్తి స్వరూపిణి లావుంది

సిందువు చెలియలి కట్టదాటితే ప్రళయం సంభవిస్తుంది' లోకాలు మునిగి పోతున్నాయి' మరి స్త్రీ!

గంగా' అని పిలవాలనుకుంటాడు అవదాని కాని పిలవలేడు

అతను పిలుస్తాడేమో అని ఎదురు చూస్తూ వుంటుంది గంగ కాని నిరాశే ఎదురవుతుంది


నీలిరంగు ప్రేమ సింధువు, అందులోంచి ఉదయిస్తున్న రక్తగడ్డ లాంటి సూరీడు, తనూఅవధానీ చెట్టా పట్టాలేసుకుని ఆ సాగరం వైపు నడుస్తున్నారు ఏవో అదృశ్య శక్తులు బీబత్సం చేస్తున్నాయి ఏ శృంఖలాలో వెనక్కి పట్టి లాగుతున్నాయి ఏమిటిది?

గంగలో ఆలోచనలు సుళ్ళు తిరుగు తున్నాయి

గంగా' నేను ఊరు వెళ్తున్నాను' నాయింట్లో వున్న ఆ అమ్మాయి దగ్గర బోజనం చెయ్యి' మరల కొద్ది రోజులలో నే వచ్చేస్తాను'

ఈ ప్రయాణం అంత అవసరమా?

అవును' ఆ అబాగ్యురాలి జీవితాన్ని సరిదిద్ద వలసిన అవుసరం నా కెంతయినా వుంది' ఆమె బర్తను వెతికి తీసుకు వస్తాను' అంటూ వడివడిగా అడుగులు వేస్తూ అటనుండి కదిలాడు అవదాని



అలా చూస్తూ వుండిపోయింది గంగ.

14

విమానం బయలుదేరడానికింకా గంట టయిముంది

రాఘవరావు వచ్చి విమానాశ్రయంలో కూచున్నాడు పేపరు ముఖానికి అడ్డుపెట్టుకుని నీటి తెరలు కమ్మిన అతని కళ్ళకి అక్షరాలు సరిగ్గా కనుపించడం లేదు బాదా తప్త హృదయంతో వేగిపోతున్నాడతను

తన బ్రతుకెందు కిలా అయ్యింది? మందాకిని ఇల్లు వదిలి వెళ్ళింది' ఎక్కడికి వెళ్ళిందో ఏమో? అయినా ఇంకా తనకి ఆమెతో ఏం పని? విడాకులిచ్చి శాశ్వతంగా ఆమెతో విడిపోయేడు'

"తను కొద్ది క్షణాలలో దేశాన్ని విడిచిపెట్ట బోతున్నాడు' మరి ఇక్కడికి రావలసిన అవుసరం బహుశా కలుగదేమో?

డాడీ నేను లేనా? అంటూ కన్నీరు నింపుకుంది హరిణి

ఆడపిల్లని ఒక మంచి వ్యక్తి చేతిలో పెట్టేవరకే తండ్రి బాద్యత బేబీ' తరువాత తన గృహాన్ని దిద్దుకోవలసిన బాద్యత ఆమెదే' అందరు స్త్రీలూ మందాకినిలా కాకూడదు' వేదన సుళ్ళు తిరిగింది రాఘవరావులో

సుదీర్ హరిణి హానీ మూన్ కెళ్ళారు వాళ్ళు వచ్చేసరికే తానిక్కడ నుంచి నిష్క్రమించాలి' తరువాత హరిణి ముఖంలో కనుపించే వేదన చూసి తను భరించలేడు'

మరి కొద్ది సేపట్లో విమానం బయలు దేరుతుంది' ఎనౌన్సర్ తియ్యగా చెప్తున్నది

రాఘవరావుగారూ' ఎవరిదో పిలుపు వినిపించి ముఖానికి పేపరు అడ్డు తీశాడు

ఎదురుగా అవదాని నిలబడి వున్నాడు క్షణకాలం అలా చూస్తూ వుండిపోయి, రామశర్మగారూ' మీరా? అన్నాడు అపర పాలాక్షుడిలా వున్న అతనిని చూస్తూ

నేనే రాఘవరావుగారూ' మీరు తీసుకున్న ఈ నిర్ణయం మంచిది కాదని చెప్పడానికి వచ్చాను' ఎటో చూస్తూ అన్నాడు అవదాని

పగలబడి నవ్వాడు రాఘవరావు రామశర్మగారూ' కొద్ది సేపట్లో నేను ఈ దేశాన్ని వదిలిపెట్ట బోతున్నాను' ఇప్పుడు మీ సలహాని ఎలా పాటించ మంటారు?

అది మీ మనస్సుమీద ఆదారపడి వుంటుంది అయినా గంగ చేసిన తప్పేమిటి?

కళ్ళజోడు తీసి పట్టుకుని, విచిత్రంగా చూశాడు రాఘవరావు అవదాని వైపు

గంగని మీరు క్షమించలేరా రాఘవరావు గారూ?

ఆమెను దేముడు కూడా క్షమించడు రామశర్మగారూ'

మరోసారి అనౌన్స్‌మెంట్ వినిపిస్తే అటు వైపు కదిలాడు రాఘవరావు

కొద్ది క్షణాలు అలా చూస్తూ వుండిపోయి, అటు తరువాత బరువుగా అడుగులు వేస్తూ సాగిపోయాడు అవధాని

15

తూరుపు దిక్కు అరుణ రాగంతో విరాజిల్లు తున్నది. నీలి రంగు సముద్ర జలాలు ఎర్రబారు తున్నాయి. రక్తగడ్డ లాంటి సూర్యుడు సముద్రంలో ఉద్భవిస్తున్నాడు.

ఆ సమయంలో గంగ సముద్రం ఒడ్డున ఇసుకలో కూర్చుని వుంది. ఆమె ఇసుకలో "ప్రేమ సింధువు! ప్రేమ సింధువు!" అంటూ ఎన్నోసార్లు గీస్తోంది.

ఆమెకు అనతి దూరంలో అవధాని నిలబడి వున్నాడు. అతని ముఖం గంభీరంగా వున్నది. విభూతి రేఖల మధ్య ఎర్రని కుంకుమ ప్రళయ గీతానికి నాందిలా వుంది.

సముద్రం ఒడ్డున నిలబడి ఏవో స్తోత్రాలు వల్లె వేస్తున్నాడు అవధాని.

"ప్రేమ సింధువు, ప్రేమ సింధువు" అలా రాస్తోంది గంగ. "సింధువు చెలియలి కట్ట దాటనుందా? ప్రళయం సంభవించనుందా?"

ముందర రెండు బూటుకాళ్ళు వచ్చి ఆగాయి. "ఎవరివి?" అలా అలా ముఖం పైకెత్తి చూసిన గంగ గతుక్కు మంది.

మీ రా ? అంది ఒక్కొక్క అక్షరాన్ని వత్తి పలుకుతూ

చిరునవ్వుతో ఎదురుగా నిలుచుని వున్నాడు రాఘవరావు

అవధాని వైపు రాఘవరావు వైపు మార్చి మార్చి చూసింది గంగ

రాఘవరావుగారూ గంగని స్వీకరించండి' ఈమెకి ఏ పంకిలం అంటలేదు గంగానది అంతటి పవిత్రురాలు' అన్నాడు మందాకిని చేతిని రాఘవరావు చేతిలో వుంచుతూ

సూరీడు బాగా మీద కొచ్చాడు

అలా సముద్రంలోకి దిగాడు అవధాని అతను తరుచు సముద్రస్నానం చేస్తూ వుంటాడు

అలా చూస్తూ నిలుచున్నారు మందాకినీ రాఘవరావులు

నీటి మధ్యకి వెళ్ళిపోయాడు అవధాని నిముషాలు దొర్లాయి కాని అవధాని జాడలేదు

అవధాని సింధువులో కలిసి పోయాడు

ఏమండీ అవదాని'

రామశర్మగారు మరి రారు మందాకినీ'

గొప్ప ప్రళయం ఆగి పోయింది ప్రణయ సిందువు గడ్డ కట్టింది ప్రకృతి మళ్ళా నిదుర లేచింది


ప్రేమ సిందువు ప్రేమ సిందువు ప్రేమ సిందువు అవదానిని బలిగొందా?

ఏమండీ' రాఘవరావు గుండెలలో తలదాచుకుని ఏడ్చింది మందాకిని

మందాకిని భుజం చుట్టూ చెయ్యి వేసి మౌనంగా నడిపించుకు పోయాడు రాఘవరావు

ప్రేమ సిందువు ఇంకి పోయింది

(అయిపోయింది)



మహాగణపతింభజే ఘంటసాలగారు గానం చేసిన పాట వినిపిస్తోంది రేడియోలోంచి

ఆ గానంలో లీనమై పరిసరాలను మరచిపోయి డాన్స్ మొదలెట్టేశాడు విఘ్నేశ్వరుడు

ఎ పని చేస్తున్నా ఆ పాటే గుర్తొస్తోంది అంత మదురంగా పాడారు కనుకనే అంత మంది అబిమానాన్ని పొందగలిగేరు ఆ క్షణం నుంచీ తనకీ రేడియోలో కచేరీ చేయాలనే కోరిక కలిగింది

దానికి ఏం చేయాలి?? ఆలోచించి అంతుబట్టలేక కుమారస్వామిని సలహా అడిగాడు

ఎమిటి నీకు ఉన్నట్టుండి ఈ బుద్ధి పుట్టింది కీర్తి ప్రతిష్ఠల మీద వ్యామోహమా

అలాకాదు అసలు నేను పాడితే ఎలా వుంటుందో అని

వివరాలు నాకంటే నారదుల వారికే బాగా తెలుస్తాయి ఆయన ఇప్పుడు ఊళ్లోలేరు కాబట్టి మదురంగా అనిపించింది

మొదటి లెటర్‌కి జవాబు రెండ్నెల్లు దాటి పోయినా రాలేదని కాస్త ఘాటుగా వ్రాశాడు స్టేషను డైరెక్టరుగారికి

పలితం లేకపోయింది

కొన్ని కొన్ని విషయాలు ఉత్తరాల ద్వారా పరిష్కారం కావని పర్సనల్‌గా వెడితేనే సాధ్య పడుతుందని మూషికం అబిప్రాయపడింది

చవితికి ఎలాగైనా ట్రిప్ వేద్దామనుకున్నాడు కాబట్టి కాస్త ముందుగానే బయలుదేరి తెలుగుదేశం చేరుకున్నాడు

ఆకాశవాణి – పెద్ద బోర్డు

దాని మీద ఇంగ్లీషులోను హిందీలోను పెద్ద పెద్ద అక్షరాలు చిన్న అక్షరాలు తెలుగులో

గేటు దగ్గర కాకీ దుస్తులతో చేతిలో తుపాకీతో ఓ ఆరడుగుల వ్యక్తి బొమ్మలా నిలబడ్డాడు

రూమ్‌కి పోన్ చేశాడు గణపతి అనే వ్యక్తి వచ్చారన్నాడు

లోపలికి పంపించమని జవాబొచ్చింది

డ్యూటీ ఆపీసర్‌ను కలిశాడు–

కచేరీ ఇవ్వాలని వుంది ఎం చేయాలి అని డైరెక్టరు గారిని కలిస్తే అవకాశం వుంటుందా అని సందేహాలు వెలిబుచ్చాడు

ఆడిషన్ టెస్ట్‌లో పాసైన వాళ్లకే ఆ చాన్స్ వుంటుందని వివరాలు అవీ తెలుసుకోవాలంటే మ్యూజిక్– ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్‌ని కలిస్తే తెలుస్తుందని ఓపిగ్గా చెప్పాడు మరేం పనిలేక

ఆయన ఎ మూల కూర్చుని వుంటాడో తెలుసుకుని సెక్షనుకు వెళ్లాడు

ఆయన సీట్లో లేడు– వినాయక చవితి సందర్భంగా ప్రసారం కా బోయే ప్రత్యేక సంగీత రూపకం గురించి డిస్కస్ చేయడానికి డైరెక్టరుగారి

గణపతి గీతకచేరి

మంత్రకాని మోస్తర్

నువ్వే ఆకాశవాణి కేంద్రానికి ఉత్తరం వ్రాసి కనుక్కో తెలుస్తుంది

ఏం వ్రాయాలి–

ఎలా వ్రాయాలి– అని పదేపదే ఆలోచించుకుని కాగితం కలం తీశాడు

ఆకాశవాణి స్టేషను డైరెక్టరు గారికి అడ్రస్ చేస్తూ గాత్ర కచేరీలపై తనకుండే ఆసక్తిని తన అనుబవాన్ని ఎంత మందిని తన గానంతో మంత్ర ముగ్ధుల్ని చేసినదీ వివరిస్తూ పెద్దలిచ్చిన అభినందన పత్రాలను జతచేస్తూ అవకాశ మివ్వమని కోరుతూ లెటర్ వ్రాశాడు

నెల–

రెండ్నెల్లు– జవాబులేదు

అదే పనిగా ఎదురు చూస్తున్నాడేమో మరీ విసుగనిపించింది

కోరిక మరీ ఎక్కువైపోయింది

కేసెట్ రికార్డర్‌లో పాడి చూసుకున్నాడు చాలా

ఎక్స్‌క్యూజ్‌మీ అన్నాడు గణపతిగా వెళ్లిన విఘ్నేశ్వరుడు

తలకాయ కాస్త కదిలించి క్యా హోనా అన్నాడు

అందర్ జానా బడేసాబ్‌సే మిల్నే కాహై

పాస్ బతావ్

'సహీతో కాంట్రాక్ట్ నికాలో

వాడేమన్నాడో అర్థం కాలేదు గణపతికి

ప్రొటెక్టెడ్ ప్లేస్– బయపెడుతున్నట్లు మరో బోర్డు

వాడి చొక్కా జేబుకి తగిలించి వున్న ప్లాస్టిక్ బిళ్లపైన'యాదగిరి పేరు చూశాడు

హమ్మయ్య తెలుగువాడే అనుకుని "నేను స్టేషను డైరెక్టర్ గారిని కలవాలి నాపేరు గణపతి చాలా దూరం నుంచి వచ్చాను"

ఏమనుకున్నాడో ఏమో సెక్యూరిటీ గార్డ్ డ్యూటీ రూమ్‌లో వున్నారని తెలిసింది

గంటసేపు అక్కడ వెయిట్ చేశాక ఆయన వచ్చాడు

ఎం కావాలండీ

నమస్కారమండీ నాకు రేడియోలో కచేరి యివ్వాలని వుంది

ఆడిషన్ టెస్ట్ కండక్ట్ చేస్తుంటాం దాంట్లో పాసవ్వాలి వోకల్ అయినా ఇన్స్ట్రుమెంటల్ అయినా సరే దానికి అప్లికేషన్ కావాలంటే ప్రోగ్రామ్ సెక్రటరీ మణిగారిని కలవండి"

ప్రోగ్రాం యివ్వాలంటే మరో మార్గం లేదంటారా

మ్యూజిక్ ప్రోగ్రాం యివ్వాలంటే అదే ప్రొసీజర్

లలిత సంగీతం అయినట్లయితే–

అదీ అంతే ఒక వేళ ఏదైనా రిజిష్టర్డ్ అసోసియేషన్ ద్వారా అయితే! యువవాణి లో పాడొచ్చు అయితే కదంబ కార్యక్రమం

అయివుండాలి''

అంటే

ఓ నాటకం ఓ కథానిక ఓ రెండు పాటలు కవితలు అలా ఏవైనా ఓ రెండు మూడు అయిటమ్స్ కలిపివ్వాలి దానికి నూటయాభై రూపాయలు ఫీజౌంటుంది

మేం కట్టాలా'

కా దు మేమే యిస్తాం

–ఇంకా ఏదో చెప్ప బోతుండగా ప్యూన్ వచ్చి సార్ డ్యూటీ రూమ్‌లో మీకు ఫోన్ కాల్ బాలమురళిగారు లైన్లో వున్నారు''

అలాగే వస్తున్నాను ఎక్స్‌క్యూజ్‌మీ అని చెప్పేసి వెళ్ళిపోయాడు

ఈ లోపుగా ఆడిషన్ టెస్ట్‌కి అప్లికేషన్ తీసుకోవాలని ప్రోగ్రామ్ సెక్రటరీ దగ్గరికి వెళ్ళాడు

బుర్ర ఎత్తనైనా ఎత్తకుండా టైప్ చేసుకుపోతోంది ఆమె

ఎంతో సేపటికి ఏం కావాలి అన్నట్టు చూసింది

ఆడిషన్ అప్లికేషన్

బీరువా తెరిచి ఒక ఫారం యిచ్చింది

ఎంత

ఫ్రీయే'

ప్రొసీజర్ చెప్తారా''

ఏముందండీ మీరు ఏ జోన్‌కి చెందుతారో ఆ దగ్గర్లోని ఆకాశవాణీ కేంద్రానికి అప్లై చేయాల్సి వుంటుంది మిగిలిన వివరాలు అందులోనే వున్నాయి ఆడిషన్‌లో పాసైతే రెగ్యులర్‌గా కాంట్రాక్ట్‌ని మేం పంపుతాం'

చెప్పేసి తన టైపింగ్ వర్క్‌లో పడిపోయింది

ఇంతలో ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ తన సీట్లో కూలబడి వున్నాడు

కనిపించగానే అప్లికేషన్ తీసుకున్నారా నవ్వుతూ అడిగాడు

చాలా ప్రొసీజర్ వుందండి' ఏమో అనుకున్నాను అన్నాడు గణపతి

రేడియోలో తన కచేరీ రావాలంటే చాలా కష్టమే అనుకున్నాడు

కనీసం మాట్లాడాలంటే– – అదే అడిగాడు

స్పోకెన్ వర్డ్ ప్రొడ్యూసర్‌ని కలవమన్నాడు ఆయన దగ్గరికి వెళ్ళాడు వెంటనే గణపతి

కుటుంబ సంక్షేమం– బడి పిల్లల పాత్ర అన్న అంశంపైన సీరియస్‌గా కళ్ళ జోడాయనతో డిస్కస్ చేసేస్తున్నాడు

అరగంట తరువాత ఆయన వెళ్ళి పోవడం గణపతిని కూర్చోమని ప్రొడ్యూసర్‌గారు టిఫిన్‌కెళ్ళి గంట తరువాత రావడం జరిగింది

ఏం కావాలి చెప్పండి

నా పేరు గణపతి అవ్‌కోర్స్ నాకు సంగీతంలో మంచి ప్రవేశం వుందనుకోండి అయితే టాక్ ఇవ్వాలంటే ఏం చేయాలి అని

ఏ రోజు ఏ ప్రోగ్రామ్ అన్నది చాలా ముందే షెడ్యూల్ అయిపోతుంది సబ్జక్ట్ మేమే ఇస్తుంటాం ఒకోసారి టాకర్స్ నుంచి తీసుకుని కూడా షెడ్యూల్స్ ప్రిపేర్ చేస్తుంటాం ఇంతకు ముందు మీరేమైనా ప్రోగ్రామ్స్ యిచ్చారా–

లేదండి

• చిన్నవారిలా కనిపిస్తున్నారు ఓ పని చేయండి సత్యానందంగారు యువవాణి సెక్షన్ చూస్తున్నారు అన్నట్టు ఆయన లీవ్‌లో వున్నట్టున్నారు వారం తరువాత కలవండి

గణపతికి విసుగొచ్చింది అయినా సంగీతం మీద ఆసక్తి చావలేదు ఎలాగైనా తన ప్రతిభ చూపించి బి తన పర్ఫామెన్స్‌కి సెలక్టయి పోతాడనుకున్నాడు

★ ★ ★ ★ ★ ★

రేడియో కర్నాటక సంగీత కార్యక్రమంలో పిచ్చేశ్వరరావు గానం వస్తోంది

మహాఘోరంగా పాడేస్తున్నాడు

శృతి లయ ఏమీలేదు

ఎక్కడా మాధుర్యంలేదు

తను సెలక్ట్ కాకపోవడానికి పిచ్చేశ్వరరావులాంటి వాళ్ళు సెలక్ట్ అయిపోవడానికి కారణం చాలా సేపటిదాకా బుర్రకి తట్టలేదు



గ్రేడ్ నుంచి బి– హై ఆ తరువాత ఏ గ్రేడ్ ఆర్టిస్ట్ అయిపోవాలి తన గానాన్ని మెచ్చుకోని వాళ్ళెవరు?

కైలాసంలో ఎంత మందిని ముగ్ధుల్ని చేయలేదు? అలో చనల్లో పడిపోయాడు

★ ★ ★ ★ ★

సంవత్సరం తరువాత ఆడిషన్ టెస్ట్‌కి రమ్మని పిలుపొచ్చింది

ఆ తరువాత సంవత్సరానికి రిజల్ట్స్ వచ్చింది– రిగ్రెట్ లెటర్ చూచి నీరుకారిపోయాడు గణపతి

చాలా డల్ అయిపోయాడు

తన కోరిక తీరాలంటే బయట కచేరీలిచ్చి నలుగురితోటి శబాష్ అనిపించుకుంటే సరి– అని సర్దుకున్నాడు ఏమీ చేయలేక

చికాగ్గా వున్న మనసుకు ఊరట కలిగించడానికి టేప్ రికార్డర్‌ను ఆన్ చేశాడు

రానిదిరాదు సురాసురులకైన

పోనిది పోదు భూసురులకైన మణిరంగు రాగంలోని ఆ త్యాగరాజు కీర్తన బాలమురళి గళం నుంచి కమ్మగా సాగిపోతోంది

–వింటూ తన్మయత్వంలో పడిపోయాడు గణపతికాదు విఘ్నేశ్వరుడు □

భైద్యనాథ్ ఆరోగ్య దీపిక

పాఠకుల ప్రశ్నలకి భైద్యనాథ్ ఆయుర్వేద భవన్ వైద్య ప్రముఖుని సమాధానాలు

జి చంద్రశేఖర్ (26 సం లు), మణుగూరు

ప్ర గత 6 నెలల నుండి నడుము నొప్పి

జ భైద్యనాద్ వాతరీనా 1 టాబ్‌లెట్ భైద్యనాద్ మహాయోగరాజ గుగ్గులు 1 టాబిలెట్ ఉదయం సాయంత్రం గోరు వెచ్చని నీటితో సేవిస్తూ భైద్యనాద్ రుమా ఆయిల్‌తో మర్దన చేయండి

యన్ రాదాకృష్ణారెడ్డి, బ్రాహ్మణపల్లి

ప్ర మూత్రములో మంట చాలా మందులు వాడినాము

జ భైద్యనాధ్ చంద్రప్రబాబటి 2 మాత్రలు భైద్యనాద్ పదరీనా 1 మాత్ర భైద్యనాద్ చందనాసవతో ఉదయం సాయంత్రం కొంతకాలము సేవించండి

కె పొందయ్య, చైతన్యపురి, హైదరాబాద్

ప్ర సోరియాసిస్‌తో 15 సంవత్సరముల నుండి బాదపడుచున్నాను

జ భైద్యనాద్ రక్త శోదక టాబిలెట్ 1 చొప్పున భైద్యనాద్ సురక్తా స్ట్రాంగుతో ఉదయం సాయంత్రం సేవిస్తూ భైద్యనాద్ చ్యవనప్రాశ స్పెషల్ రాత్రి పడుకోబోయేటప్పుడు పాలతో సేవించండి వంటికి భైద్యనాద్ చాల్ మొగరా తేల్ రాసి పిండితో నలుగుపెట్టండి సబ్బులు ఎక్కువగా వాడవద్దు

జయ (32 సం లు), బి బి. లంక

ప్ర గొంతు దగ్గర వాపు తైరాయిడ్ వాపు అన్నారు

జ విడవకుండా భైద్యనాద్ కాంచనార గుగ్గులు 2 మాత్రల చొప్పున ఉదయం సాయంత్రం సేవించండి

కె జానకిరామయ్య (75 సం లు), బీమవరం

ప్ర మలబద్ధకం

జ రాత్రి పరుండ పోవునపుడు భైద్యనాద్ అవిపత్తికర చూర్ణ 2 చెంచాలు గోరు వెచ్చని నీటితో లోనికి తీసుకోండి బోజనం తరువాత భైద్యనాధ్ ద్రాక్షారిష్ట రోజుకు రెండుసార్లు తీసుకోండి

ఐ సాయికుమార్, విజయనగరం

చెవిలో పోటు మరియు శబ్దము

జ భైద్యనాద్ నిర్గుండి తైలము చెవిలో వేసి దూది పెట్టండి అలా రోజూ చేస్తే త్వరలో గుణము కనిపించును

వి ఐ రెడ్డి (23 సం ల), మెదక్

ప్ర 2 సంవత్సరములుగా అజీర్ణ వ్యాది కడుపులో మంట శరీరమంతా దురదలు అతి మూత్రం

జ భైద్యనాద్ రక్త శోదక బటి ఉదయం సాయంత్రం 1 మాత్ర చొప్పున భైద్యనాద్ సురక్తా స్ట్రాంగ్‌తో లోనికి వాడాలి రాత్రి పరుండబోవునప్పుడు భైద్యనాద్ అవిపత్తికర చూర్ణం 2 చెమ్చాలు గోరు వెచ్చని నీటితో లోనికి తీసుకోవాలి కారము పులుపు అజీర్ణము చేసే పదార్ధములు నిషేదము

పి సుజాతమ్మ, వేంపల్లె (కడప)

ప్ర గొంతులో వాపు నస నసగా ఉంటుంది దగ్గు వస్తూంటుంది

జ భైద్యనాద్ లక్ష్మీవిలాస రసం 1 మాత్ర చొప్పున భైద్యనాద్ పిప్పల్యాసవతో ఉదయం సాయంత్రం రోజుకు రెండు సార్లు సేవించండి రాత్రి పడుకోబోయేటప్పుడు భైద్యనాద్ 1 చెంచా చ్యవనప్రాశ స్పెషల్ తిని పాలు త్రాగండి పెరుగు అజీర్ణము చేసే పదార్ధము తీక్షణమయిన పదార్ధములు నిషేదము

బి సుజాత (వయస్సు 48), హైదరాబాద్

ప్ర కాళ్ళు లావుగా ఉంది (నీరు) చాల బాదగా ఉంటుంది

జ భైద్యనాద్ లివరెక్స్ 1 టాబిలెటు, భైద్యనాద్ పునర్నవా మండూరం 1 మాత్ర చొప్పున ఉదయం సాయంత్రం భైద్యనాద్ పునర్నవారిష్టతో సేవించండి పులుపు ఉప్పు కారం బాగా తగ్గించాలి

కె అప్పారావు (18సం లు), చాగల్లు

ప్ర సన్నముగా ఉంటాను లావు పెరగటానికి ఔషదము

జ భైద్యనాద్ చ్యవనప్రాశ ఉదయం సాయంత్రం పాలతో సేవిస్తూ మంచి ఆహారము తీసుకోవాలి

చీమకుర్తి నాగేశ్వరరావు, సత్తెనపల్లి

ప్ర తలలో పేను కొరుకు వెంట్రుకలు రాలిపోవుట

జ భైద్యనాద్ మహా బృంగరాజతేల్ ఔషద యుక్త తల నూనెగా వాడండి

ఏ వెంకట రమణా చారి, బరంపురం

ప్ర మూత్రములో ఇంద్రియము దొడ్డికి పోయినపుడు రక్తము చీము

జ భైద్యనాద్ అమీబికే 1 మాత్ర చొప్పున ఉదయం సాయంత్రం చల్లని నీళ్లతో సేవిస్తూ బోజనం తరువాత భైద్యనాద్ కుటజారిష్ట రోజు రెండుసార్లు తీసుకోండి

కె నాగేశ్వరరావు, విజయనగరం

ప్ర వరిబీజము (బుడ్డ)తో బాదపడుతున్నాను

జ భైద్యనాద్ వృద్ధిబాది కబటి 2 మాత్రలు భైద్యనాద్ నిత్యానందరస 1 మాత్ర చొప్పున ఉదయం సాయంత్రం భైద్యనాద్ సురక్తా స్ట్రాంగ్‌తో సేవించండి

వి ఆర్ లక్ష్మి, తిరుపతి

ప్ర మా అమ్మగార్కి చేతుల మీద శరీరము మీద గోదుమ రంగు మచ్చలు పుగరు వ్యాది

జ భైద్యనాద్ రక్త శోదక టాబిలెట్ 1 టాబిలేటు భైద్యనాద్ వసంత కుసుమాకర రస 1 మాత్ర ఉదయం సాయంత్రం సేవిస్తూ భైద్యనాద్ తువరక తేల్ మచ్చలు ఉన్న చోట రాయండి

సుశీల, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్

ప్ర తీవ్రమయిన కాళ్ల నొప్పులు మోకాళ్ల నొప్పులు

జ భైద్యనాద్ మహాయోగకరాజ గుగ్గులు 1 మాత్ర భైద్యనాద్ వాత రీనా టాబిలెట్ 1 మాత్ర చొప్పున ఉదయం సాయంత్రం మంచి నీళ్లతో రోజూ రెండుసార్లు బోజనం తరువాత భైద్యనాద్ సుందరకల్ప పోర్టు వాడండి □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

భైద్యనాధ్ ఆరోగ్య దీపిక

ప్రశ్న : .. . . .

....

... .

పంపినవారి పేరు :

పూర్తి చిరునామా ·


"పొలాలనన్నీ హలాలదున్ని,
ఇలా తలంలో హేమం పండిద్దాం!"
THE FERTILIZER CORPN OF INDIA LTD
MADHUBAN - 55 NEHRU
NEWDELHI-110024
RAMAGUNDAM UNIT
FCI
UREA

సీరియల్

ఈనాటి మహిళ

సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

భాగవతార్ ఇంటిదగ్గరం కార్ పార్క్ చేసే సమయానికి డ్రైవర్ సిగరెట్ కాల్చుకుంటూ షెడ్‌లో వున్న స్టూల్ మీద కూర్చున్నాడు భాగవతార్‌ని చూడగానే చేతిలో సిగరెట్ అవతల పారేసి నమస్కారం చేసి కారు రెడీగా వుంచమంటారా సార్' అని అడిగాడు అలవాటుగా

నోర్మూయి' ఇపు డా బయటికెళ్ళేది? తన చిరాకంతా కాస్తలో కువగా వున్న డ్రైవర్ మీద గుమ్మరించాడు

నేను టైమ్‌కే వచ్చానుసార్' మీరులేరు అన్నాడు డ్రైవర్ భాగవతార్ కోపాన్ని యేమాత్రం లక్ష్యపెట్టకుండా చీటికీ మాటికీ అకారణంగా వచ్చే భాగవతార్ కోపం డ్రైవర్‌కి అలవాటే ఊర్కే చిరాకు పడతాడే తప్ప తనని మాన్పించడని కూడా తెలుసు భాగవతార్‌కి డ్రైవింగ్ వచ్చు కాని పాటకచ్చేరీ చేయడానికి వెళ్తున్నప్పుడు తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం చిన్నతనమని అనుకుంటాడు తనలాంటి వాళ్ళు తప్ప అతనిదగ్గర మరెవ్వరూ ఎక్కువ రోజులు పనిచేయలేరు

డ్రైవర్‌కి యేం సమాధానం చెప్పలేక కారు షెడ్‌లో పెట్టేయి ఇప్పుడిప్పుడే బయటికి వెళ్ళను కోపంగా అని విసురుగా లిఫ్ట్ వైపు నడిచాడు డ్రైవరు తనలో తను నవ్వుకుంటున్నాడేమో నని అనుమానం వెధవలకి అందరికీ అలుసై పోయింది తనని చూస్తే అంతా యీ మృదుల మూలంగానే లిఫ్ట్ పోర్త్ ఫ్లోర్‌కి చేరుకుంది లిఫ్ట్ బయటికి నడిచి తన ఫ్లాట్ దగ్గరికొచ్చే సరికి తలుపు వేసేవుంది ఈ మహారాణీ మళ్ళీ యెక్కడికో బయలుదేరింది అని పళ్ళు నూరుకుంటూ డూప్లికేట్ తాళం చెవితో తాళం తీసి తలుపుని కాలో తన్నాడు తలుపు గోడకి కొట్టుకుని దన్‌మనే చప్పుడుతో తెరుచుకుంది

ఎవ్వరది? భయంగా అరిచింది భోంచేస్తున్న మృదుల భాగవతార్‌ని చూసి నువ్వా? తలుపు పగిలేలా ఎందుకలా తొయ్యడం? అని మళ్ళీ డైనింగ్ టేబిల్ దగ్గరకెళ్ళి పోయి భోజనం ముందు కూర్చుంది భాగవతార్ ఆమె కెదురుగా కుర్చీలో కూలబడ్డాడు అప్పుడే లంక నుంచి తప్పించు కొచ్చిన తమిళ కాందిశీకుడిలా వున్నాడతడు ఏ ఎరోప్లేన్ హైజాకింగ్ లోనో చిక్కుకు పోయి ఎలాగో బయటపడ్డ ప్రయాణీకుడిలా నిస్త్రాణగా - అలసటగా- విరక్తిగా చూస్తున్నాడు

జరిగిన కథ-3 స్వేచ్ఛా జీవి మృదుల కర్ణాటక సంగీత విద్వాంసుడు భాగవతార్‌ను తనంత తానే కోరి పెళ్ళి చేసుకుంటుంది తనకంటే ఇరవై సంవత్సరాలు చిన్నదైన మృదుల ప్రవర్తన భాగవతార్‌కు విచిత్రంగా కనపడుతుంటుంది ఆమె మరెవరినో ప్రేమిస్తున్నదేమోనని అనుమానిస్తాడు ఒకరోజు కచేరి తర్వాత ఏండెటో ఇంటికి వెళ్ళి వెతకబోయి భంగపడతాడు మరొక రోజు మింగియార్ ఆశ్రమానికి వెళ్ళి అక్కడ రహస్య సమావేశం నుంచి గెంటి వేయబడతాడు అనంగ్ ఇంటికి వెళ్ళి అక్కడ అమ్మాయిల వేళాకోళానికి గురవుతాడు

ఏం జరిగింది? ఎందుకలా వున్నారు? నవ్వుతూ అడిగింది పెళ్ళై సంవత్సరం పూర్తిగా నిండకపోయినా అతని రకరకాల అవతారాలు ఆమెకు పూర్తిగా అలవాటైపోయాయి సహజంగానే దేనికీ బెంగారు పడటం అలవాటు లేని ఆమె భాగవతార్ పోజులని అసలు లక్ష్యపెట్టదు

ఎన్నెన్నో తిట్టాలను కున్నాడు భాగవతార్ ఏవేవో చెప్పాలనుకున్నాడు మృదుల చేసిన నేరాలన్నీ ఆమె ముఖం మీదే ఎత్తి చూపాలను కున్నాడు చిరునవ్వుతో స్మితంగా అన్నం తింటూన్న మృదులని చూస్తూ

నాకాకలిగా వుంది అన్నాడు దీనంగా

అదేవిటి? పొద్దుట్నుంచీ యేమీ తినలేదా?

లేదన్నట్లు తలూపాడు

వెంటనే మృదుల తను తింటున్న కంచం చేత్తో పట్టుకుని అతడి వొళ్ళో కూర్చుని ఆకంచంలోంచే ముద్దలు కలిపి నోటికందించింది

అది కూరో- పచ్చడో - పులుసో - పాయసమో, ఏదీ తెలియడం లేదు భాగవతార్‌కి తరతరాలుగా కవులు- భావుకులు ఊహల్లో కల్పించుకున్న అమృతం జుర్రుకుంటున్నట్లుగా వుంది బాధ - చికాకు -కోపం కసి యేవీ గుర్తు రావటం లేదు తను - తన వొళ్ళో కూర్చుని నవ్వుతూ ఆప్యాయంగా కళ్ళల్లోకి చూసే మృదుల - ఇంతే లోకమంతా

నాకిది కావాలి అని భాగవతార్ అడగటం లేదు అతడికేం కావాలో అతడికంటె తనకే తెలుసన్నట్లు కంచంలో వడ్డించుకుని అతనికి తినిపిస్తోంది మృదుల

హేవీ అయిపోయింది ఇంకచాలు అన్నాడు మృదుల నవ్వి ఎంగిలి చేత్తోనే అతడి బుగ్గమీద చిటికెవేసి కడుపు నిండగానే చెప్పకూడదూ అంది

నువ్వు తినిపిస్తోంటే నాకెప్పుడు కడుపు నిండిందో కూడా తెలియలేదు సిన్సియర్‌గా అన్నాడు

మొద్దబ్బాయి అంటూ అతడి ముక్కు పట్టుకు ఆడించి అతడి చెయ్యి ముఖం తనే కడిగి చాలా అలిసి పోయినట్టున్నావు ముందు వెళ్ళి పడుకో అంది బుజ్జగింపుగా

అవులింతల మధ్య నేను నీకోసం అంటూ ఏదో చెప్పబోయాడు భాగవతార్

అవన్నీ తరువాత చూసుకోవచ్చు ముందెళ్ళి పడుకో రేపు అనంతపురంలో నీ పాట కచ్చేరీ వుంది తగినంత రెస్టు తీసుకో పోతే కచ్చేరీ రక్తికట్టదు

నువ్వూ వస్తావా? అడిగాడు

ఈసారికి మిస్ కావల్సిందే నాకిక్కడ అర్జెంట్ పనులున్నాయి

ఏవిటవీ?

అన్నీ వివరంగా చెప్తాను కళ్ళు మూసుకు పోతున్నాయి పడుకో అని శాంతము లేక - సౌఖ్యము లేదు త్యాగరాజ కీర్తన నాగయ్య పాడిన కేసెట్ టేప్‌రికార్డర్‌లో పెట్టి ఆన్ చేసి తలుపులు దగ్గిరగా వేసి వెళ్ళిపోయింది

భాగవతార్ లేచేసరికి ఎండెటో మృదంగం తోను వయొలినిస్టు

వయొలిన్‌తో నూ సిద్ధంగా వున్నారు బాగవతార్ మనసు ఎన్ని చిరాకుల పుట్టినా రిహార్సల్స్ చేస్తున్నప్పుడు మాత్రం సమస్తం మర్చిపోతాడు ఎండెటొని వయొలినిస్టుని తన స్టడీ రూమ్‌లో కూర్చోమని తొందరగా వెళ్ళి ముఖం కడుక్కుని మిరియాలు పొడి కలిపిన పాలు తాగి తనూ వచ్చి స్టడీరూమ్‌లో మెత్తని తివాసీ మీద కూర్చున్నాడు ఎదురుగా వీణాపాణి సరస్వతి పాలరాతి విగ్రహం వుంది ఒక సంస్థ అతనికి బహూకరించింది ఆ విగ్రహం ఆ పక్కనే మరో సోఫాలో సరస్వతి దేవి సరదాగా మోడ్రన్ డ్రెస్ వేసుకొని కూర్చుందాన్నట్టు కూర్చుని వుంది మృదుల పొంగి పోయాడు ఉత్సాహం వచ్చింది మనసులో సరికొత్త స్వరాలు – రాగాలు సాగాయి

అంతలో మృదుల కూర్చున్నది తనకోసమా లేక ఎండెటో కోసమా– అనే అనుమానం వచ్చింది నిరుకారిపోయాడు గొంతు పెగల్లేదు

గొంతు సర్దుకున్నాడు

శ్రీమణి రాగం ఆలాపించు నీకంఠంలో ఆరాగానికి కొత్త మాదుర్యం వస్తుంది ఆ మాటలు బాగవతార్‌లో జారిపోతున్న ఉత్సాహానికి ప్రాణం పోసాయి

దాదాపు రెండుగంటలు ఆగదిలో గానకళా సరస్వతి తనవిశ్వ రూపంతో లాస్యం చేసింది

వండ్రఫుల్ అంటూ చప్పట్లు కొట్టి అంతమందిలోనూ అతని ఋగ్గ మీద ముద్దు పెట్టుకుని నా కర్జంటు పనివుంది వెళ్ళాలి బై బై అనేసి తూనీగలాగ యెగిరి పోయింది

బాగవతార్‌కి మృదుల చెక్కిలి మీద ముద్దు పెట్టుకోవడం బాగానే వుంటుంది కాని అంతమందిలో ముద్దు పెట్టుకోవడం బాగాలేదు మృదుల అలా ముద్దు పెట్టుకుంటున్నప్పుడు మిగిలిన వాళ్ళు కళ్ళప్పజెప్పి చూడ్డం అంతెయ్యాత్రం బాగుండదు అయినా తను చెప్పడం మృదుల వినడం దాక యెక్కడ? తనేదేనా అని అనుకునేలోగానే మృదుల తనకేం తోస్తే అది చేసేస్తుంది ఎదుటి వాళ్ల చేత చేయిస్తుంది మళ్ళీ రిహార్సల్స్‌లో మునిగి పోవడంతో అతనికి తన మనసును దొలిచేసే ఆలోచనల నుంచి విముక్తి లబించింది

* * * * * * *

అనంతపురంలో బాగవతార్ పాటకచ్చేరి బ్రహ్మాండంగా రక్తికట్టింది మడకసిర తాడిపత్రి ఉరవకొండ హిందూపూర్ మొదలైన చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా సంగీతాబిమానులు వచ్చారు ఆరుబయట షామియానా వేసి తయారు చేసిన సభ జనంతో కిక్కిరిసి పోయింది అతని ప్రతీ రాగాలాపనకి– ప్రతీ స్వర కల్పనకి – కృతులు పాడుతూ మద్యలో వేసే సంగతులకి సభలో కరతాళ ధ్వనులు మారుమ్రోగాయి ఇంచు మించు అంతగాను ప్రశంసల నందుకోగలిగాడు ఎండెటో ఒక్కొక్క పాటకచ్చేరీకి అయిదువేలకి తక్కువ తీసుకోడు బాగవతార్ నిర్వాహకులు టికెట్స్ పెట్టి అంత కంటె ఎక్కువగానే డబ్బు వసూలు చేస్తారు ప్రతీ పాటకచ్చేరిలోనూ అయిదు వేల క్యాష్ పేమెంట్ తరువాత చందనమాలలతో క్యాశ్మీర్ శాలువాలతో సన్మానాలు జరుగుతాయి బాగవతార్‌కి వయొలినిస్ట్‌కి మృదంగిస్టుకి మృదంగిస్టుకి వయొలినిస్టుకి చెరొక రెండు వేలు వేర్వేరుగాయిస్తారు నిర్వాహకులు

ఆరోజు నిర్వాహకులు సన్మానం చేసాక సభలోంచి కూడా అయిదారు సంస్థలవాళ్ళు లేచి బాగవతార్‌కి సన్మానాలు చేసారు క్యాశ్మీర్ శాలువాలతో వెండి



రేపటి మహిళ

ఽణ బొమ్మని బహూకరించారు

పట్టరాని ఆనందంతో ఇంటికి తిరిగొచ్చాడు బాగవతార్, ఇంట్లో మృదుల లేదు కోపం – ఆవేశం – నిగ్రహించుకో లేక పోయాడు స్టైల్‌గా చేతిమీద వేసుకొచ్చిన చందన మాలలు టి వి మీదికి విసిరికొట్టాడు పూలదండ చింపి పూరేకులన్నీ ఇంటినిండా చిమ్మాడు ఆవేశం చల్లార లేదు రగిలిపోతూ వూర్చున్నాడు ఆరోజు తాడో-పేడో తేల్చుకోవాలన్న దృఢ సంకల్పంతో టీ-పాయి మీద మడత పెట్టిన న్యూస్ పేపర్లో ప్రింటైన స్త్రీ పోటో అతని చూపుల నాకర్షించింది మృదులలా వుంది ,- అనుకుంటూ పోటో చేతిలోకి తీసుకున్నాడు పోటో మృదులదే మృదుల పోటో పేపర్లో ఎందుకు పడిందా అని అనుకుంటూ కింద మేటర్ చదివాడు

శ్రీమతి మృదులా బాగవతార్ ఆదునిక యువతీ లోకానికి కరదీపిక అంటె అతిశయోక్తి లేదు ఈమె ఆద్వర్యంలో కరదీపిక అనే సంస్థ ప్రత్యేకించి మహిళల సమస్యలను పరిష్కరించడానికే నిర్వహింపబడుతోంది కరదీపిక సంస్థకి హైదరాబాద్‌లో ప్రదాన కార్యదర్శి శ్రీమతి మృదులా బాగవతార్ ఈమె స్వయంగా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రదేశాలకి పర్యటించి స్త్రీల సమస్యలు విచారించి అవి పరిష్కరించడానికి పూనుకుంటారు ఇంకా పాత వాసనలు వదలక ఆర్థిక స్వాతంత్ర్యము లేక పూర్తిగా బర్త మీద, అత్తమామల దయాదాక్షిణ్యాల మీద ఆదారపడి ఈ నాటికి వారి అత్యాచారాలకి గురవుతూన్న అబాగినులకు ధైర్యం చెప్పి ఆత్మవిశ్వాసం కలిగించి చట్టబద్ధంగా రక్షణ కలిగిస్తారు ఇటీవల రామచంద్రపురంలో ఒక యిల్లాలిని బర్త నిష్కారణంగా అనుమానించి చిత్రహింసల పాలు చేస్తోంటే ఆమెకు చట్టపరంగా రక్షణ కలిపించి ఆ బర్త బారి నుంచి విముక్తి కలిగించారు ఈ సంఘంలో ఔత్సాహికులైన యువతులు చాలా మంది పని చేస్తున్నారని, మా విలేఖరి వ్రాస్తున్నాడు

వార్త చదివి చికాకు పడిపోయాడు బాగవతార్ మృదులకీ లేనిపోని గొడవలన్నీ దేనికి తను బోలెడు సంపాదిస్తున్నాడు కదా! హాయిగా తిని ఇంట్లో కాలక్షేపం చేసుకోరాదు ఈ పెంటంతా దేనికి? చ ఛ చ డోర్ తెరుచుకుంది లవండర్ పరిమళాలు వెదజల్లుతూ చిరునవ్వులతో ఆహ్లాదతరం గంలాగ లోపలికొచ్చింది మృదుల బిక్కమొహంతో సోపాలో కూర్చున్న బాగవతార్‌ని చూసి, హాయి! వచ్చేసావా? నీ కంటె ముందే వద్దామనుకున్నాను కుదరలేదు అంటూ అతని మెడ చుట్టూ చేతులు వేసి, బాగా జరిగిందా పాట కచ్చేరీ. అరె! గదంతా యీ పూరేకులేమిటి? పిచ్చిబాబు పూలు పడక మీద జల్లుకుంటారు గాని, నేల మీద కాదు దేన్ని ఎలా వాడుకోవాలో కూడా తెలియదు ఈ



మొద్దబ్బాయికి అని గడ్డం పట్టుకుని మొహం పైకెత్తి కళ్లలోకి చూసి నవ్వింది

ఎప్పటిలాగే తన్ని తనను మర్చిపోసాగాడు బాగవతార్ ప్రయత్నం మీద తనని తన్ను అదుపులోకి తెచ్చుకుని, ఉండు! అలా కూర్చో ఈ పేపర్లో పోటో యేమిటి? అన్నాడు సాధ్యమైనంత కోపంగా, పేపరు వైపు సైగ చేస్తూ

అదా! నిర్లక్ష్యంగా నవ్వింది నాకిలాంటి పబ్లిసిటీ యిష్టముండదు అయినా ప్రెస్ వాళ్లు ఊరుకోరు ఈ మధ్య పత్రికా లోకంలో కూడా ఆడవాళ్ల మీద సానుభూతి పెరిగినట్లుంది ఇంట గాని, బయట గాని ఆడవాళ్ల మీద ఎలాంటి అత్యాచారాలు జరిగినా పత్రికల కెక్కిం చేస్తున్నారు పోనీ ఇదీ ఒకందుకు మంచిదే ఈ దేశంలో యింకా ఎక్కడైనా పాతకాలపు అమ్మమ్మలుంటే ఇప్పటికైనా కళ్లు తెరిచి ఏదేనా సాయం కావాలంటే మా దగ్గిరకొస్తారు అంది

నువ్వు యిలాంటి వాటిల్లో తిరగడం నా కిష్టం లేదు చాలా సీరియస్‌గా అన్నాడు బాగవతార్

పెంకెగా నవ్వింది

నేను రోబట్‌ని కాను, రిమోట్ కంట్రోల్ నీ చేతిలో పెట్టుకుని ఇష్టం వచ్చినట్లు ఆడించడానికి ప్రాణం వున్న వ్యక్తిని నా యిష్టా యిష్టాలు నాకున్నాయి నా అభిప్రాయాలు మరొకరి మీద రుద్దను మరొకరివి నా మీద రుద్దితే ఊరుకోను స్పష్టంగా చెప్పింది

పెళ్లనేది స్త్రీ పురుషుల మద్య పవిత్రమైన బందం అని నువ్వు వొప్పుకున్నా వొప్పుకోకపోయినా ఒకరికొకరు లాయల్‌గా వుంటామని వొప్పందం వుంది అదేనా వొప్పుకుంటావా?

ఒప్పుకుంటాను

మరి బార్యాబర్తల్లో ఒకరు లాయల్‌గా లేకపోతే రెండో వ్యక్తి సహించగలరా?

సహించలేక పోవచ్చు

మరి యిప్పుడు నువ్వు చేస్తున్న పనేమిటి?

నేను నీకు లాయల్‌గా లేనని ఎవరు చెప్పారు? లాయల్‌గానే వున్నాను కేవలం నీ వూహలతో లేనిపోనిది ఆరోపించుకుని నువ్వు బాద పడుతూంటే జాలేస్తోంది

అంటే నువ్వు బాదపడటం లేదా?

అప్‌కోర్స్ నీ బాద చూడలేక కాస్త బాద కలుగుతుంది

స్టాపిట్! నువ్విలా మగవాళ్లందరితోనూ మాట్లాడటం, యెక్కడి కంటే అక్కడికి వెళ్లడం – నేను సహించను నిజం చెప్పు మొన్న వున్నట్టుండి నా పాట కచ్చేరీలోంచి నువ్వెక్కడి కెళ్లావు? రాత్రి వరకు ఎక్కడున్నావు? నిజం చెప్పు మరోసారి రెట్టించాడు

నిజం చెప్పనా! నవ్వుతున్నాయి మృదుల కళ్లు కొంటెగా

చెప్పు

బరించలేవేమో? నా సమాదానం విన్నాక ఎందుకడిగానా? అని బాదపడతావేమో?

ఉత్కంఠ పెరిగిపోతోంది బాగవతార్‌లో ఎంత సాహసం తన ప్రియుడి పేరు చెప్పేస్తుందన్న మాట చెప్పు, అన్నాడు పిడికిళ్లు బిగించి

దేవకి దగ్గిరకి కింది పెదవి పళ్ల మద్యకి లాక్కుని నవ్వు ఆపుకుంటూ చాలెంజ్ చేస్తున్నట్లు అతని వైపు చూసింది

ఒక్కసారిగా గాలి తీసేసిన రబ్బరు బెలూన్‌లా అయిపోయాడు బాగవతార్ అతని మొఖం పాలిపోయింది కనురెప్పలు రెపరెపలాడాయి

మృదుల రాజహంసలా అతడి దగ్గిరగా వచ్చి, నిజం చెప్తే బరించలేవు – అన్నానా? కాస్సేపు రెస్టు తీసుకో నేను స్నానం చేసి బట్టలు మార్చుకుని వస్తాను

యూ టాట్ మి హవ్ టు లవ్ సాంగ్ హమ్ చేసుకుంటూ తన గదిలోకి వెళ్లిపోయింది

రక్తం సలసల మరుగుతోంది బాగవతార్‌కి దేవకి గురించి మృదుల కెలా తెలిసింది? పెళ్లికాక ముందే తెలుసా? పెళ్లయ్యాక తెలుసుకుందా? ఎంత వరకు తెలుసు? దేవకి ప్లాన్స్ యేమిటి? అవి మృదులకి తెలుసా? ఎన్ని రోజులు నైట్

మేర్స్‌లో గడిపాడు దేవకి విషయంలో ~పటడిపటడే మరిపోతూంటె

బాగవతార్ బుఱ్ఱలో ఆలోచనలు . యు . ప్పన్లి . - . - . వచ్చాయి

దేవకన్యలా తయారై వచ్చింది మృదుల తియ్యగా నవ్వుతూ

బోజనం చేసేసావా? నాతో చేస్తావా? అంది

ఉక్రోషంతో ఉడికిపోయాడు ఇలా లాబం లేదు మృదుల తనకి దొరకదు రెడ్‌హేండ్‌గా పట్టుకుని దోషిగా నిలబడితే తప్ప యేం చెయ్యలేడు అందుకు

ఒక ఉపాయం స్ఫురించింది

★ ★ ★ ★

నార్త్ అమెరికా తెలుగు సంఘం నించి అమెరికా రమ్మని నాకాహ్వానం వచ్చింది రానుపోనూ ఖర్చులు బరించడమే కాక నా పాట కచ్చేరీకి బహుమానం డాలర్లలో యిస్తామని రాసారు ఒక్కనెల రోజులు టూర్ ప్రోగ్రాం వుండొచ్చు న్మృదులతో చెప్పాడు బాగవతార్ మృదుల సంతోషంతో చప్పట్లు చరిచింది

కంగ్రాట్యులేషన్స్ ఐ యామ్ వెరీవెరీ హేపీ బలే లక్కీ చాన్సు అంది హుషారుగా

లక్కీ చాన్సట లక్కీ చాన్సు నెల రోజులు నేను లేకపోతే యే మాత్రం బెంగ బాద వుండదు కాబోలు అవున్లే ఎందుకుంటుంది? నేను వెళ్లగానే హాయిగా తన కార్యకలాపాలు మరింత – జోరుగా సాదించుకోవచ్చని సంబరపడిపోతోంది – తెలుస్తుంది అనుకున్నాడు మనసులో పైకి ఓ వెఱ్ఱి నవ్వు నవ్వాడు నవ్వుతున్న మృదులను చూసి

నువ్వు కూడా నాతో రాకూడదూ? అడిగాడు కావాలని

నిజంగా నాకూ రావాలనే వుంది కాని మా కరదీపి కార్యాలయానికి నలుగురు స్త్రీల సమస్యలొచ్చి పడ్డాయి అవి పరిష్కరించాక కాని నేను కదల్టానికి వీల్లేదు పరవాలేదులే నీకిలాంటి చాన్సులు బోల్డు బోల్డు వస్తాయి ముందు ముందు

మళ్లీ మళ్లీ వుపయోగించుకుంటుందిట చాన్సు ముందు ముందు కూడా యిలాగే వుంటుందని ఆశ కాబోలు అమెరికా నించి రాగానే మనసులో నవ్వుకో బోయి పైకే గట్టిగా నవ్వేసి తెల్లబోయి చూస్తున్న మృదులను చూసి తనూ తెల్లబోయాడు అప్పుడు నవ్వింది మృదుల బాగవతార్ అమెరికా ప్రయాణం దగ్గిర పడింది మరునాడు అమెరికా వెళ్తాననగా తన పి ఎ ని మృదులకి పరిచయం చేసి ఇతని పేరు నక్షత్ర నేను లేనప్పుడు యేం కావాలన్నా ఇతణ్ని అడగొచ్చు ప్రతిరోజూ యేదో సమయంలో నిన్ను కలుసుకుంటాడు అన్నాడు

ఎయిర్ పోర్టుకి మృదుల కూడ వెళ్లింది బాగవతార్ మృదుల ఒకరు చెక్కిలి మీద మరొకరు ముద్దులు పెట్టుకుని గుడ్‌బై చెప్పుకున్నారు ప్లాష్ కెమేరాలు క్లిక్ క్లిక్ మన్నాయి చిరునవ్వుతో వెలిగిపోతూ చెయ్యి వూపింది మృదుల మృదులకి సమాదానంగా చెయ్యి వూపుతూనే కొంత దూరంలో నిలబడి చిన్న డైరీలో యేదో నోట్ చేసుకుంటున్న వ్యక్తికి సైగ చేసి పర్సనల్ చెకింగ్ క్యూలోకి వెళ్లిపోయాడు బాగవతార్

★ ★ ★ ★

కరదీపిక కార్యాలయానికి ప్రత్యేకించి ఒక ఫ్లాట్ తీసుకుంది మృదుల ఆ సంస్థలో బాగా డబ్బున్న గృహిణులు వుండటం వల్ల మృదులలాంటి చలాకీగా వుండే యువతులు చందాలు పోగు చేయడానికి ముందుకు రావడం వల్ల పండ్స్‌కి పెద్దగా కొరత లేకుండా నడుస్తోంది ఆ సంస్థ ఆ రోజు కార్యాలయానికి పాతికేళ్లున్న అమ్మాయి వచ్చింది బిడియస్తురాలిలా ఒంటి నిండా పైట కప్పుకొని సంకోచంగా దిక్కులు చూస్తూ కరదీపిక కార్యాలయం ఇదేనాండీ అంటూ లోపలి కొచ్చిన ఆ అమ్మాయిని చూసి రండి కూర్చోండి బయట బోర్డు వుందిగా! చదువుకో లేదా? చదువు రాదా? అంది మృదుల ఆ అమ్మాయి కూర్చుని సిగ్గుపడుతూ నవ్వి ఎమ్ ఎ మేథమెటిక్స్ పాసైయ్యాను అంది మృదులకి ఆశ్చర్యంతో పాటు చికాకూ వచ్చింది ఈ బి ఎలు ఎమ్ ఎలూ పాసైన అమ్మాయిలు తమ సమస్యలు తాము పరిష్కరించుకొని చదువుకోని మిగిలిన ఆడపిల్లలకి మార్గదర్శకంగా వుండటానికి మారుగా వీళ్లే అప్పలమ్మల కంటె అద్వాన్నంగా సమస్యలంటూ రావడం సహించలేకపోయింది ఆ అమ్మాయి వయస్సు ముప్పై కంటె ఎక్కువుండవు కాని అప్పటికే జీవితంలో అశాంతి – చికాకు – బాదలు – ఎన్నెన్నో చవి చూసినట్లు ఆవిడ నుదిటి మీద ముడతలు – కళ్ల కింద నల్లటి . . . . న్నాయి


చెప్పండి . . . . .

ఆ కార్యాలయాని కొచ్చిన యే స్త్రీనైనా అలాగే అడుగుతారు

కొన్ని ఆసుపత్రులలో శిశువు గర్భంలో వుండగానే ఆడదో మగవాడో తెలుసుకునే అవకాశం వుందట దయచేసి నా గర్భంలో వున్న శిశువు ఆడపిల్లో మగపిల్లవాడో తెలుసుకునే యేర్పాటు చెయ్యగలరా? ఖర్చునే బరించుకుంటాను

షాక్ తిన్నట్లయింది మృదుల గర్భంలో వున్న శిశువు ఆడపిల్లో మగపిల్లవాడో తెలుసుకునే సదుపాయం వచ్చింది దాని ఆదారంతో కొందరు తల్లులు తమ గర్భంలో వున్నది ఆడపిల్ల అని తెలుసుకోగానే ఎబార్షన్‌లకి పాల్పడుతున్నారు ఈ విషయం మీద ఇంగ్లీషు వుమన్స్ మేగజైన్సు అన్నింటిలోనూ వ్యాసాలు వచ్చాయి జూలై వుమెన్స్ ఇరాలో సైలెంట్ క్రై అనే పేరుతో ఎబార్షన్స్ నిరసిస్తూ వ్యాసాలు రాసారు ఎవరో ఇప్పుడు ఎమ్ ఎ చదువుకున్నావిడ కూడా తన గర్భంలో వున్నది స్త్రీ శిశువైతే ఎబార్షన్ చేయించుకోడానికి వచ్చిందా? వీరేశలింగం నాటి నుంచి ఈ నాటి వరకూ సాగుతున్న స్త్రీ స్వాతంత్ర్యోద్యమానికి ఇదా పలితం తెలుసుకుని యేం చేస్తారు? తీక్షణంగా అడిగింది ఆ తీక్షణతకి బెదిరింది ఆ అమ్మాయి

మా అత్తగారికి మా ఆయనకి మగపిల్లవాడు కావాలని వుంది ఇంతకు



ముందు . . . పుట్టారు ఇప్పటికే నన్ను చిన్న చూపు చూస్తున్నారు ఈ సారి కూడా ఆడపిల్ల పుడితే ఇహ నన్ను నా పిల్లల్ని బ్రతకనివ్వరు వాళ్లు అంతకంటె ముందుగానే ఎబార్షన్ చేయించుకుంటే మరోసారి మగపిల్లవాడు పుట్టొచ్చు ఆ మాటల దోరణి విని బరించలేక పోయింది మృదుల ఎందుకండీ? మీరూ మీ ఎమ్ ఏ డిగ్రీలు? అసలు యిద్దరు పిల్లల కంటె యెక్కువ ఎందుకు మీకు? ఆడపిల్లలైతేనే మగపిల్లలైతేనేం? ఇద్దరు చాలదూ! అయినా యిప్పుడు లేనిపోని ట్రీట్‌మెంట్స్ ప్రారంబిస్తే మీకూ గర్భంలో వున్న శిశువుకి కూడా మంచిది కాదు ఈ ఎలక్ట్రికల్ రేస్ అత్యవసర పరిస్థితులలో తప్ప శరీర బాగాల్లోంచి ప్రసరింప జేయటం అస్సలు మంచిది కాదు జరిగిందేదో జరిగింది ఈ సారికి సుఖంగా పురుడు పోసుకుని ఇక్కడితో పామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించేసుకోండి

నా పరిస్థితి మీకర్థం కాదు ఊహించలేరు కూడా మా అత్త నాకు విషం పెట్టదు కిరసనాయిల్ పోసి కాల్చి అంటించదు కాని అంతకంటె ఎక్కువగా సూటీపోటీ మాటలతో కాళ్ల కింద మంటలు పెట్టేస్తుంది కళ్ల ముందు నరకం చూపిస్తుంది మా వారు అంత కంటె – ఈ ఇంట్లోనే నుండలేను అని వెళ్లిపోయి ఎక్కడెక్కడో తిరిగి ఏ అర్ధరాత్రికో వచ్చి అపుడు నా మీద మళ్లీ చికాకు పడ్తారు ఈ బాదలన్నిటి కంటె ఇప్పుడే యేదో ఒకటి తేల్చుకుని ఎబార్షన్ చేయించుకుంటేనే మంచిది

మృదులకి ఆ యువతి అత్త మీద బర్త మీద యేమాత్రం కోపం రాలేదు

"నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో మొదటి బహుమతిగా పోర్టబుల్ బ్లాక్ అండ్ వైట్ టి.వి. పొందిన వ్యాసం

చిన్న సంఘటన – అతి పెద్ద వ్యక్తి

నేను రాజకీయ నాయకులగురించి వ్రాయడం లేదు ఆదర్శ వీరుల గురించి అంతకన్నా వ్రాయడం లేదు మూడు సంవత్సరముల క్రిందట జరిగిన ఒక చిన్న సంఘటనలోని అతి 'పెద్ద' వ్యక్తిని గురించి వ్రాస్తున్నాను

సరిగా మూడు సంవత్సరముల క్రిందట సరిగా ఇదే నెలలో వృత్తిరీత్యా నేను నిప్పట్లపాడు అనే ఊరినుండి బొద్దికూరపాడు అనే ఊరికి మొదటి సారిగా వెళ్తున్నాను రెండువూర్ల మధ్య దూరం 5 మైళ్ళు అయినప్పటికీ ఎండవేడి, వడగాలి విపరీతంగా వుండటం మూలంగా, బస్సుకోసం గంటసేపు నిరీక్షించి ఒంటిగంటకు బస్సు ఎక్కాను ఈ రెండు గ్రామాల మధ్య దేవరపాలెం అనే వూరు యింకొకటి వున్నది దేవరపాలెం వచ్చే ముందుగా ఒక వృద్ధుడు తెల్లని గడ్డంతో, చిన్న అతుకుల సంచితో కాళ్ళకు చెప్పులుకూడా లేకుండా పొలాల్లోనించి కాలిబాటలో వంగి నడిచిపోవడం చూచాను తలమీద మాత్రం అస్తవ్యస్తంగా ఒక గుడ్డ ముక్క వృద్ధుడి ఎంత వేడి పడకుండా మహాత్ముడయ్యాడు అనుకున్నాను ఇంత నిప్పులు చెరుగుతున్న ఎండలో, వడగాలిలో ఏం కొంపమునిగిందని చెప్పులుకూడా లేకుండా వెళ్తున్నాడే అనుకున్నాను మళ్ళీ మరుక్షణంలో మనసుకు సమాధానం చెప్పుకున్నాను మన దేశంలో యిటువంటివాటికి కొదువా? అవసరం అటువంటిది కాబోలనే ఆ మరు రోజు నేను దేవరపాలెం పోస్టాఫీసుకు వెళ్ళడం సంభవించింది అక్కడ క్రితం రోజు చూచిన వృద్ధుని గుర్తించాను అతని ప్రక్కన సంచికూడా వున్నది అతన్ని అడిగాను నిన్న ఎండలో 1–30 గంటల సమయంలో పొలాల మధ్యగా వెళ్తున్నది నీవేనా? అని అవునుసార్ అన్నాడు ఏం కొంపమునిగిందని అంత ఎండలో పోతున్నావు? కాస్త చల్లబడిన తర్వాత వెళ్ళకపోయావా? అన్నాను అందుకు అతను చిన్నగా నవ్వుతూ నాకోసం ఆ ఊర్లో (అక్కడికి రెండు మైళ్ళదూరం) ఎంతమంది ఎదురుచూస్తుంటారు నేను త్వరగా పోతే ఎట్లాసార్ అన్నాడు అయితే మీరు ఏం చేస్తుంటారు? అని అడిగినదానికి అతను చెప్పిన సమాధానం విని ఆశ్చర్యపోయాను అతను ఇ డి డి ఎ అని (విలేజి పోస్టుమెన్) అన్నట్లు చెప్పడం మర్చిపోయాను నేను పోస్టల్ ఇన్‌స్పెక్టర్ని అంతే! అయిదునిమిషాలదాకా నేను మాట్లాడలేక పోయాను నా మనస్సు అతనిమీది కృతజ్ఞతా భావంతో పొంగిపోయింది కేవలం నెలకు రు 180/-లు వుద్యోగం చేస్తూ, అంత ఎండని, వడగాలిని లెక్కచేయకుండా, మీద బడ్డ వృద్ధాప్యంతో కర్తవ్య నిర్వహణకోసం అంతదూరం వెళ్ళివచ్చాడంటే ఓహ్! మనస్సులోనే చేతులు జోడించాను అక్కడక్కడా మీలాంటి వారు యింకా వుండబట్టిగదా డిపార్టుమెంటుకు ఈమాత్రం మంచి పేరు దక్కిందనుకుంటూ మీ పేరు? అనగా ,తన పేరు మీరాసాహెబ్ అని 30 సంవత్సరముల ముందు నించీ పనిచేస్తున్నానని చెప్పాడు

–ఎం. ఎస్. కామేశ్వరరావు

రేపటి మహిళ

ఆవిడ మీదే కోపం వచ్చింది ఎమ్ ఏలు పాసైన ఈ యువతీ మణులంతా పరిస్థితి మార్చుకోడానికి యేమాత్రం ప్రయత్నించకుండా ప్రవాహంలో పడ కొట్టుకు పోవడానికి సిద్ధపడటం వల్లే సమాజం యీ నాటికీ యిలా వుంది

మీ నిర్ణయం నాకు నచ్చలేదు కడుపులో యింకా ఊపిరి పోసుకోని స్త్రీ శిశువుకి తల్లే శత్రువైతే ఇంక లోకంలో ఆడదానికి దిక్కెవ్వరు? అంతేకాక సాధ్యమైనంత వరకు డాక్టర్లకి దూరంగా వుండటమే మానవ శరీరానికి మంచిది ఈ పరీక్షల్లో ఆడో, మగో తేలటం యెలా వున్నా గర్భంలో వున్న శిశువుకు గాని, మీగ్గాని యేదైనా ప్రమాదం వస్తే యేం చేయగలరు?

హైదరాబాద్‌కి ఎవరో లామ్‌సా టిబెట్ నుంచి వచ్చారట ఆయనకి మూడో కన్ను వుందిట అంటే జ్ఞాననేత్రం దాంతో అన్ని విషయాలు తెలుసుకోగలరట ఆయన దగ్గిరకి వెళ్దామనుకుంటున్నాను ఆయన ఎడ్రసు మీకేమైనా తెలుసా? మతి పోతోంది మృదులకి ఎమ్ ఏ మాథమేటిక్స్ పాసైన అమ్మాయి నోటి నుంచి వస్తున్న మాటలేనా యివి

మూడో కళ్ళు, మంత్రతంత్రాలు – బూడిదలు – తాయెత్తులు ఇలాంటి వేమీ మాకు తెలియవు మేం నమ్మం నమ్మకపోవటమే కాక నమ్మేవాళ్ళని నిరసిస్తాం ఇలాంటి మా యల్లో రహస్యాలు బట్టబయలు చేయడానికి ప్రయత్నిస్తాం ఏమైనా మీ ధోరణి నాకేం నచ్చలేదు మీ అత్తగారూ, భర్త అర్థరహితంగా ప్రవర్తిస్తూంటే వాళ్ళకి నచ్చజెప్పండి వినకపోతే యెదిరించండి అంతేకాని వాళ్ళేదో అంటారని మీలో ఊపిరి పోసుకుంటున్న ప్రాణిని హత్య చేస్తారా?

మీరదృష్టవంతులు నా పరిస్థితి మీ ఊహకి కూడా అందదు ఎదిరించి ఆ యింట్లో బతకడం సాధ్యమనే అనుకుంటున్నారా?

అంతగా అసాధ్యమైతే సుఖంగా బయటికొచ్చేయండి ఇన్ని యాతనలతో కూడిన సంసారాన్ని ఎట్లా వదులుకోలేక పోతేనేం?

ఏదో వినరాని మాట వింటున్నట్లు విభ్రాంతితో చూసిందావిడ ఇద్దరు పిల్లల తల్లిని సంసారం వొదిలేసి వచ్చేయమంటారా? ఎంత తేలిగ్గా అంటున్నారండీ ఆ మాట వచ్చి యేం చెయ్యాలిట? అత్తవారు, భర్త వారూ బదులు ఇంట్లో వాళ్ళ చేత వీధిలో వాళ్ళ చేత సూటీపోటీ మాటలు పడాలి అంతేగా! రేపొద్దున్న నా పిల్లల మంచి చెడ్డలెవరు చూస్తారు? వాళ్ళకి పెళ్ళి సంబంధాలు వస్తాయా' అంది

ఇంచుమించుగా ఆడవాళ్ళందరికీ యిదే వంక దొరుకుతుంది ధైర్యంగా వ్యవస్థ నిరసించకుండా తప్పించుకోవడానికి ఆడపిల్ల యుక్తవయసు పడీపడగానే పెళ్ళి తప్ప ఆ జీవితానికి మరో ధ్యేయం లేనట్లు మాట్లాడుతారు ఆ పెళ్ళిని తరతరాలుగా మురిగి పోతున్న ఆచారాల సంప్రదాయాల దృక్పథంలోంచే చూస్తారు ఆడపిల్ల అనగానే ఒకే ఒక ఆశయం' మంచి సంబంధం చూసి పెళ్ళి చేయాలి అని' ఒకే ఒక భయం' పెళ్ళి కాదేమోనని చదువుకున్న వాళ్ళు – చదువుకోని వాళ్ళు – పల్లెటూళ్ళలోని వాళ్ళూ – పట్నాలలోని వాళ్ళూ అందరూ ఒకే ధోరణిలో ఆలోచిస్తున్నారు ఏ నాటికి గుర్తిస్తుంది యీ స్త్రీజాతి తమకీ ఒక వ్యక్తిత్వం వుందని పెళ్ళనేది జీవితానికి ఒక అవసరమే కాని అదే పరమ ధ్యేయం కాదని

ఎబార్షన్ కోసం ప్రయత్నాలు చెయ్యొద్దని – పరిస్థితులతో రాజీపడి తలవంచక – ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించి మీ వ్యక్తిత్వాన్ని నిలుపుకుని చదువుని సార్థకపరుచుకోమని నా సలహా మీ విషయంలో ఇంతకంటే మేమేం చెయ్యలేం ఒకవేళ మీ అత్తగారు భర్తగారు ఆడపిల్ల పుడితే నిన్ను బాధిస్తారనుకుంటే – వాళ్ళనెదిరించి నువ్వు పురుడు పోసుకోవాలనుకుంటే – అందుకు తగిన యేర్పాట్లు చేస్తాం నువ్వు స్వతంత్రంగా బ్రతకాలనుకుంటే యేదో ఒక ఉద్యోగం చూపించగలం


ఆ అమ్మాయి మొహంలో ఆశాభంగం స్పష్టంగా కనిపించింది

వస్తాను అని నమస్కారం చేసి వెళ్ళిపోయింది

ష్యూర్ ఐ విల్ – చికాగ్గా అనుకుంది మృదుల (ఇంకా ఉంది)

వ్యక్తిగతం

హాకర్ చాకచక్యం




గూఢచార వృత్తిలో నుంచి వెలువడినన్ని రసవత్తరమైన, ఉద్వేగ పూరితమైన గాదలు మరే వృత్తిలోనూ వెలువడక పోవచ్చు అందులోనూ ఆ సంఘటనలో ఒక స్త్రీకి స్థానం ఉన్నప్పుడు అది ఇంకా ఆసక్తి దాయకమవుతుంది అటువంటి గాథే పశ్చిమ జర్మనీ నుంచి తాజాగా వెలువడింది ఆ సంఘటనలో ప్రథాన పాత్రదారిణి మార్గరెట్‌హాకర్ అనే 51 సంవత్సరాల స్త్రీ ఆమె గత 15 సంవత్సరాలుగా బాన్‌లోని అద్యక్ష కార్యాలయంలో సెక్రటరీగా పనిచేస్తూ కె జి బి గూఢచారిగా ఉంది తాను చెయ్యి వేయగలిగిన పత్రాన్నల్లా సేకరించి మొత్తం మీద 1717 పత్రాల్ని కె జి బి కి చేర్చింది వాటిలో అంతర్గత వినియోగానికి మాత్రమే అయినటు వంటి రహస్యం , అతి రహస్యం అయినటువంటి పత్రాలు కూడా ఉన్నాయి ఎన్నో సంవత్సరాలుగా విశ్వసనీయతకు, బాద్యతాయుత నిర్వహణకు సమర్ధతకు, విధేయతకు, వివేచనాశక్తికి చిహ్నంగా ఉన్న మార్గెరెట్ హఠాత్తుగా గూఢచారి అని గుర్తించబడి బోనెక్కవలసి వచ్చింది బోనులో తన గాంబీర్యాన్ని వదులుకోకుండానే ఆమె జీవిత కథనంతా వినిపించింది మధ్యలో ఒక న్యాయ మూర్తి అడ్డగించినా ఆమె తన బాల్యం నుంచి ప్రారంబించి తన జీవితం ఎటువంటి కష్టాలతో, ఒంటర్తనపు ఆవేదనతో, నిరాదరణతో గడిచిందో వివరించింది ఆ నిరాదరణలో నుంచి ఆశాకిరణం లాగ ఫ్రాంజ్‌బెకర్ తనను ఎట్లా ఆదుకున్నాడో ఆమె తెలియజేసింది తాను చేసిన పనుల్ని సమర్థించు కుంటూ నాకు సంబందించినంత వరకు ఆయనే తగిన వ్యక్తి ఆయన నా సమస్యలు విన్నాడు ఆయన నాప్రాణం అని చెప్పింది 1968 జులై 2న, 32 స ల మార్గరెట్‌ను, తోడు కోసం తపిస్తున్న మార్గరెట్‌ను వలలో వేసుకున్నాడు ఫ్రాంజ్ అప్పటి నుంచి పథకం ప్రకారం, క్రమబద్ధంగా గూఢచార కార్యకలాపాలు ప్రారంబమయ్యాయి మార్గరెట్ ఎంత నేర్పుతో ఈ చర్యలు కొనసాగించిందంటే ఆమె గూఢచారిగా ఉన్న రోజుల్లో ప్రభుత్వం ఆమెకు ఎన్నో విశిష్ట సేవా పతకాలు అందజేసింది ఒక వైపు అద్యక్ష కార్యాలయంలో ఇటువంటి ప్రతిష్ఠను నిలుపుకుంటూ మరో వైపు మార్గరెట్ గూఢచార కార్యకలాపాలలో మంచి నైపుణ్యాన్ని సంపాదించింది నెలకు 500 మార్కుల పారితోషికం, విస్తారంగా వజ్రాలు, నగలు, విహారయాత్రలు స్వీకరిస్తూ సోవియెట్ రష్యా కోరిన సమాచారాన్నంతా అందజేసింది రెండు సంవత్సరాల కింద రహస్యం బైటపడి ప్రభుత్వం ఆమెను అరెస్టు చేసింది ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది

అమెరికాలో మరొక భారత విజయం



అమెరికన్ పౌరసత్వం తీసుకున్న బారతీయులు మోగిస్తున్న విజయ దుందుభుల ధ్వనులు ఇంకా ఇంకా విన వస్తూనే ఉన్నాయి సరి కొత్తగా డాక్టర్ నరేంద్ర గుణాజీని అద్యక్షుడు రీగన్ అమెరికా అంతర్జాతీయ నీటి సరిహద్దు వ్యవహారాల కమిషనర్‌గా నియమించారనే వార్త వచ్చింది ఈ కమిషన్ మెక్సికో, అమెరికాల మధ్య ఉన్నటువంటి ఒడంబడికలను, ప్రతి దేశానికి సంబందించినటువంటి నీటి, సరిహద్దు సమస్యలను పరిష్కరిస్తుంది ప్రస్తుతం ఈ కమిషన్ ముందున్న ప్రదాన సమస్యలు నీటి నాణ్యత, పరిశుభ్రత అని గుణాజీ అన్నారు ఈ నియామకం తనను ఉద్వేగబరితుణ్ని చేసిందని, ఉద్యోగ క్రమంలోనే శిక్షణ పొందగలిగినటువంటి ఈ స్థానం తనకొక సవాలుగా ఉన్నదని ఆయన అన్నారు గత 25 సంవత్సరాలుగా సివిల్ ఇంజనీరింగ్‌లో ఆచార్యులుగా ఉన్న గుణాజీ విద్యావేత్త హోదా నుంచి నిర్వాహకుడి హోదాకు మారడం పెద్ద ఇబ్బందిగా బావించలేదు ఆయన బెల్గాంలో జన్మించారు పూనా విశ్వవిద్యాలయం నుంచి 1953లో ఇంజనీరింగ్‌లో పట్టా పుచ్చుకున్నారు విస్కాన్సిన్ అలూమ్ని రిసర్చ్ ఫౌండేషన్ ఫెలోగా పరిశోదన కోసం 1954లో అమెరికా చేరిన ఈయన 1955లో మాస్టర్స్ పట్టాను, 1958లో నీటి వనరులు, హైడ్రాలజీ అంశం మీద డాక్టరేట్‌ను విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం నుంచి స్వీకరించారు గుణాజీ ఒహియో ఉత్తర విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజనీరింగ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 1958 నుంచి 1960 వరకు, న్యూ మెక్సికో స్టేట్ విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజనీరింగ్‌లో ప్రొఫెసర్‌గా 1960 నుంచి 1986 వరకు పనిచేశారు

ప్రథమ పౌరుని ఆంతరంగిక సేవకుడు



బారతదేశపు ప్రథమ పౌరుణ్ని అతి సన్నిహితంగా చూడ గలగడం, మేల్కొలపడం నుంచి నిద్రపుచ్చేదాకా ప్రతి పనీ చూడడం అరుదైన అవకాశం ఆ అరుదైన అవకాశాన్ని ఒక్క రాష్ట్రపతి విషయంలోనే కాక ఏడుగురు రాష్ట్రపతుల విషయంలోనూ పొందాడు కులానంద్ సుందరియల్ ఉత్తరప్రదేశ్‌లోని గడ్వాల్ ప్రాంతానికి చెందిన సుందరియల్ ఇప్పటి వరకు అందరు రాష్ట్రపతులకు ఆంతరంగిక సేవకుడుగా పని చేశాడు 1959లో రాష్ట్రపతి బవన్‌లోని ఈ పనిలో సుందరియల్ చేరేనాటికి డాక్టర్ రాజేంద్రప్రసాద్ పదవిలోనే ఉన్నారు అప్పటి నుంచి డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్, వరాహగిరి వెంకటగిరి, జాకీర్‌హుస్సేన్, ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్, నీలం సంజీవరెడ్డిలకు పూర్తికాలం సేవకుడుగా పనిచేసిన సుందరియల్ జ్ఞానీ జైల్‌సింగ్‌కు మాత్రం నెల రోజులపాటే సేవకుడుగా ఉన్నాడు తర్వాత ఆయన తమ మనిషిని పెట్టుకున్నారు సుందరియల్‌కి రాష్ట్రపతి బవనంలోనే మరో పని చూపించారు ప్రతి రోజు ఉదయం రాష్ట్రపతిని నిద్ర లేపడం ఆయన కాలకృత్యాల ఏర్పాట్లు చూడడం, పత్రికలు అందించడం ఆ రోజుకు తగిన దుస్తులు ఎంపిక చేసి ఇవ్వడం, వగైరా పనులన్నీ సుందరియల్ చూడవలసి ఉండేది అందుకే సుందరియల్‌కు ప్రతి రోజూ రాష్ట్రపతి మేల్కొవడం కన్నా ముందు ప్రారంబమై, నిద్రపోయినాక ముగిసేది రాష్ట్రపతులందరితో ఇంత సన్నిహితంగా మెలిగిన సుందరియల్‌కు వారందరి గురించీ విలువయిన అనుబవాలున్నాయి □

బంధుప్రీతి!

వడ్లమన్నాటి కుటుంబరావు

మారుతీరావు మామయ్యకి బంధుప్రీతి ఎక్కువని ప్రతీతి'

తెనాలిలో ఉంటూ పొన్నూరులో ఉన్న ఈ మామయ్య ఇంటికి కుటుంబ సమేతంగా వచ్చి ఆతిథ్యం స్వీకరించటానికి తీరికే లేదటోయ్ నీకు? అని కేక లేస్తున్నట్టుగా బోలెడన్ని ఉత్తరాలు రాశాడు ఇప్పటికే

పైగా ఇవ్వాళ వచ్చిన ఉత్తరం మరీ ఘాటుగా ఉంది వినాయక చవితికి నువ్వు అమ్మాయిని తీసుకుని మా ఇంటికి గనక రాకపోతే ఇక నీకు ఉత్తరాలు రాయను నీతో మాట్లాడను అని

ఏమంటావ్? అన్నాను ఉత్తరం శ్రీమతికి చూపిస్తూ

పాపం! ఆయన ఎంత ఆప్యాయంగా రాశారో చూడండి ఒకసారి వెళ్ళి వద్దామండీ! అంది గారాలు పోతూ

పొన్నూరును టెంపుల్ టౌన్ అంటారని మా ఆఫీసులో ఒక భక్తశిఖామణి పదే పదే చెపుతుంటాడు నాకూ కొద్దో గొప్పో దైవభక్తి ఉంది లెండి! ఈ రూపేణా ఆ గుళ్ళూ గోపురాలు కూడా చూసి రావచ్చనుకుని గ్రాంటెడ్ అన్నాను శ్రీమతితో

అబ్బ! మీ రెంత మంచివారండీ! అంది శ్రీమతి నా తల ప్రేమగా నిమురుతూ

అదే అదననుకుని నేనామె దగ్గరగా లాక్కుని బుగ్గమీద ఏదో చిలిపి పని చేశాను

అబ్బ! మీరెంత చెడ్డవారండీ! అంటూ ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ లోనికి తుర్రుమంది శ్రీమతి

ఎదురు చూస్తున్న వినాయక చవితి పండుగ మూడు రోజుల్లో పడింది ఒక రోజు శెలవు పెట్టుకుంటే పండుగ రోజు- ఆదివారం శెలవులతో కలిపి మూడు రోజులు హాయిగా మారుతీరావు మామయ్య ఇంట్లో విందు భోజనాలు చేయవచ్చు సరదాగా సంతోషంగా గడపొచ్చు" అనుకున్నాను

ఆఫీసుకు వెళ్ళి ఆఫీసరు గారికి అతి వినయంగా ఏదో చెప్పి శెలవు ప్లస్ పర్మిషను గ్రాంట్ చేయించు కొచ్చేసరికి శ్రీమతి సింగారించుకుని ప్రయాణానికి సిద్ధంగా ఉంది

నీ పర్సులో డబ్బెంత ఉంది? అన్నాను వంద రూపాయలు పైన! అంది శ్రీమతి నా దగ్గర రెండు వందలకు పైగా ఉన్నయ్ సరిపోదూ' అన్నాను

మీ మామయ్య తన మేనల్లుడిచేత డబ్బు ఖర్చు పెట్టిస్తా డేమిటి? మన దగ్గర ఉన్నదే చాలా ఎక్కువ పదండి! అంది శ్రీమతి

ఇద్దరి బట్టలూ వగైరా ఉన్న బ్రీఫ్‌కేసును సైడు బాస్కెట్లో పడేసి ఆమెను బుల్లెట్‌మీద ఎక్కించుకుని బయలు దేరాను నా కయితే పొన్నూరు వరకు మోటారు సైకిలు మీదే వెళ్ళాలని ఉంది కానీ శ్రీమతి అందుకు ఒప్పుకో లేదు

ఎందు కొచ్చిన శ్రమండీ? పైగా పెట్రోలుకు చాలా ఖర్చు! రైల్లో వెడదాం చక్కగా కబుర్లు చెప్పుకొంటూ అంది

ఆమె చెప్పిందే సబబని పించింది బాగా ఆలోచిస్తే దారిలో కిలో స్వీట్సు పాకెట్‌కొని బుల్లెట్‌ని రైల్వే స్టేషనులోని స్టాండులో పార్కు చేసి పూరీ తిరుపతి ఎక్స్‌ప్రెస్ ఎక్కాము టిక్కెట్లు తీసుకొని

కిటికీ పక్కగా కూర్చొంది శ్రీమతి ఆమె పక్కన నేను ఆడవాళ్ళకి ప్రయాణమంటే ఆవకాయ పచ్చడి కలుపుకుని గిన్నెడు నెయ్యి పోసుకుని అన్నం తిన్నంత ఇష్టం కాబోలు! హద్దూ ఆపు లేకుండా పుంఖాను పుంఖాలుగా కబుర్లు చెప్పుకు పోతోంది శ్రీమతి నేను ఆమె చెప్పే కబుర్లు వింటున్నట్టు నటిస్తూ ఆమె అందాన్నీ బయట కనుపించే ప్రకృతి సౌందర్యాన్నీ ఆస్వాదిస్తున్నాను

ఓ అరగంటలో నిడుబ్రోలు స్టేషనులో ఆగింది రైలు

స్వీట్స్ పాకెట్ బ్రీఫ్ కేసుతోపాటు ఇద్దరం దిగాము

రిక్షా' అంటూ కేకేశాను బయటి కొచ్చిన తరవాత ఇద్దరం ఎక్కి కూర్చున్నాము ఓవర్ బ్రిడ్జి పక్కగా ఉన్న రైలు గేటుగుండా పొన్నూరులోకి ప్రవేశించి జోరుగా పోతున్న రిక్షాలోంచి బిజీగా ఉన్న బజారు కేసి చూస్తున్నాము నేను శ్రీమతి

మనల్ని చూసి మీ మామయ్యగారు పొంగి పోతారు కదండీ! అంది- ప్రయాణోత్సాహంతో

ముందు మీరు పొంగి పోతున్నారు కదండీ! ఇవ్వాళ వంటింటికి హాలిడే డిక్లేర్ చేసినందుకు! అన్నాను వెక్కిరింతగా

ఏం? మీకు జెలసీగా ఉందా? అంది నన్ను మోచేత్తో పొడుస్తూ నవ్వుతూ

నేను ఆమె నెత్తిమీద అలవోకగా చిన్నగా మొట్టబోయి అది పబ్లిక్ ప్లేసనీ ప్రైవసీ లేదనీ ఊరుకున్నాను

వాకిట్లో ఆగిన రిక్షా చూసి వరండాలో పడక్కుర్చీలో కూర్చున్న మారుతీరావు మామయ్య ముఖం చేటంతయింది దాదాపు గంతేసినంత పని చేసి వాకిట్లో పడ్డాడు

రావోయ్! విస్సూ! రామ్మా! రండి! ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు? ఒసేవ్! అంటూ కేక వేశాడు లోపలికి

ఇంట్లోంచి మమ్మల్ని గమనించిన మా అత్తయ్య రత్తమ్మ వాళ్ళబ్బాయి సాయి పరుగెత్తు కొంటూ ఎచ్చారు

ఏమయ్యా! ఇప్పటికయినా మేం గుర్తొచ్చి నందుకు చాలా సంతోషం ఏమ్మా బాగున్నావా? అంటూ పలకరించింది అత్తయ్య

ఏం బావా? ఇప్పటికయినా మా చెల్లాయిని మా యింటికి తీసుకొచ్చావు థాంక్స్ అన్నాడు సాయి

ఉచిత రీతిని సమాధానం చెప్పి డబ్బు లిచ్చి రిక్షాని పంపించాను నేను

కాళ్ళకు నీళ్ళిచ్చింది అత్తయ్య తుండు అందించాడు సాయి

కుర్చీలో కూర్చున్న తర్వాత కాసేపు పలకరింపులు ఆప్యాయత ఆత్మీయతల చిలకరింపులు పూర్తయ్యాయి

మేము వాళ్ళింటికి వచ్చినందుకు ఇంటిల్లిపాదికీ సంతోషంగా ఉందనేది నిర్వివాదాంశం!

చుట్టాలు వస్తే దయ్యాలు వచ్చినట్లు భయపడుతున్న ఈ రోజుల్లో ఈ కుటుంబం- బంధువులకు పూర్ణకుంభ స్వాగత మివ్వటం చాలా ఆశ్చర్యంగానే ఉంది నాకు అయినా ఆనందంగానూ ఉంది!

స్వీట్సు పాకెట్ శ్రీమతి చేత అత్తయ్య కిప్పించాను

ఎందుకమ్మా ఇవన్నీను? అంటూనే పుచ్చుకుంది అత్తయ్య

ఇదుగో మేనల్లుడూ! మారుతీరావు మామయ్యను వెదవను చెయ్యటం ఎప్పటి నుంచీ నేర్చుకున్నావ్? బాధపడుతున్నట్టు కణతలు నొక్కు కుంటూ అన్నాడు మామయ్య

ఏమిటి మామయ్యా? కంగారుగా అన్నాను శ్రీమతి కూడా విస్తుపోయి చూస్తోంది

ఈ మామయ్యకు ప్రేమ పంచి ఇవ్వటమే తప్ప బాగం పంచుకోవటం అలవాటు లేదోయ్! అన్నాడు

అంటే? అన్నాను అర్థంకాక

ఆతిథ్యం ఇవ్వటమే తప్ప అప్పనంగా పుచ్చుకోవటం ఇష్టం లేదోయ్! అయినా నువ్వు

మేనల్లుడివయి పోయావు అల్లుడు కదు స్వతంత్రుడు కదా' అన్నాడు సన్నగా నవ్వుతూ

స్వీట్సు పత్రావద్దు అని చెప్పటాని కొచ్చిన పాట్లన్న మాట' అని మనసులో అనుకుని వాతావరణాన్ని తేలిక పరచటం కోసం నేనూ పైకి నవ్వేశాను

రత్నమ్మత్తయ్యకి సైగ చేశాడు మామయ్య ఆమె సాయితో సహా లోపలికి వెళ్లి పోయింది మామయ్య- నేను చాంద్రాయణంలో పడ్డాం శ్రీమతి పూల మొక్కల్ని చూస్తోంది

పది నిముషాల్లో ట్రేతో ప్రత్యక్షమయ్యారు తల్లీ కొడుకులు'

దానిలోని ప్లేట్లు కప్పులు మా భార్యాభర్తల ముందుంచబడ్డాయి టీపాయ్ మీద

ఫ్రై చేసిన జీడిపప్పు చెర్రీపళ్ళు స్వీట్ అండ్ సాల్ట్ బిస్కెట్లు కప్పులో లెమన్ వాటర్'

ఇవి కానీండి క్షణాల్లో వంట పూర్తి చేస్తాను అందరం కలిసి హాయిగా కబుర్లు చెప్పుకుంటూ తిందాం' అంది రత్నమ్మత్తయ్య

వంటపనిలో సాయం చేస్తానని లేవబోయిన నా శ్రీమతిని చనువుగా కసురుకుని చిరునవ్వుతో కూర్చునేట్టు చేసింది అత్తయ్య

చూస్తావేంటోయ్ మేనల్లుడూ' లాగించు అమ్మాయ్' నువ్వు కూడా కానీమ్మా' ఆప్యాయంగా అన్నారు మామయ్య

ఊ బావా అండ్ చెల్లెమ్మా' అంటూ తొందర పెట్టాడు సాయి

మేమిద్దరం మొహమాట పడుతూంటే ఊరుకోలేదు మామయ్య సాయితో లోపలి నుంచి తెప్పించ కొసరి కొసరి తినిపించారు

పన్నెండు గంటల వరకూ మామయ్య సాయిలతో కబుర్లతో గడచి పోయింది

వంటయింది వడ్డించేస్తున్నా' గంట కొట్టినట్టుగా కంగు మంది అత్తయ్య కంఠం

ఆమె చెయ్యి నిజంగా అమృతమే' రుచికరమైన శాకపాకాలు నోరూరుంచే పిండి వంటలు ఓహ్' దంతసిరి ఉండాలే గానీ అంతకన్నా ఇంకేం కావాలి జీవితంలో ?

సుష్టుగా బ్రేవ్‌మని త్రేన్చి మత్తుగా నిద్ర పోయాను

సాయంత్రం నాలుగింటికి వేడి వేడి పకోడీలు గరమ్ గరమ్ చాయ్'

మళ్ళీ రాత్రికి కమ్మని భోజనం' కొసరి కొసరి వడ్డింపులు వద్దంటే చిరు చిరు మందలింపులు'

నా మనసులోని కోర్కె గ్రహించారా అత్తయ్యా మామయ్యలు ? అన్నట్టుగా రాత్రి మా జంటకు ఓ ప్రత్యేకమయిన గదిని కేటాయించారు

శ్రీమతి నా గదిలోకి రానని మొరాయిస్తుంటే సిగ్గుతో మొగ్గయిపోయి మెలికలు తిరిగి పోతూంటే తప్పమ్మా' అలా అనకూడదు నువ్వు మా అమ్మాయి లాంటి దానవు నీ కడుపు పండి పనసపండు లాంటి బిడ్డ కలగాలంటే ఇలాంటి కొత్త చోట అబ్బాయితో మధురానుభూతులు పంచుకోవాలిస్సీ' అంటూ శ్రీమతిని లోపలికి నెట్టి తలుపులు దగ్గరకు లాగింది

అత్తయ్యకు మనసులోనే వేయి ధన్యవాదాలర్పించుకున్నాను

మీ మామయ్య ఫామిలీ అంతా ఎంత మంచివాళ్ళండీ? ఆ ఆప్యాయత ఆ ఆత్మీయత' అంటూ తెగమెచ్చుకుంది శ్రీమతి ఒకటికి పదిసార్లు

దానితో పాటు వాళ్ళమ్మాయిగారితో ఈ ఏకాంతం ఏర్పాటుచేసినందుకు మా అత్తయ్యకు నా హృదయపూర్వకమైన అబినందన సహస్రాలు' అన్నాను నేను నాటకీయంగా

వాళ్ళమ్మా యెవరు? శ్రీమతి గొంతులో ఆశ్చర్యంతో పాటు అసూయకూడా ధ్వనించింది

చెప్పమంటావా?

అబ్బ తొందరగా అంది శ్రీమతి ఓర్చుపట్టలేక

నేను మంచంమీద నుంచి లేచివెళ్ళి తలుపులు లోపల గడియవేశాను

చటుక్కున లైటార్పేసి శ్రీమతిని మంచంమీదకు లాగేసి ఈ అమ్మాయే' అన్నాను చిలిపిగా

ఛీ' మీకసలు సిగ్గులేకుండాపోతోంది బొత్తిగా కొత్తచోటులో కూడా ? అంటూన్న శ్రీమతిని ఆపైన మాట్లాడనివ్వకుండా చేశాను

ఆ మరుసటి రోజే వినాయకచవితి'

నేను-శ్రీమతి తలంట్లు ముగించుకుని వచ్చేసరికి వేడివేడి కాఫీ సిద్ధంచేసింది అత్తయ్య

కాఫీ సేవించేసి ఉదయంపూట నేనూ మామయ్యా శ్రీమతి కలిసి పొన్నూరులో ఉన్న గుళ్ళన్నీ తిరిగి దైవదర్శనం చేసుకుని తిరిగి రిక్షాల్లో మామయ్య యిల్లు చేరుకునేసరికి పదకొండు గంటలయ్యింది

అత్తయ్య చేసిన పిండివంటల వాసన నోరూరించిపారేస్తోంది వంటింట్లోంచి

అందరం కలిసి వినాయకచవితి పూజచేసి భోజనాల కుపక్రమించాము నేను భోంచేశాను అనేకంటే నోటితో దండెత్తాను అంటే బాగుంటుందేమో'

ఆ సాయంత్రం అత్తయ్యా శ్రీమతి కలిసి బజారు వెళ్ళివచ్చారు

మర్నాడు ఉదయం నేను సాయి కలిసి అతని



యెక్కిమీద సరదాగా ఊరంతా చుట్టివచ్చాం

ముచ్చటగా మూడో రాత్రి భోజనాలుకూడా దివ్యంగా పూర్తయినయ్!!

మర్నాడు ఉదయమే పాసింజరు రైల్లో మా తిరుగు ప్రయాణం

రాత్రి శ్రీమతి నా గదిలోకి రాగానే ఆబగా ఆమెను దగ్గరకు లాక్కోలేకపోయాను నా మనసులో ఉవ్వెత్తుగా ఎగసిపడుతున్న ఆలోచనలు ఒకపక్క సంతోషం మరోవేపు మూలుగు తున్న మనసు!

ఆశ్చర్యం!

నేను స్తబ్దుగా ఉంటే ఎంతమాత్రం ఊరుకోని శ్రీమతి కూడా ఎలాంటి చలనం లేకుండా అటు తిరిగిపడుకుంది

వంట్లో బాగోలేదా?' అన్నాను యధాలాపంగా ఆమె నడుంమీద చెయ్యేసి

'బాగానే వుంది "

మరి అలా వున్నావేం డల్‌గా?

మీరుమాత్రం సరదాగా ఉన్నారా? ఎదురు ప్రశ్న వేసింది

నువ్వలా ఎందుకున్నావో నాకు తెలుసు! రహస్యం కనిపెట్టినట్టుగా అన్నాను నవ్వుతూ

నా నవ్వు నాకే నిర్జీవంగా అనిపించింది

మీరూ నేనూ ఒకే పడవలో ప్రయాణం చేస్తున్నాం నవ్వెలా వస్తోంది మీకు? నిష్ఠూరంగా అంది

అబ్బ! చంపక అసలు విషయమేమిటో చెబుదూ బ్రతిమాలాను శ్రీమతిని

విసిగించకుండా జరిగింది చెపితే విని సం తో షి స్తా ను ఆమెకంఠంలో ఏదో అజ్ఞాత వేదన

ముందు నువ్వే చెప్పు

'కాదు మీరే చెప్పండి!

చెప్పమంటుంటే నాగొంతులో విసుగు

బంధుప్రీతి

చెప్పనంటుంటే శ్రీమతి గొంతులో చికాకు! ఆ తరువాత మా యిద్దరి మద్య భరించరాని మౌనం!

కాగలకార్యాన్ని గంధర్వులే తీరుస్తారు అన్నట్టుగా మా పక్క గదిలోంచి మారుతీరావు మామయ్య గొంతు స్పష్టంగా వినిపిస్తోంది ఆ నిశ్శబ్ద నిశీదిలో అప్పటికి టైం పదకొండు గంటలయి ఉండవచ్చు

ఉందు ఏమిటా తొందర?

ఎంతసేపు? త్వరగా కానీండి అది అత్తయ్య కంఠం

వీళ్ళ ముసలి శృంగారం మసిబొగ్గయిపోనూ అనుకుని ముసిముసిగా నవ్వుకున్నాను

ఆఁ! చెప్పనా? నూటయాభై రూపాయలు! మామయ్య గొంతు నా ఊహ తప్పని రుజావుచేసింది

వాళ్ళు మాట్లాడుకునేది డబ్బు సంగతన్నమాట! నొచ్చుకున్నాను

కానీ చెవులు రిక్కించాను ఇంకా స్పష్టంగా వినిపించటం కోసం

మరి నీ వసూలెంత?' మళ్ళీ మామయ్య గొంతు

వంద అత్తయ్య జవాబు

'ఎలా చేశావో చెప్పు

"ముందు మీరే చెప్పండి '

సరే విను! కొబ్బరికాయ దగ్గర నుంచి దక్షిణవరకూ మా మేనల్లుడి డబ్బులతోనే నిర్వాకం చేసి బేవార్సుగా దైవదర్శనం చేసుకుని తిరిగి వస్తున్నప్పుడు అమ్మాయి- గుడి ముందర పూలకొట్టు దగ్గర ఆగి బేరం చేస్తోంది నేనూ మా వాడు ఓ పది గజాలు ముందుకు నడిచి వస్తుంటే కమీషన్ కామేశంగాడు కనిపించాడు దేవుడిలా! వాడికి మన బాష బాగా తెలిసిందే గదా! కనుసైగ చేశాను వాడు నన్ను అమాంతం చొక్కా పట్టుకుని నా రెండొందలు బాకీ నిలుచున్న పళంగా ఇస్తావా? లేకపోతే నీ పరువు ఈ పాన్నూరులో మన్ను చెయ్యనా? అన్నాడు అది చూచి నా మేనల్లుడు కంగారు పడిపోయి, ఏమిటి మామయ్యా? ఇతనెవరు? ఏమిటి విషయం? అన్నాడు జవాబు కామేశంగాడే చెప్పాడు వచ్చిన చుట్టాలకి విందు బోజనాలు పెట్టడానికి ఊరంతా అప్పులు చేసి మాకు కనపడకుండా తప్పించుకున్నాడు బాబూ! ఇవ్వాళ ఈయన్ని వదిలి పెట్టను అన్నాడు వాడి నటనా చాతుర్యానికి ముగ్ధుణ్ణయిన నేను ప్రసన్నంగా చూశాను వాడికేసి అంతే! ఏమనుకున్నాడో ఏమో నా మేనల్లుడు జేబులోంచి నూటయాభై రూపాయలు తీసి వాడి చేతిలో పెట్టేశాడు అప్పుడు వాడు నా చొక్కా వదిలి పెట్టాడు నా మేనల్లుడు అమ్మాయి దగ్గరకు అడుగు లేస్తుండగా అతను చూడకుండా కామేశంగాడు నూట యాభై రూపాయలు నా జేబులో పెట్టటం నేను వాడి కమీషన్ పది రూపాయలు ఇవ్వటం వాడు వెళ్ళిపోవటం జరిగి పోయింది- క్షణాల్లో

ఏమిటి సంగతి? అంది అమ్మాయి ఏం లేదని చెప్పాడు- మేనల్లుడు ఇదీ కథ ఇక నువ్వు కానీ

మామయ్య గొంతుస్థానే అత్తయ్య కంఠం వినిపించ సాగింది

అమ్మాయి నేను బజారు కెళ్ళాం గదా నిన్న ఆమె కోసం ఓ చీర ఎంపిక చేసి కొన్నాను ఎలా ఉంది? అన్నాను బాగుంది! అంది అలా అనకేం చేస్తుంది పాపం! జాకెట్లోంచి మనీపర్సు తీసి ఆమె ముందే తెరిచాను అందులో డబ్బులు ఖాళీ! వెంటనే మీమీద విసుక్కున్నాను చూడమ్మాయ్! మీ బాబాయ్‌కి బుద్ధుందా అసలు! చెప్పా పెట్టకుండా పర్సులో డబ్బులన్నీ తీసేస్తారు ఇప్పుడెలా కొనేది చీర ? ఆఁ! అమ్మాయ్! ఒక వంద ఉంటే అప్పివ్వు తల్లీ! యింటి కెళ్ళగానే మీ బాబాయ్ నడిగి తీసుకుని ఇస్తాను అన్నాను పిచ్చిమాలోకం తన జాకెట్లోంచి చిన్న ముఖమల్ పర్సు తీసి తళతళలాడే వంద రూపాయల కాగితం ఇచ్చేసింది చీర పాకెట్ తీసుకుని ఇంటికి తిరిగి వచ్చేశాము


కొంపదీసి నా జేబులో డబ్బులు తీసి అమ్మాయికి ఇవ్వలేదు గదా?! అనుమానంగా అడుగుతోంది మామయ్య కంఠం

నేను మీ బార్య నండోయ్ మారుతీరావు గారూ! అంటోంది అత్తయ్య పకపకా నవ్వుతూ

మన సుపుత్రుడు సాయి హాయిగా వాడి మోటారు సైకిలు పెట్రోలు ఖర్చు ఇరవై రూపాయలు నా మేనల్లుడి మీద రుద్దేడట తెలుసా? అంటున్నాడు మామయ్య

"తెలుసు. అద్సరే మీరు నూటయాభై రూపాయలు... నేను వంద రూపాయలు తిరిగి ఇవ్వమని మీ మేనల్లుడికి తెలుసా పాపం?" పరిహాసంగా అంటోంది అత్తయ్య

"వాళ్ళు అడగలేరు... మనం ఇవ్వబోము! వాళ్ళకు చేసిన అతిథి మర్యాదలకు దాదాపు నూరు



రూపాయలు ఖర్చయి ఉంటుంది ఇంకా యాభై రూపాయలు లాభమే మనకు. చీర ఖర్చు మినహాయించినా అంటున్నాడు మామయ్య

ఇక జన్మలో వీళ్ళు మనింటికి చుట్టం చూపుగా రారు గదా! తరువాత ఎవరిమీద విసర బోతున్నారు వల? అంటోందత్తయ్య చూద్దాం అంటున్నాడు మామయ్య

ఇద్దరూ పకపకా నవ్వుకున్నారు

నిర్ఘాంత పోయాను నేను ఇదా వీళ్ళ బంధుప్రీతి! వారేవా!!!

శ్రీమతి మీద చెయ్యివేసి కుదిపాను నీరసంగా

అంతా విన్నా లెండి ఖర్మ! మీరు నూటయాభై ప్లస్ ఇరవై నేను వంద రూపాయలు స్వీట్స్ పాకెట్‌కి ముప్ఫయ్ రూపాయలతో కలిపి మొత్తం మూడు వందలకి పైగా తిరుక్షవరం! తెనాలిలోనే ఉంటే వినాయక చవితికి చక్కగా కింగ్‌పాలస్ చీర కొనుక్కొని కట్టుకునే దాన్ని ప్చ్! అంది శ్రీమతి బాధగా

ఇద్దరం ఒకరి నొకరు ఓదార్చుకున్నాం

తెల్లారిన తరవాత మేం బయలు దేరుతుంటే మారుతీరావు మామయ్య ఎంతగానో వాపోయాడు కనీసం నెల కొకసారయినా వస్తుండవోయ్ మేనల్లుడూ! అమ్మాయిని తీసుకుని నా కసలే బంధుప్రీతి ఎక్కువ! అన్నాడు గద్గదికంగా

అత్తయ్య నా శ్రీమతికి బొట్టుపెట్టి చీరపెట్టి కనీసం రెండు నెలలకి ఒకసారయినా మీ ఆయన్ని చెయ్యి పుచ్చుకుని లాక్కురా అమ్మా! మీ కోసం ఎదురు చూస్తుంటాము అంది కళ్ళలో నీళ్ళు తిప్పుకుంటూ

బావా! శతదినోత్సవమయిన తరవాతన్నా చెల్లెమ్మను తీసుకుని చల్లగా మా యింటికి రావా? అన్నాడు సాయి హాస్యంగా

ఎందుకు? మరో మూడొందలు అర్పటానికా? అని మనసులో అనుకుని పైకి మాత్రం అలాగే మీరూ రండి ఒకసారి తెనాలికి అని మొక్కుబడిగా భయపడుతూనే అని వాళ్ళ జవాబుకి ఎదురు చూడకుండా నేనూ, శ్రీమతి, బ్రీఫ్‌కేసూ రిక్షాలో కూలబడ్డాం

రైల్వే స్టేషనులో చూసుకుంటే పర్సులో పదహారు రూపాయల చిల్లర మాత్రమే ఉంది టిక్కెట్లు కొని పాసింజరు ఎక్కాము

తెనాలి చేరేంతవరకూ మారుతీరావు మామయ్యని, అత్తయ్యని తిడుతూనే ఉంది శ్రీమతి

నేను మౌనంగా ఉండి ఆమెను ప్రోత్సహించానేమో ?!

బుల్లెట్ ఎక్కి నాజరు పేటలో ని మా యింటికి చేరి నిస్సత్తువగా సోఫాల్లో వాలిపోయాం

ఆ రాత్రి మామయ్య బంధుప్రీతిని గురించి ఆయన- చుట్టరికంతో చేసే వ్యాపారం గురించి దీర్ఘంగా ఆలోచించాను


దానికి అక్షర రూపమే ఈ కథ అని చెప్పుకోటానికి నాకేం మొహమాటం లేదు □

ధర్మపథం

ఉండదగిన ఊరు

మనం ఎలాటి ఊరులో ఉండవలెనో తెలుపుతూ సుమతి శతక కర్త "అప్పిచ్చువాడు వైద్యుడు, ఎప్పుడు ఎడతెగకపారు ఏరు....." ఉన్న చోటనే ఉండాలని సలహా ఇచ్చాడు. ఇవన్నీ నిత్య జీవనానికి సంబంధించినవి. ఇవి ఉన్న ఊరిలో ఉన్నా జీవనం సుఖంగా గడప వచ్చునని నిశ్చయించలేము. పయివన్నీ బ్రతుకు తెరువుకు సంబంధించినవి. ఇవి ఉంటే చాలదు. పరిసర వాతావరణం కూడా అనుకూలంగా ఉండాలి. దీనిని గూర్చి ఒక శ్లోకం ప్రసిద్ధంగా ఉన్నది. అది....

"లోకయాత్రా నయో లజ్జా
దాక్షిణ్యం త్యాగ శీలతా,



పంచ యత్రన విద్యంతే
న తత్రే దివసం వసేత్."

పట్నాలలో కంటె పల్లెటూళ్లలోనే పార్టీలు, పరస్పర ద్వేషాలు, చిక్కులు ఎక్కువ. ఎవరి జోలికీ పోకుండా నెమ్మదిగా కాలం గడిపేవారిని కూడా లేనిపోని తగాదాల్లోకి దింపుతారు. రచ్చకు ఈడుస్తారు. అట్టి స్థితిలో తీర్పరులు న్యాయాన్నీ, ధర్మాన్నీ పాటించకుండా- పక్షపాతం వహించి న్యాయం జరగ వలసిన వారికి అన్యాయం జరిగితే, వారు ఎవరితో చెప్పుకో గలరు. అందువల్ల గ్రామంలో ధర్మం పాటించ బడడం ఎంతో అవసరం.

కొందరు అవినీతిపరులు సిగ్గుమాలిన పనులు చేసినా, తామేదో ఘన కార్యం చేసినట్లు భావిస్తూ, మొండి ధైర్యంతో నలుగురిలోనూ గౌరవనీయుల లాగే కలిసి తిరుగుతూ ఉంటారు. వారిని చూస్తే మంచివారికి అసహ్యం కలుగుతుంది. అయినా వారు ఏమీ చేయలేని స్థితిలోనే ఉంటారు.

పట్నాలలో ఉన్న వారికి తమ పనులు చూసుకోవడంతోనే కాలం గడిచి పోతుంది. ఇరుగు పొరుగుల వారితో ప్రసక్తి తక్కువ. కొందరికి ఇరుగు పొరుగులలో ఎవరున్నదీ తెలియదు. పల్లెటూళ్లలో ఉన్నవారికి గ్రామంలోని అందరి సంగతీ బాగా తెలుస్తుంది. అందువల్ల ఎవరికైనా కష్టం వచ్చి, ఇతరుల సహాయం కావలసినపుడు మిగిలిన వారు వారిపయి దయ చూపి సహాయం చెయ్యడం ధర్మం. ఆ విధంగానే గ్రామంలో బీదతనంతో బాధపడుతున్న వారికి- కాస్త ఉన్నవారు త్యాగబుద్ధి చూపి, ఆర్థికంగానూ, ఆహార పదార్థాలు ఇచ్చి తోడ్పడ వలసి ఉంటుంది. ఇలా సహాయం చేసేవారు గ్రామంలో మంచి పేరు తెచ్చుకుంటారు. అందరూ అట్టివారిని ఎంతో గౌరవిస్తారు.

ఇలాటి గుణాలు ఉత్తములలోనే ఉంటాయి. అందువల్ల అట్టి వారు లేని ఊరిలో ఒక దినం కూడా ఉండకూడదు. ఉండడం సాధ్యం కాదు కూడా.

— బులుసు వేంకటరమణయ్య



రావినూతల సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

గబాల్న ఆగి పరిసరాలు చూశాడు అరవింద్ అతని కళ్ళు తళుక్కుమన్నాయి. అతను రావలసిన చోటు అదే అని అతను గుర్తించాడు

కాంతీ 'వచ్చేశాం' అదిగో! ఆ చెట్టు మొదట్లోనే నాకు గోల్డు కాయన్ దొరికింది! మనం కాస్త దారి తప్పి కొత్త దారంట వచ్చాం కాబట్టి కాస్త అవస్థయింది! ఉత్సాహంగా అన్నాడు అరవింద్

అంతకన్నా వుత్సాహంగా అతన్ననుసరించారు బట్టు కాంతి ఆ రోజు డిటెక్టర్ మోగిన చోటే మళ్ళీ ఇప్పుడూ మోగింది

లోపల ఎముంటుంది? మరో కాయన్ దొరుకుతుందా? లేకపోతే మొన్నటిలాగే ఏ తుప్పు పట్టిన కత్తో దొరుకుతుందా? అనుకుంటూ మెల్లగా తను కత్తి పాతి పెట్టిన స్థలాన్ని వెతికి గుర్తించి పలుగు సహాయంతో తవ్వి ఆ కత్తిని బైటికి తీశాడు అరవింద్

ఆశ్చర్యంగా ఆ కత్తిని పట్టి చూశారు బట్టు కాంతి చాలా పెద్దదిగా ఉన్న ఆ కత్తిని చూసి దాన్ని పట్టుకుని యుద్ధంచేసే మనిషిని వూహించుకుంది కాంతి

మరి కాసేపు అక్కడే తిరిగి కత్తి దూరంగా ఒక చోట పెట్టి భూమిలో వున్న నిది కోసం వెతకసాగాడు అరవింద్ ఆ రోజు తను వచ్చినప్పుడు డిటెక్టర్ మోగిన ప్రదేశంలో

పక్షపాతం లేకుండా డిటెక్టర్ మోగింది

డిటెక్టర్ సహాయంతో నిది ఎక్కడుండేదీ గుర్తులు పెట్టుకున్నారు ముగ్గురూ

తవ్వుదామా? ఉత్సాహంగా అంది కాంతి

ముందు మన నివాసం ఏర్పరుచుకొందాం' తర్వాత పొద్దు పోయినా పరవాలేదు అన్నాడు బట్టు

అతని ఆలోచన నచ్చింది మిగతా ఇద్దరికీ

ఆ ప్లేస్ గుర్తించుకుని ఆ ప్రాంతంలో కత్తిని గుచ్చి సరంజామాతో నడక సాగించారు చెట్లని జాగ్రత్తగా చూసుకుంటూ

అక్కడికి రెండు పర్లాంగుల దూరంలో ఓ మహా వృక్షం ఊడలు దించుకుని విశాలమైన కొమ్మలతో వారినాహ్వానించింది

సామాన్లన్నీ ఆ చెట్టు కింద దించుకుని అక్కడ టెంట్ వెయ్యడానికి ప్రారంబించారు

చెట్టుమీద చిన్నవిగా అడ్డంగా ఉన్న కొమ్మల్ని కొట్టేసి అడవిలో వున్న వెదురు బొంగులు నరుక్కొచ్చి ఆ చెట్టు కొమ్మల మీద పది ఇంటు పది అడుగులు వుండేలా ఒక చక్కని మంచె కట్టాడు బట్టు

దానిమీద కార్పెట్ పరిచి వాళ్ళు తెచ్చిన ప్లాస్టిక్ నెట్ మీటర్ ఎత్తున చుట్టూ దడిలా కట్టారు

ఇప్పుడామంచె నలుచదరంగా వుండి అందమైన ఉయ్యాలలా ఉంది

ఎంత బావుందో! అలనాడు సీతామ్మవారి అరణ్యవాసం ఇలాగే వుండేదేమో! అందుకే ఆవిడ పద్నాలుగేళ్ళూ హాయిగా జాలీగా గడిపేసొచ్చింది! మంచెని చూసి మురిసిపోతూ అంది కాంతి

కొంపదీసి ఇప్పుడు ఏ రావణాసురుడో వచ్చి నిన్ను పట్టుకుపోడు గదా? బయంగా అన్నాడు అరవింద్

కలియుగ లక్ష్మణుణ్ని నేనిక్కడ లేనూ? చస్తే ఈ సీతమ్మ నొదిలిపోను! సీరియస్‌గా అన్నాడు బట్టు

అరవింద్ కాంతీ హాయిగా నవ్వేశారు బట్టు కూడా నవ్వాడు

ఇవాళ లాబం లేదు! పొద్దుగూకి పోయింది! ఇంక మన పన్లు రేపే! అన్నాడు

కాస్త పొద్దుండగానే డిన్నర్ పూర్తిచేసి కాస్త కాఫీ తాగి తినుబండారాలు వస్తువులు అన్నీ చెట్టు కొమ్మలకి వేలాడగట్టారు

ఎర్ పిల్లోలు వూదుకుని ముగ్గురూ నడుం వాల్చి కబుర్లలో పడ్డారు

రాత్రవుతున్నకొద్దీ అడవి జంతువుల అరుపులు స్పష్టంగా వినిపించాయి

అవేం పట్టించుకోనట్టువాళ్ళ కబుర్లలో వాళ్ళుండి క్రమేపీ ఒకక్కరుగా నిద్రలోకి జారిపోయారు

* * * * *

జరిగిన కథ-4 బాను గుహ దగ్గరి అడవిలో ఒక అడవి దున్న కొమ్ము ఒక బంగారు నాణెం సంపాదించి తిరిగి వస్తాడు అరవింద్ నాణెం చూసిన జయదేవ్ కాంతి బృందంతో సహా అక్కడికి వెళ్ళి పరిశోదనలు సాగిద్దామంటారు వారితో కలిసి వెళ్ళడానికి ఎవరూ సిద్ధపడరు చివరికి జయదేవ్ కాంతి అరవింద్ బట్టు వెళ్ళడానికి సిద్ధం కాగా హఠాత్తుగా జయదేవ్‌కు ముఖ్యమైన పని పడుతుంది మిగిలిన ముగ్గురే బయల్దేరి అడవికి చేరుతారు మళ్ళీ ఒక బంగారు నాణెం దొరుకుతుంది

పక్షుల కిలకిలారావంతో మెలకువ వచ్చింది అరవింద్‌కి కళ్ళు విప్పి కాంతికేసి చూశాడు

ఆమె హాయిగా నిశ్చింతగా నిద్రపోతోంది ఎప్పుడూ తనకన్నా ముందు నిద్రలేచి తనని తన చిలిపి చేష్టలతో నిద్రలేపే కాంతి ఈ అడవిలో ఆదమరచి నిద్రపోతోంది! అంటే తన అండ చూసుకునే! తనున్నాడనే నిర్భయంతోనే! అనుకున్న అరవింద్‌కి గర్వంతో హృదయం పొంగింది సున్నితంగా ఆమె తలమీద చెయ్యి వేశాడు ఆపై మెల్లగా కిందికి దిగాడు

అప్పుడే బట్టు కూడా లేచి పక్కలు సర్ది కిందికి దిగి బ్రష్‌లు అవీ తీశాడు

ఇద్దరూ ఏటి దగ్గిరికెళ్ళి మొహాలు కడుక్కుని ఓ బక్కెట్ నిండా నీళ్ళు పట్టుకొచ్చారు

బట్టు కాఫీ తయారు చెయ్యడంలో పడ్డాడు

మరో అరగంట తరువాత బద్ధకంగా కళ్ళు విప్పి చూసింది కాంతి మంచెమీద ఎవరూ లేకపోవడంతో త్రుళ్ళిపడి కిందికి చూసింది అరవింద్ బట్టు బ్రేక్‌ఫాస్ట్ తయారు చెయ్యడంలో మునిగిపోయారు

చటుక్కున లేచి కూర్చుంది కాంతి

గుడ్ మాణింగ్ కాంతీ! నవ్వుతూ గ్రీటింగ్స్ చెప్పాడు అరవింద్

గుడ్ మాణింగ్! కాస్త సిగ్గుగా అంది కాంతి

త్వరగా మొహం కడుక్కో బ్రేక్‌ఫాస్టు రెడీగా వుంది అన్నాడు ప్లేట్స్‌లో బిస్కట్స్ సర్దుతూ

ఓ'' ఇదో క్షణంలో వచ్చేస్తాను' అంటూ బెడ్‌షీట్ అదీ మడిచేసి చెట్టు దిగింది కాంతి

గబగబా మొహం కడుక్కుని కొంగుతో తుడుచుకుంటూ అరవింద్ పక్కగా చతికిలపడి –

సారీ! అరవింద్! అంది మెల్లగా

సారీనా? ఎందుకు? వింతగా చూశాడతను

నాకు మెలకువ రాలేదు!

ఇట్సాల్ రైట్! ఇలాంటి చోట కూడ నీకు ఇంత హాయిగా నిద్ర పట్టిందంటే నువ్వు పిరికిదానివి కాదనే అనుకోవాలి అయినా రోజూ నువ్వు నన్ను నిద్ర లేపుతావ్! ఈ రోజు నేను లేపాను! నవ్వుతూ అన్నాడు అరవింద్



నన్నేం నువ్వు లేపలేదు! నేనే లేచాను! ఓరగా చూస్తూ అంది కాంతి –

పోనీ రేపు లేపుతాలే! అచ్చం నీలాగే! అల్లరిగా అన్నాడు అరవింద్

అబ్బ! మూతి తిప్పింది కాంతి

బట్టు కాఫీలు కప్పుల్లో పోశాడు

ముగ్గురూ హాయిగా కబుర్లు చెప్పుకుంటూ బ్రేక్‌ఫాస్ట్ ముగించారు

ఆపై ఎక్కడివక్కడ సర్దేసి పారా పలుగులాంటివి రివాల్వర్స్ మెటల్ డిటెక్టర్ లాంటివి సిద్ధం చేసుకున్నారు కాంతి కెమెరా మెడకి తగిలించుకుంది

ముగ్గురూ నిధి వుందనుకున్న స్థలానికొచ్చారు

తాము గుచ్చిన చోటే అలాగే వుంది కత్తి పార పలుగు తీసుకుని డిటెక్టర్ సాయంతో తవ్వడం ప్రారంభించారు అక్కడ స్థలం చట్ట వేసుకుపోయి రాయిలా గట్టిగా ఉంది ఒక్క అడుగు లోతుకు తవ్వేసరికి వారి ప్రాణం కడబట్టినట్లయింది

పది నిముషాలు కూర్చుని మళ్ళీ తవ్వకం ప్రారంభించారు

అతి ప్రయాసమీద మరి కాస్త లోతు తవ్వారు

బట్టు పలుగు పెట్టి తవ్వుతుంటే పార పెట్టి మట్టిని తీస్తున్నాడు అరవింద్ ఆ మట్టిని కత్తి సాయంతో దూరంగా నెడుతోంది కాంతి

మధ్యాహ్నం ఎండ తీక్షణంగా ఉంది

చెట్ల నీడనుండడం వల్ల ఆ ఎండ అంత బాధించక పోయినా చిరుచెమటలు పడుతున్నాయి శరీర కష్టం మూలాన అందరికీ ఆయాసం వస్తోంది

మెటల్ డిటెక్టర్ మోత ఎక్కువయింది ముల్లు వేగంగా కదుల్తోంది

మరికాస్త లోతుకు తవ్వి –

ఇంక ఇప్పటికి కాసేపాపేద్దామా' అన్నాడు అరవింద్ అందుకోసమే చూస్తున్నట్టు చేతిలోని కత్తి చటుక్కున వదిలేసింది కాంతి

బట్టు కూడా పలుగు కింది పడేసి ఇవతలికొచ్చాడు ముగ్గురూ నివాస స్థలానికి చేరుకున్నారు

మంచె ఎక్కి లంచ్ తీసుకున్నారు

కాసేపు మంచెపై నడుములు వాల్చి చుట్టూ సందడిగా తిరిగే చిరు జంతువుల అల్లరి చూస్తూ గడిపారు కాసేపు నిధిని గురించి అదింకా ఎంత లోతుంది' లేక ఇంతా చేస్తే అక్కడేం వుండదేమో అని మాట్లాడుకున్నారు

మళ్ళీ లేచి వెళ్ళి తవ్వకం మొదలుపెట్టారు

అలా సాయంత్రం దాకా తవ్వుతూనే వున్నారు కానీ ఎలాంటి మెటలు బయటపడలేదు డిటెక్టర్ మోత ఆగలేదు

అందరికీ విపరీతమయిన అలసటగా ఉంది కాంతి చేతులు మరి ఎర్రగా కందిపోయాయి

అయినా ప్రాణాలు ఉగ్గబట్టి తవ్వుతున్నారు

హటాత్తుగా పలుగుకి ఖంగుమని ఏదో తగిలింది అందరి గుండెలు ఒల్లుమన్నాయి

బట్టూ! ఏదో మెటల్ తగిలింది! అరిచింది కాంతి

బట్టు రెట్టించిన ఉత్సాహంతో మళ్ళీ పలుగుని బలంగా భూమిలోకి దించాడు ఈసారి మరీ ఖంగుమంది

సర్! ఏదో పెట్టెలా ఉంది! అన్నాడు ఆనందంగా అరవింద్‌క్కూడా ఆనందం ఆగడం లేదు పిచ్చిగా అరవాలనే కోరికని బలంగా అణుచుకుని గబాల్న బట్టు చేతిలోని పలుగుని తీసుకుని ఓసారి తను కూడా భూమిలోకి దించాడు

ఆ మెటల్ పలుక్కి ఎదురు తిరుగుతున్నంత గట్టిగా తగిలింది

ఓహ్! మెటలే! అన్నాడు పసివాడిలా కొంతసేపు మళ్ళీ తవ్వారు

కొంతసేపటికి ఓ పెట్టె పైభాగం దర్శనం ఇచ్చింది వారికి అయితే అది చాలా పొడవుగా ఉన్నట్టు గమనించారు వాళ్ళు దాదాపు అయిదు అడుగులు పొడవు రెండు అడుగుల వెడల్పు తవ్వారు కానీ ఆ పెట్టె ఇంకా చాలా

మంజీరనాదం

పొదవు వెదల్పు కూడా వున్నట్టనిపించి నీరసించిపోయారు కాస్సేపు తిరిగి ఉత్సాహాన్ని తెచ్చుకుని పెట్టి చుట్టూ తవ్వడం ప్రారంబించారు

ఇంతలో హటాత్తుగా చిరు జంతువులు చెల్లా చెదురుగా పరుగులు తీశాయి కుందేళ్లు కంగారుగా పొదల్లో దూరిపోయాయి

జరిగిందేమిటో గ్రహించేలోపలే దూరంగా లోయ వైపు నుంచి సింహ గర్జన బయంకరంగా వినిపించింది

క్షణం ముగ్గురూ కొయ్యబారిపోయారు

తొందరగా రండి' సింహం వస్తోంది' ఒక్క అరుపు అరిచి చేతిలోని పలుగు కింద పడేసి రివాల్వర్ సర్దుకుని మంచెకేసి పరుగుతీశాడు బట్టు

రా కాంతీ' అంటూ కాంతి చేతిని పట్టుకుని తన రివాల్వరు కూడా రెడీగా పట్టుకుని మంచెకేసి పరిగెత్తాడు అరవింద్

దూరంగా సింహగర్జన వినిపిస్తూనే ఉంది అయితే ఈసారి ఒక సింహం అరచినట్టుగా కాక రెండు మూడు సింహాలు కోపంగా అరుస్తున్నట్టు వినిపించింది వారికి

కాళ్లు తడబడుతున్నాయి' గుండెలు ఆగిపోతాయేమో అన్నంత వేగంగా కొట్టుకుంటున్నాయి ఎలాగో చెట్టు దగ్గరికి చేరి గబగబా మంచె ఎక్కేశారు

అమ్మయ్య' అనుకున్నారు తలో గుక్కెడు నీళ్లు తాగారు

వాళ్ల దడ తగ్గనేలేదు సింహ గర్జన అతి చేరువగా వినిపించింది తృళ్లిపడి చూశారు ముగ్గురూ

పది గజాల దూరంలో రెండు సింహాలు వాటి మూడు పిల్లలతో నిల్చుని కోరగా వారికేసి చూస్తున్నాయి వాటి కళ్లలో ఆకలికన్నా -

మీరు మాకు ఆగర్భ శత్రువులే' అన్న బావనే కనిపించాయి వారికి

వాళ్లకి కాళ్లలోంచి ఒణుకొచ్చేస్తోంది నోళ్లు తడారిపోతున్నాయి బయంగా వాటికేసి చూస్తుండిపోయారు

రెండు నిముషాలు అలా నిల్చుని పళ్లు బైటపెట్టి కోరగా చూస్తూ తోకాడిస్తూ హుందాగా చెట్టు దగ్గరికి నడిచొచ్చి ఒక్కసారి బయంకరంగా గర్జించాయి

మగాళ్లిద్దరూ కాస్త బింకంగా వున్నా కాంతి మాత్రం బయంతో ఒణికిపోతోంది అరవింద్ చెమటతో తడిసిపోతున్న ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకున్నాడు ధైర్యం చెపుతున్నట్టు

సింహాలన్నీ చెట్టు కింద రౌండ్‌గా కూర్చున్నాయి తీరుబడిగా

అరవింద్' మెల్లగా పిల్చింది కాంతి

ఎమిటి కాంతీ?

సింహాలు చెట్లెక్కవు కదూ? బయంగా వాటికేసి చూస్తూ అంది కాంతి

ఊఁహు

నీకు బాగా తెలుసా?

ఆ' చెట్లెక్కడమే వస్తే ఈపాటికి ఎక్కేసేవే' బలవంతంగా నవ్వుతూ అన్నాడు అరవింద్

హటాత్తుగా ఎక్కణ్ణించొచ్చుంటాయ్?


వాటికి నరవాసన కొట్టుంటుంది' అందుకే ఇలా పెంద్రాళే వచ్చాయి లేకపోతే ఇప్పుడే రావు' అన్నాడు బట్టు

అవును' రోజూ ఈవేళకి వచ్చేటట్లయితే ఈ లేళ్లు కుందేళ్లు ఇంత హాయిగా ఆడుకోలేవు' అన్నాడు అరవింద్

అవి వాటి గర్జన కూడా విన్నట్టు లేవు' అయినా వాటి రాక ఈ చిరు జంతువులకి తెలిసిపోయింది' మెల్లగా అంది కాంతి బయంగా సింహాలకేసి చూస్తూ

బయపడకు' అన్నట్టు ఆమె చేతిని నిమురుతూనే ఉండిపోయాడు అరవింద్

గడుసులోకం —బాబు



అరవింద్' మళ్లీ ఎల్చింది కాంతి

ఊఁ'

చిరుతపులులు చెట్లు కూడా ఎక్కుతాయి కదూ?

ఆ' బ్రహ్మాండంగా ఎక్కుతాయి' అప్రయత్నంగా అనేశాడు బట్టు

అమ్మో' గుండెల మీద చెయ్యుంచుకుంది కాంతి

ఇవి చిరుతపులులు కావుగా' అన్నాడు అరవింద్ ధైర్యం చెప్తూ

ఒకవేళ చిరుతలు కూడా వస్తే?

వస్తే మన చేతుల్లో ఆయుదాలున్నాయి అవసరం అయితే వాటికి మత్తు తెప్పించడానికి ట్రాంక్విలైసర్ పాట్సులున్నాయి అసలంతవరకు అక్కర్లేదు కాస్త పొద్దు గూకాక టార్చి లైట్ వాటి కళ్లల్లోకి వేస్తే అల్లంత దూరం పారిపోతాయి నువ్వేం బయపడకు' అన్నాడు అరవింద్

వాటిని బయపెట్టడానికి తమని కాపాడుకోవడానికీ తమ దగ్గర చాలా పరికరాలు ఉన్నాయని గుర్తుకొచ్చాక కాస్త ధైర్యం వచ్చింది కాంతికి తనలా కంగారు పడ్డందుకు కాస్త సిగ్గు పడింది కూడా

సింహాలు అలాగే కూర్చుని మధ్య మధ్య వాళ్లకేసి గుర్రుగా చూస్తున్నాయి

ఇంక ఇవాల్టికి లాబం లేదు మిగతా పని రేపే నిరాశగా అన్నాడు అరవింద్

తీరా నిధి బయటపడే సమయానికి ఈ అవాంతరం' అంతకన్నా నిరాశగా అన్నాడు బట్టు

అన్నట్టు అరవింద్' ఆ తవ్విన గోతిని ఎవరైనా చూస్తే? హటాత్తుగా అంది కాంతి

ఎవరు చూస్తారు' ఈ చోటు మనకి తప్ప ఇంకెవరికీ తెలియదు అన్నాడు అరవింద్

ఈ జంతువుల మధ్యకి మనం కాబట్టి వచ్చాం గానీ మరే మానవ మాత్రుడు రాడు' అన్నాడు బట్టు

సింహాలు ఒక్కసారి గర్జించాయి

ముగ్గురూ అటుకేసి చూశారు

అయితే – వాళ్లకీసారి అంత బయమేయలేదు సింహాలకేసి వాళ్లు వాళ్లకేసి సింహాలు తీక్షణంగా చూసుకుంటున్నారు

ఇవి కదిలేలా లేవు' దిగులుగా అంది కాంతి

పోన్లే' మనకేం? మనం హాయిగా డిన్నర్ ముగించి పడుకుందాం వాటికి విసుగు పుట్టి అవే వెళ్లిపోతాయి' అన్నాడు అరవింద్

పది నిముషాలు అలాగే మాట్లాడుకుంటూ కూర్చున్నారు సింహాలు కదిలే సూచనలేదు

బిస్కెట్స్, బ్రెడ్ ఇంకా స్వీట్స్ అవీ ప్లేట్స్‌లో పెట్టుకుని మధ్య మధ్య వాటికేసి చూస్తూ డిన్నర్ ముగించారు

బాగా పొద్దుపోయింది'

అయినా ఆ సింహాలు కదల్లేదు

బెడ్స్ పరుచుకున్నారు

అరవింద్' నాకు బయంగా ఉంది' అవి అక్కడుంటే నాకు నిద్రరాదు' అంది కాంతి

బట్టు టార్చ్ తీసి వాటి మీద ఫోకస్ చేశాడు

అవి కాస్సేపు కళ్లు చిట్లించి తలలు తిప్పి చివరికి కోపంగా అరుస్తూ గుబుర్లలోకి పరుగుతీశాయి

అమ్మయ్య' అనుకున్నారు ముగ్గురూ

* * * * *

ఆ రాత్రి పడుకుని ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు ముగ్గురూ బయాన్ని దూరంగా నెట్టాలని ప్రయత్నిస్తూ –

దూరంగా రకరకాల జంతువుల అరుపులు మధ్య మధ్య బయంకరంగా వినిపిస్తున్నాయి చెట్ల మీది పక్షులు అప్పుడప్పుడూ రెక్కలు టపటప కొట్టుకుంటున్నాయి చెట్ల మొదట్లో ఎవో బుసల్లాంటివి వినపడుతున్నాయి

ఎంత ధైర్యంగా ఉండాలన్నా వారికి సాద్యం కావడంలేదు అదోలాంటి బీతి వారి నరాల్ని తోడేస్తోంది

పున్నమిచంద్రుడు తన వెన్నెలని అడవంతా పరచి ప్రకృతిలోని అందాల్ని రెట్టింపు చేశాడు చెట్ల మధ్య ఆకులనించి వెన్నెల కిరణాలు వారి మీద పడి అంత బయంలోనూ అదోలాంటి హాయిని కలిగిస్తున్నాయి

ఈ మృగాలు లేకపోతే ఇక్కడెంత హాయిగా ఉంది' అనుకుంది కాంతి

కబుర్లు చెప్తూనే నిద్రలోకి జారిపోయాడు బట్టు మరో గంట అరవింద్ కాంతి కబుర్లు చెప్పుకున్నారు నిదుల గురించి జంతువుల గురించి ఇంకా అనేక విషయాల్ని గురించి మాట్లాడుకున్నారు టైమ్ పాస్‌కన్నట్టు

క్రమేపీ అరవింద్ కళ్లు కూడా అంటుకున్నాయి మెల్లగా కాంతిని పిల్చి

నిద్ర రావడం లేదూ? అన్నాడు మృదువుగా

వస్తోంది' అంది కాంతి

నిజానికామెకేమాత్రం నిద్ర రావడం లేదు తనకోసం అరవింద్ నిద్ర కూడా పాడవడం ఇష్టం లేదామెకి అందుకే అలా అనేసి కళ్లు మూసుకుంది కాస్సేపటికి అరవింద్ నిద్రపోయాడు

అయితే కాంతికి మాత్రం అస్సలు రెప్పలు మూతపడ్డం లేదు అరవింద్ నిద్రపోగానే కళ్లు తెరిచి ఆకాశంలోకి చూస్తూ పడుకుంది

"నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో రెండవ బహుమతిగా మిక్సర్ పొందిన వ్యాసం

మదర్ థెరెసా

నేను, నాది అన్న స్వార్థం మనిషిలో పెచ్చు పెరిగిపోతున్న ఈ రోజుల్లో తన అస్తిత్వాన్ని పూర్తిగా విస్మరించి అనాదలు ఆదారంలేని తన తోటివారికోసం జీవితాన్ని వెచ్చించే నిర్మల హృదయులు ఎక్కడోకాని తారసిల్లరు అటువంటివారిలో ప్రప్రథమురాలిగా ప్రపంచంలో వన్నెకెక్కిన మదర్ థెరెసా నాకు నచ్చిన వ్యక్తి

ఎక్కడో యూరపులో జన్మించిన ఈ కరుణామయి మనదేశంలో స్థిర నివాసం ఏర్పరుచుకుంది చిన్న వయసునుంచీ యితరుల కష్టాలకి చలించేది ఈమె లేత హృదయం తల్లితండ్రుల కంతగా యిష్టం లేకపోయినా నర్సు ట్రెయినింగ్ పొందింది ఆ సందర్భంలోనే మన దేశానికి వచ్చింది డార్జిలింగ్ ప్రాంతంలో ఎన్కటిస్తున్న ఈమెకు అనుకోకుండా దేవుని ప్రేరణకలిగింది మానవ సేవకే నిన్నీ లోకానికి పంపాను అని దేవుడు తనకు ఆదేశించిన అనుభూతి కలిగింది దానితో ఆమె ధ్యేయం పూర్తిగా బలపడింది కేవలం నాలుగు అణాలతో కలకత్తా చేరి అక్కడ మొదట చిన్నపిల్లలని చేరదీసి వారికి సేవ చేయనారంబించింది దానికిగాను కొందరు మిత్రుల సహాయంతో బెంగాలీ బాష కూడా అబ్యసించింది

దిక్కులేక నా అన్నవాళ్ళ పలకరింపులేక రోడ్ల మీద తుది శ్వాస విడుస్తున్న దౌర్భాగ్యులు ఆమెని



కదిలించారు శక్తికొద్దీ విరాళాలు సేకరించి, ప్రత్యేకం అటువంటివారికోసమే తన సంస్థ 'నిర్మల్ హృదయ్'ని స్థాపించింది మనిషి ఎలా బ్రతికినా చివరి రోజుల్లో నిస్సహాయుడైపోతాడు అందులో ఎవరి అండా లేనిమనిషి ఆఖరిక్షణాలు మరింత దుర్బరం అటువంటివారికి ఆ ఆఖరి దశలో చేయూతగా నిలిచి తన చల్లని చూపుతో ప్రశాంతంగా ఈ లోకాన్ని విడిచేందుకు తగినంత బలాన్నిస్తుంది తాను క్రైస్తవ మతస్థురాలయినా ఆమెకి మతం కులం బేదాలు లేవు

ముడుతలు పడిన చర్మం వంగిన నడుము నిరాడంబరమైన చీరలో ఉండే ఈమె సేవని గుర్తించి ఎన్నో బిరుదులు దొరికాయి నోబెల్ శాంతి బహుమతి బారత రత్న ముఖ్యమైనవి కానీ ఇవేవీ నిజానికి ఆమెలోని గొప్పతనానికి కొలబద్దలు కావు ఈమె సంస్థలు దేశదేశాలు వ్యాపించి వున్నాయి ప్రపంచంలో దీనత్వం ఎ మూలవుంటే అక్కడికి ఈ వయసులోకూడా ఆమె స్వయంగా ప్రయాణించి వారికి ప్రత్యక్షంగా స్వాంతన కలుగ చేస్తుంది 70 ఎళ్ళ ఈ ముదివగ్గు తన అనారోగ్యాన్నికూడా లెక్కచేయక ఆకలితో అలమటించే ఇథియోపియా యుద్ధపీడితమైన లెబనాన్ దర్శించింది

ప్రతి మనిషీ తనలోని స్వార్థం కొంతవరకయినా చంపుకోకలిగి సహనము సౌహార్దత పెంచుకుని యితరులకి చేతనయినంతవరకూ సాయపడగలిగితే ఆమె దన్యురాలు అదే ఆమెకి నిజమైన నివాళీ పాపం ప్రబలిన ఈ కలియుగంలో దేవుని అవతారం మదర్ థెరెసా

—బి జ్యోతి

మంజీరనాదం

మగాళ్ళిద్దరూ నిద్రపోయారన్న తరువాత ఆమెకి మరీ పిరికితనం ఆవహించింది

ఏదో పక్షి బయంకరంగా అరుస్తూ చెట్టు మీదుగా ఎగిరిపోయింది

తృళ్ళిపడ్డ కాంతి అప్రయత్నంగా అరవింద్ పక్కకి జరిగింది క్షణక్షణానికీ ఆమె బయం ఎక్కువకాసాగింది మెల్లగా అతని మీద చెయ్యి వేసింది

నిద్ర రావటం లేదా కాంతీ' మెల్లగా అన్నాడు అరవింద్ కాంతి స్పర్శతో చటుక్కున మెలకువ వచ్చి

ఊహుం' అంతకన్నా మెల్లగా అంది కాంతి

బయంలేదు పడుకో మృదువుగా అన్నాడు

ఇప్పుడు టైమెంతయింది?

వాచ్ చూసుకున్నాడు అరవింద్

మూడు గంటలు కావస్తోంది' అన్నాడు

ఇంకా మూడు గంటలేనా నిస్పృహగా అంది కాంతి

ఇలాంటి రాత్రులు మనం ఇంకా ఎన్నో చూడాలి" ఈ మాత్రానికే బయపడితే ఎలా? నవ్వాడతను

కానీ నిద్ర రావడం లేదు

అదే వస్తుంది కళ్ళు గట్టిగా మూసుకో' అంటూ ఆమె నడుంమీద చెయ్యి వేశాడు అరవింద్

ఆ చేతినామె తీసెయ్యలేదు

అతని స్పర్శ కొండంత దైర్యాన్నిచ్చినట్టయింది ఆమెకి

"ఛీ! ఛీ! మొత్తానికి ఆడదాన్ననిపించుకున్నాను' తనని తానే మనసులో విసుక్కుంది

మరో పది నిముషాలకల్లా చిత్రంగా నిద్రపట్టింది ఆమెక్కూడా

* * * * * *

తెల్లవారింది

పక్షులు మామూలుగా అరుస్తూ ఆహారానికి బయల్దేరుతున్నాయి ప్రకృతి ప్రశాంతంగా ఉంది

అరవింద్ బట్టు లేచి కిందికి దిగిన అయిదు నిముషాలకి పక్కలు సర్ది తనుకూడా కిందికి దిగింది కాంతి కబుర్లు చెప్పుకుంటూ ముగ్గురూ బ్రేక్ ఫాస్ట్ కానిచ్చారు

సర్! మీరు మాట్లాడుకుంటూ ఉండండి' నేను ఎట్లోకెళ్ళి నీళ్ళు పట్టుకొస్తాను' అన్నాడు బట్టు

నేనూ రానా బట్టూ? అంది కాంతి

వద్దమ్మా!' ఎంతసేపు? క్షణంలో పట్టుకొచ్చేస్తాను అంటూ బకెట్ చేత పట్టుకుని బయల్దేరాడు బట్టు ఎటికేసి

బట్టూ! రివాల్వర్ ఉందిగా? వెనకనించి అరిచింది కాంతి

ఉంది అయినా ఇప్పుడు దాంతో అవసరం వుండదమ్మా' ఎందుకంటె ఆ కుందేళ్ళు లేళ్ళు చూడండి' ఎంత హాయిగా ఆడుకుంటున్నాయో' పరిసరాల్లో క్రూరజంతువులుంటే అవి అంత స్వేచ్ఛగా ఆడుకోవు' అన్నాడు బట్టు నవ్వుతూ

ఎందుకైనా మంచిది నీ జాగ్రత్తలో నువ్వు వుండు' అన్నాడు అరవింద్

అలాగే' అంటూ వెళ్ళిపోయాడు బట్టు

(ఇంకా ఉంది)



సరితశారీస్‌లో అందాలతార భానుప్రియ





(ఫొటో లు :

ఈ కాలం పెళ్లిళ్ళు

కట్నమా నీ కోరలకు కోడలిని బలి చేయకు

పెళ్ళంటే నూరేళ్ళ పంట ఆ పంటకు చీడ పురుగులా పట్టుకుంది నేటి



వరకట్న సమస్య ఈ వరకట్నం వల్ల చాలామంది ఆడపిల్లలు చావునే కోరుకుంటున్నారు ఆడదై పుట్టే కంటే అడవిలో చెట్టైనా బావుండేదనిన హామెత అక్షరాల నిజమవుతుంది ఆడదంటే అలుసా మా బాధ మీకు తెలుసా అని పెళ్ళయిన ప్రతి ఆడ పిల్ల నేడు ప్రశ్నిస్తుంది కోటి కోరికలతో కొత్త ఆలోచనలతో మధురమైన ఊహలతో అత్తవారింట్లో అడుగు పెట్టిన ఆడపిల్ల మళ్ళీ ప్రాణాలతో పుట్టింటికి తిరిగి వస్తుందనే నమ్మకం లేని రోజులివి నీటుగా చాటుగా పీక్కుతినే ఈ పిశాచానికి ఎందరో కన్నెలు దారుణంగా బలయి పోతున్నారు కొందరు పెద్ద మనుషులు వరకట్నాన్ని పైకి వద్దంటూనే చాటుగా లాక్కుంటున్నారు ఇంకొందరు దర్జాగా మరి కొందరు లాంచనాల రూపంలో ఇలా రకరకాలుగా రాబందుల్లా లాక్కుంటున్నారు పూర్వం ఆడదాన్ని అమ్ముకున్నపుడు ఆడదే బాధపడింది ఇప్పుడు మగవాణ్ని (మొగుణ్ణి) కొనుక్కునేప్పుడూ ఆడదే బాధ పడుతున్నది అప్పుడు బాల్య వివాహాలని కన్యాశుల్కమని సతీ సహగమనమని ఆడదాన్నే చంపారు ఇప్పుడూ ఈ వరకట్నానికి ఆడదే బలయిపోతున్నది నిష్పక్షపాతంగా ఆలోచించుతే ఈ సమాజంలో ఆడ మగ ఇద్దరు సమానులే ప్రకృతి పరంగా ఎవరికుండే ఆధిక్యత వారికుంది ఇద్దరు మనసున్న మనుషులే మగవాడి కంటే ఆడది దేనిలో తక్కువ? ఆలోచనలో ఆశయాలలో చదువులో మగవాడికి సమానంగా పోతుంది ఇక సృష్టి పరమైన మాతృత్వం వల్ల ఆడది మగవాడికంటె చాలా గొప్పది చదువు సంస్కారం తనతో సమానంగా ఉన్న స్త్రీని తన అర్థాంగిగా చేసుకోవడానికి కట్నమడుగు చున్నాడే మగవాడు పెళ్ళి చూపుల్లో అంగడిలో అమ్ముతున్న కూరగాయల్లాగ ఆ అమ్మాయిని నఖశిఖ పర్యంతం పరీక్షించి ఎచ్చు ప్రశ్నలతో వేదించి చివరకు కట్నం కాడ పేచీ వచ్చి అక్కర లేదంటున్నారీ మగమహా రాజులు లక్షల కట్నమిచ్చి మొగుణ్ని కొనుక్కున్న ఆ అమ్మాయితో అత్తగారు వెట్టి చాకిరీ చేయించుతూ ఇంకా లాంచనాలు రావాలని రాక్షసిలా కాల్చుక తింటున్నారు ఇవ్వని వారిపై నీళ్ళలాగ కిరసనాయిలు పోసి సజీవ దహనం చేస్తున్నారు ఆ రాతిగుండె గల మనుషులు ఏ పేపరు చూసినా ఏ న్యూస్ విన్నా వరకట్నానికి ఒక అభాగ్యురాలి బలి అనేదే వినిపించు తున్నది కనిపించుతున్నది అందరు చెప్పేవారే కాని ఆచరణలో పెట్టేవారు లేకనే రోజు రోజుకు ఈ వరకట్న దురాచారం మితి మీరి పోతున్నది ఆడ మగ జీవితాలకు వివాహం ఒక ముఖ్య మట్టం పవిత్ర బంధం వైవాహిక జీవితంలో స్త్రీకి ఎంత పాత్ర వుందో మగవాడికి కూడ అంతే వుంది అలాంటప్పుడు ఈ బేదాలెందుకు అని ఏమగవాడు ఆలోచించడం లేదు బేరమాడి ఆడదానికి అమ్ముడు పోతున్నాడు పెళ్ళి చేసుకొని ఆడదాన్ని ఉద్ధరిస్తున్నానని అనుకుంటున్నా డేమో కాని సమబాగినిగా స్త్రీ సహచర్యం తన కవసరమేనని గుర్తించటం లేదు కాసులకిచ్చే విలువ కన్నెల కివ్వని ఈ మగాళ్ళలో మార్పు వస్తేనే ఈ వరకట్న సమస్య నిర్మూల మవుతుంది వరకట్నానికి మూల కారణం స్త్రీలేనని (వరునితల్లి) కొందరి అభిప్రాయం. అది కొంత వరకు నిజమే కావచ్చు కాని అన్నింటిలో ఆడదానికి ఆంక్షలు విధించే మగవాడు ఈ కట్నం విషయంలో ఆవిడ మాట కాదనలేక పోతున్నాడెందుకు? లక్షణమైన అమ్మాయి కంటే లక్షల కట్నమే వారి కంటికి కనిపించు తుందనేగా ఆశకు అంతులేదన్నట్టు అమ్మాయి అందంగా ఉండాలి అంతకంటే రెట్టింపు దనం కావాలి ఒక తల్లికి కూతురు తనకు కోడలు తన కూతురు కూడ ఒక అత్తకు కోడలేనని ప్రతి అత్తగారు ఆలోచించి ఈ కట్నమనే పిశాచాల బారికి మీ కోడళ్ళను బలి చేయకండి అప్పుడు మీ కూతుర్లు కూడ క్షేమంగా ఉంటారు ప్రతి అత్త భర్తలో మార్పు వస్తేనే ఈ వరకట్న దురాచారం నిర్మూల మవుతుంది అలా అయిన రోజు ఆడ (కన్నె) పిల్లల కలలన్నీ నిజమవుతాయి అంతవరకు అవి కల్లలే

—ఆర్ తారాబాలకృష్ణ
హైదరాబాద్



ఎం. ఎ. మోహన్‌రావు)



మహిళా పాఠకులకి, మరో కొత్త శీర్షిక ప్రారంభం!

పవిత్రతను కోల్పోతున్న పెళ్లిళ్లు

మన సాంప్రదాయంలో వివాహానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది పెళ్లిలో మంత్రోచ్చారణతో వేసిన మూడు ముళ్ల బందానికి ఎంతో పవిత్రత ఉంది ప్రతి వ్యక్తి జీవితంలో పెళ్లి అన్నది చాలా ముఖ్యమైన మలుపు స్త్రీ పురుష లిద్దరూ యుక్త వయసు వచ్చిన నాటి నుండి ఆ మలుపుకు కారణమైన జీవిత భాగస్వామి కొరకు కలలు కనట.. ఒక మధురమైన అనుభూతి అయితే నూరేళ్ల పంటగా నిలవాల్సిన ఈ పవిత్ర బంధం కొంత మంది మూర్ఖుల చేతుల్లో బందీ అయి అమాయకుల పాలిట శాపంగా పరిణమిస్తోంది అందుకు ఉదాహరణ కట్నం పేరిట జరిగే మారణ హోమంలో సమిదలుగా మారుతున్న సోదరీమణులే

రానురాను పెళ్లిలో పవిత్రత లోపించి వివాహం ఒక వ్యాపారంగా మారిపోతోంది ఒకప్పుడు వివాహాల్లో అమ్మాయి కుటుంబ సాంప్రదాయానికే ప్రాముఖ్యత నిచ్చేవారు తరువాత కొన్నాళ్లకు అమ్మాయి అందచందాలకి విలువ నివ్వటం మొదలుపెట్టేరు ఇంకా కొంత కాలం పోయాక అమ్మాయి చదవుకున్నదై ఉండాలన్నారు మరి ఇప్పుడు అమ్మాయికి ఉద్యోగం ఉండాలంటున్నారు అయితే ఇంత మారినా అమ్మాయి ఉద్యోగం చేస్తూ నెలకు నాలుగంకెల జీతం తెచ్చుకుంటున్నా వేలకు వేలు కట్నాలు పోసి భర్తను కొనుక్కునే సాంప్రదాయం మాత్రం మారలేదు

తల్లి తండ్రులు కూతురు తమ గుండెల మీద కుంపటి అని తలపోసినన్నాళ్లూ విద్యావంతులయిన స్త్రీల తల్లి తండ్రులు వేలకు వేలు కట్నాలు పోసి భర్తను కొనిస్తే అతని సమక్షంలో జీవితాన్ని గడిపేద్దామనుకునే బానిస మనస్తత్వాన్ని విడనాడ నన్నాళ్లు ఉద్యోగినులయిన స్త్రీలు తమ కాళ్ల మీద తాము నిలబడ గలిగి కూడ తమ కష్టార్జితమంతా భర్తకు ధారపోసి తమ అస్థిత్వాన్ని కోల్పోయినన్నాళ్లూ ఈ సమస్య మారదు స్త్రీ పురోభివృద్ధి సాధించలేదు

నిన్నటి కన్యాశుల్కం నేటి వరకట్నం రేపటి ఆస్తి హక్కు పేరేదైనా సమస్య ఒక్కటే తరాలు మారినా స్త్రీ సమస్య మాత్రం మాయలేదు మారుతున్న సమాజంలో పెరుగుతున్న నాగరికతతో ఈ సమస్య కొత్త రూపు సంతరించుకుంటుందే తప్ప సమసి పోవటం లేదు

సంసారంలో పురుషుడు తన మాటే చెల్లాలనుకుంటాడు వివాహం తన స్వేచ్ఛకు ఏ విధంగానూ ప్రతిబంధకం కా కూడదనుకుంటాడు అలా కాని



పక్షంలో పవిత్ర మనుకుంటున్న ఈ వివాహ బందాన్ని తెంచుకోవటానికి కూడ వెనుకాడటం లేదు ఏ కాలం పెళ్లిళ్లయినా పురుషుడు తన ఆదిక్యతతో తనకు అనుగుణంగా మలుచుకుని స్త్రీకి సమస్యలు సృష్టిస్తూనే ఉన్నాడు

అందుకే విద్యావంతులయిన స్త్రీలంతా పెళ్లనేది స్త్రీకి ఎంత ముఖ్యమో పురుషుడికి కూడ అంతే ముఖ్యమన్న నగ్న సత్యాన్ని అందరూ గుర్తించేట్టుగా చేయాలి అలా జరగని పక్షంలో ఈ కాలం పెళ్లిళ్లే కాదు ఏకాలం పెళ్లిళ్లయినా కొద్ది పాటి మార్పులతో ఒక్కలానే ఉంటాయి

గందం అనూరాధ వైజాగ్ □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఈ కాలం పెళ్లిళ్లు

పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

ఎస్ కోడ్

సినిమా



మా ఆయన వట్టి పిసినారి! తను ఒక్కడే సినిమా చూసొచ్చి నాకు కథ చెపుతాడు!

కృష్ణ, బి. గోపాల్‌తో శ్రీ రాఘవేంద్ర ఆర్ట్ క్రియేషన్స్ చిత్రం

"అక్టోబర్‌లో ప్రారంభోత్సవం," అన్నారు బి. గోపాల్. ఈయన దర్శకత్వంలో శేఖర్, కృష్ణలు నిర్మించే 'చిత్రంలో కృష్ణ సరసన విజయశాంతి నాయిక.

ఎస్. ఆర్. ఫిలిమ్స్ చిత్రంలో శోభన్, రేలంగి


"మొదటి షెడ్యూల్ ఆగస్ట 31 నుంచి సెప్టెంబర్ 15 వరకు. అక్టోబర్, నవంబర్ షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది" అన్నారు ఎస్. ఆర్. ఫిలిమ్స్ అధినేత శాఖమూరి రామచంద్రరావు. ఈయన గతంలో "పోరాటం, ఆడపులి, ప్రతిభావంతుడు" చిత్రాలు నిర్మించారు. ఈయన నాలుగవ చిత్రంలో శోభన్‌బాబు, రాజేంద్రప్రసాద్, శారద, జయప్రద, రజని, గొల్లపూడి మారుతీరావు, సుధాకర్, ప్రసాద్‌బాబు, హరిప్రసాద్, రాజా, పద్మనాభం, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి పాల్గొంటారు. సత్యానంద్ సంభాషణలు, ఎస్. వెంకటేశ్వరరావు నిర్వహణతో రేలంగి నరసింహారావు దర్శకుడు.

వి. మధుసూదనరావు రూపొందించే "ఆత్మకథ"

"జూలై 25 నుంచి ఆగస్ట 10 వరకు మొదటి షెడ్యూల్, సెప్టెంబర్ 1 నుండి 15 వరకు రెండో షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతాయి. ఈనాడు యువతరంలో కనిపించే అన్ని రకాల బలహీనతలు, భావాలు ఈ చిత్రంలో ప్రతిబింబిస్తాయి. నా చలన చిత్ర జీవితం ప్రారంభమైన దాదిగా నన్ను అంటి ...త్రుడు, సంయుక్త దర్శకుడు ఆర్. శ్రీనివాసరావు కుమారుడు శివకుమార్‌ను, ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన సంపత్‌ను ఛాయాగ్రాహకులుగా పరిచయం చేస్తున్నాం", అన్నారు వి. మధుసూదనరావు. ఈయన "కల్యాణ మండపం" తర్వాత స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న శ్వేత ఫిలిమ్స్ వారి పై చిత్రంలో జయసుధ, మోహన్, ఖుష్‌బూ, శరత్‌బాబు, శుభలేఖ సుధాకర్, మధు ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన కళాకారులు పాల్గొంటున్నారు. మహేష్ భట్ కథకుడు. ఆత్రేయ మాటలు, పాటలు రాశారు. చక్రవర్తి సంగీతం, ఆర్. చాముండి కూర్పుతో చినబాబు నిర్మాణ నిర్వాహకుడు.

వంశీ దర్శకత్వంలో మహర్షి

"మహర్షిలా ప్రవర్తించే నాయకుడు ప్రేమించిన యువతిని పొందడానికి హింసాత్మక చర్యలకు కూడా పాల్పడతాడు. అతని ప్రేమలోని తత్వాన్ని, సత్యాన్ని నాయిక ఎలా గ్రహిస్తుందోననే అంశంతో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వేమూరి సత్యనారాయణ వైవిధ్యమైన కథను సమకూర్చారు. కథా బలం గల చిత్రమవడం వల్ల కొత్త నటవర్గంతో రూపొందిస్తున్నాం. 'రాక్షస సంహారం' చిత్ర దర్శకుడు గోగినేని రాఘవను హీరోగా ఎంపిక చేశాం. నిశాంత హీరోయిన్. జూలై 24 నుంచి విశాఖలో నలభై రోజులు ఒకే షెడ్యూల్‌గా షూటింగ్ పూర్తవుతుంది" అన్నారు వంశీ. ఈయన దర్శకత్వంలో కె. శారదాదేవి నిర్మిస్తున్న స్రవంతి మూవీస్ వారి పై చిత్రంలో



శేషాలు

_జి.వి.జి.

కృష్ణ భగవాన్ అనే విలన్‌ను, ఇంకా రచయిత తనికెళ్ళ భరణి, జగన్‌మోహన్, శివాజీరాజా, రామకృష్ణ ప్రసాద్, శ్యాంబాబు, సుబ్బారావు, వెంకట్, ప్రియాంక, కాంచనమాల వగైరా మధు ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్ వారితో పాటు కొందరు రంగస్థల కళాకారులు కూడా పాల్గొంటున్నారు. పి. వి. రవికిశోర్ సమర్పణ. ఇళయరాజా స్వరకల్పనలో సీతారామశాస్త్రి, జొన్నవిత్తుల, నాయుని కృష్ణమూర్తి రాశారు. హరి అనుమోలు ఛాయాగ్రాహకుడు. అనిల్ మల్నాడ్ సంకలనకర్త.

మౌళి దర్శకత్వంలో గుప్తా క్రియేషన్స్ చిత్రం

"ఆగస్టు నుంచి షూటింగ్," అన్నారు ప్రముఖ సంకలనకర్త కె. సత్యం. ఈయన కూర్పు, సమర్పణలో గుప్తా క్రియేషన్స్ అధినేత కె. వి. నారాయణగుప్తా నిర్మించే చిత్రంలో శారద, భానుచందర్, సుహాసిని, కె. ఆర్. విజయ ప్రధాన భూమికలు నిర్వహిస్తారు. గణేష్‌పాత్రో మాటలు, కృష్ణ-చక్ర సంగీతంతో మౌళి దర్శకుడు. ఈ సంస్థ గతంలో "ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు, పట్నంపిల్ల పల్లెటూరి చిన్నోడు" చిత్రాలు నిర్మించిన విషయం వీక్షకులకు విదితమే.

"నీ గుండెల సవ్వడిలో"

"ముప్పాతిక భాగం కామెడీతో నిండిన ప్రణయగాథ. గుంటూరు జిల్లా పెదనందిపాడు వద్ద ఉన్న అరవపల్లి గార్డెన్స్‌లో పది రోజులపాటు జరిగిన షెడ్యూల్‌తో 60 శాతం పూర్తయింది. ఆగస్టు చివరి వారంలో నెల్లూరులో జరిగే షెడ్యూల్‌తో మొత్తం షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు వి. అశోక్‌కుమార్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో రూపశిల్పి కుమార్ సమర్పించే చిత్రాంజలి మూవీస్‌వారి పై చిత్రంలో భరత్, మయూరి, చంద్రబాబు, సీతారామయ్య, బాబూరావు, శోభ, సీతాలత, ఉమాలక్ష్మి, వగైరా నూతన కళాకారులు నటిస్తున్నారు. దశరథ గీతాలు, ఘంటసాల విజయకుమార్ సంగీతం, శశిధర్ ఛాయ, నరేంద్ర కూర్పుతో కె. జి. రాజేంద్రన్ నిర్మాత.



"సిరిపురం చిన్నోడు"లో దగ్గుబాటి రాజా, జీవిత

హరిప్రియా ప్రొడక్షన్స్

"జూలై 13 నుంచి 19 వరకు గోవింద, ఫరాల మీద పాటను చిత్రీకరించాం. దీంతో అరవై శాతానికి పైగా పిక్చర్ పూర్తయింది," అన్నారు రాంబాబు. ఈయన నిర్మించే హరిప్రియా ప్రొడక్షన్స్ "జలాకర్ రాఖ్ కర్ దూంగా" భీశెట్టి లక్ష్మణరావు కథ సమకూర్చిన తొలి హిందీ చిత్రం. ధర్మేంద్ర, గోవింద, ఫరా, శక్తికపూర్, అనుపమఖేర్, తనూజ వగైరా తారాగణం. కె.కె. సింగ్ స్క్రీన్‌ప్లే, మాటలు రాశారు. గీత సంగీతాలను రవీంద్ర జైన్ సమకూర్చారు. కె. ఆర్. రెడ్డి దర్శకుడు.

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్

"ఖైదీ రుద్రయ్య" చిత్రాన్ని టి. త్రివిక్రమరావు హిందీలో నిర్మిస్తున్నారు. ఇందులో మిథున్ చక్రవర్తి, శ్రీదేవి, కాదర్‌ఖాన్, శక్తికపూర్, మౌసుమీ ఛటర్జీ ఆదిగాగలవారు పాల్గొంటున్నారు. బప్పీలహరి సంగీత దర్శకుడు. "హైదరాబాద్‌లో జులై 27 నుంచి ఆగస్టు 5 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది," అన్నారు ఈ చిత్ర దర్శకుడు కె. బాపయ్య.



"ముద్దుబిడ్డ"లో కృష్ణ, రజని

ఆడబొమ్మ

ఆడది ఆటబొమ్మ కాదు – అనే అంశంతో రూపొందించబడిన కథ ఆగస్ట్ 17న విడుదల చేయాలనుకుంటున్నాం అన్నారు కోటినేని ఎక్సర్స్ అధినేత ఆర్ కోటినేని ఈయన నిర్మించిన ఫై చిత్రానికి దర్శకత్వం నెఱపిన సత్యానాయుడు డాక్టర్ దాసరి నారాయణరావు శిష్యుడు మదువే మాడు – తమాషా నోడు అనే కన్నడ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు తెలుగులో తొలిసారిగా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సాగరిక హరిప్రసాద్ రాజ్యలక్ష్మి నిర్మల కల్యాణి శ్రీలేఖ గుమ్మడి త్యాగరాజు ఎ ఎల్ నారాయణ ప్రసాద్‌బాబు జీవా ఆదిగా గల వారు నటించారు పూసల సంభాషణలు చంద్రశేఖర్ సంగీతం కళాసాగరం సత్యం నిర్మాణ బాధ్యతలు నిర్వహించారు

శోభన్ – పినిశెట్టి కాంబినేషన్‌లో వెంకటకృష్ణా ఫిలిమ్స్ చిత్రం

జూలై 27 నుంచి మూడు షెడ్యూల్స్‌గా అక్టోబర్ 31 కి షూటింగ్ పూర్తవుతుంది అన్నారు పినిశెట్టి రవిరాజా ఈయన దర్శకత్వంలో ప్రముఖ పంపిణీ దారుడు శ్రీ వెంకటకృష్ణా ఫిలిమ్స్ ఆనం గోపాల కృష్ణారెడ్డి నిర్మించే చిత్రంలో శోభన్ సరసన విజయశాంతితో పాటు మరో నాయిక ఉంటుంది గొల్లపూడి మారుతీరావు వై విజయ అన్నపూర్ణ నిర్మల ఆదిగా గలవారు పాల్గొంటున్నారు సెల్వ కుమార్ కథకుడు చక్రవర్తి సంగీతం సురేష్ చాయ వెళ్ళస్వామి కూర్పు నిర్వహిస్తున్నారు

మదన గోపాలుడు లో రమ్యకృష్ణ





అద్భుతశక్తులున్న ఉంగరం గల రాధ

రాధ కుడిచేతి వేలికున్న కొత్త ఉంగరానికి ముద్దులొలికే ముత్య మొకటుంది దీనికి ఎన్నో అద్భుతమైన శక్తులున్నాయి కేరళలోని ఓ 'సంబూద్రి' ఇరవై ఏళ్ళపాటు నిర్విరామంగా పూజించి కొన్ని మంత్ర శక్తులను ఇందులో జొప్పించాడు ఈ ఉంగరం గురించి ఎందరో చెప్పగా విన్నాను నిజంగా ఆ ఉంగరంలో అంత మహిమ ఉంటుందా అని నోరు జారి ఒకరితో అన్నానంతే ఆ వ్యక్తి దీనిని తీసుకొచ్చి నాకు బహూకరించారు వాస్తవానికి ఈ ఉంగరం వచ్చినప్పట్నుంచి నాకు దశ మారిందనే చెప్పాలి. మనసు ఎంతో ప్రశాంతంగా ఉంది. ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉండగల్గుతున్నాను." అంది రాధ.

సినిమా

ఆహుతి లో ఆవేదన

"శాంతీ! ఒక పని చెయ్యి నా పర్సనల్ లాయర్‌గా ఉండిపో! నా కేసులన్నీ డీల్ చెయ్యి ఏ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయితే నిన్ను అవమానించి న్యాయస్థానంలో నిన్ను దోషి అని అవమానించాడో అతని ప్రభుత్వం ఇచ్చేదానికంటే పదింతలు నీకు నేనిస్తాను నీ అభిమానం నిలబడుతుంది నేననుకున్నది నెరవేరుతుంది అన్నాడు అశోక్ (రాజశేఖర్)

'అంటే నీ దగ్గరుండి నీ తప్పుల్ని గెలిపిస్తూ నీ పాపంలో నేనూ పనిష్మెంట్ తీసుకోవాలా? అంతకంటే విషం తాగి చావడం మేలు అవును ఆడదాన్ని కాబట్టి ఎరికిదాన్ని అయ్యాను నీలాంటి వాళ్ళకి గారడీలకు మోసపోయి మొండిదాన్ని అయ్యాను మిస్టర్ అశోక్! ఈ నగలతో పాటు నువ్వు మా గురించి ఖర్చు పెట్టిన డబ్బంతా నాకు పని దొరికిన వెంటనే నేనే తీసుకొచ్చి ఇస్తాను అంది ఉష (జీవిత)

శాంతీ! బాగా ఆలోచించుకో నా దగ్గర లంచం తీసుకొని నాతో లాలూచీ పడిపోయావు అని చెడ పేరు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారిని మోసం చేశావని అపవాదుతో మారు మోగుతున్న ఈ సమాజంలో నీకెక్కడ పని దొరుకుతుంది? నీకు పని ఎవరిస్తారు?

పని దొరక్కపోతే పది ఇళ్ళల్లో పాచి పని చేసి నేనూ నా బిడ్డా పస్తులు ఉండయినా సరే నీ బాకీ తీరుస్తాను అంటూ ఉష విసురుగా వెళ్ళిపోయింది

కోడి రామకృష్ణ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఎం శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించిన ఎం ఎస్ ఆర్ట్ మూవీస్ ఆహుతి చిత్రానికి గణేష్ పాత్రో మాటలు మల్లె మాల పాటలు సత్యం సంగీతం కె ఎస్ హరి చాయ మార్తాండ్ కూర్పు తెర వెనుక హంగులు ఎం ఎస్ రెడ్డి సమర్పించే ఈ విశిష్టమైన చిత్రం ఆగస్ట్ విడుదల

శివాజీ చురక

ఇప్పుడు మద్రాసులో నీటి ఎద్దడి ఎంతగా ఉంది! ఇక్కడిప్పుడు కాంగ్రెసు పాలన గనక ఉంటే – ప్రజలు పత్రికలు ఎంతగా విమర్శించేవారు! అన్నారు శివాజీగణేశన్


తెలుగు నిర్మాత తమిళ చిత్రం


సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి రామానాయుడు మైకేల్‌రాజ్ అనే తమిళ చిత్రాన్ని నిర్మిస్తున్నారు ఇందులో రఘువరన్ మాధురి అమల బేబీ శాలిని ముఖ్య పాత్రదారులు కథ సమకూర్చి దర్శకత్వం వహించే గువానాదన్‌కు ఇది 100వ చిత్రం

ఆహుతి లో జీవిత




శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ
సమర్పించు
అన్నపూర్ణ స్టూడియోస్
అగ్నిపుత్రుడు
కె.రాఘవేంద్రరావు
వెంకట్ అక్కినేని


బి.వి.రెడ్డి
RKC
రఘునాథ్ కళా చిత్ర
అల్లుడుకోసం
ఎం.ఎస్.కోటారెడ్డి
బచ్చల రమణయ్య



"అర్జున్"లో గిరిబాబు

క్రైం, కుటుంబ కథల కలయిక 'అర్జున్' చిత్రం

దేశంలో కుట్రదారుల ఆట కట్టించడానికి ఎన్ని త్యాగాలకయినా సిద్ధపడాలని, కుటుంబ బంధాలు కూడా అడ్డు రాకూడదని తెలిపే చిత్రం విజయలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ వారు నిర్మిస్తున్న చిత్రం 'అర్జున్'.

పోలీసు అధికారిగా గిరిబాబు, మమతానురాగాల

సినిమా

ప్రతిబింబమయిన తల్లి పాత్రలో జయంతి అపూర్వ నటన ప్రదర్శించారు.

క్రైం, కుటుంబ కథల కలయికగా మలచిన అర్జున్ చిత్రంలో రామకృష్ణ, హెగ్డే, మాధురి, గిరిబాబు, జయంతి, బాలాజి, రాజ్యలక్ష్మి, నర్రా, రాళ్ళపల్లి, మమత, అనూరాధ మొదలగు వారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి కథ, నిర్వహణ లంక వెంకటేశ్వర్లు, మాటలు కొంపెల్ల విశ్వం, పాటలు వేటూరి, కె. రాజేశ్వరరావు, సంగీతం రాజు– కోటి, నిర్మాత లంక గణపతి, దర్శకత్వం: కె. విక్రమ్.

ఆగస్టు నెల ఆఖరున ఈ చిత్రం విడుదలకి సిద్ధం అవుతోంది.

పి. ఎన్. రామచంద్రరావు దర్శకత్వంలో "డాక్టరుగారబ్బాయి"

"వైద్య వృత్తిని పవిత్రంగా భావించే వారికి, వైద్య వృత్తిని వ్యాపారంగా మార్చి అపవిత్రం చేసే వారికీ మధ్య ఘర్షణ. గిరిజాశ్రీ భగవాన్ సమకూర్చిన విశిష్టమైన ఇతివృత్తం", అన్నారు పి. ఎన్. రామచంద్రరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నెఱపిన పద్మజ విజయలక్ష్మి ఫిలిమ్స్ వారి పై చిత్రంలో అర్జున్, శివకృష్ణ, గొల్లపూడి మారుతీరావు, కోట శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, రాజ్‌వర్మ, ముచ్చెర్ల అరుణ, అన్నపూర్ణ, నవనాయిక నీతూ నటించారు. సుదర్శన్ భట్టాచార్య మాటలు. సీతారామశాస్త్రి-జొన్నవిత్తుల గీతాలు, రాజ్-కోటి సంగీతం, ఎన్. ఎస్. రాజు ఛాయ, రంగారావు శిల్పం, శివశంకర్ నృత్యాలు, ధర్మా సాహసాలు, సత్యం ప్రొడక్షన్, ఎం. నరసింహారావు సహకార దర్శకత్వం. ఆర్. రామకృష్ణరాజు సమర్పణలో ఈ చిత్రాన్ని నిర్మించే పి. వి. రామరాజు "జూలై 1 నుంచి ఆగస్టు మొదటి వారం వరకు షూటింగ్ పూర్తి చేశాం," అని తెలిపారు.

"కృష్ణలీల"లో కళ్యాణ చక్రవర్తి, రమ్యకృష్ణ




SP
సురేష్ ప్రొడక్షన్స్
SURESH PRODUCTIONS
రాము
నిర్మాత డి.రామానాయుడు
దర్శకత్వం వై.నాగేశ్వరరావు
ఆంధ్ర-తెలంగాణా-రాయలసీమ: సురేష్ మూవీస్ ఫిలిండిస్ట్రిబ్యూటర్స్
వెస్ట్: అన్నపూర్ణ సినీ చిత్ర
RAMGOPAL.Bachi


శ్రీరాజలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్
గుండమ్మగారి కృష్ణులు
మిద్దే రామారావు
రేలంగి నరసింహారావు
భమిడిపాటి రాధాకృష్ణ, సత్యానంద్ - చక్రవర్తి
బి.కోటేశ్వరరావు - డి.వెంకటరత్నం
Bhaskar



నాకు నచ్చిన జోక్‌లు

శ్రీలక్ష్మి

వర్షం కోసం వరుణ జపం ఏర్పాటు చేశారటగా? నువ్వు వెళ్తున్నావా?

లేదు బాబోయ్!! వర్షం వస్తే మా ఇంటి పై కప్పు నుంచి నీళ్ళు కారుతాయి

★ ★ ★ ★

రైలు వేగంగా పోతోంది ఎదుటి ఎటులోని ముసలమ్మతో అదే పనిగా వాగుతూన్న తల్లికి అడ్డొస్తూ గోపి ఇప్పుడే ట్రెయిన్ వదిలిన స్టేషన్ పేరేమిటమ్మా? అని అడిగాడు

ఏ స్టేషన్ అయితే నీకేంరా వెధవా! పెద్ద వాళ్ళతో మాట్లాడుతున్నప్పుడు అల్లరి చేయకూడదని నీ కెన్ని సార్లు చెప్పాను? కోప్పడింది తల్లి

నాకేంలే ఆ స్టేషన్‌లో చాక్‌లెట్ కొనడానికి దిగిన తమ్ముడు మళ్ళీ ట్రెయిన్ ఎక్కినట్టు లేదులే! అన్నాడు గోపి

★ ★ ★ ★ ★

సొంత ఊళ్ళో కొత్తగా కట్టిన ప్రాథమిక పాఠశాల గదులకు ప్రారంభోత్సవం చేయడానికి ఆహ్వానిస్తే ఆ ఎం ఎల్ ఎ నిరాకరించడానికి కారణమేమిటి?

చిన్నప్పుడాయన ఆ స్కూల్లో నాలుగో తరగతిలో నాలుగు సార్లు ఫెయిల్ అయ్యాడట ఆ కోపం మరి

★ ★ ★ ★ ★ ★

ఒకామె పక్కింటామెతో గొప్పలు చెప్పుకుంటోంది మా వారికి ప్రతి రోజూ వంటల్లో వెరైటీ ఉండాలంటూ అఖరికి ఎలుకల బోనులో కూడా ఒక రోజు గారె పెడ్తే మరో రోజు పకోడీ ఇంకో రోజు బజ్జీ ఇలా చేసి పెట్టాలి

★ ★ ★ ★ ★

నేను ప్రచురించిన పదిహేను రోజుల్లో ఎలా లక్షాధికారి అయ్యేది- అనే పుస్తకం వేడివేడి దోసెల్లా అమ్ముడై పోతూండేదల్లా హఠాత్తుగా సేల్స్ పడిపోయింది

అరె! ఏంచేత?

వారం రోజుల్లోనే ఎలా లక్షాధికారి అవడం- అనే పుస్తకాన్ని ఓ ప్రత్యర్థుడు వెలువరించినందువల్ల

★ ★ ★ ★ ★ ★

ఏమిట్రోయ్ నువ్వు ఏం చెప్పినా మేనేజరు ఓ-కే అంటూంటాడు ఆయనకు ఏం సోపు వేశావేమిటి?

ఓ-కే సోపు

★ ★ ★ ★ ★

ఆ రేసు కారు సగం దారిలో ఆగిపోయిందేం?

ఓవర్ స్పీడింగ్- అంటూ ఒక కానిస్టేబుల్ ఆపి ఆ కారును బుక్ చేశాడట

★ ★ ★ ★ ★ ★ ★

ఇంతకీ ఆ పని చేసి పెడ్తే నీకు ఎంతివ్వాలేమిటి?

ఒక పడవ లేక ఒక పార్లమెంటు

అంటే ?

పది రూపాయల నోటు మీద పడవ ఇరవై రూపాయల నోటు మీద పార్లమెంటు బొమ్మలు మీరు చూడలేదా?

★ ★ ★ ★ ★

కంగ్రాట్యులేషన్స్! మీకు లాటరీలో రెండు లక్షల రూపాయల బహుమతి వచ్చిందటగా? ప్రపంచ పర్యటన చేసే ఉద్దేశ్యముందా ఏమిటి?

అది అందరూ చేసే పని నేను ఇంకెక్కడికైనా వెళ్తాను

(జి ఎ జీ)

బానుమతిగారి మొగుడు లో విజయశాంతి బాలకృష్ణ



సినిమా

కె ఎస్ ఆర్ దాసు చిత్రానికి కన్నడ ప్రబాకర్ దర్శకత్వం

చిత్ర నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగిపోయిన నాలాంటి వారికి తెలుగులో చిత్రాలు తీయడమంటే బయంగా ఉంది తీసినా గారంటీ ఉండడం లేదు కాని కన్నడంలో అలాకాదు నిర్మాణపు వ్యయం మన చేతిలో ఉంటుంది నిర్మాతకు బద్రత ఉంటుంది ఆగస్టు నుంచి నా సమర్పణలో ఒక కన్నడ చిత్రం కన్నడ ప్రభాకర్ దర్శకత్వంలో తయారవుతోంది ఆయనతో పాటు శరత్‌బాబు కూడా నటిస్తున్నారు ఈ చిత్రానికి మాతృక ఒక మలయాళ చిత్రం అన్నారు కె ఎస్ ఆర్ దాస్

ఎస్ పి ఆడియో లేబొరేటరీ

నన్ను శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న కథ చిత్రం ద్వారా వెండితెరకు పరిచయం చేసిన మా గురువు స్వర్గీయ ఎస్ ఎ కోదండపాణిగారి స్మృత్యర్థం నేను అత్యాధునికంగా కంప్యూటరైజ్డ్ పరికరాలతో నిర్మించిన థియేటర్‌కు కోదండపాణి ఆడియో లేబరేటరీ అన్న పేరు ఉంచాను అన్నారు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం రికార్డింగ్ డబ్బింగ్ మిక్సింగ్ సాంగ్ ప్రింటింగ్ వగైరా సకల సౌకర్యాలతో దాదాపు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ భవంతికి విజయదశమినాడు వైభవోపేతంగా ప్రారంభోత్సవం జరుగుతుంది □



విఘ్నేశ్వరుడు (ఫొటో : ప్రసాద్)

మా ఇష్ట దైవం వినాయకుడు
అమల

మా నాన్న శ్రీ ఎం కె ముఖర్జీ వంగ దేశీయుడు అమ్మ శ్రీమతి జాన్ సబీనా ఐరిష్ దేశస్థురాలు అన దపాన్ అక్క రంజని చివరిదాన్ని నేను

మేం ప్రతిదినం గణపతిని పూజిస్తాం

మా నాన్న ఎంతో కష్టపడి ఉన్నత స్థానాని చేరుకున్నారు 14 మంది ఉన్న కుటుంబంలో ఆయన జ్యేష్ఠపుత్రుడు బంగ్లాదేశ్ విభజన సమయంలో ఆ కుటుంబమంతా యు ప లోని కనోజ్ అనే గ్రామానికి వలస వచ్చింది నానా కష్టాలు పడ్డారు నాన్న వీధి దీపాల వెలుగులో చదివారట ఎంత ఉచ్ఛస్థితికి వచ్చినా ఆయన ఎంతో సింపుల్ ఆయన గది గుజ్జన గూడులా ఉంటుంది వార్తలు వినడానికి రేడియో రాసుకోడానికి టేబుల్ మ్రొక్కడానికి వినాయకుడి విగ్రహం తప్ప ఇంకేమి ఉండవు ఆ గదిలో

నౌకా నిర్మాణ కేంద్రంలో శిక్షణ పొందడానికి నాన్న ఇంగ్లాండ్‌లో అయిదేళ్ళపాటు ఉన్నారు అక్కడి వెళ్తూ కూడా ఒక విఘ్నేశ్వరుని పటాన్ని తీసుకెళ్ళారట గ్రీన్‌విచ్‌లో శిక్షణ పొందుతూన్నప్పుడు అక్కడ పర్సనల్ ఆఫీసర్‌గా ప చేస్తున్న అమ్మతో ఆయనకు పరిచయ మేర్పడింది ప్రేమించుకున్నారు పరిణయమాడారు పెళ్ళి ముందు కూడా నాన్న వినాయకుని పటానికి మొక్కుతూ ఆ దేవుని మహిమల గురించి అమ్మక తెలిపారట

ఆ తర్వాత అమ్మా నాన్నా మనదేశానికి తిరిగొచ్చారు

పెళ్ళయిన మరుక్షణం నుంచే అమ్మ గౌనులు ధరించడం మానేసి చక్కా చీర కట్టుకో సాగింది అయినా ఆమె రుధిర దేహచ్ఛాయ నీలికనులు గోపీవన్నె శిరోజాలు– ఆమె విదేశీ మహిళ అన్న విషయాన్ని కప్పి పెట లేక పోతున్నాయి ఆ విషయాన్ని ఎవరైనా ప్రస్తావిస్తే అమ్మకు చిరాకేస్తుంది నేనిప్పుడు ఇండియాలో ఉన్నాను భారతీయురాలినే అంటుంది

అమ్మ బాగాచేసేది భారతీయ వంటకాలే కుడుములంటే అమ్మకు ఎంతో ఇష్టం ఇడ్లీ చట్నీ పులుసు చారు ఎంత రుచికరంగా వండుతుందో? ఒకసారి ఐర్లాండ్‌కు వెళ్ళినప్పుడు అమ్మ చేసిన పులుసు చారు పచ్చడి లొట్టలేసుకుంటూ అక్కడి వారు తిని ఎంతో మెచ్చుకున్నారట అసలు కొందరు ఆ ఘుమఘుమ వాసనలకే ముగ్ధులై పోయారట

అమ్మ చక్కని రచయిత్రి కూడా కవితలు కథలు ఎన్నో రాశారు అమ్మ రాసిన కొన్ని కవితలు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి కొన్ని వాచకాలలో చోటు చేసుకున్నాయి

అమ్మ ఇప్పుడు సంఘ సేవకురాలు ఇటీవల ఒక విషయంలో ఆమె అపారమైన కీర్తిని ఆర్జించింది ఆ ఉద్యమాన్ని ప్రారంభించడానికి ముందుకూడా ఆమె భక్తితో విఘ్నేశ్వరుని పూజించిందట ఇంతకీ ఆ మహత్కార్య మేమంటే ఎంతోమంది చేత మద్యపానం మాన్పించడం వారిలో దాదాపు 12 మందిని మృత్యుముఖం నుంచి తప్పించి పునర్జీవితుల్ని చేసింది

నాన్న ఇప్పుడు మన భారతీయ నౌకాదళంలో డైరెక్టర్ ఆఫ్ నేవల్ ఆర్కిటెక్చర్‌గా ఢిల్లీలో ఉంటున్నారు

మేమంతా ఒక చోట కలుసుకుని ఇప్పటికి నాలుగేళ్ళకు పైగా అయింది

నా ఏడో ఏట నుంచే హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నదాన్ని అందుకే నాకు కాస్త ధైర్యం ఎక్కువే మద్రాసు కళాక్షేత్ర లో ఆంగ్ల హిందీ మీడియమ్‌లలో విద్యాభ్యాసం కళాక్షేత్ర గురించి 'అరౌండ్ ది వరల్డ్' అని ఇంగ్లాండులోని బి బి సి వారు ఒక 45 నిమిషాల టి వి కార్యక్రమాన్ని షూట్ చేసినప్పుడు నన్ను ఇంటర్వ్యూ చేశారు ఆ ఇంటర్వ్యూలో నా బాక్‌గ్రౌండ్‌లో ఒక పెద్ద వినాయకుని విగ్రహం ఉంది

సెప్టెంబర్ 12 నా పుట్టిన రోజు నిరుడు మా అన్న దపాన్ సెలవుల్లో పోలెండ్ నుంచి మద్రాసు వచ్చి నాకు స్వయంగా ఆశీస్సులు అంద జేశారు అప్పుడాయన ఏదైనా ఒక తెలుగు చిత్రాన్ని చూడాలన్నారు నేను తెప్పించిన విడియో కేసెట్ ఏమిటో తెలుసాండీ– వినాయక విజయం

(జి వి జి)



పరిచయం లో అమల



ఏ ఎం ఎ ప్రొడక్షన్స్ చిత్రంలో అమల నాగార్జున

అభిమాన తారలపై అభిప్రాయం

సినీవినీలాకాశంలో మెరసిన ధృవతార నటకిశోర్ చిరంజీవి పునాది రాళ్ళు చిత్రం ద్వారా పరిచయం కాబడి మనవూరి పాండవులు చిత్రంలో గుర్తింపు పొంది ఖైది చిత్రంలో అందరి ప్రశంసలు అందుకొని ఎన్నో రికార్డులు తనవిగా చేసుకొన్న డేరింగ్ డేషింగ్ డైనమిక్ హీరో చిరంజీవి అతని





అపూర్వ నటనకు ఖైదీ చిత్రం ఒక చక్కని నిదర్శనం అతను నటించిన దొంగ అభిలాష, అడవిదొంగ, ఛాలెంజ్ మొదలగు చిత్రాలు అపూర్వ విజయం సాధించాయి చిరంజీవి చిత్రసీమలో ఇంకా ఎత్తుకు ఎదగాలంటే ఒకే తరహా పాత్రలు చేయకుండా పౌరాణిక జానపద చిత్రాలలో, విజేత లాంటి కుటుంబ కథా చిత్రాలలో నటించాలి పాత్ర పాత్రకీ వెరైటీ ఉండేటట్లు నటించి ఏ తరహా పాత్రకయినా చిరంజీవి సరిపోగలడు అని అనిపించేలా అన్ని రకాల పాత్రలలో నటించాలని చిరంజీవి ప్రియమైన అభిమానిగా నేను అందించే సూచన

–పి హిమబిందు, చేబ్రోలు (గుంటూరు)

★ ★ ★


నయనాలతో అభినయించి చిగురుటాకుల పెదవుల్తో శృంగార రసాన్ని చిలికించగల ముగ్ధ మనోహర సౌందర్య రాశి భానుప్రియ గ్లామర్ కల్గి వుండడమే కాదు నటనలో గ్రామర్ చక్కగా తెలిసిన నటి భానుప్రియ కోపాన్ని, విరహాన్ని, అమాయకతనీ ఇలా ఎన్నో రకాల భావాల్ని అతి నైపుణ్యంగా ప్రకటించగలదు అందుకే శ్రావణ మేఘాలు' సినిమాలో అష్టవిధ నాయికల మనోభావాల్ని నృత్యాభినయం ద్వారా అద్భుతంగా ప్రదర్శించ




గల్గింది సితార' తోనే ప్రేక్షకుల హృదయాల్లో చెఱగని ముద్ర వేసి అందం + నటన అనే పదాలకి నిర్వచనంలా నిల్చిపోయిన భానుప్రియ తన ప్రతిభతో హిందీ చిత్ర ప్రేక్షకుల హృదయాల్లో కూడా స్థానం సంపాదించుకోగలదని ఆశిస్తున్నాను

–కుమారి ఆశ, సిద్దిపేట

కుమారి రజని తమిళరంగం ద్వారా సినీ జీవితాన్ని ఆరంభించి తెలుగు చిత్రరంగానికి అంకితమై అనేకమైన వైవిధ్యమున్న పాత్రలు ధరించి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొన్నది ఆమె నటించిన మజ్ను, కలెక్టరు గారి అబ్బాయి, శంభారావం, తాయారమ్మ తాండవకృష్ణ, మొదలగు చిత్రాలు చూసి నేను ఆమె అభిమానినయ్యాను రాబోయే ఆమె సినీ జీవితంలో నటనకు ఎక్కువ ప్రాధాన్యత గల పాత్రలు ఆమెను వరించి, ఆమె భవిష్యత్‌ను వినీలాకాశంలోకి తీసికెళ్ళాలని ఆశిస్తున్నాను రాబోయే చిత్రాలు భామాకలాపం, భలే మొగుడు తప్పక విజయవంతం కావాలని




కోరుకునే అభిమాని

– జి శ్రీనివాసులు, ఖమ్మం

★ ★ ★

నా అభిమాన హీరో కరాటే కింగ్ సుమన్ అతని నేటి భారతం చిత్రం చూసి అభిమానినయ్యాను నేటి భారతం లో వున్న దర్జా దొంగల లను మెరపు దాడి చేసి అపరాధులు గా నిరూపించి వారి




గుండెల్లో డాకు గా దూసుకుపోయిన ఈ జేమ్స్ బాండ్ 999 పండంటి కాపురానికి 12 సూత్రాల ను శ్రీమతికి కానుక నిచ్చి అమెరికా అల్లుడ యిన చాదస్తపు మొగుడు ప్రేక్షకుల గుండెల్లో సితార మ్రోగించిన ప్రేమసామ్రాట్ ధర్మపత్ని మదిలో మమతల కోవెల ప్రతిష్ఠించబోతున్నాడు

-వై ఎస్ గోవింద్, త్రోవగుంట (ప్రకాశం)

★ ★ ★

నా అభిమాన నట సూపర్ స్టార్ విజయశాంతి గారు ఆమె 'నేటి భారతం దేశంలో దొంగలు పడ్డారు' 'అరుణకిరణం' వందేమాతరం'లో ఎంత బాగా నటించినదో, అంతకంటే గొప్పగా ప్రతిఘటన రేపటి పౌరులు'లో నటించి జాతీయ అవార్డులనే గెలుపొందిన గొప్పనటి

విజయశాంతి శ్రావణ సంధ్య' ముద్దాయి చిత్రాలలో ఎంత బాగా నటించారంటే నన్ను 5 సార్లు చూసేటట్లు చేసినారు ఏ పాత్ర ధరించినను దానిలో లనమై గొప్పగా నటించగల




ఏకైక నటి విజయశాంతి సినీరంగంలో ప్రవేశించిన కొలది కాలములోనే సూపర్ స్టార్‌గా వెలుగుతున్న అందాల తార విజయశాంతిని చూచి ఆమె అభిమానిగా నేనెంతో గర్వపడుతున్నాను

విజయశాంతి మరింత పేరు సంపాదించుకుని తనకున్న స్థానమును పటిష్ఠం చేసుకోవాలని ఆశిస్తున్నాను

–ఆర్ జయలలిత, కొండకమర్ల (అనంతపూర్)

★ ★ ★

ఆంధ్రుల సంచలన నటుడు నాగార్జున నా అభిమాని తన మొదటి చిత్రం విక్రమ్‌లో ఎంతో చక్కగా నటించి అనతి కాలంలోనే ఎందరో అభిమానుల మనసుల్లో చోటు చేసుకున్నారు

మజ్ను, సంకీర్తన చిత్రాల్లోని ప్రేమ సన్నివేశాలలో ఎంతో చక్కగా నటించి తండ్రికి మించిన తనయుడని నిరూపించారు

తన మొదటి రెండు చిత్రాలలో డైలాగ్ డెలవరీ అంతగా బాగోపోయినా ఇప్పుడు వస్తున్న చిత్రాలలో ఎంతో ఇంప్రువ్‌మెంట్ కనిపిస్తున్నది ఆయన నటించిన ప్రతి చిత్రమూ వెరైటీగా ఉండాలని కోరుతున్నాను




కథాబలం, ప్రేమ, హాస్యం గల చిత్రాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నా సలహా

నాగార్జున తెలుగు చిత్ర పరిశ్రమలో ధృవతారగా వెలుగొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నా ఆకాంక్ష

– ఆర్ తిరుమలరావు, టెక్కలి □



శతచిత్ర నటి సుమలత

సమాధానాలు!

ఎన్. నారాయణరెడ్డి, బరంపురం

ప్ర కొందరు ఎంతో ఆరోగ్యంగా ఉన్నా– ఏదో జబ్బుతో ఉన్నట్టు నటిస్తూంటారెందుచేత?

జ అదో రకమైన జబ్బు కామోసు

ఎల్ వి కామరాజు సికిందరాబాద్

ప్ర సంసార సాగరాన్ని ఈదినవాడే జయించినవాడంటారు నేనింకా ఈదుతూనే ఉన్నాను ఇక జయించడమెప్పుడు?

జ అసలు ఈదడమే జయించినట్టు

కోట నిర్మలాదేవి, సామర్లకోట

ప్ర నాకు జీవితముపై విరక్తి కలిగి చావు కోరుకుంటిని కాని ఇంతవరకు చావు రాలేదు మరింకెంత కాలం నిరీక్షించాలి?

జ మరి కొంత కాలం నిరీక్షించండి అప్పుడు చావు మీదే విరక్తి కలుగుతుంది

షేక్ ఖాదర్‌బాషా, జగ్గయ్యపేట

ప్ర వెండి తెరపై మీలాంటి తారలు ధరించే నగలన్నీ బంగారంతో చేసినవా గిల్టు నగలాండీ? అష్టలక్ష్మీ వైభవము చిత్రమున మీరు ధరించిన కిరీటము బంగారుదేనా?

జ అసలా 'వెండి తెర' వెండితో తయారు చేయబడినదా?

జె శేషాచలం, గాజులరేగ

ప్ర సుమలతాజీ! ప్రభుత్వపు కార్యాలయాలలో పని చేసే మహిళలు తమతో పాటు నవలలు పత్రికలు ఆఫీసుకు తీసుకెళ్ళడం మంచిదేనంటారా?

జ బావుంది అవన్నీ ఇంట్లో చదువుతూ కూర్చుంటే, ఇంటి పనులు పాడవవూ?

వెం సత్తిరాజు, ఆమదాలవలస

ప్ర మీరేమీ అనుకోనంటే నేనొక విషయం చెప్తా మీరు సుత్తిలయలు క్షమించాలి, శ్రుతిలయలు చిత్రంలో చాలాబాగా చేశారండి

జ థాంక్యూ సుత్తిరాజు క్షమించాలి సత్తిరాజుగారూ!

కె వసుమతి, శ్రీకాకుళం

ప్ర నేను ఒరిస్సా వనితనని గర్వపడుదును మీరు ఆంధ్ర వనితయని గర్వింతురా?

జ మనమిద్దరం భారతీయ వనితలమని గర్విద్దాం

ఉత్తమ ప్రశ్న

రాయవరపు సత్తిరాజు బెండపూడి

ప్ర భవిష్యత్తులో మీరు ఏం చేయాలనుకుంటున్నారు? పెళ్ళి అయిన తరువాత సినిమాలలో నటిస్తారా?

జ అన్నీ మనం అనుకున్నట్టు జరుగుతాయంటారా?

దండు శ్యామలాంబ, మచిలీపట్నం

ప్ర అనుకున్నది నెరవేరనప్పుడు చేసేదేముంది?

జ ఒక్క నిట్టూర్పు విడిస్తే సరి అందరూ చేసేది అదే

ఎం సూర్యకుమారి, ధర్మవరం

ప్ర నటన అనేది పుస్తకాలు చదివి నేర్చుకోవచ్చా? లేక అనుభవం మీద సాధించవచ్చా సుమలతగారూ?

జ పుస్తకాలు చదివితే ఈతకొట్టడం వచ్చేస్తుందా? అలాగే నటన కూడా

కలప నాగార్జునరావు, ఏలూరు

ప్ర విదేశీయులకు మల్లే మనమూ ఎనాటికైనా అంతరిక్షానికి చేరుకోగలమా?

జ మన మాటకేంగాని, ముందు మన నిత్యావసర వస్తువుల ధరలు అంతరిక్షానికి చేరుకున్నాయి కదా?

ఎం మంగేష్, కూనవరం

ప్ర జయమాలినిని నా సోదరిగా చేసుకోవాలని ఉంది అనుమతిస్తుందా?

జ చెల్లెలుగా చేసుకోడానికి ఎవరి అనుమతీ అక్కర్లేదు

కె గంగాభవానీ మదనపల్లి

ప్ర అక్కయ్యా! స్త్రీ జీవితం కన్నీరైతే మరి పురుషుని జీవితం ?

జ జేబురుమాలు

వి రామానుజం, ఒంగోలు

ప్ర పళ్ళు పులుపుగా ఉన్నాయో తీయగా ఉన్నాయో రుచి చూసి ఆ నాడు శ్రీరామచంద్రునికి ఇచ్చిందట భక్త శబరి ఈ కాలంలోనూ అలాంటి వారెవరైనా ఉన్నారా?

జ ఫిలిమ్ సెన్సార్ బోర్డు వారు

వై బుచ్చిబాబు హాస్పేట

ప్ర ఉత్తమ స్త్రీకి లక్షణం –సిగ్గు మరి ఉత్తమ పురుషునికి లక్షణం?

జ మౌనం □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు

ప్రశ్న

పంపినవారి పేరు

పూర్తి చిరునామా

విషానికి విరుగుడు బంగారం !

బాలల చికిత్సనే తెలుపు కాశ్యప సంహిత అనే ఆయుర్వేద వైద్య గ్రంథంలో – శిశువుకు బంగారాన్ని వాడడం వలన అనేక గొప్ప లాభాలున్నాయని ఈ విదంగా చెప్పబడింది–

ఆ మద్య మదుసర్పిర్భ్యాం
లేహయేత్ కనకం శిశుం
సువర్ణప్రాశనం హ్యేత-
న్మేదాగ్ని బలవర్ధనం
ఆయుష్యం మంగళం పుణ్యాం
వృష్యం వర్ణ్యం గ్రహాపహం
మాసాత్ పరమ మేదావీ
వ్యాదిబిర్న చ దృష్యతే
షడ్భిర్మాసై శ్రుతదరః
సువర్ణ ప్రాశనాత్ బవేత్

శిశువుకు బంగారాన్ని తేనె నెయ్యి వీనితో కలిపి నాకించాలి శిశువుకు బంగారాన్ని తినిపించుట వలన బుద్ధి జఠరాగ్ని బలం ఆయుస్సు వృద్ధి చెందుతాయి స్వర్ణసేవన మంగళకరమైనది పవిత్రమైనది పౌరుషాన్ని పెంచుతుంది చర్మానికి కాంతిని కలిగిస్తుంది గ్రహ బాదను నివారిస్తుంది శిశువు ఒక నెలరోజులు స్వర్ణాన్ని సేవించుటచేత



మిక్కలి బుద్ధిశాలి యగును రోగపడితుతుకాదు ఆరు మాసములు సేవించుటచేత ఏక సంథాగ్రావా అంటే ఒకసారి వినినంత మాత్రము చేతనే జ్ఞాపక ముంచుకొను శక్తి గలవాడగును ఇంత గొప్ప ఫలితాలు పొందాలంటే బంగారం అపరంజి బంగారంగా అనగా స్వచ్ఛమైనదిగా యుండాలి

ఆయుర్వేదాచార్యులు, శ్రీ సుశ్రుతాచార్యులు అప్పుడే పుట్టిన బిడ్డకు గూడా జాతకర్మాది సంస్కారములను జేసిన ఎడప తేనె నేతులతో బంగారాన్ని కలిపి ఉంగరం వేలుతో నాకించాలని తెలిపినారు

బంగారాన్ని చిన్న కాడగా చేసి యుంచుకుని కొంచెం గరుకుగా యుండు చిన్న ఖల్వంలో కొంత రాచి తేనె నేతులు కలిపి శిశువుకు నాకించవచ్చును లేక సువర్ణ బస్మాన్ని ఆవగింజంత తేనె నేతులతో కలిపి నాకించవచ్చును

బంగారాన్ని సేవించువాని శరీరంలో స్థావర విషంకానీ జంగమ విషంకానీ తామరాకు మీద నీటిబొట్టువలె సంలగ్నం కాజాలదు అంటే బంగారాన్ని సేవించే వారి శరీరంలో ఏ విదమైన విషం ప్రవేశించినా అది అతనికేలాటి బాదను కలుగ జేయజాలదని చరకసంహితలో తెలుపబడింది

ఆయుర్వేద శిరోమణి
రాజ రాజేశ్వరశర్మ

దీప్తి



కప్పగంతుల మల్లికార్జునరావు

డాన్సు సీక్వెన్సులో దెబ్బలు తింటున్నాడు కొత్త హీరో!

హీరోగారికి మరింత ప్రేక్టీస్ కావాలి మీరు కాస్తంత రెస్ట్ తీసుకోండి దీప్తి బీపీ పెరిగిన ప్రొడ్యూసర్ అన్నాడు

కొత్త హీరో స్టెప్పుల కింకా అలవాటు పడలేదు కానీ దీప్తికి నచ్చిన నటుడతను అతనిపేరు సుచంద్ర

ప్రేమ సీన్స్‌లో ఎంత సహజంగా నటించాడో

ప్రేమకి హృదయమే వుంది సుజాత ఆలోచనా శక్తి లేదు ఎందుకు ప్రేమించావంటే ఏం చెప్పను? ఆలోచించి ప్రేమించలేదు యిప్పుడు కూడా ప్రేమించగలనే కాని ఆలోచించలేను

అతను అభినయిస్తూ ఆ డైలాగు చెప్తుంటే తననిజంగా ప్రేమించిన అనుభూతి!

తన్మయత్వం!

ఆ తన్మయత్వంలో ఎవేవో గుర్తులు

మేడమ్ టిఫిన్ పంపమంటారా? ప్రొడ్యూసర్ గారు అడగమన్నారు

దీప్తికి నవ్వు వచ్చింది

ఆమెకు మొదటి చాన్సు నిచ్చింది యీ ప్రొడ్యూసరే అది కూడా ప్రేమ సినిమానే బుక్ చేసే ముందు ఎన్ని కండిషన్లు పెట్టేడు?

షూటింగ్ రోజుల్లో తనకి సరైన తిండి పెట్టేడా? ఎంత నిషా?

అమ్మా యిక్కడ తిండి ముఖ్యంకాదు గ్లామర్ ముఖ్యం శరీరం బలిస్తే దేనికీ పనికిరావు నీ సంగతెలావున్నా ముందు నా పని గోవిందా అవుతుంది

అలాంటి మనిషి యిప్పుడు చీటికీ మాటికీ టిఫిన్ కావాలా డ్రింక్స్ కావాలా అని మర్యాద చేస్తున్నాడు ఆ మర్యాద వ్యక్తిగా తనకికాదు తన పేరుకున్న గ్లామర్‌కి

వద్దు థేంక్స్ చెప్పు

సుచంద్ర స్టెప్పులు ప్రేక్టీస్ చేస్తుంటే చూస్తూ కూర్చుంది దీప్తి

అచ్చం సుచంద్రలాగే వుంటాడు ప్రకాశ్ డైలాగులు అలాగే చెప్తాడు.

సినిమాలో తన హీరో సుచంద్ర

జీవితంలో తన హీరో ప్రకాశ్

ప్రకాశ్ ఎన్ని కబుర్లు చెప్పేడు? ఎంత ప్రేమ

నిచ్చాడు? ఎంత బాగా బులిపించాడు మురిపించాడు ఆఖరినదంతా మధుర స్వప్నమే అయింది

తను నిజ జీవితంలో నుంచి యీ సినీ జీవితంలోకి నెట్టి వేయబడింది

యిక్కడ ఎన్ని మిట్టపల్లాలు? ఎన్ని పోరాటాలు?

అన్నీ అధిగమించి తను యీ స్థితికి వచ్చింది

తన కివాళ పేరుంది డబ్బుంది

కానీ ప్రేమ ఏదీ? ఆత్మీయులేరీ?

అందరికీ తను కావాలి పైకి అంతా మర్యాదలు నటిస్తారు

కానీ తనొక బోగ్యవస్తువు

దంతపు పైపు గొట్టం ముఖమల్ తివాచీ

'మొదటి పిక్చర్‌లో చాన్స్ యిచ్చినప్పుడే వొక చూపు చూచుకోవల్సింది పొరపాటు అయి పోయింది యిప్పుడు కావాలంటే అందుతుందా అది!'

ఎవరో కాదు యీ సినిమా ప్రొడ్యూసర్ తన వెనుక అన్న మాటలివి .

అతనేమిటి? అందరిదీ అదే దృష్టి

కానీ తనకి కావల్సింది కామతృప్తి కాదు

ప్రేమమాధుర్యం ఆత్మీయత

సినిమాలో, సుచంద్ర పాత్రలాంటి హీరో

'మేడమ్ షాట్‌కి రెడీ చేస్తున్నారు ప్రొడ్యూసర్ గారు చెప్పమన్నారు '

మేకప్ టచెస్ చేసుకొని షాట్‌కు రెడీ అయింది

'బి ఫ్రీ మిస్టర్ సుచంద్రా నేను నీ ప్రేయసిననే అనుకో టాప్ హీరోయిన్‌లా భావించకు ప్లీజ్

సుచంద్ర విస్తుపోయాడు

'థాంక్యూ అలాగే

రీ టేక్ లేకుండా ఆనాటి షూటింగ్ పూర్తయింది

తనని కలవటానికి వస్తున్న ఫేన్స్ వెనుక అతనూ రావటాన్ని దీప్తి గమనించింది

సన్నగా పొడుగ్గా పెరిగిన గడ్డంతో పీక్కుపోయిన బుగ్గల్తో అతను అతను

ఆ నడక అతనిదే

అతను అల్లంత దూరంలో ఆగిపోయాడు

ఫేన్స్‌తో నాలుగు ముక్కలు నవ్వుతూ మాట్లాడి పంపించింది

అతనప్పుడు నాలుగడుగులు ఆమె వైపు వేసేడు

ఆమె అతనివైపు నాలుగడుగులు వేసింది

'మీరు మీరా! మీరేనా?'

'అవును నేనే '


'రండి- లోపలికి అలా వున్నారేం?'

అతడిని లోపలికి తీసుకెళ్ళింది

'బాగున్నావా?' అతను సోఫాలో జారగిలపడూ అన్నాడు

'యిలా వున్నాను మీరేమిటి అలా అయి పోయారు?'

'ఆకలేస్తోంది అన్నం తిని నాలుగు రోజులయింది '



ఆనంద గణపతీ, గణముల కధిపతీ

(చిత్రం దేవు దీక్షితులు

దీప్తి

'అయ్యో అలాగా? అయితే లేవండి స్నానం చేస్తారా?'

అతను చటుక్కున ఆమె వైపు చూచాడు కళ్ళు మెరిసేయి

'నాకు స్నానం అంటే యిష్టమని నీ కింకా గుర్తుందే?'

అతను స్నానం చేసేడు భోజనం ఆమే వడ్డించింది

'నీకు అన్యాయం చేసినందుకు భగవంతుడు నాకు తగిన శాస్తి చేసేడు '

'కమల బాగుందా?'

'చింతామణి దానికేం? నన్నే అన్ని విధాల అన్యాయం చేసింది దిక్కు తోచని స్థితిలో నిన్ను వెతుక్కొంటూ వచ్చాను నన్ను క్షమిస్తావా లలితా?'

లలిత! అది తన అసలు పేరు

'ప్రేమించిన నీకు అన్యాయం చేసేను అందుకు నాకు తగిన శాస్తి జరిగింది లల్తూ నువ్వు కాదంటే నాకు ఆత్మహత్యే శరణ్యం ఒక స్త్రీని అన్యాయం చేసినందుకు మరొక స్త్రీ చేత సర్వ నాశనం చేయబడ్డాను లల్తూ అంతకన్నా యింకా శిక్ష ఏం కావాలి?'

అలాంటి డైలాగ్స్ చెప్పి ప్రకాశ్ తనను లొంగదీస్తాడు అది అలవాటే!

కానీ యిప్పుడు తను ప్రేమకు లొంగిపోతే ఎలా?

'అద్దాల భవనంలో వున్న పాలరాతి బొమ్మలాంటి దాన్ని ప్రకాశ్ యిప్పుడు నేను యీ బవనంలో జరిగే దాన్ని, అంతా చూస్తుంటారు ఏమాత్రం వీలు చిక్కినా యీ పాలరాతి బొమ్మను పగలగొట్టటానికి చాలామంది పొంచి వున్నారు '

'నాకు తెల్సు లల్తూ అది కూడా ఆలోచించే నీ దగ్గరి కొచ్చాను నావల్ల నీ జీవితం మరోసారి అన్యాయం కావటం నాకు మాత్రం యిష్టమా? నీ ప్రేమికుడిగా, ఆత్మీయుడిగా నాకు ఆశ్రయం యివ్వవద్దు నీ సర్వెంట్‌గా నీ యింట్లో నా కాశ్రయం యివ్వు చాలు

ప్రకాశ్ తన సర్వెంట్!

ఒకప్పుడు తన సర్వస్వం అయిన వ్యక్తి యీనాడు తన సేవకుడా?

'ప్రేమకు- ఆకర్షణకు గల వ్యత్యాసాన్ని కమల ద్వారా తెల్సుకొన్నాను లల్తూ కమల నన్ను ఆకర్షించింది నిన్ను నేను ప్రేమించాను ఆకర్షణ వొకనాటికి చస్తుంది ప్రేమ చిరంజీవి లల్తూ నేను యిప్పటికీ నిన్ను ప్రేమిస్తున్నాను నిన్ను కూడా నన్ను ప్రేమించమని కోరను కానీ నీ సర్వెంట్‌గా వుండి నా తప్పుల్ని దిద్దుకొనే అవకాశం మాత్రం యివ్వు బంధాలు వద్దు కానీ అనుబంధాన్ని మాత్రం కాదనకు ప్లీజ్ లల్తూ ప్లీజ్

'ప్రకాశ్'

మైనపు బొమ్మలా కరిగిపోతూ ఆమె అంది

'పగలు నౌకరు - రాత్రి ప్రియుడు-'

'నిజ జీవితంలో దీప్తి అద్భుత నటన-'

'పనివాడితో దీప్తి రాస క్రీడలు-'

'నెత్తే బూరెలమూకుడులో పడ్డ పనివాడి కథేమిటి?'

గుసగుసలతో ఆరంభమయి మెల్లగా స్కాండల్స్ పత్రికల కెక్కాయి కధల రూపంలో రాసాగాయి

ఎవరినోట చూచినా యివే కధలు

యిద్దరు చేరితే చాలు యివే చర్చ

అయినా యివేమీ తెలీనట్లే దీప్తి తన పని తాను చేసుకుపోతోంది ఎదుట పడి ఆమెను సత్యాసత్యాలను గురించి అడిగే ధైర్యం ఎవరికీ లేదు

ఆమె టాప్ హీరోయిన్ ప్రతిభాశాలి అయిన నటి

పూర్తిగా వస్తున్న సినిమాలు సగంలో వున్న సినిమాలు అప్పుడే ఆరంభమయిన సినిమాలు కాల్‌షీట్లు యిచ్చి వున్న సినిమాలు అగ్రిమెంట్లు అయిన సినిమాలు ప్రఖ్యాత ప్రొడ్యూసర్లందరికీ ఆమెతో పని వుంది

పత్రికల వారికి ఆమె ఇంటర్వ్యూ యివ్వటం లేదు

'అమ్మా దీప్తీ పత్రికల్లో ఆ గొడవేమిటి?' వయసులోను, స్థాయిలోను పెద్దవాడైన వో ప్రొడ్యూసర్ చివరికి వూరుకోలేక అడిగేడు

'ఏమిటి?'

'నువ్వు చూడలేదా?'

'ఊహు విన్నాను పత్రికల్లో రాతల్ని నేను పట్టించుకోను మీ రెవరూ కూడా పట్టించుకోకపోతే నేను సంతోషిస్తాను '

కాని పీల్కు అలా వదులుతుందా?

పత్రికలవారు వదులుతారా?

ఆ వొత్తిడులకు తట్టుకోలేక ఆఖరికి దీప్తి పత్రికల వారిని ఇంటర్వ్యూకు ఆహ్వానించింది

నాకు యుక్త వయసు వచ్చిన కొత్తల్లో నాకు ప్రేమ పాఠాలు చెప్పినవాడు ప్రకాశ్ ప్రేమ

అనుభవాలలో మాధుర్యాన్ని చూపించినవాడు కూడా అతనే

నేను పల్లెటూర్లో పుట్టేను పేదరికంలో పెరిగేను

అప్పట్లో నేను అందగత్తెనని ఎవరూ అనేవారు కాదు

ప్రకాశ్ నన్ను బస్తీకి తీసుకొచ్చాడు నన్నో నటిని చేసేడు నాగరికురాలిని చేసేడు కాస్తో కూస్తో విద్యావంతురాలిని కూడా చేశాడు

అప్పుడు మా మధ్య ప్రవేశించింది కమల అనే అమ్మాయి

కమల నాకన్నా చాలా అందగత్తె ఆకర్షణీయంగా వుండేది

నాటకాలలో వేషాల కోసం కమల ప్రకాశ్‌పైన వల పన్నింది

ఆ వలలో యిరుక్కున్నాడు ప్రకాశ్

నన్ను అన్యాయం చేయవద్దని నేను ఎన్నో విధాల అతనికి చెప్పి చూచాను ప్రాధేయపడ్డాను

అతను నా ఎదుట మెత్తబడేవాడు

కానీ వెంటనే అది గ్రహించి కమల అతడిని రెచ్చగొట్టి నామీదికి పంపేది ఏదో నాకు పెళ్ళి అతను నామీద చెయ్యి చేసుకొనేవాడు

ప్రకాశ్ ఆకర్షణకన్నా ప్రేమ గొప్పది ప్రేమకన్నా వివాహబంధం గొప్పది కమల తళుకు బెళుకుల వ్యామోహంలో వున్న నీవు ప్రేమ విలువను మర్చిపోయావు యీ స్థితిలో నేను మీమధ్య వుండి ఆ చిత్రహింసను భరించలేను కనుక నేను వెళ్ళిపోతున్నాను ప్రేమ విలువ తిరిగి తెల్సుకొన్ననాడు నువ్వే నన్ను వెతుక్కొంటూ వస్తావన్న నమ్మకం నాకుంది ఒక్కమాట నేను ఏ స్థితిలో వున్నా మన ప్రేమే నన్ను నడిపించే శక్తిగా వుంటుంది ఎందుకంటే ప్రేమ స్వరూప మేమిటో నాకు ఆవిష్కరింపచేసిన పురుషుడివి నువ్వే కనుక శలవ్

ఆ తర్వాత కొన్నాళ్ళు నేను ఒంటరిగా ఎన్నో కష్టాలు పడ్డాను

ఎన్నో చేదు అనుభవాలను పొందాను

చివరికి యిక్కడికొచ్చి సినిమా నటి నయ్యాను

డబ్బు పేరు సంపాదించాను

నన్ను కోరుకొనే పురుషులకి కొదవేం లేదు

కానీ నేను కోరుకొనే పురుషుడు నన్ను నన్నుగా ప్రేమించాలి

అలాంటి పురుషుడు కన్పించందే!

ప్రేమ ప్రేమ ప్రేమ

నన్ను ప్రేమించే వ్యక్తి నాకు కావాలి

నేను ప్రేమించగల శక్తి గల వ్యక్తి నాకు కావాలి

నేను ప్రేమించగల శక్తి గల వ్యక్తి కావాలి

ఎంత డబ్బున్నా ఎంత పేరు గ్లామర్‌వున్నా ప్రేమను పంచుకొనే పార్ట్‌నర్ లేని వ్యక్తి జీవితం నిష్ప్రయోజనం

పెళ్ళయి పిల్లలున్న హీరోలకో మరొకరికో పెళ్ళాంనని అనిపించుకోటం నాకు యిష్టం లేదు

పెళ్ళి కాని హీరోలు ప్రేమ సన్నివేశాలలో నే నాతో సహజంగా నటించటానికి బిడియ పడ్డారు యిక వారు ఎజ జీవితంలో నన్ను ప్రేమించి పెళ్ళి చేసుకొంటారా?

యిలా ఆలోచిస్తుండగా ప్రకాశ్ నా దగ్గరికి వచ్చాడు

అతనన్నివిధాల కమలచేత అన్యాయం చేయబడ్డాడు

అన్నీ పోయినా అతనిలో వొక్కటి మాత్రం నిలిచే వుంది ఒకవిధంగా అది కమలతోటి అనుభవాలతో పెరిగింది కూడా

నాపట్ల అతనికున్న ప్రేమ అది

కమలతో అనుభవం అతనికి నాపట్లగల ప్రేమను పెంచింది

అయితే అతను నన్ను ప్రేమను అర్థించలేదు హక్కులకోసం పోరాడలేదు నా యింట్లో ఏదో రూపంలో ఆశ్రయం కోరేడు

కానీ నేను అతని ప్రేమను యిప్పటికీ కోరుకుంటున్నాను

మరో స్త్రీ సాంగత్యంవల్ల శారీరకంగా అతను మలినుడయినాడేమో కాని మానసికంగా అతను యధాతదంగానే వున్నాడు

మా యిద్దరికీ వొకరిపట్ల మరొకరికి గల ప్రేమ చెక్కు చెదరలేదు

ప్రిపేర్డ్ స్టేట్‌మెంట్‌ను చదువుతూ వొక్క క్షణం ఆగింది దీప్తి

అంటే మీ యింట్లో సర్వెంట్ ప్రకాశ్ అన్నమాట!

ఆమె తల వూపింది

అయితే మీ మాజీ ప్రియుడితో ప్రేమ కలాపాలు రహస్యంగా జరుపుతున్నట్లు మీరే అంగీకరిస్తున్నారుకదా? అవునా?

వ్యంగ్యంగా అన్న వొక విలేకరి మాటలకు కిసుక్కుమని నవ్వేరు కొందరు

పులిలా తలెత్తి తీక్షణంగా చూచిందామె

ఒకరి జీవితం మరొకరికి నవ్వు యితరుల జీవితాన్ని గురించి ఏమో వూహలు చేసి రాసే మీరు మిమ్మల్ని గురించి వొక్కసారి ఆలోచించుకొన్నారా? మీలో వొక్కరికైనా నిజమైన ప్రేమానుభూతిని పొందే అదృష్టం కలిగిందా? కలిగితే మీరలా కల్మషాన్ని మాత్రమే వూహించరు తీవ్రంగా అంది

ఎవరికీ మాట్లాడే ధైర్యం లేకపోయింది

అంతేకాదు కట్నాలు ఆశించకుండా పెళ్ళి చేసుకొన్న వాళ్ళెందరున్నారు మీలో? భార్య డబ్బును ఆశించని భర్త లెందరున్నారు? చేసిన తప్పును అంగీకరించి క్షమించమని భార్యను అర్థించగల ఉదారు లెందరు? భార్య నుంచి హక్కుల్ని కోరకుండా సేవకుడిగా నటించటానికైనా సిద్ధపడే వారెందరున్నారు? పెళ్ళి చేసుకొన్న భార్యను బానిసగా కాక ప్రేయసిలా చూచుకోగల రసికులున్నారా మీలో ఎవరైనా?

బుల్లెట్స్‌ను షూట్ చేసినట్లు ప్రశ్నలకు షూటించిందామె

టాపిక్‌ను మార్చేసి సినిమా డైలాగులు చెప్తున్నారు మేడమ్ మీ కథను వదిలేసి మా కథల్ని అడుగుతున్నారు


యివి సినిమా డైలాగులు కావు మిస్టర్ జీవితం నేర్పిన డైలాగులు మిమ్మల్ని ప్రశ్నిస్తూనే నా కథ చెప్తున్నానని గుర్తించలేవా? మిమ్మల్నడిగిన ప్రశ్నల్ని మీ భార్యల్ని అడిగితే ఏం చెప్తారు? అన్నిటికీ కాదు లేదు అని సమాధానాలు చెప్పేవారు కానీ చాలామంది పురుషుల్లో లేని యీ సుగుణాలు నా భర్తలో వున్నాయని చెప్పటానికి వొక భార్యగా నేను గర్విస్తున్నాను

భర్తా?

అవును ప్రేమించి పెళ్ళి చేసుకొన్నాం పెళ్ళి చేసుకొని ప్రేమించుకొన్నాం విడిపోయినా ప్రేమను తెంచుకోకుండా పెంచుకొన్నాం యజమాని నౌకరుగా నటిస్తూ ప్రేమించుకొన్నాం యివిగో మా పెళ్ళినాటి ఫోటోలు యిష్టం వచ్చినట్లు ప్రకటించుకోండి

అంటే ప్రకాశ్

ప్రకాశ్ నా మాజీ ప్రియుడే కాదు తాళి కట్టిన భర్త ☐



నిత్యనూతన సీరియల్

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



వేయిపడగలు

(గత సంచిక తరువాయి)

సంగీత సభ నుండి తిరిగి వచ్చునపుడు మరల రాదాపతి కనపడెను. కిరీటి పలుకరించెను సంగీత మెట్లున్నది అనెను

రాదా ఆహాహా! ఆ అమ్మాయి గొంతుక ఎమి గొంతుక ఆమె అప్సరస వలె ఉన్నది ఆమె సౌందర్యము నా హృదయమును ఆహరించినది ఆ పిల్ల పేరేమో?

కిరీటి ముందు నడచెను రాదాపతి వెనుక తారాడెను కిరీటి రారా? అని అడిగెను

రాదాపతి ఆ ఎల్ల తండ్రిని కలిసికొని మాటాడి వచ్చెదను" అనెను దర్మారావునకు కూడ ఆ గ యకులతో ప్రసంగించవలెనని ఉన్నది అందుచే అతడు కూడ సరే పోయి మాట్లాడుదము అనెను అందరును కలసి లోనికి పోయి ఆ పిల్ల తండ్రిని చూచి ఒకరొకరు తమ్ము తామే ఆయనకు తెలుపు కొనిరి ఆయన అయ్యా! యిప్పుడు కొంచెము పని వత్తిడిగా ఉన్నది తమరు రేపు మద్యాహ్నము మా బసకు వచ్చినచో మాటాడుదము అనెను

మరునాడు మద్యాహ్నము వీరందరు వారి బసకు పోయిరి మహారాష్ట్ర గాయకుని పేరు కేల్కారు ఆయన వీరిని గౌరవించి తీసికొనిపోయి కూర్చుండ పెట్టి తన గాన కళా విశేషములను వారికి తెలిపెను వారిలో ఎవ్వరు సంగీత శాస్త్ర పరిచయము లేని వారు అతడు చెప్పిన ప్రతి దానికి తల యూచిరి కేల్కారు వ్రాత పుస్తకమొకడు తీసి దానియందుంచిన కొన్ని మామిడాకులు వదలిపోయినవి చూపించి అందు సన్ననివి మరియు సన్ననివి అయిన యీనెలు ప్రదర్శించి ఈ ఆకంతయు ఈనెలతోనే చేయబడినది ఈ యీనెలు మరియు మరియు సన్నమై మన అక్షి చూపించ లేనంత సన్నదనము కల చోట్ల మనకు పత్ర మున్నట్లున్నది కాని నిజమునకు ఇందు ఈనెలు కానిది లేదు చూడుడు ఒక్క యీనెల నుండి యీ పత్రమంతయు నైనట్లు పత్రమునందున్న యీనెలె శాఖయందు ఉన్నవి వృక్షమంతయు ఈ యీనెలే అన్నమాట సృష్టి అంతయు ఇంతియు ఒకటి గుణము బహు వ్యాప్తి చెంది అయినది సంగీతము చూడుడు ఒక టే శబ్దము బహుదా విస్తృతమై బిన్నమైనట్లు గోచరించును నిజమయిన శిల్పి యీపరమ రహస్యమును గుర్తించి ప్రదానమైన శబ్దమునకు దద్వికారమునకు కల పరస్పర సంబందమును గుర్తించి గానము చేయ వలయును ఎదో కొంచెము చెప్పుకొని ప్రతివాడును నేడు గాయకుడగుచున్నాడు అని ఎకదాటిగా ఉపన్యసించెను అందరును అతడు గొప్ప గాయకుడని నిర్ణయించిరి రాదాపతికి ఆయన మరియు నచ్చెను

ఇంతలో ఆయన కూతురు వచ్చెను రాదాపతి ఆమె చేత ఎమైన పాడించెదగా అని తండ్రికి మనవి చేసెను ఆయన మఱల రేపు రాత్రికి సభ తమరు దయ చేయుడు! అని ఆ మాటలోని గడుసుద నము మొగమునందు కనరాకుండ మాటలయందు తోచకుండ చెప్పెను.

'రాధా ఆమె పేరేమిటండీ?'' సమాదానము లేదు తిరిగి యింటికి పోవుచు దర్మారావు కిరీటితో

ఏమోయి! మీ మిత్రుడు కొంచెము ప్రణయి వలె ఉన్నాడేమి? అతడు కూర్చున్నంత సేపు ఆమె వచ్చిన వంకను, పోయిన వంకనే చూచుచుండెను ఆమె తండ్రి ఏమయన అనుకొనునేమో అని అయిన లేదు చాల చమత్కారిగా ఉన్నాడు అనెను

కిరీ వారిదొక ప్రేమతత్త్వము ఆ మనుష్యులే అంత వారొక కొందరు మిత్రబృందము కలరు వారు బెల్జియము, స్విడ్జర్లండు, రష్యా యీ దేశపు కవుల గ్రంథములను చదువుచు వారి ధర్మములకు తత్సూత్రములకు ప్రాధాన్యమిచ్చు చుందురు వారికి ప్రేమ సర్వోత్తమము ప్రేమతత్త్వము ముందు ప్రపంచమంతయు ఎందుకు కాదందురు. దాని కోసమై సర్వమును పరిత్యజి ంతు మందురు.

ఆ రాత్రి నలువురు పండుకొనిరి. సూర్యపతి, రాఘవరావు నిద్ర పోయిరి. కిరీటి ఏదో చెప్పుచుండెను.

ధర్మా : నేనీ రెండు నాళ్ళ నుండియు చూచుచున్నాను. ఏదో మోస్తరుగనున్నావు. రాధాపతి అన్నచో, ఆతని తత్త్వమన్నచో చాల ఆదరమున్నట్లు చెప్పుచుంటివి. కథ ఏమిటి?

కిరీ : ఏ మున్నది? ఏమియు లేదు.

ధర్మా : కాదులే, చెప్పు. నీవు కూడ ఎవరినో ప్రేమించినట్లున్నది. నేనును విని సంతోషించెదను.

కిరీటి కొంత సేపు మౌనము వహించి ధర్మన్నా! అనెను ధర్మారావు కిరీటి యీ పిలుపు విని అంతకు ముందు పరిహాసముగా పోయిన తన మనస్సు త్రిప్పికొని కిరీటి ఎడద తా ననుకొన్న దాని కన్న నిగూఢతరమైన ఏదో బావము చేత తపించుచున్నట్లు గ్రహించి, ఆతని దీర్ఘ నిశ్వాసము చేత అతని ఆ భావము తృణీకరించ రాదనియు తెలిసికొని యిట్లనెను కిరీటి! ఏమో చెప్పుము నీ ప్రకృతి నేను ఎరుగుదును ప్రతి చిన్న సంగతియు నీకు హృదయ దఘ్నముగానే ఉండును ఎవరిని ప్రేమించితివి? నీ రహస్యము నేను దాచగల్గుదును కదా?"

కిరీ : "అన్నా! నిన్ను కాక మరి ఎవరిని విశ్వసింతును? రావరాఘువుతో చెప్పినచో అతడు మూర్ఖుడు, పరిహాసమే చేయును సూర్యపతి అతనితో జట్టు కట్టును మా మేనమామ ఉన్నాడు ఆయన డిప్యూటీ కలెక్టరు మాకును వారికిని రాకపోకలు లేవు మేము బీదవారమని వారు మా యింటికి రారు ఆయన మొన్న సెలవులలో తన కుమారుని పెండ్లి చేసెను మమ్ము పిలిచెను మేము వెళ్ళితిమి మా నాయన గారు రాలేదు నేనును, మా అమ్మ గారును పోయితిమి

దర్మా వారు సరిగా మిమ్మాదరించలేదు కాబోలు



వేయిపడగలు

కిరీ అవును మా మామ ఏదో ముబావముగా ఉన్నాడు తక్కిన వారికి మే మసలు వెళ్లినట్లే లేదు కాని అంత దూరము పోయి ఏమని తిరిగి వత్తుము? అచ్చట నే ఆ మూన్నాళ్ళున్నాము ఒక రోజున మధ్యాహ్నము

ధర్మా మధ్యాహ్నము - ఏమి జరిగినది? చెప్పుము

కిరీ వారి యింటిలో వెనుక బాగమందొక గది ఉన్నది నే నచటికి దేనికో పోయితిని అచ్చట ఎవ్వరును లేరు లోనికి పోవువరకు మా మామకూతురు అచట ఒక మంచము మీద నిద్రించుచున్నది అది వరకు నేను ఆమెను ఎప్పుడు చూడలేదు' ఆ వెనుకటి రోజుననే చిన్నప్పుడెప్పుడో ఒకసారి చూచితిని అది మఱల చూచుట చిన్నప్పుడు మా నాయన ఉద్యోగములో ఉన్నపుడు నా కాపిల్లనిత్తుమని మా అత్తయు మామయు అనుచుండెడివారు నా చిన్న తనమంతయు నాకు ఆ బావమే వృద్ధి పొందెను మా పని చెడిపోయిన తరువాత వారు మా మాటయే తలవలేదు కాని ఆ పిల్లకు కూడ నా మీదనే ప్రేమ ఉన్నదని నే నెరుగుదును ఆమె పెద్దమనిషి అయి రెండేండ్లయినది అప్పటి వరకు నేను బావనే పెండ్లి ఆడెదను" అనుచుండెడిదట అన్నపుడెల్ల వాండ్ర అమ్మ కోపపడుచుండెడిదట

దర్మా గదిలో ఆమె ఉన్నది తరువాత ఏమయినది

కిరీ ఆమెను అదివరకు నేను పరకాయించి చూడలేదు ఆమెను చూచినంతనే నేను దిగ్భ్రాంతుడనై పోతిని చిన్నపుడెరుగుదును సన్నని పిల్ల, ఎఱ్ఱనిది, అంత మాత్రమే అన్నా? ఆ నిద్రా సౌందర్యము నా యెడందలో తులదా కనాచికొన్నది సన్నని యెఱ్ఱని గాగరా'దరించి, ఆ పైని తెల్లని వలిపపు పైట వేసెను నిద్రలో ఆ పయ్యెద కొంత తొలగి ఆమె వక్షోభాగము కూడ కొంత కానవచ్చుచుండెను ఆమె శిరోజములు - తలంటుకొన్నది కాబోలు ముడువలేదు గాజువారి పొడిపొడిగా నుదురుపై ఊగు చుండెను నమ్ముము, నమ్మకుము నే నొక దేవతామూర్తి ఎదుట ఉన్నట్లయినది ఆమె సర్వము ఆ పసినాట నుండి నాది అన్న బావముతో నే పెరిగితిని అప్పుడామె నా ఎదుట నుండి నేను తక్కిన ప్రపంచమంతయు విస్మరించి, అమె నా అధీనురాలే అని తలచితిని ఆమె సౌందర్య జ్యోతిస్సులు గదియంతయు ఆవరించి వచ్చి నా కనులు అంట పొడిచెను నా మనస్సులోనికి చొచ్చెను నా హృదయ మెల్ల ఆవరించెను నా ఒడలు నాకు తెలియలేదు ఆమె వంకనట్లు చూచుచు నిలుచుంటిని కాబోలు

ధర్మా ఆమెకు మెలకువ అయినను రాలేదా?

కిరీ అంతలో ఆమె తల్లి అచటికి వచ్చెను వచ్చి నన్ను చూచి, నిదురించుచున్న ఆమెను చూచి, మొగము చిట్లించుకొని, ఆమెను పోయి నిద్ర లేపెను శశి నిద్ర లేచినది నన్ను చూచినది మొదట నా వంక చూచిన చూపు నేను మరువజాలను అలభ్యమైనది లభ్యమైనట్లు, ఇంక చూడ ననుకొన్న దానిని చూచినట్లు, తనకు దక్కదన్నది దక్కినట్లు మహానంద రేఖ విరిసిన ఆ చూపు నా హృదయములో అప్పు డెంత చల్లదనము సమకూర్చెనో, అది తలచుకొన్న కొలది ఇప్పుడంత వెచ్చదనము సమకూర్చుచున్నది అంతలో మరల ఆమెకు తన నూతన యౌవనము, తల్లి దగ్గర ఉండుటయు తోచినది కాబోలు వెంటనే ఎచ్చట నుండి వచ్చెనో చెప్పరానంత సిగ్గు వచ్చినది ఇది చెప్పుట కింత సేపు పట్టినది కాని, జరుగుట కన్ను మూసి కన్ను తెరచునంత సేపయిన పట్టలేదు వెంటనే ఆమె తల్లి ఆమెను తిట్టి నీకు సిగ్గు లేదు మగవాండ్రున్న చోట ఒడలు తెలియక ఎట్లు నిదురపోవుచుంటివి? అని ఏవో మరికొన్ని అసభ్యపు కూతలు కూసి ఆమెను చేబూని లాగుకొని పోయెను ఆ సమయమున నన్ను కూడ ఏవో మాటలన్నట్లు జ్ఞాపకము కాని నాకు సరిగా వినిపించలేదు నేను నిలుచున్న వాడను నిలుచున్నట్లు నీరసించిపోయితిని ఆహా! అప్పటి నా స్థితి యేమని చెప్పుదును? మునిమాపున సన్నని వెన్నెల వెలుగు రేకలు దిశలెల్ల అలమి సుంత ప్రొద్దుపోయినంత ఒత్తగిలిన శుక్ల పక్షపు రాత్రి వోలె నాలో నేనే గాడాంధకారము లలముకొంటిని కొంత సేపటికి నాకు స్పృహ వచ్చినది చూచితిని గదా, నా కన్నుల వెంట నీరు జారెను కాబోలు, నా చెక్కిళ్లన్నియు తడిసి ఉన్నవి, గుండెలో నుండి ఎందుకో ఉబికి ఉబికి దుఃఖము వచ్చుచుండెను కన్నులు నెమ్మదిగా తుడుచుకొని ఉబికి వచ్చు దుఃఖమును ప్రయత్నముతో కంఠమందు గుదించి పట్టుకొని గది వెలికి వచ్చితిని నా మనసులో ఏమో మెఱపు మెఱసి మరల చీకట్లావరించినట్లయ్యెను

దర్మా ఆ పిల్ల పేరు శశియా?

కిరీ శశి రేఖ

ధర్మా తరువాత ఏమయినది? నిన్ను వారేమియు అనలేదుగా

కిరీ తరువాత మరల నాకామెను కనిపించనీయ లేదు తరువాత రెన్నాళ్ళుంటిమి అమె ఎప్పుడును మా అమ్మనే అంటు పెట్టుకొని తిరిగినదట! ఆ తిరుగుట ఆమె తల్లికి కంటగింపుగానే ఉన్నదట కాని ఏమి చేయగలదు?

దర్మా మీ అమ్మగా రామెతో ఏమియు మాటాడలేదా?

కిరీ మాటాడినది ఆ మరునాడు సాయంవేళ మా అమ్మయు, శశియు, ఇద్దరే ఉండిరట అమ్మ శశీ' చిన్నప్పుడు బావనే పెండ్లాడెదనని అనెడిదానవు, ఇప్పుడు మరెవరినో పెండ్లాడెదవు కాబోలు అన్న నిన్ను వాని కిపుడీయడు కదా' అన్నది శశి అత్తా! నేను నా గొంతులో ప్రాణముండగా ఇంకొకరి పెండ్లాడను నాకు వీరు సంబందములు కుదుర్చుచనే ఉండిరి నే నొప్పుకొనుట లేదు అందుచేత నా కింటిలో సుఖము లేదు పోరు లేకుండ నాకు నిముసము గడచుటలేదు బలవంతముగా మాత్రము వీరు నాకు పెండ్లి చేయలేరు నేను బావనే పెండ్లి ఆడెదను అని చెప్పినదట మా అమ్మ శశిచుంచు దువ్వి ముద్దాడితిని అని చెప్పినది మేము తిరిగి వచ్చితిమి అన్నా! అప్పటి నుండి నా శరీర మిచ్చట, నా ఆత్మ నా ప్రియురాలి వద్ద ఉన్నవి ఏమి చేయుటకు తోచుటలేదు మా మామ నా కెట్లును శశిని ఇచ్చుటకు అంగీకరించడు మా అమ్మ బందువుల ద్వారా మా మామకు కబురంపినది చిన్నప్పటి నుండి అనుకొన్న మాట పేదవారమైనను బందువులము కాకపోము పిల్లవాడు బి ఏ చదువుచున్నాడు అని బందువుల చేత చెప్పించినది ఆయన ఆ మాట వినలేదట ఆయన రాక్షసుడు

దర్మా మరల ఆ పిల్ల కబురేమైన తెలిసినదా?

కిరీ తెలియుట కేమున్నది ఆమె యింటిలో పెద్ద పట్టు పట్టినదట తల్లిదండ్రులేవో సంబందములు చెప్పెదరు, ఆమె నిరాకరించును వారామెను దూషింతురు, ఆమె ఏడ్చును వారు దండింతురు, ఆమె బోజనము చేయదు ఈ రీతిగా జరుగు చున్నదట

సూర్యపతికి మెలకువ వచ్చి ఏమిటి మా టాడుచున్నారు? నిన్నను నిద్రలేదు పండుకొనుడు అని మరల నిదురపోయెను వారికిని నిద్ర వచ్చెను అప్పటికే రెండు గంటలయ్యెను

మరునాడు రాదాపతి వీదిలో కనబడెను కిరీటి మీబస ఎచ్చటనండి అనెను

రాధాపతి నిన్నటి నుండి మహారాష్ట్రుల వద్దనే నా సామానులు కొనిపోయి వారి వద్దనే ఉంచితిని అని అచ్చట నుండి ఇంగ్లీషులో నేనామెను ప్రేమించుచున్నాను హృదయ పూర్వకముగా ప్రేమించుచున్నాను నే నామెను వదలి ఉండలేను నేను వారితో పడి పోయెదను

బిజిలీకి పెండ్లి కాలేదు మన తెలుగు వారికిని మహారాష్ట్రులకును సంబంధము లున్నవి నా ఆస్తి అంతయు ఆ పిల్ల పేర వ్రాసెదను వారు నాకా పిల్లని ఇచ్చెదరేమో కనుగొందును నే నామెను ప్రేమించు చున్నాను హృదయపూర్వకముగా ప్రేమించు చున్నాను నే నామెను వదలి ఉండలేను

జరిగిన కథ –20 రుక్మిణమ్మారావుగారి సాయంతో దర్మారావు కళాశాలలో చేరతాడు పుట్టినింటిలో తాను పడిన కష్టాలను అరుందతి దర్మారావుతో చెబుతుంది రంగాజమ్మ గారు మరణిస్తారు రామచంద్రరాజు సుబ్బన్న పేటలో స్థిరపడిపోతాడు రంగారావుగారికి జమీ తాలూకు ఆదాయ వ్యయాలు తేలవు సూర్య పతి దర్మారావును ఆర్థికంగా ఆదుకుంటాడు దర్మారావుకు రాదాపతి అనే క్రొత్త మిత్రుడు తారసపడతాడు

ఆమె తండ్రి ఒప్పుకొన దందురా? ఇప్పుడు వారితో కలసి ఉండుట కనుమతించెను గదా! ఆయనకు నా ఊహ అర్థమై ఉండునను కొందును నే నామెను ప్రేమించు చున్నాను హృదయపూర్వకముగా ప్రేమించు చున్నాను నేనామెను వదలి ఉండలేను అని ఒక దోరణి కురిపించెను రాత్రికి దర్మారావు సూర్యపతితో కిరీటి కథ చెప్పెను


సూర్య అతని మామ పిల్ల నేల యీయడు?

దర్మా ఇతడు పేదవాడు కనుక

సూర్య ఆయన కేమి ఉద్యోగము? డిప్యూటి కలెక్టరా?

దర్మా అవునట

సూర్య అవునవును డిప్యూటి కలెక్టరులకు డబ్బున కేమి కొఱత? పేదవారు తిండిలేక చచ్చు చున్నారు ఈ శవము మీది కూడు వీరి కెట్లు రుచించునో? ఇది యింతే నయ్యా! పేదవారి నెత్తురు త్రావి దనవంతుడు దనవంతుడు కావలె ఎవని నెత్తురు త్రావి తాను బలిసెనో ఆ పేదవాని శిరసుననే ఎక్కి తాను సవారి చేయవలె మఱల! ఇదే చిత్రము!



తొమ్మిదవ అధ్యాయము

దర్మారావు పరీక్షలై వేసంగి సెలవులకు ఇంటికి వచ్చెను వచ్చిన నాలుగవనాడు గణాచారి మఱల బయలు దేరెను గణాచారి ఎవో విశేషము లున్నగాని బయలు దేఱదు ఆమె ఎప్పుడు ఇంటి వద్దనే ఉండును ప్రతి దినము ప్రాతఃకాలమున లేచి కాలకృత్యములు తీర్చుకొని స్నానము చేసి ఉతికిన తెల్లని చీర తాల్చి, బోజనమగువఱకు ఏమో జపము చేసికొను చుండును బోజనమైన తరువాత రాట్నము మీద దారము తీయును ఇంటిలో ఏవైన పనులు చేయును సాయంవేళకు దేవాలయము నకు పోవును అచ్చట సుబ్రహ్మణేశ్వర స్వామి కెదురుగ నిలుచుండి కనులు మూసికొని ద్యానించును రాతిరి ప్రొద్దుపోయి యింటికి వచ్చును రాత్రులందు బోజనము చేయదు ఇది ఆమె నిత్య చర్య ఆమె స్వప్నములు కనుచుండును స్వప్నములలో ఆమెకు రాబోవు వర్తమానములు తెలియును ఆ మరునాడు ప్రొద్దున స్నానము చేసి, బగవద్ద్యానము చేసి బయలు దెరును గ్రామమున కంతకు తగిలివచ్చు వార్తయైనచో వేపమంత పుచ్చుకొని తల విరియ పోసికొని తిరుగును ఒక వ్యక్తికి సంబందించిన దైనచో జుట్టు ముడి వేసికొని రావి మండ పుచ్చుకొని బయలు దేరును శుబ మైనచో ఎఱ్ఱని చీర కట్టుకొని మామిడిమండ పుచ్చుకొని బయలు దేరును అశుబమైనచో తెల్లని చీరనే తాల్చును

ఆ రోజున తెల్లని చీర తాల్చి రావిమండ పుచ్చుకొని జుట్టు ముడి వేసికొని మొగమున కుంకుమ బొట్టు తాల్చి బయలు దేరెను ఆమె బయలు దేరిన దనినంతనే పది పదునారేండ్లు లోబడిన బాలకు లందరు ఆమెను అనుసరింతురు ఆమె అట్లు పోయి పోయి కోట ముందర నిలుచుండెను ఆమె అట్లు వచ్చి ఏ యింటి ముందు నిలుచుండునో ఆ యింటి యిల్లాలు పోయి, ఎమి తల్లీ! అని అడుగును ఆమె యిట్లు జరుగు నని చెప్పును చెప్పిన తరువాత ఆ మంద అచటనే వదలి యింటికి పోయి స్నానము చేసి మరల జపము చేసికొనును ఇది ఆచారము

అట్లు గణాచారి పోయి కోట ముందు నిలుచుండగా ఎమమ్మా! సమాచార మేమి? అని అడిగిన వారు లేరు ఆమె అట్లె నిలబడి ఉండెను లోపలి నుండి ఒకసారి రామేశ్వరము గారు వచ్చి ఈ పిచ్చిముండ వచ్చిన దెందుల కని మరల లోనికి పోయెను పరిచారకు లెవ్వరును మాటాడలేదు

రుక్మిణమ్మారావు గారికి జబ్బు చేసినది మొదలు పెత్తనదారులు ముగ్గురును కోటలోననే ఉండిరి రంగారావు గారు చెన్న నగరము నందే నివసించు చుండెను దివాను చెన్నపురి సుబ్బన్న పేటల మద్య తిరుగు చుండెను వ్యయము యదాప్రకారముగ అగు చుండెను రుక్మిణమ్మారావుగారు మాట పలుకు లేదు పది నెలల క్రిందట దర్మారావు పోయి చూచినపు డెట్లుండెనో యిప్పుడు అట్లె ఉండెను ఈ దీర్ఘ వ్యాదిచేత అందరును విసిగి పోయిరి కాసావాండ్రు పరిచర్య చేయు చుందురు తక్కిన వాండ్రామె వద్దకు పోవుట కూడ మానివేసిరి నూటికి కోటికి పోదురు ఆమె తెలివి లేని గుర్తుపట్టలేని కనులతో రెప్ప వేయకుండ చూచును పరిచారికలే ఆమెను లేవదీసి కూర్చుండ పెట్టి, ప్రక్కలు దులిపి మరల వేసి మరొక క్రొత్త చీర కట్టి పరుండ బెట్టవలయును

రంగారావుగారి బార్య సరోజినీదేవి ఆమె గోదావరి జిల్లాలోని ఒక జమీందారుని కూతురు ఆ జమీందారులు వంగ సంప్రదాయములు బలిపించు కొనిన వారు సనాతన మతము నందు నిరాదరులు సరోజినీదేవి గారు కాపురమునకు వచ్చిన తరువాత ఆమె పుట్టినింట మరియు విద్వారములు జరిగెను అంత మార్పు జరిగియు సరోజినీ దేవిగారి తల్లి మాత్రము వంగ సంప్రదాయము లంటక మతాంతర బుద్ధి ప్రబలించుకొనక స్వచ్ఛముగా నున్నది ఆమె కుమార్తెయైన సరోజినీదేవియు తల్లి గుణములె పెంచుకొన్నది ఈమె కాపురమునకు వచ్చిన నాటి నుండియు బర్త యొక్క మార్గములను అంగీకరించ లేదు మొదటి రోజులలో ఏమియు మాటాడెడిది కాదు అసలు జమీందారుల యిండ్లలో బార్యాబర్తలకు సన్నిహితత్వ ముండదు అంతఃపురములోనికి పోవలయును అన్నచో దాసి వాండ్ర ద్వారా కబురు చేసిగాని పోరాదు బార్యాబర్తలకు పరస్పర గౌరవము పెంకొనుటతోనె సరిపోవును మద నిప్పు

ఉపయోగించ రాదు ఏ కొంచెము మాట మాఱి వచ్చినను వారికి వీరికి పొసగదు అట్టి సందర్భములో సామాన్య సంసారములలో పతి భార్య చెప్పుట, బర్త వినుట మొదలైనవి జరుగవు ఎవరి మార్గము వారిది సరోజినీదేవికి రంగారావు గారు చెన్న నగరములో ఉండుటకు ఇష్టము కలుగదు కాని చాల దినములు బర్తతో అచ్చటనే ఉండెను అత్తగారికి జబ్బు చేసిన తరువాత సరోజినీదేవి సుబ్బన్న పేట వదలి పోలేదు అందుచేత కుమారుడైన హరప్ప నాయడు తల్లి వద్దనే ఉండెను రంగారావుగారును దివాను గారును చెన్న నగరములో ఉందురు చిన్న హరప్పనాయని కిప్పుడు పదియేండ్లు ఆయన తరువాత మరల సంతానము లేదు సరోజినీదేవి పూర్వ సంప్రదాయముల కనువైన మనిసి సుబ్బన్నపేట వచ్చిన తరువాత పూర్వం అత్తగారెట్లు జరిపెడిదో అట్లు జరుప ఆరంబించెను ప్రాతః కాలముననే నిద్ర లేచును స్నానము చేసి పరిశుభ్రమైన వస్త్రములు ధరించును ఇంటిలోనున్న కృష్ణ విగ్రహమునకు పూజ కావించును చెన్నపురిలో ఉన్నపుడు త్రాగుచున్న కాపీ మానివేసి పదునొకండు గంటలవరకు ఏమియు బుజించదు ఏకాదశులు ఉపవాస ముండును ఆ నాడు సాయంకాలము వేణుగోపాల స్వామి దర్శనమునకు పోవును మరునాడు ప్రొద్దున బ్రాహ్మణుని పిలిచి స్వయంపాక మిచ్చి ఆయన బోజనము చేసినని

వేయిపడగలు

వార్త తెలిసికొని బుజించును ఈ వర్తమానము సూచనగా రంగారావు గారికి తెలియును కాని ఆయన జోక్యము కలిగించుకొన లేదు బార్యా బర్తల మార్గములు రెండును అంతకంతకు దూరమై పోవుచుండెను ఆయన పూర్తిగా హిందూ మతము నందు విశ్వాసము పోయిన వాడయ్యెను చాతుర్వర్ణ్యమునకు వ్యతిరేకి ఏకాదశులు, ఉపవాసములు మొదలైనవి వ్యర్థాబిప్రాయములు

ఆ నాడు గణాచారి కోటముందు నిలుచుండెను నిలుచున్నదని సరోజినీదేవికి తెలియలేదు పది గంటలవేళ పోయి ఎవరో ఆమెతో చెప్పిరి ఆమె గణాచారిని లోనికి తీసికొని రమ్మని కబురంపించెను ఒక దాసి వచ్చి అమ్మగారు పిలుచు చున్నది అని గణాచారితో చెప్పెను గణాచారి నిలుచున్నది నిలుచున్నట్లు కంపించి పోయి బిగ్గరగా ఏడ్వ ఆరంబించెను ఎవరికి అర్థము కాలేదు గణాచారికి ఆవేశము పెరిగెను ఆమె గంతులు వేయుచు అయ్యో! రాణి చచ్చిపోవును, చచ్చిపోవును అని అరచి చేతిలోనున్న రావి మండ సగము త్రుంచి అచట పారవైచి తక్కిన సగము చేత పుచ్చుకొని తాను పరుగెత్తెను ఆ పరిగెత్తుట పరిగెత్తుట వేణుగోపాల స్వామి ఆలయములోనికి పరుగెత్తెను వేణుగోపాలస్వామి ఆలయములోనికి మూడువందల ఎంతున్నా సుబ్రహ్మణ్యస్వామి

గణాచారి పోలేదు గణాచారి అచ్చటికి పోయిన దనగా జనులందరును నివ్వెర పోయిరి విశ్వసించిన వారు బయపడిరి తక్కినవారు చూచితిరా! గణాచారి వేణుగోపాలస్వామి గుడిలోనికి పోదందురు మరి యెట్లు వెడలినది? దుర్మార్గులు అన్నియు కల్పించి లేనిపోని సిద్ధాంతము లేర్పఱింతురు అని వాదించిరి

గణాచారి మిగిలిన రావిమండ ముఖమండపము నందు స్వామి కెదురుగా గంట క్రింద పడవేసి, తనదారిని తానుపోయెను సుబ్బన్నపేట ఐ దేండ్ల క్రిందటికన్న పెద్దఊరయ్యెను అయిదేండ్ల క్రింద అది పల్లెటూరు రంగారావుగారి పట్టాబిషేకము నాటినుండి గ్రామము వృద్ధిపొందెను మోటారు నడుపువారు, ఆపని వాండ్రు ఈ పనివాండ్రు చాల మంది ఊరిలో చేరిరి స్కూలు పెట్టినంతనె ఉపాధ్యాయులు, వారి సంసారములు చేరెను కొందరు మిషనరీలు కొన్ని స్థలములుకొని యిండ్లు కట్టించి గూడెమువారందరిని మతములో కలుపుకొని అచట నివాసములు ఏర్పరిచికొనిరి ఊరు చిన్న పట్టణమంతయైనది క్రొత్తగా వచ్చిన జనమునకు గణాచారి వ్యవహారము తెలియదు ఊరెల్ల గగ్గోలుపడుచుండగా ఈఊరికథ కొంత కొంత తక్కిన వారికిని దెలిసెను

గణాచారిగారు చచ్చి పోవునని చెప్పి పోగా దాసీవాండ్రును పరిచారకులును పోయి కోటలో చెప్పిరి దాని వలన ఎవ్వరును విచారించలేదు

"నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో మూడవ బహుమతిగా పెద్ద సూట్‌కేస్ పొందిన వ్యాసం

మనలో మనీషి బాబా ఆమ్టే

ప్రాపకానికి పాటుపడక మానవసేవే మాధవ సేవగా ఎంచుతూ ఐచ్ఛికంగా అజ్ఞాతంలో వున్న మహానుభావులెందరో అందరికీ వందనాలు

దేశాన్ని ప్రేమించి మంచిని పెంచి వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిగా మేలు తలపెట్టి ఆచరించి దేశక్షేమానికి స్వచ్ఛందంగా కృషిచేస్తున్న మహా మనీషి శ్రీ మురళీధర్ దేవీదాస్ ఆమ్టే

నిర్జీవ పురాతన శిదిల కట్టడాలలో వాటి పూర్వపుటౌన్నత్యాన్ని చూడగలవారు సజీవ శిథిల మానవదేహాల్లో వారి పూర్వపుటౌన్నత్యాన్ని చూడ లేకపోవటం శోచనీయం నేను జీసస్‌ను గాంధీని కాలేను కనీసం శిలువ ఛాయలో నడువడమే నా ధ్యేయం అంటూ కుష్ఠురోగుల వికృత వదనాలలో జీసస్ కరుణా చిహ్నాన్ని చూడగలుగుతున్నాడు

ఆయన నివాస స్థలం రోగ సదనం కాదు, ఆనందవనం అక్కడ పరస్పరం సంక్రమించేది ఆనందమే వ్యాధికాదు

ప్రభుత్వమే కాక అనేక దేశ విదేశ సంస్థలు సమర్పించిన పురస్కారాలు స్వకీయ ప్రజ్ఞా పాటవాలను కాదని కుష్ఠురోగుల వికలాంగుల బదిర పంగ్వందుల అనాదుల, నిరాశ్రయుల తరఫున వారిలో ఒకరిగ స్వీకరించిన నిరాడంబర జీవి



శ్రీఆమ్టే

ప్రభుత్వ ఆదరణ పొందాలంటే పదవిలో నివారి ప్రాపకం అవసరం కాని ప్రధానమంత్రిని గాని తదితరులను గాని ఆనందవనానికి ఆహ్వానించటాన్ని ఆయన తిరస్కరించారు రోగులను చూడ రమ్మని ఎవరూ ఎవరినీ ఆహ్వానించరు అంటూ

అంటరానితనం కూడదంటూ వేదికలపై ఉపన్యాసాలివ్వలేదు సంపన్న అగ్రవర్ణజుడైనా న్యాయవాద వృత్తిలో వుండగా ఆశ్రయించిన హరిజనుల కష్టనిష్ఠురాలను స్వయంగా పరిశీలించటానికి వారితో కలిసి వారి వృత్తిలో పాల్గొన్నారు 'అభయ్ సాధక్' అని గాంధీజీ అభివర్ణించిన శ్రీ ఆమ్టే తత్సందర్భంలో వికృత కుష్ఠురోగగ్రస్తుని చూచి వారి సేవకై జీవితాన్ని అంకితం చేయటానికి నిశ్చయించి తద్విషయాధ్యయనంచేశారు

నాలుగు ఎకరాల స్థలంలో నల్గురు రోగులతో, తనూ, శ్రీమతీ, తనయులే పనివారుగ ఆనందవనం స్థాపించారు 'కృషితో నాస్తి దుర్భిక్షం' బిక్షంతో కాదంటూ స్వాస్థ్యతపొందిన రోగులకు•వృత్తి విద్య నేర్పి ఆనందవనానికి స్వయంపోషకశక్తి కల్పించారు

దేశంలో ప్రస్తుతం హింసానినాదమే నానుడి దేశం చిన్నాబిన్నం కాబోతోంది దేశాన్ని ఏకత్రంగా వుంచగలిగినది నవయువతే వారికి పరిపూర్ణ, వినూత్న సంస్కారం అలవడడానికి దేశాన్నిజోడించే అభియానాన్ని ప్రారంభించారు గత సంవత్సరం

ఈయనే నే మెచ్చిన వ్యక్తి

—పి ఎ శర్మ

రాధాకృష్ణయ్యగారు అనుకొనిరి– సంవత్సరము నుండి మంచమున పడి తీసికొనుచున్నది పోయిననే బాగుండును– అని సామాన్యులను కొన్నట్లు జమీందారులయింట్లలో అనుకొనరు పైకి మాత్రము అయ్యో! పెదతల్లి గారు చనిపోదురా? అని రాధాకృష్ణయ్య గారు విచారమే ప్రకటించిరి రామేశ్వరముగారు పిచ్చిముండ! అది చెప్పుట వీరందరను నమ్ముట! చాల బాగున్నది సంవత్సరమునుండి తీసికొనుచున్న పెద్దమ్మగారు చచ్చి పోవునని గొప్ప జోస్యము చెప్పినది ఆ ముండకు తలపోయినదో వీరికి తలపోయినదో తెలియలేదు అని పరిహసించెను గణాచారి యింటికి పోవుచుండగా దారిలో పసిరిక కనబడెను పసిరిక గణాచారి కెప్పుడును ఎదురురాడు గణాచారి కనపడినంతనే పసిరిక పారిపోవును ఇంతవరకు వారెప్పుడును ఎదురుపడలేదు దూరముగా గణాచారిని చూచును పసిరిక పారిపోవును గణాచారి ఎప్పుడును బయటికిరాదు ఇట్టి సంఘటనలు జరిగినపుడే వచ్చును అవి సకృత్తుగా జరుగును ఈనాడు గణాచారి బహుసమీపములో పసిరికకు కనబడెను పసిరిక నిలువెల్ల వణకిపోయెను గణాచారి అతనివంక చూచెను కాని వెంటనే తనదృష్టి మరల్చుకొని తొందరగా నడచిపోయెను పసిరిక పెద్దఊర్పు తీసికొనెను ఈ సంయోగము ధర్మారావు దూరము నుండి చూచుచుండెను ధర్మారావు పసిరిక దగ్గరకు వచ్చువరకు గణాచారి చాలదూరము పోయెను పసిరిక తలయెత్తి ధర్మారావును చూచి అన్నా అని కౌగలించుకొనెను ధర్మారావు నాయనా! అప్పుడే భయములేదు గణాచారి చాలదూరము పోయినది నాకును కొంచెము ధైర్యము కలిగినది అనెను

గణాచారి కథయంతయు ధర్మారావు గ్రామములో వినెను అతడు చాల విచారించెను రంగారావెంత దుర్మార్గుడైనను అతనికి రావలసిన ఆపద కాదనుకొనెను పసిరిక ధర్మారావును కౌగిలించుకొని వదలలేదు అతని చేతులు వదలించుకొనుటకు ధర్మారావు ప్రయత్నించెను మునుపు సన్నని దారములవలె ఉండెడి అతనిచేతులు కొంచెము బలిసినట్లు తోచెను దొందమెక్కుచున్నాడా అనిపించెను ఇద్దరును నిలుచున్నది కోటకును దేవాలయమునకును మద్య స్థానము ఊరికి ఉత్తర దిక్కంతయు అచటనిండ్లు లేక పోవుట వలన బయలుగా కనిపించుచుండెను ధర్మారావటు చూచెను మాగానియెత్తుకొని ఊరినానుకొని ఉండెను నిరుటిదాక అవన్నియు మెట్టచేలు

ధర్మారావు పసిరికనుపోయి చేలలో ఆడుకొనుమనెను పసిరిక అర్థములేని కనులతో ధర్మారావువంక చూచెను అతడు ఉత్సర్జనిత మైన వృషభమువలె మెట్టచేలలో పూర్వము నాలుగు దిక్కుల యదేచ్ఛముగ సంచరించెడివాడు ఇప్పుడు మాగాని బలిసి ఎచటికిని కదలుటకు వీలులేకుండెను కాని తూర్పువైపున పూర్తిగా మాగానికాలేదు పడమట ఉన్న కాలువనీరు తూర్పు మెట్ట పొలాల కెక్కుటలేదు తూర్పునుండి మరొక కాలువ తెప్పించవలయును అని జమీందారు గారి ప్రయత్నము ధర్మారావు పసిరికను తూర్పునకు పొమ్మని తాను గృహాబిముఖుడయ్యెను

(ఇంకా ఉంది)

వెలుగురేఖలు

దేవిసేని ఉష

గదిలోకి అడుగు పెట్టాడు మోహన్ గదంతా నిశ్శబ్దంగా ఉంది బెడ్ లైట్ డిమ్‌గా వెలుగుతోంది ఒక పక్క సింగిల్ కాట్ గది గోడలకు అర్ధనగ్న సుందరీమణులు ఫోటోల్లో నిలబడి ఉన్నారు వాటిని చూడగానే మోహన్ గుండె ఝల్లుమంది అతని నరాల్లో వేడి బయల్దేరింది

కిటికీ దగ్గరగా నిలబడి ఉంది ఒక ఆకారం వెనుక నుండి చూస్తేనే ఆమె శరీరాకృతి తీరుగా ఉంది ఆ సుందరి ముఖ సౌందర్యం మరింత అందంగా ఉండాలని మోహన్ భావన

మెల్లగా కిటికీ దగ్గరకు నడిచాడు ఆమెలో కదలిక లేదు

మోహన్ చిన్నగా దగ్గాడు ఆమె తల తిప్పలేదు

నీ కోసం నాలుగు వందలు కట్టాను ఆమె భుజంపై చెయ్యి వేస్తూ అన్నాడు

అది ఇక్కడ మామూలే ఆమె గొణుక్కుంది

మోహన్ పట్టలేని తమకంతో ఆమె భుజాల చుట్టూ చేతులు వేసి తన వేపు తిప్పుకున్నాడు

ఆమె తాచులా తలెత్తి మోహన్‌ని చూసింది మోహన్ బెడ్ లైట్ కాంతిలో ఆమెను చూసాడు

అంతే! విభ్రాంతిగా వదిలేసాడు ఆమె కూడా అతన్ని చూసింది ఆమె హృదయంలో వేల సముద్రాల ఘోష

నువ్వు నువ్వు ఇది నిజమేనా! **అడిగాడు మోహన్**

ఆమె సమాధానం ఇవ్వలేదు **ఆమెలోని దుఃఖం చెలియలి కట్ట దాటింది ఒక్కసారిగా మోహన్ కాళ్ళ మీద పడి దుఃఖంతో అతని కాళ్ళు కడగసాగింది**

మోహన్ చాలా సేపు రాయిలా బిగుసుకుపోయాడు అతని మైండ్‌లో గతం తాలూకు స్మృతులు

★ ★ ★ ★

మోహన్ శాస్త్రోక్తంగా వివాహం చేసుకున్న భార్య కల్పన అందగత్తె అంతే కాదు కల్పన నాటకాల్లో వేషాలు వేస్తుంది

అప్పట్లో మోహన్ ఎమ్ కామ్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ట్రై చేసుకుంటున్నాడు అతనికి ఆస్తి ఉంది

రాఘవ మోహన్ ఫ్రెండ్ రాఘవ నాటకాలకు డైరక్టర్ శారదా కళా సమితి ఆర్గనైజర్ మోహన్ చదువు అయిపోయాకా సరదాగా రాఘవ ట్రూప్‌తో తిరిగేవాడు

కల్పన రాఘవ డైరక్ట్ చేసే నాటకాల్లోని హీరోయిన్ తల్లీ తండ్రి మధ్యతరగతి వాళ్ళు కల్పన చక్కని అభినయం వాచకం గల వ్యక్తిగా పేరు తెచుకుంది రాఘవకు కల్పన అంటే ప్రత్యేకమైన అభిమానం ఉంది కల్పన అతనికి దూరం వరుసన చెల్లెలు అవుతుంది

మోహన్‌ని ఆకర్షించింది కల్పన సౌందర్యం

కల్పన కోసం కూడా అతను ఎక్కువగా రాఘవ ట్రూప్‌తో తిరిగేవాడు చందాలు ఎక్కువ ఇచ్చి ఆ ట్రూప్‌ను పెంచాడు

రెండు సంవత్సరాలు తిరిగేసరికి కల్పనా మోహన్ దగ్గర అయ్యారు

మోహన్ తండ్రి సలహాపై ఫైనాన్సింగ్ కంపెనీ పెట్టాడు

రాఘవ సహాయంతో పెద్దలను ఒప్పించి మోహన్ కల్పనను వివాహం చేసుకున్నాడు

పెళ్ళి తరువాత కల్పన నాటకాల్లో నటించడం మానేసి చల్లగా కాపురం చేసుకుంటానని భర్తను కోరింది

తన భార్యలోని ప్రతిభ కేవలం వంటింటి వరకే పరిమితం చేయడం మోహన్‌కు ఇష్టం లేక పోయింది

కల్పనను నాటకాల్లో నటించి మరింత పేరు ప్రతిష్ట తెచ్చుకోమని బోధించాడు ఆమె మోహన్ మాట కాదనలేక పోయింది పిల్లలు పుట్టే వరకూ నటించి తరువాత మానేయాలనుకుంది

వాళ్ళ డ్రామా ట్రూప్‌లతో ప్రతి చోటుకు మోహన్ కూడా వెళ్ళేవాడు కల్పనకు అతను వస్తుంటే చాలా ధైర్యంగా ఉండేది

వాళ్ళ సంసారం లక్షణంగా సాగుతోంది

రాఘవ మెడ్రాస్‌లో వరుసగా నాలుగు రోజులపాటు డ్రామాలు వేయడానికి కాంట్రాక్ట్ తీసుకున్నాడు

కల్పన హీరోయిన్ ఆమెతో పాటు తను కూడా ప్రయాణానికి సిద్ధం అయ్యాడు మోహన్

దురదృష్టవశాత్తు ప్రయాణం రోజున మోహన్ పార్టనర్ మరణించాడు

మోహన్ ప్రయాణం ఆగిపోయింది అతను రానిదే తను వెళ్ళనంది కల్పన

ఆమె రానిదే అంతా అభాసు పాలవుతుందని అందరూ ఆమెకు నచ్చచెప్పి ప్రయాణం చేసారు మోహన్ కూడా కల్పనకు నచ్చచెప్పి ఒప్పించాడు

కల్పన రాఘవ ట్రూప్‌తో మద్రాస్ వెళ్ళింది

★ ★ ★ ★ ★

ఆరోజు అందరూ తిరిగి వచ్చే రోజు మోహన్ వాళ్ళను రిసీవ్ చేసుకోవడానికి స్టేషన్‌కు వచ్చాడు

ట్రైన్ ఆగింది అందరూ దిగారు కల్పన దిగలేదు

కల్పన ఎది రాఘవా! ఆత్రుతగా ప్రశ్నించాడు మోహన్ రాఘవ కళ్ళలో నీళ్ళు తిరిగాయి తల కిందికి వంచాడు

చెప్పు! కల్పన ఏది? రాఘవ వాలకం అనుమానం కలిగించగా అడిగాడు

రాత్రి నాటకం ప్రదర్శించి హోటల్‌కు వస్తుండగా కల్పన కారు ఆపి ఆమెను నలుగురు దుండగులు కిడ్నాప్ చేశారు నేను పోలీసులకు రిపోర్ట్ ఇచ్చాను వాళ్ళు ఆమెను వెదికి తెచ్చి మనకు అప్పగిస్తామన్నారు నేను ఇక అక్కడ ఉండి చేసేది లేక వచ్చేసాను

రాఘవ మాటలకు మోహన్ నిర్విణ్ణుడు అయ్యాడు రాఘవా! నిన్ను నమ్మి నా ప్రాణాన్ని అప్పగిస్తే ఇలా ఆమెను నాకు దూరం చేస్తావా! పిచ్చిగా రాఘవ చెంపలు వాయించాడు మోహన్

మోహన్‌లోని ఆవేదన అర్థం చేసుకున్న రాఘవ అతనిపై కోపం తెచ్చుకోలేదు స్నేహితుడిని ఓదార్చడానికే ప్రయత్నించ సాగాడు

★ ★ ★ ★ ★

నెల రోజులు గడచిపోయాయి ఎన్ని ప్రయత్నాలు చేసినా కల్పన ఆచూకీ దొరకలేదు మోహన్ నిరాశతో క్రుంగిపోయాడు

కల్పన వెళ్ళనంటున్నా తనే వినిపించుకోకుండా ఆమెను ప్రయాణం చేయించి చేతులారా దూరం చేసుకున్నందుకు అతను బాధ పడని క్షణం లేదు

మోహన్ ఒంటరిగా మిగిలిపోయాడు అతని తల్లీ తండ్రి మళ్ళీ పెళ్ళి చేస్తామన్నా అంగీకరించలేదు

★ ★ ★ ★ ★

ఆనాడు అలా దూరం అయిన కల్పన తిరిగి ఈనాడు ఇలా సజీవంగా నిలిచేసరికి మోహన్ నోటమాట రానట్టుగా అయిపోయాడు

తన పాదాలపై కూలబడి విలపిస్తున్న కల్పనను లేపాడు ఆమె కన్నీరు తుడిచాడు

కల్పనా! ఇన్నాళ్ళు ఎక్కడ ఉన్నావు? ఈ కూపంలోకి ఎలా వచ్చావు? ప్రశ్నించాడు

కల్పన గతాన్ని గుర్తు తెచ్చుకుంటూ మెల్లగా చెప్పసాగింది

★ ★ ★ ★ ★

ఆనాడు డ్రామా పూర్తయ్యాక కల్పనని కారులో హోటల్ దగ్గర దించమని చెప్పాడు రాఘవ అసలు మామూలుగా కల్పన అందరితో కలసి హోటల్‌కు వెళుతుంది డ్రామా పూర్తి చేసే సరికి కల్పనకు కళ్ళు తిరగసాగాయి ప్రదర్శన హాల్‌లో ఇంకా కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయి అందుకే



రాఘవ ఆమెను ఒక్కదాన్ని హోటల్‌కు వెళ్ళిపోయి రూమ్‌లో రెస్ట్ తీసుకోమని చెప్పాడు

కల్పన కారులో కూర్చుంది కళ్ళు మూసుకుంది కారు సడన్ బ్రేక్‌తో ఆపాడు డ్రైవర్ కల్పన కళ్ళు తెరిచింది ఎదురుగా చీకటిలో మరో కారు ఆగి ఉంది డ్రైవర్‌ను కారు ఎందుకు ఆపావు? అని అడగాలనుకుంది కానీ డ్రైవర్ తమిళియన్ కల్పనకు తమిళ్‌రాదు

ఎదురు కారులో నుండి నలుగురు దృఢకాయులు దిగారు ఒకడు డ్రైవర్ మొహం మీద చరిచాడు డ్రైవర్ స్టీరింగ్‌పై వాలిపోయాడు

కల్పన భయవిహ్వల అయింది ఆ నలుగురూ కల్పనను కారులో నుండి బైటకు లాగారు

ఆరోజుతో కల్పన కమనీయ భవిష్యత్ చేదుగా మారింది

కల్పన చివరకు బొంబాయిలోని వేశ్యా వాటికకి జేరింది అక్కడ మరింత భయంకర నరకం అనుభవించింది

* * * *

కల్పన చెప్పడం ముగించింది

మోహన్ హృదయంలో శూలంతో మెలితిప్పినంత బాధ కలిగింది

కల్పనా! ఎంత నరకం అనుభవించావు అంటూ కల్పనను హృదయానికి జేర్చుకుని కన్నీరు పెట్టుకున్నాడు కల్పన కూడా అతని పరిష్వంగంలో సర్వం మర్చింది

మోహన్ మనసులో ఏదో మెదిలింది

కల్పనా! మనం వెళ్ళిపోదాం అన్నాడు

"ఎక్కడకు ? ఆశ్చర్యంగా చూసింది

మన ఇంటికి ?

మోహన్ మాటతో కల్పన నిటారుగా నిలబడింది

వద్దండీ నేను చాలా పతనం అయ్యాను నన్ను దూరంగానే ఉండనివ్వండి గడగడలాడుతూ అంది

పరవాలేదు నా మూర్ఖత్వం వల్లే నీ జీవితం నాశనం అయింది ఇక నిన్ను దూరం చేసుకోను స్థిరంగా పలికాడు

వద్దండీ నన్ను ఇలాగే చివికి పోనివ్వండి నా గురించి మీరు సంఘంలో ి తకపేయ

కల్పన చెప్పిన మాటలన్నీ కొట్టేసాడు అయినా కల్పన అంగీకరించలేదు అతనికి చాలా కోపం వచ్చింది

నీకు నా మీద ప్రేమ ఉందా? లేదా ?ప్రశ్నించాడు

ఉంది చప్పున తలూపింది

అయితే నాతో రా! అంటూ తలుపు తీసుకుని హాల్లోకి వచ్చాడు ఉయ్యాల బల్ల మీద నిద్రపోతూ ఉంది ఒక వయసు మళ్ళిన వనిత

మోహన్ ఆమెను పిలిచాడు లేచింది

అయిపోయిందా! హిందీలో ప్రశ్నించింది వెకిలిగా నవ్వుతూ

ఆమె ఆ గృహ యజమానురాలు

మోహన్ ఆఫీస్ పనిమీద రెండు రోజుల క్రితం బొంబే వచ్చాడు తన స్నేహితుడు ప్రతాప్ ఇంట్లో దిగాడు పనులన్నీ పూర్తి చేసుకున్నాడు ప్రతాప్

ఈ·వేమన·పద్యాలు



ఎవ్వరెవరి గుణము లేమైన మానరు
చక్కబెట్ట వశమె కుక్కతోక
గడుసురాలు మగని గంపపెట్టమ్మదా
విశ్వదాభిరామ వినురవేమ

మోహన్‌కు పార్టీ ఇచ్చాడు

ప్రతాప్‌కు అమ్మాయిల కోసం వెళ్ళడం బాగా అలవాటు మోహన్ వద్దన్నా ఎలాగో ఒప్పించి ఇక్కడకు తీసుకు వచ్చాడు ఆగృహ యజమానురాలు మహంతికి చెరొక నాలుగు వందలు సమర్పించి చెరో గదిలోకి నడిచారు అదృష్టవశాత్తూ మోహన్ వెళ్ళిన గదిలో కల్పన ఉంది

మోహన్ క్షణాల మీద పథకం ఆలోచించాడు

మేడమ్! ఆగదిలో పిల్ల చాలా బాగుంది మా బాస్ సేట్ చమన్‌లాల్‌కు ఆ పిల్లను ఈ రాత్రి అప్పగిస్తే నీకు చాలా డబ్బు దొరకుతుంది

వెలుగు రేఖలు

అన్నాడు మోహన్ హిందీలో

ఆమె మొహం చిట్లించింది

ఆమె సందేహం మోహన్ గ్రహించాడు జేబులో నుండి నోట్లకట్టలు తీసి ఆమె ముందు నిర్లక్ష్యంగా విసిరి కొట్టాడు

మేడమ్! ఈ సొమ్ము అడ్వాన్స్‌గా ఉంచు ఉదయం ఆమెతోపాటు మరింత సొమ్ము తెచ్చిస్తాను అన్నాడు

డబ్బు కట్టలు చూసే సరికి ఆమె మొహం వికసించింది ఎదిలంగా లెక్క బెట్టింది రెండువేలు ఉన్నాయి

డబ్బు మైకం ఆమె కళ్ళు కప్పింది

పిల్లను తీసుకువెళ్ళు ఉదయం ఏడింటి కల్లా నాకు తెచ్చి అప్పగించాలి తల వూపాడు

మోహన్ హృదయం సంతోషంతో గంతులు వేసింది స్నేహితుడి కోసం చూసాడు అతను ఏగదిలో ఉన్నాడో తెలియలేదు

వెనక్కి తిరిగి కల్పన రూమ్‌లోకి వచ్చాడు ఆమెను తీసుకుని ఆ ఇంటి యజమానురాలు దగ్గరకు వచ్చాడు ఆమె కల్పనను చూసింది

ఆమెను ఉదయం తెచ్చి అప్పగించాలి మోహన్‌ను హెచ్చరించింది అలా కష్టమర్స్ వెంట అమ్మాయిలను పంపడం ఆవిడకు అలవాటే అదీకాక మోహన్ ఎక్కువ డబ్బు ఇచ్చేసరికి ఆవిడ మరిక ఏం ఆలోచించలేదు

మోహన్ కల్పన చెయ్యి పట్టుకుని బైటకు తీసుకు వచ్చాడు ఆవిడ కూడా వెంటవచ్చి ఆటో మాట్లాడింది మోహన్ పెద్ద హోటల్ ఎడ్రస్ చెప్పాడు

ఆటో కదిలింది కొంత దూరం వచ్చాక మోహన్ జేబులో మిగిలిన డబ్బు చూసి లెక్కపెట్టాడు ఐదు వందలు ఉన్నాయి ఈ డబ్బుతో ఇల్లు చేరవచ్చు అన్న ధైర్యం వచ్చింది

ఆటో మోహన్ చెప్పిన హోటల్‌ముందు ఆగింది మోహన్ కల్పన ఆటో తిరిగి వెళ్ళిపోయే వరకు అక్కడే నిలబడి పోయారు

ఆ తరువాత మోహన్ మరొక ఆటో పిల్చి స్టేషన్‌కు పోనివ్వమన్నాడు

* * * * *

విజయవాడకి ట్రైన్ లేదు ఏదో ట్రైన్ బయల్దేరటానికి సిద్ధంగా ఉంటే అది ఎక్కేసారు ముందు ఈ వూరి నుండి బైట పడితే చాలు అన్న ఆదుర్దాలో ఉన్నాడు మోహన్

ఎలాగైతే నేం నాలుగు రోజులకు విజయవాడలో దిగారు కల్పన మోహన్

నేను ఇంటికి రాలేనండీ దిగులుగా అంది కల్పన

నువ్వేం కావాలని తప్పు చేయలేదు విద్రోహక శక్తులు నీ జీవితాన్ని నలిపి నాశనం చేసాయి ఇదంతా నీ ఇష్ట పూర్వకంగా జరగలేదు మోహన్ కల్పన మాటలు కొట్టి పారేసాడు

ఇద్దరూ ఆటో లో ఇంటికి బయల్దేరారు


మోహన్‌కు తను తీసుకున్న నిర్ణయం సముచితంగా అనిపించ సాగింది

కల్పన దూరం అయ్యాక విరక్తితో అతను తాగాడు తిరిగాడు కొందరి దుర్మార్గానికి గురైన తన కల్పనను తాను చేయూత ఇచ్చి తన జీవితంలోకి తిరిగి ఆహ్వానించడం చాలా మంచి పని అనిపించింది

ఆటో మోహన్ ఇంటి ముందు ఆగింది అప్పుడే తూర్పున వెలుగురేఖలు విచ్చుకుంటున్నాయి

సంతృప్తి నిండిన మనసుతో కల్పన తన ఇంట్లోకి అడుగు పెట్టింది □





రాబోయే రోజుల్లో
కాబోయే హీరోలు
ఎవరు?
మీరేనేమో.....!

? ? ? ? ?

అవును మీరే ఎందుకు కకూడదు మీలో అందుకు కావలసిన ప్రతబ ఉంది ఆసక్తి ఉంది అన్నిటికీ మించి పట్టుదల ఉంది కానీ ప్రతిభ ఆసక్తి పట్టుదల ఉంటే చాలదు వాటిని ప్రదర్శించే అవకాశం కావాల వాటి ని గురించే దరక నిర్మాతలు కావ ల మీ ప్రతిబని దరక నిర్మాతలకు దర్శక నిర్మాతలకు మిమ్మల్ని పరిచయం చేయ డానికే ఈ

అభినయ ఆర్టిస్ట్ అకాడమి

అకాడమీ ఎం చేస్తుంది?

1 సభ్యులుగా చేరినవారి కలర్‌ఫోటో ఆల్బమ్ మరియు వీడియో క్యాసెట్ అనుభవజ్ఞులైన సినీ ఫోటోగ్రాఫర్లతో తీయించి వాటిని ప్రతి చిత్రం ప్రారంభానికి ముందు ఆయా దర్శక నిర్మాతలకు చూపించి వారికి సభ్యుల ప్రతిభా పాటవాలపై ఓ అవగాహన ఆసక్తి కలిగేల చేసి సభ్యులకు వారి చిత్రాలలో అవకాశాలు కల్పించేలా చేస్తుంది అంటే మీ ప్రతిభ ఈ అకాడమీ ద్వారా అన్ని చిత్రాల దర్శక నిర్మాతలకు తెలుస్తుంది

2 అవకాశం వచ్చిన సభ్యులకు ఆ విష యాన్ని ముందే తెలియచేసి వారు మద్రాసులో ఉన్నంతకాలం హాస్టల్ సదు పాయం కల్పిస్తుంది

3 సభ్యులకు వారి వారి ప్రాంతాలలోనే సినిమా నటనకు కావలసిన ప్రాధమిక శిక్షణను అందించటం జరుగుతుంది ఈ శిక్షణ వీడియో క్యాసెట్ల ద్వారా కూడా సభ్యులు పొందవచ్చు

4 ప్రముఖ దర్శకులతో అకాడమీ నిర్మించే చిత్రాలలో సభ్యులకు అవకాశాలు కల్పి స్తుంది

5 అకాడమీ నిర్వహించే సాంస్కృతిక కార్య క్రమాల ద్వారా సభ్యుల ప్రతిభను ప్రముఖ దర్శక నిర్మాతల ముందు ప్రత్యక్షంగా ప్రదర్శించుకునే అవకా శాన్ని కలుగచేస్తుంది

6 టీవీ మరియు మోడలింగ్ రంగాలలో కూడా శిక్షణ మరియు అవకాశాలు కలుగ చేస్తుంది

ఇలా ఇంకా ఎన్నో ఎన్నెన్నో ప్రయోజ నాలు కల్పిస్తున్న ఈ అబినయ ఆర్టిస్ట్ అకాడమీ లో ఎ రకం పాత్రపై మక్కువ వున్నా మీరు సభ్యులుగా చేరవచ్చు ఉదా హరణకు హీరో హీరోయిన్ విలన్ వ్యాంప్,క్యారెక్టర్ ఆర్టిస్ట్ (లేడీ/జంట్) కమె డియన్ (లేడి/జంట్) చైల్డ్ ఆర్టిస్ట్ (పాప/ బాబు) ఓల్డ్ ఆర్టిస్ట్ (లేడి/జంట్) మరియు చిన్న చిన్న పాత్రలు సభ్యులుగా చేరి మీ అవకాశాలు పెంపొందించు కోవడానికి మీరు చెల్లించవలసింది బహుస్వల్పం

ఎంతోమంది ప్రముఖ దర్శక నిర్మాతల ఆశీస్సులతో అండదండలతో ప్రారంభించ బడింది అభినయ ఆర్టిస్ట్ అకాడమి ఈ అకాడమి ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ కాదు ఇందులో సభ్యులుగా చేరినవారు సినీ అవ కాశాల కోసం వేలకు వేలు డబ్బు ఖర్చు చేసుకుని వారి కాలన్ని శ్రమని వృధా చేసుకోనవసరం లేదు వారి ప్రాంతంలోనే వారి ఉద్యోగం లేదా వ్యాపారం చేసుకుంటూ వుండవచ్చు

పూర్తి వివరాలతో కూడిన ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ కొరకు రూ 25/-లను MO లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఈ క్రింది అడ్రసుకు పంపండి అప్లికేషన్ చేరవలసిన ఆఖరు తేదీ 31 8 87

అభినయ ఆర్టిస్ట్ అకాడమీ
ఫ్లాట్ నెం G 1 జై అపార్ట్‌మెంట్స్
నెం 48A నార్త్ బోగ్ రోడ్
టి నగర్ మద్రాసు 600 017

'ఉత్తరాలు' శీర్షికకి
రాసేవారు

తమపేరు, పూర్తి చిరునామా
తెలుగు లిపిలో రాయాలని
మనవి చేస్తున్నాము.

-సంపాదకుడు.

వారఫలం

28-8-1987 శుక్రవారం మొదలు 3-9-1987 గురువారం వరకు

★ **మేషం** గ్రహానుకూలత గలిగినా రాశియందే గురుస్థితి మరలా వ్యయానికి పోగలదు నాటి నుండి అధిక వ్యయం వారమంతా శుభదాయకం వ్యాపారం పలదాయకం స్త్రీలకు పత్రికా రంగాన కళా రంగాన చక్కని అవకాశాలు ఊహించని ఆదాయం

★ **వృషభం** ఈ రాశి జాతకులు చక్కని యోగం అనుభవిస్తారు అయితేనేం? అదికంగా ఆధాయం అంతకు తగిన ఖర్చు కూడా ఉన్నది ఎవరు కారకులా గురుబగవానుని వ్యయ రాశిపలం స్త్రీలకు సదవకాశాలు వస్తు వాహనసేకరణ దనలబ్ధి

★ **మిదునం** విరోది వర్గమున్నది లేనిపోని గొడవలు రావచ్చు అనవసరంగా మాట పట్టింపులు రావచ్చు దాయాదుల గొడవ అదికం ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది అదే వారపల హెచ్చరిక! స్త్రీలకు దన వసతి తగ్గుతుంది చిత్ర రంగాన మేలుగాదు గ్రహించండి

★ **కర్కాటకం** వారమంతా జాగ్రత్తగా ఉండాలి అదికారమందు పెంపు వస్తు సేకరణకు అనుకూలం నూతన ప్రయత్నాలు సాగుతాయి ఇష్ట దేవతా ప్రార్ధనకై కొందరు దూర ప్రాంతాలకు పోతారు మాటకు విలువ చేకూరుతుంది స్త్రీలకు ఉత్సాహజనకమైన వారం స్థితిగతులందు పెంపు గల వారమే

★ **సింహం** నూతన మిత్రులు చేరుతారు నూతన వ్యాపార వసతులుంటాయి హిత శతృవులున్నారు గమనించండి అడుగు ముందుకు వేయండి వృత్తి యందు చెప్పదగిన మార్పులుంటాయి స్త్రీలకు ఆదాయం కార్యానుకూలం విక్రయానుకూలం సర్వత్రా మేలే

★ **కన్య** అనుకూలురున్నారు శని గ్రహాశీస్సులున్నాయి నల్ల వస్తు విక్రేతలకు మేలే చాల మందికిప్రయాణావకాశాలున్నాయి కొందరకు కళా రంగావకాశాలుంటాయి చిత్ర నిర్మాణమా? ఏం లాభం! ఒకటి రెండు నెలలు ఆగరాదా! స్త్రీలకు అనుకూల వార్తా శ్రవణం శుభప్రదాయక వారం

★ **తుల** దూర ప్రాంతాలకు పోగల అవకాశాలున్నాయి గమనిస్తారుగా! అదికారమందు పెంపు చేకూరుట ఆదాయముండుట గమనింపదగిన విషయం శ్రద్ధతో ఒకానొక వ్యవహారం సాదించుకోగలరు స్త్రీలకు అదికారమందు వృద్ధి శతృవర్గం లొంగుబాటు గమనించండి

★ **వృశ్చికం** వారమంతా వెనుకకు వెళ్లటం ముందుకు రావటం అదీ యిదీ అని ఏది చేద్దాం అని ఎలా సంచరిస్తే మేలు అని తికమకలు పడుతుంటారు ఏది ఎమైనా ఎదో విదంగా నష్టం అనుబవించకపోరాదు స్త్రీలకు నూతన వస్తుసేకరణ దూర ప్రాంతాలకు పోవటం స్థితియందు పెంపు మాటకు విలువ చేకూరుతుంది గ్రహిస్తారుగా!

★ **దనుస్సు** నూతనోత్సాహత వెల్లివిరుస్తుంది ఇంతలోనే ఎదున్నర సం ర వ్యయం శని బాద కూడ లేకపోలేదు వస్తువులు పోగొట్టుకొంటారేమో! అదికారుల వలన జరుగవలసిన పనులు సుకరంగా నెరవేరుతాయి స్త్రీలకు ఉద్యోగ మందు ఎంత మెలకువగా ఉంటే అంత మంచిది శని ఎ గోతిలో తోస్తాడో! ఎలాంటి గొడవలు వస్తాయో! గ్రహిస్తారుగా!

★ **మకరం** విద్యా వివాదంలో గెలుస్తారు రాజకీయాలలో గెలిచారు సాటి వారిలో పేరు తెచ్చుకొంటారు చిక్కిన దానితో తృప్తినందుతారు అయినా ఏదో లోపం కనిపిస్తూనే ఉంటుంది వారమంతా అలాంటి విశేషాలే స్త్రీలకు కళా రంగానుకూలతకు ఆదాయమందు ఆరోగ్యమందు వృద్ధికి అవకాశం

★ **కుంబం** అనవసర వ్యక్తులతో తిరగటం కాలయాపన చేయటం అదికంగా దనాదాయం వచ్చినా అంతకు అంత ఖర్చు ఉండటం గమనిస్తారు సుఖ శాంతులుంటాయి ప్రసిద్ధుల సంపర్కం స్త్రీలకు విషయాల స్వారస్యం ఎరుగక అనవసరంగా దూరినామని పశ్చాత్తప్తులవుతారు ఆరోగ్య లోపం

★ **మీనం** నూతన మిత్రులు చేరుతారు అయిన దానికి కానిదానికి చికాకు పడకండి అలాంటి సంఘటనలు ఉంటాయి వారాంతాన స్పెక్యులేషన్ పలిస్తుంది ముద్రాపకులకు మేలు అనవసర వ్యవహారాలలో జోక్యం చేసికోవద్దు స్త్రీలకు దూర ప్రయాణాలు శుభ వ్యవహారాలు

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి


తాళాలలో కళారూపాలు!




తాళాల చరిత్ర శతాబ్దాల నాటిది అయితే బంగారు ఎచ్చుక అనబడే భారతదేశంలో తాళాలు వేసుకునేవారు కాదు అని చైనా యాత్రికులు రాశారు మానవునిలో వున్న స్వార్థం లోభం పేరాశ పోటీ దాచుకోవాలన్న తాపత్రయం మొదలైన గుణాలన్నీ వ్యక్తిగతమైన ఆస్తులు భద్రపరిచేందుకు ప్రేరణ అయ్యాయి అందుకే అప్పుడూ యిప్పుడూ ఎప్పుడూ తాళాలు అవసరమే!

పూర్వకాలపు తాళాలు గట్టిగా ఉండటమే కాకుండా చూట్టానికి బాగుండేవి చాలా తాళాలు దేవుళ్ళు దేవతలు పశు పక్షుల ఆకారంలో తయారుచేయబడేవి పైకి ఇవి తాళాలులాగా కనిపించవు వినాయకుని బొమ్మలా వున్న తాళం యిలాంటిదే ప్రతిమకు వెనుక భాగం లాక్ చేయడానికి అనుకూలంగా వుంది తాళం వేసినా ఎదురుగా వేసినట్టు కనబడదు తలుపుకు అమర్చిన బొమ్మలా అగుపిస్తుంది ఇలా తాళాల రూపంలో కూడా మన ధార్మికప్రవృత్తి వ్యక్తమవుతుంది

తాబేలు ఆకారంలో భుజం ఆకారంలో గుప్పెట మూసినట్టు అక్షరాల రూపంలో ట్రిక్ లాక్సు వంటివి చాలా రకాలువున్నాయి కొన్ని తాళాలు ఎంతో కళాత్మకంగావుంటాయి ట్రిక్ లాక్‌లో కీ హోల్ కనబడదు నంబర్ లాక్‌లో తాళంపైన నంబర్లు వుంటాయి కాని ఏ నంబరు కలిపితే తాళం వేయవచ్చో తెలుసుకోవటం కష్టం నంబర్ లాక్ 19వ శతాబ్దం నాటిది కాలం మారుతున్నకొద్దీ








తాళం ఆకారంలో మార్పు వచ్చింది సురక్షాభావం పెరిగింది అయినా దొంగల తెలివితేటలుకూడా సమానాంతరంగా పెరిగాయి అందుకే దోపిడీల సంఖ్య పెరిగింది

దొంగలకు కూడా సెంటిమెంట్సు వుంటా యి అర్ధరాత్రి పక్షి కూతలనుబట్టి శుభశకునమా అశుభమా అని దొంగ నిర్ణయించుకుని కాని రాదు దొంగతనం చేయడం ఓ విచిత్ర మానసికప్రవృత్తి అప్పనంగా డబ్బు సంపాయించాలనే దురాశ అందుకే ఎన్ని తాళాలు వేసినా దొంగతనం ఆగదు

ఆకలి అనేది కడుపుకు సంబంధించినది అయినా సంపదకు సంబంధించినది అయినా పాపం చేయిస్తుంది బుభుక్షితం కిం న కరోతి అన్నారు పరిస్థితుల ప్రభావంవల్ల దొంగతనమే చేయక్కర్లేదు పరిస్థితులకు లొంగిపోవడం బలహీనత తన శక్తిమీద తనకి నమ్మకం లేకపోవడం పరుల సొమ్ముకి ఆశించకూడదనే భావన రావాలి లేకపోతే ఎన్ని తాళాలు వేస్తేమాత్రం దొంగతనాలు ఆగుతాయా?సర్వసంపత్తికంటే సంతోషమనేది పరమపెన్నిధి అన్నారు తాళాలు వేసి రక్షణ ఆశిస్తున్న మనకు తాళంచెవి ఎక్కడుందో తెలియదు అది మన మనసులోనేవుంది నైతికవిలువలు పెరిగినప్పుడే జాతికి పురోగమనం అంతవరకు తాళం తాళంలానే వుంటుంది సర్వం స్వాహా అవుతుంది!

—అపరాజిత



(గత సంచిక తరువాయి)

ఆ రోజు రిలాక్స్‌డ్‌గా కూర్చుని పోలీస్ జర్నల్ తిరగేస్తున్నాడు విజయ్ విన్యా అతని సమీపంలో కూర్చుంది అప్పటికి ఇంటి చుట్టూ రౌండ్లు కొట్టటం ముగించుకుని

హలో విజయ్ అంటూ వచ్చాడు చంద్రరావు

రండి రండి అన్నాడు విజయ్

ఖాళీగా ఉన్నట్లున్నారే ఈ రోజు

ఇప్పటి వరకూ! హఠాత్తుగా ఏం ముంచుకు రాకుండా ఉంటే ఖాళీ అనే అనుకోవాలి నవ్వుతూ అన్నాడు విజయ్

అప్పుడు హాస్పటల్ నుంచి తప్పించుకుపోయిన నాగూ ఆచూకీ తెలిసిందా?

లేదు

అసలేం క్లూ దొరకలేదా'

ఉహూ!

మి అనుమానం ఎవరిమీద'

అంటే?

అతన్ని తప్పించటంలో ఎవరి పాత్రయినా '

లేకుండా ఎలా ఉంటుంది'

ఎవరో తెలిసిందా'

తెలిస్తే నాగూ ఆచూకీ కూడా తెలిసేదిగా? చర్యావులు జరుపుతున్నాం

జరిగిన కథ-5 చమన్‌లాల్ జూయలరీ షాపు దోపిడీ కేసులో విజయ్ నాగును అరెస్టు చేసి నగలు స్వాధీనం చేసుకుంటాడు నాగు తప్పించుకుని అడవిలోకి పారిపోగా వెంటాడిన విజయ్ నాగును పట్టుకోబోయేంతలో జీపు ఫెయిలవుతుంది చంద్రరావు రాజ్యలక్ష్మి విజయ్‌కి సుధనిచ్చి పెళ్ళి చేయాలనుకుంటారు సుధను పరిచయం చేస్తారు సుధ ఎట్లాగైనా విజయ్‌ని గెలుచుకోవాలనుకుంటుంది విజయ్ మీద హత్యా ప్రయత్నం జరుగుతుంది ఆ హత్యా ప్రయత్నం నుంచి తప్పించుకోవడంలో సాయపడిన వింధ్య అనే యువతి పరిచయమవుతుంది

అన్నాడు విజయ్ తన అనుమానాలను గురించిన విషయాలను ఎంతో పకడ్బందీగా వాళ్ళతో చర్చించడు అతను

ఈ రోజు ఎలాగయినా తోట కెళ్ళాలని పట్టుబడుతున్నారు సుధా రాజ్యలక్ష్మి వాళ్ళకు బోర్‌గా ఉందిట టాపిక్ మారుస్తూ అన్నాడు చంద్రరావు

నాతో ముడి పెట్టుకోకుండా మీరంతా కలిసి వెళ్ళండి సరదాగా నేను రావాలంటే ఇవాళ అయినట్లే అన్నాడు విజయ్

అందరం కలిసెడితే బావుంటుందని ఈరోజు వెడదాం కాకూడదూ'

ఇప్పుడా'

ఏం' ఇప్పుడు టైం ఎనిమిదేగా అయింది? ఎది లోపల అక్కడుండొచ్చు ప్లీజ్!

నాకు సాయంత్రం వరకూ ఉండటానికి ఎలవదు ఒక్క గంట సేపయితే ఉండగలను

మి ఇష్టం మొచ్చినంతసేపే ఉందురుగాని అని చంద్రరావు ఎలవంతం చెయ్యటంతో అయిష్టంగా లేచాడు విజయ్

ఇంట్లో ఆడవాళ్ళకంటే చాదస్తం మూర్ఖత్వం ఈయన కెమొచ్చింది' అచ్చలిలా చెట్ల వెంటా పుట్టల వెంటా తిరగటానికి తన కెలా ఎలవుతుంది' ఆమాత్రం జ్ఞానం లేదేం వీళ్ళకి' ఈసారి ఖచ్చితంగా చెప్పేయ్యాలి! ఇంకోసారిలా రావటం కుదరదని విసుగ్గా అనుకున్నాడు విజయ్ చంద్రరావుతో కలిసి వచ్చిన విజయ్‌ని చూసి సంభ్రమంగా ఎదురొచ్చింది రాజ్యలక్ష్మి వెనకాలే సుధ కూడా వచ్చింది

విజయ్ అంత తేలికగా వస్తాడని వాళ్ళు ఊహించలేదు

అతను ఎక్కువసేపు ఉండట్ట వంటింట్లోకొచ్చి అన్నాడు చంద్రరావు త్వరగా తెమలమని చూడి మా

మనం ఇంట్లో బయలెడితే మొదలెట్టాలంటే అతనుండాన్ను టైం కాస్తా ఇక్కడే గడచిపోతుంది అనాడి ...

ఏం లేకుండా ఎలా వెడతాం' ఏదో తెచ్చుకోవాలి' అంది రాజ్యలక్ష్మి

ఔను అదేమంటివి

సరే అంటూ గబగబా రెడీ అయి ఎదురొచ్చింది ... ఫ్లాస్కు ఎత్తు బాస్కెట్‌లో సర్ది టీ ఫ్లాస్కులో పోసి వాడావిడ ఎదుట ... రాజ్యలక్ష్మిని చూసి ఎందుకు అనవసరంపు శ్రమ' కాసేపు ఇక్కడే గడిపేస్తే పోదా' అన్నాడు విజయ్

అక్కడే బావుంటుంది అన్నదామె

ఇంకా ఆలస్యమైతే మూడ్ ఎక్కడ మారిపోతుందో అన్నట్లు చకచకా అన్నీ కార్లో సర్ది కూర్చున్నారు అక్క చెల్లెళ్ళిద్దరూ విజయ్ చంద్రరావు ఫ్రంట్ సీట్లో కూర్చున్నారు

కారు తోట ముందున్న ఆవరణలో ఆగింది అక్కడున్న పెడ్లో కొందరు మనుషు లున్నారు వీళ్ళను చూడగానే ఎదుట కొచ్చి తోట చూడ్డానికా ఇటునుంచి వెళ్ళండి బాబయ్యా అటు ఇప్పుడే నీరు పెట్టాం అన్నారు వినయంగా

చంద్రరావు రాజ్యలక్ష్మి ఏదో అత్యవసరంగా మాట్లాడు కుంటున్నట్లు నటిస్తూ చాలాసార్లు విజయ్‌ని సుధని ఒంటరిగా వదలడానికి ప్రయత్నిస్తున్నారు వెనకబడుతూనో గబగబా ముందు నడుస్తూనో వాళ్ళ నుంచి విడిపోతున్నారు ఎం విజయ్ సరసన నడుస్తూ కబుర్లు చెపుతోంది వారి తరతరాల విశాలమయిన కోటలో వాళ్ళు ఒకవేపు వీళ్ళు ఒకవేపు వెళ్ళారు

చాలా గదులతో మాయామహల్‌లా ఉన్నదా కోట సుధ చెపుతున్న కబుర్లు వింటూ నడుస్తున్నాడు విజయ్ జారుడు బండ లాంటి దానిమీద నడిచి వాచ్చ నీలోకి రాబోతూ స్లిప్పయి విజయ్ మీద పడిందామె ఆమెను పట్టుకుని జాగ్రత్తగా చూసుకుని నడవమంది అని వదిలేశాడతను

అతని మొహం వేపోసారి చూసి అక్కడ తనూహించిన భావం కనపడక పోవటంతో ఉక్రోశం వచ్చి తన పాలిట ఎడ్డాడు అపర ప్రవరాఖ్యుడిలా ఉన్నాడు అనుకుంది సుధ అయినా విజయ్ పట్ల ఆమెకు ఆకర్షణ క్షణక్షణానికి పెరిగి పోతోంది అతని నిర్లక్ష్యం దాన్నింకా అధికం చేస్తోంది.



డి. ఎస్. పి. విజయ్

ఇంకా చొరవ తీసుకుంటే అతను అపార్థం చేసుకుంటాడని బయపడు తోందామె

అతను తన తెలివి తేటల్ని గొప్పతనాన్ని గుర్తించటం లేదేమో నన్న తపనతో తన గురించి తను కొంచం ఓవర్‌గా మాట్లాడేస్తోంది

ఇదంతా చాలా విసుగును కలిగిస్తోంది విజయ్‌కి

ఇ ఏ లూకస్ రకరకాలైన బోర్ లను గురించి వర్ణిస్తూ తన గురించి తను ఎక్కువ మాట్లాడుతూ తన ప్రాముఖ్యాన్ని గొప్పతనాన్ని గురించి ఎదటి వ్యక్తి మనని చంపేస్తున్నా మనం చచ్చినట్టు బరించాల్సిందే ఇహ ఆపెయ్యమని మనం అనలేము అంటాడు

అది గుర్తొస్తోందతనికి పనీ పాటూ లేనట్టు ఇలా ఒక అమ్మాయితో కబుర్లాడుతూ ఉల్లాసంగా తిరగటం ఇష్టం లేకపోయినా దాన్ని తను బరించాల్సి రావటం ఇబ్బందిగా ఉంది

ఏకాంతంగా ఉన్నప్పుడు పెళ్ళికాని అందమైన యువతీ యువకుల మద్య జరగాల్సిన సంబాషణ లేవీ తమ మద్య జరగటం లేదు తను ఏదయినా మాట్లాడినా దాన్ని అతను పొడిగించటం లేదు ఈ విషయాన్ని గుర్తించనట్టు నటిస్తోంది సుద పట్టుదల ఆమెలో వివేకాన్ని చంపేస్తోంది

ఇది రాణీగారి స్నానాల గదిట ఇంత పెద్దదా! ఇది బట్టలు మార్చుకునే చోటుట దీనికి తలుపు లేవీ?! ఎలా? అన్న దామె

ఇంత పెద్ద మహల్‌కి ఆమాత్రం స్నానాల గది ఉండటంలో ఆశ్చర్య మేముంది?? ఈ తలుపులు ఊడిపోయి ఉంటాయి లేదా ఆడవాళ్ళ అబ్యంతర మందిరంలోకి మగవాళ్ళకి ప్రవేశ ముండదు గనక తలుపులు లేకున్నా పర్లేదనుకొని ఉండొచ్చు అన్నాడు విజయ్

నా బొంద అనుకుని ఉండొచ్చు! ఇంతకన్నా ఈ మనిషి కింక సరసంగా మాట్లాడటం తెలిసి చావదు ఉక్రోషంగా అనుకుందామె

ఇలా సుద ఎమడిగినా దాంట్లో శ్లేషను గుర్తించటం లేదు విజయ్ చిన్న పిల్ల ప్రశ్నలకు సమాదానా లిచ్చినంత సహజంగా ప్రవర్తిస్తున్నాడు


నడుస్తున్నప్పుడేమో బుజాలు తనకు తగుల్తున్నా పట్టించుకోటం లేదు తనే పక్కకు జరిగి నడుస్తున్నాడు అది చూడ్డం పూర్తయ్యాక తెచ్చిన వేపో కాస్త తిని టీ తాగారు

ఇహ నే వెడతాను ఈ టైంలో ఒకర్ని రమ్మని చెప్పి వచ్చాను వాచీ చూసుకుంటూ లేచాడు విజయ్

ఇంకొంచం సేపుందాం అన్నారు రాజ్యలక్ష్మీ సుద

మీరుండండి నేను రమ్మన్న వాళ్ళను తప్పనిసరిగా కలవాలి

మనం మాత్ర మెందుకింక? వెళ్ళిపోదాం



కొంచెం ముబావంగా ఉన్న సుదను చూసి సారీ! మిమ్మల్ని హర్ట్ చేసినట్టున్నాను అన్నాడు విజయ్

నయం అదయినా గుర్తించారు అంటూ మూతి బిగించుకున్న సుధని చూసి ఇదేమిటీ అమ్మాయి నా మీద అలుగుతుంది? ఎక్కడన్నా స్క్రూలూజయిందా? అనుకున్నా డతను వాళ్ళను తప్పించుకుని ఇంటి కొచ్చాక అమ్మయ్య! ఇంకెప్పుడూ ఇలాంటి మొహమాటాలు పెట్టుకో కూడదు ఆఖరుకు చంద్రావు ఫీలయినా సరే అనుకున్నాడు విజయ్

లాబం లేదు మీరన్నట్టు అతన్ని డైరెక్టుగా అడగటమే మంచిదిలా ఉంది అన్నది రాజ్యలక్ష్మి

నే చెప్పలా? కొందరి విషయంలో కొన్ని కొన్ని సూటవవు అన్నాడు చంద్రావు

ఇంకో సారతను మనకి ఇప్పట్లో దొరికేలా లేడే దిగులుగా అన్నదామె

ఈ సారి అతనింటికి నేనే వెళ్ళి అడుగుతాను అన్నాడతను

అనుకున్నట్టుగానే చంద్రావు ఓ నాలుగయిదు రోజులు పోయాక విజయ్ ఇంటి కెళ్ళాడు

చంద్రావు ప్రపోజల్ విని ఆశ్చర్య పోయాడు విజయ్ సుద ప్రవర్తనకు ఆ చనువుకూ అర్థం ఇప్పుడు బోదపడిం దతనికి మనసంతా చేదుగా మారింది

సారీ చంద్రావు గారూ! నా కసలలాంటి ఉద్దేశ్యం లేదు అన్నాడు తను మర్యాదగా

ఇప్పుడు ఏర్పరుచు కోండి అన్నాడు చంద్రావు నవ్వుతూ

అది సాద్యం కాదు

ఏం?

ఇప్పట్లో వివరాలు చెప్పలేను

ఎవర్నయినా ప్రేమించారా?

విజయ్ మనసులో వైజయంతి మెదిలింది.

ఔను, అన్నాడు బలవంతంగా

అతనికా వివరాలు చెప్పాలని లేదు

ఎవర్ని? అన్నాడు చంద్రావు వదలకుండా

ఆమె ఇక్కడ లేదు

ఎక్కడుంది?

సారీ

పోనీ మీరు ప్రేమిస్తున్నట్టు ఆ అమ్మాయికి తెలుసా?

ఏమో!

ఇదేం ప్రేమ? వన్ వే ట్రాఫిక్కా?

విజయ్‌కి ఏం చెప్పాలో అర్థం కావట ల్లేదు తను చెప్పేది హేతుబద్ధంగా లేకపోతే చంద్రావు బాదపడతాడు తన తిరస్కారానికి సరైన కారణాలు చెప్పాలి అలా చెప్పాలంటే వైజయంతి గురించి చెప్పాలి ఆమె విషయం ఆ వివరాలు ప్రస్తుతం ఇలా బయట పడటం మంచిది కాదు

చంద్రావు గారూ ఇంకా దాని గురించి నేనే ఓ నిర్ణయానికి రాలేదు ఇంక దీని గురించి ప్రశ్నించకండి ప్లీజ్! వేరే ఏదయినా మాట్లాడు కుందాం ఇహ ఈ టాపిక్ వద్దు

మీ ప్రేమ సఫలం కావాలని కోరుకుంటున్నాను

థాంక్స్! అన్నాడు విజయ్

తరవాత సంబాషణ ముందుకు సాగలేదు ఇద్దరిలోనూ ఏదో ఇబ్బంది

చంద్రావులో కనుపిస్తున్న ఆశాబంగం దాన్నతను కప్పి పుచ్చుకోటంలో గల వైఫల్యం విజయ్‌కి తెలుస్తూనే ఉంది గిల్టీగా అనిపిస్తోందతనికి

విజయ్‌కి అర్థ మయిందని చంద్రావుకూ తెలుసు వెంటనే వెళ్ళిపోతే బాగోదని కూర్చున్నా డాయన

హఠాత్తుగా ఇద్దరికీ మాటలు కరువయ్యాయి అయిదు నిమిషాలు గడిచేసరికి అయిదు రోజులు గడిచినంత దీర్ఘంగా అనిపించింది విజయ్‌కి

వస్తాను అంటూ లేచాడు చంద్రావు మళ్ళీ ఆగిపోయి ఇది ఈ సంఘటన యొక్క ప్రబావం మన స్నేహం మీద ఏమాత్రం పడగూడదని నిన్ను కోరుతున్నాను అన్నాడు

ష్యూర్ ష్యూర్! నేనూ అలాగే అనుకుంటున్నాను, చెయ్యి చాపుతూ అన్నాడు విజయ్

ఆ చేతి నందుకుని ఊపి వెళ్ళిపోయాడు చంద్రరావు

చంద్రరావు చెప్పింది విన్న రాజ్యలక్ష్మికి భరించ లేనంత ఆశాభంగం కలిగింది అందులో నుంచి కసీ ఉక్రోషం పుట్టుకొచ్చాయి

ఎవత్తెట ఆ వగలాడి? పేరు చెప్పలేదా? అన్నది అక్కసుగా

అన్యాయంగా మాట్లాడకు అతను మన సుదనే అలా అనొచ్చు

ఓ యబ్బ! ఇంతోటి ఫ్రెండును వెన కేసుకు రావటం కూడానూ! ఎలిచి పిల్లనిస్తామంటే ఇలాగే ఉంటుంది అతగాడికి మాత్రం ఆ అదృష్టం ఉండొద్దూ! పోన్లెండి బోడి! అంతకన్నా రాజాలాంటి సంబంధమే దొరుకుతుంది దానికి ఒద్దు ఒద్దని తెగ నీలిగే వాడిని కట్టుకుని అది మాత్రం ఏం సుఖపడుతుంది అన్నదామె

విజయ్ మొహం కూడా చూడాలని ఎంచటం లేదు సుధకి రాజ్యలక్ష్మికీ అలాగే ఉంది

అతనెప్పుడయినా వస్తే ఎలా పలకరించాలా ఏం జరగనట్లులా ఉండాలా అని మథన పడింది రాజ్యలక్ష్మి కానీ ఆమె కంత శ్రమ కలిగించ లేదు విజయ్ అతనికీ ఎక్కడో ఏదో అడ్డుపడినట్టుగా అనిపిస్తోంది వాళ్ళ మానసిక స్థితిని గుర్తించినట్టు దూరంగానే ఉండి పోయాడు

చంద్రరావు విజయ్ ఎప్పుడయినా బయట కలుసుకుంటే మామూలుగానే మాట్లాడుకునే వారు వాళ్ళ మధ్య తిరిగి ఆ ప్రసక్తి రాలేదు

* * * * * *

హెయిర్స్టైయిల్తో సహా వేషం మార్చుకుని తెల్లని పంచె పొట్టి చేతుల చొక్కా తలకు గుడ్డ కిర్రు చెప్పులతో పల్లెటూరి మోతుబరి రైతులా గోగినేని పల్లెలో బస్సు దిగాడు విజయ్

అంతకు ముందే చేసిన ఎంక్వయిరీ ప్రకారం ఆ ఊర్లో ఉండే సుబ్బరామయ్య అనే రైతు కుటుంబం దక్షిణ యాత్రల నిమిత్తం వెళ్ళింది ఇంకో వారం రోజుల దాకా రాదు

కొత్త మనిషిని ఎగాదిగా చూసి ఎవరింటి కెళ్ళాలి? అన్నా డొకతను కుతూహలంగా

సుబ్బరామయ్య ఇంటికి అన్నాడు విజయ్.

అల్లదిగో ఆ రావి చెట్టు కెదురుగా ఉన్న ఇల్లే వాళ్ళు లేరే యాత్రల్కెళ్ళిను మీ రెవరు?

యాత్రల కెళ్ళారా! అరే నేను చాలా దూరం నుంచొస్తున్నానే ఇప్పుడెలా? ఎప్పుడొస్తారు వాళ్ళు?

ఇంకో నాలు గయిదు రోజుల్లో వచ్చేస్తరు ఏ వూర్నుంచొచ్చిను మీరు?

చీపురుపల్లి నుంచొచ్చాను

శానా దూరమా?

ఔను

మరి ఎనక్కెల్తరా? అంటూ ఉండగా ఇంకోమని షొచ్చాడు అతను రైతులాగా ఉన్నాడు

ఏమిటి? అన్నాడు

సుబ్బరామయ్యింటి కొచ్చిన్రంట శానాదూరం నుంచొచ్చిన్రంట అంటున్నా డిందాకటతను

సుబ్బరామయ్య ఏమవుతాడు? అన్నాడా రైతు

ఆయన భార్య నాకు అక్క అవుతుంది అన్నాడు విజయ్

ఆవిడ పుట్టింటి వాళ్ళు చాలా దూరంలో ఉన్నారని చెప్పేదావిడ ఎక్కువగా ఎవరూ వచ్చేవారు కాదు రాక రాక మీరొచ్చేసరికి వాళ్ళు లేకుండా పోయారే అనినొచ్చుకుంటూ ఓ పని చెయ్యండి వాళ్ళెలాగా నాలుగయిదు రోజుల్లో రానే వస్తారు ఈ భాగ్యానికి మళ్ళా వెనక్కెళ్ళట మెందుకు? వాళ్ళ కొట్టం తాళం చెవి వాళ్ళ పాలేరు దగ్గరుంది కొట్టం శుభ్రంగానే ఉంటుంది నేను మంచం పరుపు పంపిస్తాను మీరు అందులో ఉండండి వాళ్ళొచ్చేదాకా భోజనం మా ఇంటి నుంచి పంపిస్తాను వాళ్ళొచ్చిందాకా ఇక్కడే ఉండండి అన్నాడతను

విజయ్కి కావలసింది కూడా అదే



శ్రీ శసివికాలు గణేశ్వరుడు

నాటి రాయల రోజులలో హంపీలోని హేమ కూటాద్రిపై శోభించిన శసి వికాలు గణేశ్వరుడు

ఆవ గింజ రూపములో నున్న పెద్దశిల శిల్పి సునిశిత నైపుణ్యతతో సుందర శిల్పంగా మారి గింజ గణేశ్వరుడని కూడా ప్రజలచే ప్రీతిగా పూజింపబడింది ఈ శిల్పం ఎత్తు సుమారు 2 5 మీటర్లు

సుందరమయిన దంతాన్ని తొండాన్ని విరిచేసినా వినాశకుల్ని శపించక శ్లాఘనీయుడైన సార్థకుడు శ్రీ శసివికాలు గణేశ్వరుడు


ఈఆలయ మండపములోనే సుమారు 4 5 మీటర్లు ఎత్తుతో కడలి కాలు గణేశ్వరుని శిల్పం కూడా పర్యాటకుల నలరిస్తుంది

నాటికీ నేటికీ జంట వినాయకులు గా హంపీ క్షేత్రంలో పూజలందుకుంటున్నారీ శసి వికాలు - కడలి కాలు వినాయకులు

—నెడమర్తి ఆదిలక్ష్మీ ప్రసాద్

"నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతిగా హెచ్.ఎం.టి. చేతి గడియారం పొందిన వ్యాసం

గురుదేవో మహేశ్వరః



"గురుఃబ్రహ్మ గురుఃవిష్ణుః గురుదేవో మహేశ్వరః గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః ఎంత చక్కని శ్లోకం అవతార పురుషుడైన శ్రీరాముడు సహితం ఈవిదంగా గురుప్రార్థన చేసే శిష్ట రక్షణ, దుష్ట శిక్షణకోసం తన బాణ ప్రయోగం చేయటం జరిగిందని పురాణాలు చెప్తున్నాయి

నేను టెన్త్ క్లాసు చదువుతున్నప్పుడు ఒక మాష్టారు దగ్గరకి ప్రైవేట్‌కి వెళ్ళటం జరిగింది. ఆయన ఇంగ్లీషు గ్రామరు, లెక్కలు ఇంకెంత బాగా అర్థమయ్యేలా చెప్పారో చెప్పలేం మనిషి చాలా నిరాడంబరి చక్కని విడమర్చి చెప్పగల సామర్థ్యం, విషయంపట్ల విద్యార్థులకు చక్కని ఆసక్తి కల్గేలా చెయ్యడం, ఏ పాఠ్యాంశాన్ని తీసుకున్నా విద్యార్థులు పరిసరాలను మర్చిపోయి పాఠంయందే నిమగ్నులు అయ్యేలా చేయటం, ప్రతీ విద్యార్థీ తను చెప్పేది చక్కగా అర్థంచేసుకుంటున్నాడా లేదా అనేది ఎంతో ఓపికతో గమనించడం ఆయనలో వున్న అత్యుత్తమ ఉపాధ్యాయలక్షణాలు. ఆయన శిక్షణలో సాదారణంగా ఎవరూ వెనుకబడటం జరిగేదికాదు పైగా సంవత్సరం ఆఖరులో మంచి ఫలితాలు కలిగేవి ఆయన బోదించే తీరు విని, ఆయన శిక్షణలో చదువుకోవాలనేవారి సంఖ్య మరీ పెరిగేది. ఎదో మంది పెరిగారుకదా అని ధనార్జనే ముఖ్యంగా ఆయన ఎప్పుడూ భావించలేదు. "పరీక్షలలో అందరూ ఉత్తీర్ణులు కావాలి. తమకోసం ఎంతో శ్రమపడుతున్న తల్లి తండ్రుల ఆశలు నెరవేర్చాలి అంటారాయన." పరీక్షల ముందర విద్యార్థులకోసమే వారికి శిక్షణ ఇవ్వడానికి ఇంకెంతో సమయం కేటాయించేవారు 'విద్యే' కాకుండా ఆయన దగ్గరనుంచి నేర్చుకొనతగ్గ విషయాలు కోకొల్లలు ఎంతో సామాన్యమైన జీవితం గడపటం, మితాహారం తీసుకోవడం, ఆరోగ్య సూత్రాలను పాటించటం అంటే ఆయన రోజూ సాయంత్రమయ్యేసరికి ఊళ్ళోని అన్ని దేవాలయాలకు చకచకా కాలినడకన బయలుదేరేవారు వాహ్యాళి ఆరోగ్యానికి ఎంత మంచిదో చెప్పడం కాదు, ఆయన చేసి చూపించేవారు ఖాళీ సమయంలో ది హిందూ" ఇంగ్లీషు పేపరుకి చక్కటి ఇంగ్లిషులో ఆర్టికల్స్ వ్రాసి పంపేవారు తనకు నచ్చనివిషయాన్ని ఖచ్చితంగా బయలుపరచేవారు

ఇలా నా కత్యంత గౌరవనీయులైన నాకునచ్చిన వ్యక్తి గురించి చెప్పడమంటే నా కలం ఎన్ని పేజీలనైనా నింపేలావుంది ఇంతకీ మీకు ఆ ఆదర్శమూర్తి పేరు చెప్పలేదుకదూ! ఆయనే - కూచిమంచి సత్యానందంగారు కోనసీమ (అమలాపురం) నివాసి, అజన్మ బ్రహ్మచారి ఇప్పటికీ నాకు అక్కడికి వెళ్ళినపుడు ఒక్కసారి వెళ్ళి మాష్టర్ని చూసిరావాలన్పిస్తుంది ఆయనకి ఎంత ఆనందం - 'చూడాలని వచ్చావామ్మా' అంటూ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తారు ఎప్పుడూ ఒకే ఆదరణ టెన్త్‌క్లాసులో ఆయన దగ్గరపొందిన శిక్షణే నన్ను ఈనాడు ఎమ్ ఎ వరకూ చదువుకునేలా చేసింది

మాష్టారు పెద్దవారు అయ్యారు ఒకనాటి ఆయన విద్యార్థినిగా భగవంతుణ్ణి నేను కోరుకొనేది ఆయన ఆరోగ్యవంతంగా ఉంటూ, ప్రశాంతంగా తమ జీవితం గడపాలని

—వసంత.

డి.ఎస్.పి. విజయ్

బోజనం నేను హోటల్లో చేస్తాను అన్నాడు మొహమాటంగా

అలా ఒద్దు వాళ్ళ బర్రెల పాలన్నీ మేమే వాడుకుంటున్నాం మరేం పర్లేదు మాకు ఒద్దు ఎందుకాయిలే అన్నా నాల్రోజులు ఒక్క మనిషికి అన్నం పెట్టనంత మాత్రాన మాకేం తరిగి పోదు రండి సుబ్బరామయ్య పాలేరుకు చెపుతాను అంటూ విజయ్ చేతిలో లగేజ్ అందుకున్నాడతను తన పేరు మల్లయ్య అని చెప్పాడు దార్లో

సుబ్బరామయ్య ఇంటి ముందు ఆగి రాముడూ అని పిలిచాడు మల్లయ్య

ఎందయ్యా? అంటూ వచ్చాడు రాముడు

ఈయన మీ అమ్మగారి తమ్ముడు వాళ్ళొచ్చిందాకా కొట్టంలో ఉంటారు మా ఇంటి దగ్గరి కెళ్ళి మంచం పరుపూ పట్రా అన్నాడు మల్లయ్య

రండి బాబూ అంటూ కొట్టం తలుపుతీసి, మంచం పరుపూ తెచ్చి వేశాడు రాముడు బల్లమీద మర చెంబుతో నీళ్ళు గ్లాసు పెట్టాడు

చుట్టూ చూశాడు విజయ్ పేరుకు కొట్టమైనా పరిశుభ్రంగా ఉన్నదా గుడిశ ఒక వేపు పలుపులూ పారలూ లాంటి వ్యవసాయ సామగ్రి ఆ పక్కన రెండు బెంచీలు కొట్టం మద్యలో ఒడ్లు దంచుకునే గుంటా ఓ మూల రెండు రోకళ్ళు ఓ బస్తా తవుడు ఉన్నాయి

రెండో పక్క మంచం వాల్చి పరుపు వేసి దుప్పటీ పరిచాడు రాముడు

కాసేపు ఆ మాటా ఈ మాటా మాట్లాడి ఏం కావాలన్నా మొహమాట పడకుండా అడగమని చెప్పి వెళ్ళిపోయాడు మల్లయ్య

ఇంతవరకూ సవ్యంగానే జరిగింది అర్థాంతరంగా సుబ్బరామయ్య కుటుంబం పూర్తుంచి వచ్చేసినా తన ప్లానంతా ధ్వంసమయి పోతుంది ఇప్పట్నుంచీ ప్రతిక్షణం తనకు విలువయినదే

తను ఇంద్రాపూర్‌లో లేని సంగతి రంగారావు పసి గట్టే ఉంటాడు తను ఇలా వస్తున్నట్టు తమ వాళ్ళెవరికీ కూడా తెలీదు పోలీస్ మీట్‌కి వెడుతున్నానని చెప్పి దారిలో ట్రైన్ దిగి ఇలా వచ్చేశాడు

తను లేడని రంగారావు కాస్త నిర్లక్ష్యంగా ఉంటాడు తెల్లారి ఊర్లో కెళ్ళి గడీ గురించిన వివరాలు సేకరించా డతను


రంగారావు దొర వెళ్ళిపోయాక గడీలో అట్టే సందడి లేదు ఎప్పుడయినా ఆయ నొచ్చినప్పుడే అది కాస్త కళకళలాడు తుంటుంది ఆయన వ్యవహారాలన్నీ మానేజరు బాబు చూస్తుంటాడు ఆయన బార్య చచ్చిపోయాక ఇహ రెండో పెళ్ళి చేసుకోకుండా గడీలో నే ఉంటున్నాడు ఇప్పుడా గడీలో ఎక్కువ మంది జనం లేరు వాచ్‌మన్ ఇద్దరు నౌకర్లు వంటవాడు తోటమాలి మాలి కుటుంబం ఉంటున్నారంతే అక్కడి వాళ్ళు చెప్పిన వన్నీ విన్నాడు ఆ వివరాలన్నీ మనసులో ముద్రించు కున్నాడు విజయ్ వాళ్ళచేత ఎక్కువగా గడీ విషయాలు రంగారావు విషయాలే మాట్లాడించాడు ఎక్కడా ఏదీ అనుమానాస్పదంగా లేదు

అయినా అతనికి నిరుత్సాహంగా లేదు రంగారావు అంత తేలికగా ఎవరికీ దొరకడని తెలుసతనికి

ఆ రాత్రే తన కార్యక్రమం మొదలెట్టాలని నిర్ణయించు కున్నాడు

(ఇంకావుంది)

ఇపుడు చిన్న చిన్న మొత్తాలలో పదార్థాలను
పిండి చేయటం సులువైంది ...



అంజలి® మిక్సీ ప్లస్

రెండు బ్లేడ్ల పద్ధతి వల్ల ఇంకా మెత్తగా వేగంగా పిండి చేయడానికి వీలయింది !

విశిష్టమైన డబుల్ బ్లేడ్ల పద్ధతి

విశిష్టమైన రెండు బ్లేడ్ల పద్ధతిలో ఈ అంజలీ మిక్సీ ప్లస్ రూపొందించ బడింది ఇతర మిక్సర్ అటాచ్‌మెంట్ల కన్న మరో రెండు అదనంగా ఉన్నాయి అంటే, మీ మసాలాలను, చట్నీలను మెత్తటి పొడర్లు గాను, చాలా మెత్తనైన పిండి గాను, అతిస్వల్ప కాలంలో చేయడానికి పదునైన 4 అంచులు ఉన్నాయన్న మాట

దృఢమైన స్టెయిన్‌లెస్ స్టీల్

అంజలి మిక్సీ ప్లస్, ధృఢమైన స్టెయిన్‌లెస్ స్టీల్‌తోను, పగలకుండా చిరకాలం ఉండే మూతలతోను కట్టుదిట్టంగా తయారు చేయ బడింది మంచి పొజిషన్లలో అమర్చబడిన ఉబ్బెత్తుగా ఉండే రెండు మూతలు గట్టిగా బిగిసి, పదార్థాలు కారకుండ నిరోధిస్తాయి



2 మోడల్స్ నుండి
ఎంచుకోండి

భారతదేశంలో 140 కన్న ఎక్కువ వంట పరికరాల తయారీదార్ల నుండి.

ANJALI® MIXI PLUS

(మిక్సర్ అటాచ్‌మెంట్)
ప్రసిద్ధి చెందిన అన్ని మిక్సీలకు అమరుతుంది.

ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదార్లు
Mahavir Enterprises
కాంచన జంగ కాంప్లెక్స్, కింగ్ కోఠీ,
హైదరాబాదు-500 001, టెలిఫోన్ 231198/235856

రెండు బ్లేడ్లు – రెట్టింపు పనితనం

associated/ME/87

"ఈ తప్పు మీరూ చేస్తున్నారా!"

విన్నకోట సుశీలాదేవి

"సీతా' మీ మావయ్యగారు వూరు వెళ్ళి నిన్నటికి నెల అయింది కదూ' అంది కామాక్షమ్మ'

సాయంకాలపు ఎండ కొబ్బరి ఆకుల సందుల్లో నుండి ఆమె ముఖం మీద పడి పచ్చని ఆమె ముఖానికి ఎరుపు రంగుని పూస్తోంది'

వరండా మెట్ల మీద కూర్చుని పూలు కడుతున్న సీత అత్తగారి మాటలు విని తలెత్తి చూసింది'

వెళ్లాక ఒక వుత్తరమైనా రాయలేదు చూశావా? నిష్ఠూరంగా అందావిడ మళ్లా'

సీతకా మాటలు కొత్తగా విన్పించాయి' ఆ మాటలు అన్నది నిజంగా తన అత్తగారా' కాదా' అన్నట్లు ఆశ్చర్యంగా ఆవిడ వేపు చూడసాగింది'

అత్తగారు రోజూ మధ్యాహ్నం వేళ వరండాలో కూర్చోడానికిగల కారణం ఏమిటో సీతకి ఇప్పుడు అర్థమైంది' మావగారి దగ్గర నుండి వుత్తరం వస్తుందేమోనని పోస్టుమెన్ కోసం నిరీక్షణ అన్న మాట

పోనీ' మీరు రాయొచ్చుగా' అంది సీత'

ఆ మాట వినగానే కామాక్షమ్మ ముఖం వెల వెలబోయింది తడబడుతూ నేనూ' అబ్బే' ఏం బాగుంటుంది' అంది'

సీత ఏదో అనబోయింది'

ఇంతలో భర్త రాజారావు లోపలి నుంచి సీతా' అని పిలవడంతో చేస్తున్న పని ఆపి సీత లోపలకు వెళ్లింది'

కామాక్షమ్మ అలాగే చెక్కిట చేతిని చేర్చి ఆలోచిస్తూ కూర్చుంది'

ఎదురుగా జామ చెట్టుకొమ్మ మీద చిలుకలు రెండు ప్రక్క ప్రక్కన కూర్చుని ముక్కులు పొడుచుకుంటున్నాయి

ఎక్కడి నుండో రెండు ఉడుతలు రెండు ప్రక్కల నుండి హడావుడిగా వచ్చి దగ్గర చేరి క్షణంసేపు పలకరించుకుని తిరిగి చెరో వేపు వెళ్లిపోయాయి'

వాటిని చూస్తోంటే ఆమెకు భర్త గుర్తుకు వచ్చాడు'

నెల రోజుల క్రితం భర్త పెద్ద కొడుకు వెంట హైద్రాబాద్ వెడుతూ ఏదో చెప్పాలని తన దగ్గరకు వచ్చాడు'

కొడుకు వెంట వెడుతున్నాననే ఆనందం ఆయన ముఖంలో కనబడలేదు' చాలా వాడిపోయి వుంది'

కామాక్షీ' వెడుతున్నా' అతి కష్టం మీద ఆ మాట మాత్రం అని వూరుకున్నారు'

ఆ గొంతులోని బాధకు తను త్రుళ్ళిపడింది'

అదేమిటి' అలా వున్నారు? అంది' ఆయన దానికి సమాధానం చెప్పేలోగానే పెద్ద కొడుకు వచ్చి నాన్నా' రండి త్వరగా రిక్షావాడు గొడవ చేస్తున్నాడు' అంటూ తొందర చేశాడు'

ఆయన తనతో చెప్పాలనుకున్న ఆ మాటేదో చెప్పకుండానే వెళ్ళిపోయారు'

ఆయన వెడుతున్నప్పటి ఆ రూపం ఇంకా తన కళ్ల ముందు మెదులుతూనే వుంది'

కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి' కాళ్ళు తడబడి పోతున్నాయి' జంట వీడిన ఒంటరి పక్షిలా బాధగా-బరువుగా వెళ్ళిపోయారు'

ఆయన వెళ్ళినప్పటి నుండీ తనకేం తోచడం లేదు'మనసులో ఏదో దిగులు ఎడారిలో ఒంటరిగా నిల్చున్నట్లుంది తన పరిస్థితి'

తన మనసులోని బాధ ఎవరికీ చెప్పుకోలేనిది' చెప్పినా నమ్మరు' తనని నవ్వులపాలు చేస్తారు'

ఏం చేయాలి' ఈ దిగులు తీరే దారే లేదా? కామాక్షి చింతించసాగింది'

నానమ్మా' ఇలా చీకట్లో కూర్చున్నావే' అంటూ మనవడు వచ్చాడు'

మనవడి మాటలతో కామాక్షమ్మ ఆలోచనల నుండి బయట పడింది'

నానమ్మా' లోపలకు రా' ఇక్కడ చలిగా వుంది' ఆమె చేతిని పట్టి లాగాడు'

కామాక్షమ్మ లేచి వాడి వెంట లోపలకు నడిచింది'

* * *

ఏవండీ' ఈ మధ్య మీ అమ్మగారిలో చాలా మార్పు వచ్చింది గమనించారా' ఆ రాత్రి సీత భర్తని అడిగింది'

అవును చాలా వుత్సాహంగా వుంటోంది'

మీకు చత్వారం బాగా వచ్చినట్లుంది' ముందు కళ్ల డాక్టరు దగ్గరకు వెళ్లి పరీక్ష చేయించుకోండి అంది చిరుహాసంతో'

నాకేం' బాగానే వున్నాగా

మీకు కాదు' మీ కళ్లకు బాగా లేదు' లేకపోతే ఎమిటండీ' ఆవిడ పుట్టెడు దిగులుతో రోజు రోజుకీ కృశించిపోతున్నారు' అంది

పడుకున్న వాడల్లా ఆ మాటతో లేచి కూర్చున్నాడు రాజారావు'

అమ్మ దిగులుగా వుందా' అదంతా ... ఏము ...తా'

కాదు స్వామీ' ఆమెగారు ఈ మధ్య సరిగ్గా భోజనం చేయడం లేదు' నిద్ర కూడా పోవడం లేదు తెలుసా'

ఒంట్లో బాగాలేదేమో' కాస్త కనుక్కోపోయావా?

ఒంట్లో కాదు' మనసులో

అంటే'

ఆవిడ బాధంతా మావగారి కోసం నవ్వుతూ అంది'

రాజారావు విసుక్కున్నాడు' చాల్లే' పెద్ద వాళ్ళ గురించి ఆ వేళాకోళం ఏమిటి?

సీత సీరియస్ అయిపోతూ నిజమే చెప్తున్నానండీ' ఆవిడ రోజూ పోస్టుమేన్ కోసం ఎదురు చూస్తున్నారు

అన్నయ్య ఉత్తరం రాయలేదని చూస్తోందేమో'

కాదు మావగారి వుత్తరం కోసం అంటూ సాయంత్రం ఆవిడకూ తనకూ జరిగిన సంభాషణని వివరించింది'

రాజారావు విస్తుపోయాడు'

నిజమేనా నువ్వు చెప్పేది?

సీత నొచ్చుకుంటూ ఇందులో అబద్ధం చెప్పాల్సిందేముంది? నా పిల్లల తోడు నిజమే అంది'

రాజారావు ఆలోచనలో మునిగిపోయాడు' సీత చెప్పిన విషయాలు అతనికి చాలా కొత్తగ వున్నాయి' ఎలా నమ్మాలో తెలీడం లేదు'

ఆవిడ మావగారిని విడిచి వుండలేకపోతున్నారు' ఆమెని కూడా హైద్రాబాద్ పంపకూడదూ అంది'

సీతా' నీకు తెలీదు' నేనూ అన్నయ్య చాలా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాం'

ఏం ఆలోచించారు'

చెప్తాను'

రాజారావు చెప్పసాగాడు'

* * *

సీతా' నాన్నగారు ఒక ప్రైవేటు కంపెనీలో సూపర్నెంటుగా చేసేవారు' కొద్ది పొలం స్వంత ఇల్లు వుండటంతో సంసారం ఏ కొరతా లేకుండా సజావుగా సాగిపోయేది'

మేం ముగ్గురం' నాకొక అన్నయ్య ఒక చెల్లెలు' మాకు ఇంట్లో ఏ లోటూ వుండేది కాదు' కానీ ఇంటి వాతావరణమే బాగుండేది కాదు' నాన్నగారు అమ్మ

ప్రతి చిన్న విషయానికీ వాదించుకునేవారు' ఒక్క క్షణం వారికి పడేది కాదు' సాధింపులు ఘర్షణ మేం పెద్ద వాళ్లమవుతున్న కొద్దీ విబేదాలు ఇంకా ఎక్కువయ్యాయి

వాళ్ళు అన్నేళ్ళు ఒకే గూటి క్రింద కలిసి ఎలా కాపురం చేశారా అన్పించేది మాకు'

రోజూ ఇంట్లో వండాల్సిన కూర దగ్గర నుంది మా చదువుల వరకూ అన్నిటిలోనూ ఘర్షణతే' వాదోపవాదాతే' వుదాహరణకు నీకో సంఘటన గూర్చి చెప్తా' మా ఇంట్లో నిమ్మ చెట్టు వుండేది' కొంత కాలం బాగా కాయలు కాసింది' ఆ తర్వాత ఎందుకనో ఎండిపోయింది' ఒక రోజు నాన్నగారు ఆ మొక్కను కొట్టేయడానికి నిర్ణయించి పనివాళ్లను పిలిచారు' అది చూసి అమ్మ వెంటనే కొట్టడానికి వీల్లేదని చెప్పింది ఎండిపోయింది కదా ఇంకెందుకు దిష్టి బొమ్మలా అంటారు నాన్నగారు ఎండిన మొక్కయినా మళ్లా చిగురిస్తుంద ని అమ్మ వాదన

ఇలా ఇద్దరూ గంటసేపు వాదించుకున్నారు' చివరకు చెట్టు కొమ్మ లు నరికి మొదలు వుంచారు. దొడ్లో ఇప్పటికీ వుంది నువ్వు చూసే వుంటావు అది ఇప్పటికీ చిగర్చలేదు

లాటివి రోజు మొత్తంలో ఎన్నో' ఒకళ్లకు వ్యతిరేకంగా చేస్తే మరొకరికి కోపం వచ్చేది'

నాన్నగారు టీ పెట్టమని అడిగితే అమ్మ కాఫీ ఇచ్చేది' నాన్నగారు గ్లాసు నేలకేసి కొట్టి వెళ్లిపోయే వారు' ఆ తర్వాత పెద్ద గొడవ జరిగేది

అమ్మ కూరలు తెమ్మని చెప్తే నాన్నగారు సంచీనే మర్చిపోయి వచ్చేవారు

ఇటువంటి ఇంటి వాతావరణం మాకు చాలా విసుగు కల్గిస్తుండేది' ఇంట్లోకంటే స్నేహితుల ఇళ్లల్లో గడిపేవాళ్లం'

సంవత్సరాలు దొర్లిపోయాయి' మేం పెరిగి పెద్దవాళ్లమయ్యాం' వుద్యోగస్తులం కూడా అయినా చెల్లెలి పెళ్లయింది' మాకూ పెళ్లిళ్లయ్యాయి' నాన్నగారు ఏడాది క్రింద రిటైరయ్యారు కదా' అప్పుడే నేనూ అన్నయ్య కలిసి ఒక నిర్ణయం తీసుకున్నాం'

ఇన్నాళ్ళూ అమ్మా నాన్నల జీవితం ఎంతో దుర్భరంగా గడిచింది' ఇద్దరికీ మనశ్శాంతి లేదు' ఇకనైనా వారిని మనం సుఖపెట్టాలి అన్నాను

ఎలా? అన్నాడు అన్నయ్య'

ఏవుంది' అమ్మని నా దగ్గర వుంచుకుంటాను' నాన్నగారిని నువ్వు తీసుకెళ్ళు' ఇప్పుడైనా ప్రశాంతంగా జీవిస్తారు వాళ్ళు

అన్నయ్య అంగీకరించాడు' మర్నాడే నాన్నగారిని తీసుకుని అన్నయ్య వెళ్లిపోయాడు' అమ్మ ఇక్కడ వుండిపోయింది అని చెప్పి



'సీతా ఈ జీవిత చరమ దశలోనైనా వాళ్ళు హాయిగా వుండాలని నేనూ- అన్నయ్యా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నాం'' అన్నాడు రాజారావు!

మీ అమ్మగారు ఆయన వెళ్లాక రెండు- మూడు రోజులు బాగానే వున్నారు! ఆ తర్వాత మారిపోయారు! మనసులో ఎందుకో తీవ్రంగా బాధపడుతున్నట్లు తోస్తోంది '' అంది సీత!

రాజారావు తేలిగ్గానవ్వేస్తూ- ''మరేం లేదులే! ప్రతి క్షణం మా నాన్నతో పోట్లాడటం ఆవిడకు అలవాటయిపోయింది కదా! ఇప్పుడలా ఎవరూ

''ఈ తప్పు మీరూ చేస్తున్నారా!''

పోట్లాడే వాళ్ళు లేక ఆవిడకు దిగులుగా వుందేమో?'' అన్నాడు!

'అంతేనంటారా!''

నీకూ తెలుసుగా వాళ్లిలా కలహించుకునే వాళ్లో! కొద్ది రోజులు పోతే అమ్మ తిరిగి మామూలు మనిషయిపోతుంది!

సరే! కానివ్వండి అదీ చూద్దాం! అని సంభాషణ ముగించింది సీత!

*

మరో వారం గడిచింది...

కామాక్షమ్మ మరింత చిక్కిపోయింది! ఒంటరితనం- దిగులు- ఇంకాస్త ఎక్కువయ్యాయి!

సీత ఆమెనే జాగ్రత్తగా గమనించసాగింది! ఒకరోజు ఉదయం సీత నిద్ర లేచేసరికి ఆమె కనబడలేదు!

రోజూ ఆవిడ అప్పటికే స్నానం ముగించి తులసికోట దగ్గర పూజ చేస్తూ వుండేవారు!

సీత ఇల్లంతా వెతికింది ఆమె జాడ లేదు! కంగారుపడుతూ భర్తను లేపింది!

సీత చెప్పిన విషయం విని ఆయన కూడా గాబరాపడిపోయాడు! షాక్‌లా తగిలిందా వార్త! కర్తవ్య విమూఢునిలా తల పట్టుకుని కుర్చీలో కూలబడ్డాడు!

''అదేమిటండీ! అలా స్థిమితంగా కూర్చున్నారు! వెళ్లి వెతకండి,'' తొందర చేసింది సీత!

''ఎక్కడని వెదికేది?''

''లేకపోతే వెళ్లి పోలీసు రిపోర్టివ్వండి. ''

వెంటనే వెళ్లడానికి తటపటాయించాడు ''ఆవిడ ఎందుకు వెళ్లిపోయిందంటే ఏం చెప్పాలి? పోలీసులతో వ్యవహారం ఒక పట్టాన తేలదు- ప్రశ్నలతో చంపుకు తింటారు అనుకుని వూరుకున్నాడు!

అతనికి తన చిన్ననాటి రోజులు గుర్తుకొస్తున్నాయి! తల్లీ- తండ్రీ పరస్పరం కలహించుకున్నా- పిల్లలంటే పంచప్రాణాలు తమని ఎంతో గారాబంగా చూసేవారు! ముఖ్యంగా అమ్మకి తనంటే ఎంతో ప్రేమ! తనొక్క క్షణం స్కూలు నుండి రావడం ఆలస్యమైతే కంగారు పడిపోయేది! ప్రేమగా గోరుముద్దలు తినిపించేది ఇంకా ఎన్నెన్నో గతంలోని తల్లితోడి అపురూపమైన అనుభవాలు ఎన్నో- ఎన్నెన్నో గుర్తుకొస్తున్నాయి! అమ్మ ఒకవేళ చనిపోలేదు కదా ఆ ఆలోచనతో- రాజారావు కళ్ల వెంట నీళ్ళు జారి షర్టు తడిసిపోసాగింది!

''నాన్నా! మామ్మ ఏదీ! వూరు వెళ్లిపోయిందా? నన్ను కూడా వూరు పంపించవూ?'' కళ్ళు నులుముకుంటూ వచ్చాడు కొడుకు

మనవడు రోజూ నాన్నమ్మ పక్కలోనే పడుకుంటాడు! కొడుకు మాటలు విని వాడిని దగ్గరకు తీసుకున్నాడు రాజారావు!

''బాబూ! మామ్మ వూరెళ్లిందని ఎవరు చెప్పారు?'' అనడిగాడు బుజ్జగిస్తూ!

''మరే! మామ్మ నన్ను రాత్రి లేపింది! అప్పుడు అన్నది కదా '' 'నానీ! నేను వూరు వెడుతున్నాను! ఎవరితోనూ చెప్పకు తలుపేసుకో!' అని చెప్పి సంచీ తీసుకుని వూరు వెళ్లిపోయింది. నేను వస్తానని ఏడిస్తే, 'మీ నాన్న తర్వాత తీసుకొస్తాడు. అని చెప్పింది నాన్నా! మామ్మ దగ్గరకు నన్ను తీసుకెళ్లవూ .'' నాలుగేళ్ల నానిగాడు ఒక్కొక్క మాట మెల్లగా, స్పష్టంగా చెప్పసాగాడు!

పైవారమే ప్రారంభం!

కొత్త శీర్షిక

చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వైద్య సలహాలు

చింతలూరు ఫార్మశీ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకి ఆరోగ్య సంబంధమైన సమస్యలపై ప్రసిద్ధ ఆయుర్వేద ఔషధాల తయారీ సంస్థ చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వైద్య నిపుణులు సమాధానాలు ఇస్తారు పాఠకులు తమ ప్రశ్నలని "చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వైద్య సలహాలు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003 అనే చిరునామాకి ఈ కింద ఇచ్చిన కూపన్ జతపరిచి పంపవచ్చును ఒక కూపన్‌తో ఒక ప్రశ్నని మాత్రమే పంపాలి

కూపన్

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

చింతలూరు ఫార్మశీ

చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి

వైద్య సలహాలు

ప్రశ్న

పంపినవారి పేరు

పూర్తి చిరునామా

"నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతిగా హెచ్.ఎం.టి. చేతి గడియారం పొందిన వ్యాసం

శ్రీమతి కొరజాన్ అక్వినో



'మహిళలు చేపట్టిన ఏకార్యం అయినా సాఫల్యం కాకమానదు' అన్నారు కందుకూరి శ్రీమతి కొరజాన్ అక్వినో విషయంలో ఆ మాటలు అక్షర సత్యాలనటంలో ఎంతమాత్రం సందేహం లేదు ఆమె చేపట్టిన కార్యానికి, ఆమె విజయానికి కారణమైన ప్రజాప్రభంజనం నియంతలకు నిజమైన గుణపాఠం నేర్పింది ప్రజాసామ్యం అంటే అర్థం చెప్పింది ఇరవై ఏండ్లు ఏక చక్రాదిపత్యం వహించిన నియంత పెర్డినాండ్ మార్కోస్‌ను వెన్నంటి తరిమింది అది ఏ ఒక్కరి విజయం కాకపోవచ్చు, కాని ఆ విజయం శ్రీమతి అక్వినో సారద్యానిదే అని ఘంటా పదంగా చెప్పవచ్చు

శ్రీమతి అక్వినో. ఒక నియంతను ఎదుర్కొనటానికి కారణం ఉరకలు వేసే ఉద్రే ంగాని ఊడుకరక్తం గాని కానేకాదు ఆమె చేపట్టిన కార్యం అతి క్లిష్ట మైనదే అయినా ఆమెకు గల విచక్షణా జ్ఞానం సునిశిత పరిశీలనా శక్తి, పరిస్థితుల పట్ల అవగాహన దృడంగా ఆమె ముందడుగు వేయటానికి దోహదం చేసాయి మార్కోస్ నియంతృత్వానికి బలైనది ఆమె భర్త బెనిగ్నో అక్వినో ఒక్కరేకాదు కొన్ని వందల మంది కావచ్చునన్న నిజాన్ని ఆమె గ్రహించారు గాందేయవాది అయిన బెనిగ్నో ఒకరై 'మార్కోస్'కు ఎదురు నిలిచి , పొందిన ఫలిత మేమిటో, ఆమెమరచి పోలేదు సాంప్రదాయ బద్ధమైన, ఉత్తమ ఇల్లాలిగా, జీవితాంతం మిగిలి పోవాలనుకున్న 'అక్వినో' భర్తను కోల్పోయి, నిరాశతో దుఃఖాన్ని ఆశ్రయించలేదు ఆయన చేపట్టిన కార్యం, తాను పూర్తి చేయటమే ఇల్లాలిగా తన బాద్యతని బావించారు సాదించారు ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పారు

శ్రీమతి కొరజాన్ అక్వినో పిలిప్పైన్స్ ప్రజల పూర్తి అంగీకారంతో, ఎన్నుకోబడ్డ నిజమైన ప్రజాప్రతినిధి 1986 ఫిబ్రవరి 25వ తారీఖున, ఆమె 52 ఏండ్ల వయసులో, ఆదేశాద్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు ఒకప్పటి సామాన్య పౌరురాలిగా ఆమెకు ప్రజల కష్టనష్టాలన్నీ అవగతమే కనుక ఆమె ఎప్పటికీ ఆ ప్రజల ప్రియతమ నాయకురాలిగా నిలిచి పోతారు

–ఆచంట విజయలక్ష్మి

అది విని రాజారావు తెల్లబోయాడు'

నాన్నా' నేనూ మామ్మ దగ్గరకు వెడతా గునుస్తూ కళ్ళు నులుముకోసాగాడు'

రాజారావుకు చప్పున ఎదో స్ఫురించింది' సీతా' నా షర్టు ఎదీ' అని సిత ఇచ్చిన షర్టు గబ గబా తొడుక్కుని స్కూటర్ మీద రైలు స్టేషన్‌కి వెళ్లాడు ప్లాట్‌పారమ్ అంతా కలయచూశాడు'

ఒక చోట అతని చూపు ఆగిపోయింది' అతను వూహించినట్లుగానే జరిగింది'

శీతాకాలపు మంచు తెరలు ఇంకా పూర్తిగా విచ్చుకోకపోవడంతో అంతా మసక చీకటిగానే వుంది' ఆ మంచు తెరల మద్య సన్నటి వెలుగుల్లో దూరంగా ఒక సిమెంటు బెంచీ మీద ఇద్దరు వ్యక్తులు దగ్గరగా కూర్చుని కన్పించారు'

రాజారావు గబ గబా వాళ్ల దగ్గరకు వెళ్లాడు'

అమ్మా' నాన్నగారూ'

వాళ్ళు తలెత్తారు' రాజారావుని చూసి నిర్విణ్ణులయ్యారు'

పదండి ఇంటికి వెడ దాం' ఇద్దరినీ లేవదీశాడు'

పట్టుబడిన దొంగల్లా ఇద్దరూ అతని వెంట నడిచాఋ

*   *   *

రాజారావు అన్నగారికి టిలిగ్రాం ఇచ్చాడు

తండ్రి కన్పించక కంగారు పడుతున్న అన్నగారు తమ్ముడి టిలిగ్రాం' చూసుకుని వూరట చెందాడు' వెంటనే బయలుదేరి వచ్చేశాడు'

కొడుకులు తమని ప్రశ్నల పరంపరతో ముంచెత్తక ముందే తండ్రి అసలు విషయం చెప్పడం మొదలెట్టాడు'

రాజా' గోపాలం' మీరు మమ్మల్ని సుఖ పెట్టాలనే వుద్దేశంతో మా ఇద్దరినీ చెరొకరూ పంచుకున్నారు' కానీ మాకు కలిసి వుండటంలోనే తృప్తి వుందిరా' గోపాలం' చూడరా మీ అమ్మ ముఖం ఇప్పుడు ఎలా వెలిగిపోతోందో' ఒరేయ్ రాజా' నువ్వు నమ్ముతావో లేదో కానీ ఇక్కడి నుండి వెళ్ళినప్పటి నుండీ నా కడుపు నిండా తిండి లేదు' కంటి నిండా నిద్ర పోలేదు' ఎందుకో తెలుసా' మీ అమ్మ మీది బెంగతో' నా మాటలు మీకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి కదూ' ఎప్పుడూ పోట్లాడుకునే వాళ్లకు ఒకళ్లపై ఒకరికి ఇంత ప్రేమ వుందా' అని విస్తు పోతున్నారా' ఒరేయ్' మీకు మా గురించి తెలీదు' మా పోట్లాటల వెనుక అనురాగం వుంది' మా తగవుల మద్య తరిగిపోని అప్యాయత వుంది' మేం ప్రతి విషయానికీ ఘర్షణ పడుతున్నట్లు బయటి వాళ్లకు కనిపిస్తుంది కానీ మేం పరస్పరం మా వ్యక్తిత్వాలకిచ్చుకునే గౌరవం అర్థం కాదు' మేం కీచులాడుకున్నట్లే మీకనిపిస్తుంది కానీ- మా అబిప్రాయలకిచ్చుకునే విలువ మీకు తెలీదు

అవునా ఆయనలో ఆవేశం పొంగి పొరల సాగింది' ఆయాసంతో క్షణంసేపు ఆగారు'

శ్రోతలకెవ్వరికీ మాటామంతీ లేదు' అద్భుత దృశ్యాన్ని చూస్తున్న అనుభూతికి తల మున్కలవుతున్నారు'

ఇంకో విషయంరా పిల్లలూ' బార్యా బర్తలు ఈ వయసులోనే ఒకరికొకరు సన్నిహితంగా మెలగాలని కోరుకుంటారు' మమ్మల్ని విడదీసి పాపం మూట కట్టుకోకండిరా' అంటూ నవ్వాడాయన'

క్షణం ఆగి మళ్లా ఆయనే అన్నాడు'

నేనే మీ అమ్మకు వుత్తరం రాశాను' మనిద్దరం కాశీకి వెళ్లిపోయి హాయిగా వుందాం' మన పిల్లలు మనల్ని అర్థం చేసుకోక దారుణంగా విడదీశారు' అందుకే వాళ్లకీ విషయం చెప్పొద్దు' నేను ముందుగా బయలుదేరి మన వూరి స్టేషన్‌కొస్తాను' నువ్వు కూడా వచ్చెయ్' ఇద్దరం రైలెక్కి వెళ్లిపోదాం అని వుత్తరం రాస్తే ఆ ప్రకారం మీ అమ్మ స్టేషన్‌కి వచ్చింది ఎం చెయ్యమంటార్రా' మా కంతకన్నా దారి కనబడలేదు

రాజారావు గోపాలం ఎం మాట్లాడలేకపోయారు' తల్లి దండ్రుల్ని తప్పుగా అర్థం చేసుకున్నామే అని కించపడసాగారు

ఒరేయ్' మీరే కాదు' తల్లిదండ్రుల్ని తప్పుగా అర్థం చేసుకునిగానీ ఇంకా ఇతరమైన కారణాల వల్లగానీ వారిని చెరో దిక్కుకీ విడదీసి వుంచిన వారు ఘోరమైన నేరం చేస్తున్నారని చెప్పొచ్చు' మీరు చేసిన తప్పు ఇంకెవ్వరూ చేయకూడదు' ఈవయసులో మమ్మల్ని సరిగ్గా అర్థం చేసుకొని ఆదరిస్తేనే మా చరమదశ సుఖంగా గడిచి పోతుందిరా'

ఆయన కళ్ళు క్షణ కాలం ఎంత కాంతితో మెరిశాయి కొడుకులిద్దరూ తల్లిదండ్రుల ముఖాలు చూడలేక సిగ్గుతో తలొంచుకున్నారు'

కామాక్షమ్మ మాత్రం బర్త వేపు ఓరగా చూస్తూ చిరు నవ్వులు చిందిస్తోంది' □

ప్రేమసాగరమథనం

డాక్టర్ కొత్త రవీంద్రబాబు



సీరియల్

(గత సంచిక తరువాయి)

దీప్ విలాసిని ఎక్కి వచ్చిన అంబాసిడర్ కారు రోడ్డు పక్కన సందులో పార్క్ చేసి ఉండటం కనపడగానే దొరస్వామి తన టాక్సీ ఆపాడు

అంబాసిడర్ కారు నిలిపి వుంచిన స్థలం దగ్గరే వున్న టీషాపు అతన్ని

అన్నా! ఈ కారులో వచ్చిన జంట యామయ్యారు అని అడిగాడు అమర్దాగా దొరస్వామి టీకొట్టు అతన్ని అతనికి ఆ టీషాపు అతనితో కొద్దిగా పరిచయం వుంది

వాళ్ళా వా యిటుకేసి వెళ్ళి పోయిస్తిరి! అన్నాడు టీషాపతను

వచ్చిన దారినే తిరిగి వెళ్తూ దారిలో షాపులన్నీ తిరిగి చూస్తూ అక్కడక్కడా దీప్ ఫోటో వున్న పేపర్ కటింగ్ చూపుతూ ఇతన్ని చూసేరా? అని అడుగసాగాడు దొరస్వామి

ఐ టీ డి సి ఆఫీస్ దగ్గరకొచ్చేసరికి విజయరాఘవన్ ఎదురయ్యాడతనికి

యామి దొరస్వామీ! దొంగ ఆచూకీ దొరకెనా అని అడిగాడు విజయరాఘవన్

లేదు సామీ! గుండు అంబాసిడర్ అదుగో అల్లక్కడాపి యిటుకేసి వచ్చి పోయెను అన్నాడు దొరస్వామి

దారిలో షాపులు చూసావా?

చూసినా సామీ! అంటూ బూట్ పాలిష్ కుర్రాడుకేసి అరే మణీ! ఈ ఫోటోలో కుర్రాణ్ని సూస్తివా? అని అడిగాడు దొరస్వామి

మణి అన్నా! ఇందాక ఐ టీ డి సి బస్‌లో ఇలాంటతను మహాబలిపురం పోయె! అతని వెంట అందమయిన పాప వుండె! అన్నాడు

ఆహా రొంబ మంచి వార్త సెప్పితివిరా! అంటూ వాడి చేతిలో అయిదు రూపాయిల నోటుంచి

పోయి హోటల్లో సాపాటు సేసిరా! అన్నాడు దొరస్వామి

సామీ! పీరిక్కడవా వుందండి! నానుదా టాక్సీ తెస్తను! అంటూ పరిగెత్తాడు దొరస్వామి

దొరస్వామి వెనక్కు పరిగెత్తగానే పక్కన వున్న పబ్లిక్ కాల్ ఆఫీసుకు వెళ్ళి తన స్థావరానికి ఫోన్ చేసి కోడ్‌లో అనుచరులకు ఆదేశాలిచ్చాడు విజయరాఘవన్

* * * * *

పరిగెత్తుకు వెళ్ళి రొప్పుకుంటూ ఆయాసంగా టాక్సీ డ్రైవింగ్ వీల్ ముందు కూర్చుంటూ దొరికావురా దొంగ! పదివేలు బహుమానం యిస్తరు! అనుకొంటూ టాక్సీ రివర్స్ చేసుకుని తిరిగి ఐ టి డి సి ఆఫీస్ వద్దకు వచ్చిన దొరస్వామి ఎంత వెదికినా విజయరాఘవన్ కనపడలేదు!

పోలీసాయన ఎటు పోయెనో? అనుకుంటూ నిరుత్సాహంగా కారుల్లో కూలబడ్డాడు దొరస్వామి

* * * * *

స్నేక్ పార్క్ నుండి ఐ టి డి స బస్ మరలా బయల్దేరి పది మైళ్ళు వెళ్ళిందో రోడ్డు కడ్డంగా రాళ్ళు పెట్టి వుండటంతో బస్ డ్రైవర్ బ్రేక్ వేయవలసి వచ్చింది

అడదే! నడి రోడ్డున యామి యీ రాళ్ళు! అంటూన్న డ్రైవర్ గుండెకు పిస్టల్ గురి చూపి తాళం చెవులు యిలా యివ్వు! అన్నాడు విజయరాఘవన్

క్షణాలలో బస్‌ను చుట్టు ముట్టారతని అనుచరులు

భయంతో వణికిపోతూ ఎస్ తాళాలు విజయరాఘవన్‌కిచ్చాడు డ్రైవర్

చెవుల పిల్లిలా వణికిపోతావేం? దిగు! అంటూ గద్దించాడు విజయరాఘవన్

డ్రైవర్ కిందకు దిగగానే అతని డొక్కలో బూటు కాలితో తన్ని లోపలకు ఎక్కి పిస్టల్ చూపుతూ

ఎక్కడ వాళ్ళక్కడే కూర్చొండి! కదిలేరా ఎట్టల్ని కాల్చినట్లు కాల్చేస్తా! అన్నాడు

మరు నిముషంలో బిలబిలమంటూ అతని అనుచరులు నలుగురు బస్‌లో జొరబడ్డారు

వాళ్ళందరి చేతుల్లో దీప్ ఫోటో న్యూస్ పేపర్ కటింగ్‌లున్నాయి

బస్ అంతా చూసి దీప్ కనపడక పోవటంతో గైడ్‌ను చొక్కా పట్టుకు బయటకు యీడ్చారు వాళ్ళు

రేయ్ నిజం చెప్పావో బతికిపోతావ్! లేదా కుక్కని కాల్చినట్లు కాల్చి చంపుతాం అంటూ బెదిరించి దీప్ ఫోటో అతని ముందుంచాడు విజయరాఘవన్

ఇతగాడ్ని చూసావా?

చూసినా సార్!

బస్ ఎక్కాడా వాడు!

ఎక్కినాడు సార్! వాని వెంట అందమయిన అమ్మాయి యుంది

ఆ! ఎదీ వాళ్ళు?

లేరు సార్!

జరిగిన కథ-13 మద్రాసు చేరిన సందీప్ విలాసినిల కోసం కింగ్ కాంగ్ నాగరాజా టైగర్ ముఠాలు తీవ్రంగా వెతుకుతుంటాయి కింగ్ కాంగ్ వేటలో బాగంగా ఆర్ముగాన్ని సాయం కోరుతాడు ఆర్ముగం తరఫున విజయ రాఘవన్ వేట ప్రారంభించి సందీప్ ఆచూకీ తెలుసుకుంటాడు సందీప్ విలాసిని మళ్ళీ కట్టుబట్టలతో బైటపడి మహాబలిపురం వైపు బయల్దేరుతారు దారిలో వాళ్ళని చూసిన కోటి నాగరాజా బృందంతో సహా వెంటబడి స్నేక్ పార్కులో కలుసుకుంటారు అక్కడ సందీప్‌కు నాగరాజా ముఠాకు మధ్య జరిగిన ఘర్షణలో కోటి కొండచిలువ నోటికి చిక్కుతాడు నాగరాజాను తాచుపాము కాటు వేస్తుంది

పెడీమని గైడ్ దవడ మీద పంచ్ యిచ్చాడు విజయరాఘవన్

బద్మాష్! ఎక్కడ దాచావు వాళ్లను?

సార్! వాళ్లిద్దరూ స్నేక్ పార్క్ వద్ద కనపడకుండా పోయారు సార్! కావాలంటే పాసింజర్ల నడగండి అన్నాడు గైడ్ గజ గజ వణుకుతూ

అందరూ బస్ ఎక్కితే వాళ్లిద్దరూ ఎందుకు ఎక్కలేదు! ఎక్కడ దాక్కున్నారు వాళ్లు? చెప్పు? అంటూ గర్జించాడు విజయరాఘవన్

నిజం సార్! వాళ్లెటిళ్లారో తెలియదు సార్! పార్క్ దగ్గర వాళ్ల కోసం ఐదు నిముషాలాపి చూసాను సార్

మరి ఏమయ్యారా?

ఏమో సార్! వాళ్లను వెంబడించి వచ్చిన ఇద్దరు చనిపోయారు సార్!

ఆ!?

ఒకతన్ని కొండచిలువ పట్టుకుంది ఒకతన్ని నల్లత్రాచు కరిచింది! పాసింజర్లలో ఒకతను అన్నాడు

అవున్సార్ అంటూ తలూపాడు గైడ్

విజయరాఘవన్ సైగ చేయగా బస్ టైర్లలో గాలి తీసేసారు అతని అనుచరులు

వచ్చిన దారినే కారులో ఎక్కి వెళ్లిపోయారు విజయరాఘవన్ అతని అనుచరులు!

★ ★ ★ ★ ★

ఎన్‌క్లోజర్ తలుపు తెరుచుకుని బయటకు పరిగెత్తుకుని వస్తున్న విలూ శరీరం గజగజ వణికిపోతున్నది ఎదురుగా పరిగెత్తుకు వస్తున్న దీప్తను చూడగానే



ప్రేమసాగర మథనం

దీప్' అంటూ అతని మీద వాలిపోయిందామె జనం అందరూ కొండచిలువ కోటిని మింగుతూ ఉండడం చూడటానికి ఎగబడుతుండడంతో దీప్ విలాసనిలున్న ప్రదేశం దాదాపుగా నిర్మానుష్యం అయిపోయింది

విలాసని వీపుమీద నెమ్మదిగా తడుతూ

విలూ' మనం తక్షణం యిక్కడ నుండి బయలుదేరాలి సుమా' అని హెచ్చరించాడు

దడదడ కొట్టుకునే హృదయ స్పందనను బలవంతాన కంట్రోలు చేసుకుంటూ అలాగే అన్నట్లుగా తలూపింది విలూ

ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని ధైర్యం చెప్పటానికన్నట్లు నెమ్మదిగా నొక్కుతూ రోడ్డు దిశగా చకచక నడువసాగాడు

రోడ్ మీద ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్ ఆగివుంది బస్‌మీద అక్షరాలు తమిళంలో రాసి వుండడంతో అది ఎక్కడకు పోతున్నదీ తెలియలేదు దీప్‌కు

ఆ ప్రదేశం నుండి ఎంత త్వరగా అవతలకు వెళితే అంత మంచిదనిపించింది దీప్‌కు

విలూకి సైగ చేసి బస్ ఎక్కాడు దీప్ అతని వెంటే విలూ కూడా బస్సెక్కింది

కండక్టర్ రైట్ అని అరిచి తలుపు మీద టక టకమని బాదగానే బస్ బయల్దేరింది

ఎంగె పోవనం? కండక్టర్ మాటలకు ఏమని సమాదానం చెప్పాలో తెలియక యాభై రూపాయిల నోటు అతని చేతిలో వుంచి చేతితో చివరకు అన్నట్లు సైగ చేశాడు దీప్

రెండు టికెట్లు చిల్లర అతని చేతిలో వుంచి లోపలకు పో అన్నట్లు సైగ చేసాడు కండక్టర్

కిక్కిరిసి వున్న బస్ లోపలకు వెళ్ళిపోయారు దీప్ విలూ'

కండక్టర్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్‌ను పుష్పక విమానం అనుకున్నాడో ఏమో కొత్తవాళ్లు వచ్చినప్పుడు పాత వాళ్లను యింకా పైకి త్రోసి వెళ్లమని అంటూ వచ్చాడు అరగంట అయ్యేసరికి బస్ లోపలి బాగమంతా మనుష్యులతో క్రిక్కిరిసిపోయింది గాలి ఆడక విపరీతంగా చెమట పట్టసాగింది

అలా వూపిరి ఆడకుండా చెమట కారుతూ ఎంతసేపు ఉన్నారో తెలియదు వారికి' నుల్చుని వుండడంతో బస్ ఏ దారిన వెళ్తున్నది తెలియలేదు కూడాను' చేతికున్న రిస్ట్ వాచిలో టైమ్ ఎంత అయిందో చూసుకుందామన్నా స్థలం లేక వీలుకాలేదు'

చివరకు బస్ ఆగింది' ప్రయాణీకులందరు లేచి నిలబడడంతో అదే ఆఖరి స్టాప్ అని అర్ధం అయింది దీప్‌కు

రా విలూ' కిందకు దిగుదాం' అన్నాడు దీప్

ప్రయాణీకులు చింతపండు బస్తాలోంచి బయటకు వచ్చినట్లు ఒక్కొక్కరే బస్సు దిగసాగేరు' ఆఖరున వున్న విలూ దీప్ బస్ దిగేసరికి దాదాపు అయిదు నిముషాలు పట్టింది

టైమెంతయిందో అని ఎడమచేయి పైకెత్తాడు రిస్ట్ వాచి లేదు '

ఎవరో వాచి కొట్టేసారు' అంటూ జేబులు తడిమి చూసుకున్నాడు దీప్ పాంట్ జేబులోని వంద రూపాయల నోట్లు కొట్టేసారు' పాంట్ జేబు నీట్‌గా కత్తిరించి వుంది యాభైరూపాయలిచ్చి టికెట్లు కొనగా మిగిలిన చిల్లర చొక్కా జేబులో వున్నది మాత్రం అలాగే వున్నది'

విలూ' ముప్పై ఆరు రూపాయల యాభై పైసలు మాత్రం వున్నాయి' అన్నాడు దీప్ నిట్టూరుస్తూ

దీప్' పోనీ కండక్టర్‌తో చెప్పి పోలీస్ కంప్లెయింట్ యిస్తే '

విలూ' మనకు తమిళ బాష తెలియదు ప్రయాణికులందరూ దిగి వెళ్లిపోయారు' డబ్బు వాచి కొట్టేసిన వాడు యీపాటికి చాలా దూరం వెళ్లిపోయి వుంటాడు'

కంప్లెయింట్ యిచ్చినందువల్ల ప్రయోజనం వుండదు' పైగా పోలీసులకు మన పేర్లు అడ్రస్ యివ్వాలి వాళ్ళడిగే యక్షప్రశ్నలకు సమాదానం చెప్పాలి'

మన డబ్బు రాకపోగా పోలీసులకు మామూళ్ళివ్వటానికి డబ్బు కావాలి

వద్దు విలూ' వద్దు'

ఎదురుగా పెద్ద దేవాలయం కనపడింది దీప్‌కు

పట్టు చీరెలు కట్టుకున్న ఆడవాళ్లు అడ్డ పంచెలు కట్టుకుని పైన తువ్వాళ్లు వేసుకున్న మగవాళ్లు దేవాలయం లోపలకు వెళ్లటం చూసాడు దీప్

ఏమి ఆలయం అది? అని అడిగాడు రోడ్డు పక్కనవున్న అతన్ని

అతను దీప్ వంక ఎగాదిగా చూసి

అదిదా కామాక్షి అమ్మవారి దేవాలయం' అన్నాడు

కంచి కామాక్షి దేవాలయం' అంది విలూ

ఆమ' అన్నాడతను

సరే' కంచి వచ్చామన్నమాట' అన్నాడు దీప్

ఆమ' మంచి పట్టు వస్త్రాలు దొరుకు తావుముందున్నది అన్నాడతను

ముప్పై ఆరున్నరతో ఏం పట్టు వస్త్రాలు కొంటాను? అని మనసులో అనుకుని ముందుకు నడిచాడు దీప్

విలూ ఏమిటిది? ఎటు చూసినా కనుచూపు మేరలో దేవాలయాలే కనపడుతున్నాయి? అన్నాడు దీప్

దీప్' కంచిలో లేని దేముడు ప్రపంచంలోనే లేడంటారు' కొన్ని వందల దేవాలయాలు వున్నాయంటారిక్కడ శివాలయాలున్న ప్రాంతం శివకంచి అని విష్ణాలయాలున్న ప్రాంతం విష్ణుకంచి అని అంటారట

విలూ' నీకు చాలా వివరాలు తెలుసే'

మా షాపులో పనిచేసే రామం యీ మధ్య దక్షిణదేశ యాత్రకు వెళ్లి వచ్చి వచ్చిన్నా ఆపకుండా వివరాలు చెప్పాడు

ఎత్తైన ప్రహరీ గోడలున్న ప్రాకారం ఎదురైంది' విశాలమయిన గేటుగుండా లోపలకు నడిచారు దీప్ విలూ

కోట గోడల్లాంటి ప్రహరీ లోపల వున్న విశాలమైన ఆవరణలో పెద్ద దేవాలయం ఒక మూల తటాకం కనపడ్డాయి

తటాకం చుట్టూ నుల్చుని కొందరు పోటోలు తీయడం కనపడ్డది దీప్‌కు


దీప్' యిలారా' విలూ ఒక చిన్న బోర్డు ముందు నిలబడి పిలిచిందతన్ని

ఆ బోర్డులో ఒక వైపు తమిళంలోను మరో వైపు ఇంగ్లీషులోను వివరాలు రాసి వున్నాయి

ఆరవ శతాబ్ది నుండి తొమ్మిదవ శతాబ్ది వరకు కాంచీపురాన్ని పరిపాలించిన పల్లవుల కాలంలో నిర్మితమైన ఏకాంబరేశ్వర ఆలయం వివరాలు రాసారు

ప్రదాన లింగం కాక మూడు వందల ఎనిమిది లింగాలు దేవాలయంలో ప్రతిష్ఠితమై వున్నాయని చదివి ఆశ్చర్యపోయాడు దీప్

లోపల ప్రాకారంలోకి వెళుతున్న యాత్రికులతో పాటు కలసి తామూ



రచయిత



జవాబులు

కె. శివరామిరెడ్డి, నందివెలుగు

ప్ర : మీరు రచనా రంగంలో తిరుగులేని రచయితగా పేరు ప్రఖ్యాతులు పొందాలని నా అభిలాష. కృషి చేస్తారా?

జ తప్పకుండా చేస్తాను పేరు ప్రఖ్యాతులు పొందడమన్నది నాకు సంబంధం లేని అనేక విషయాలపై ఆదారపడి ఉంటుంది

ఎస్ డి లక్ష్మి బ్రాహ్మనతర్ల శ్రీకాకుళం

ప్ర ప్రేమికులను నిజ జీవితంలో అసహ్యించు కుంటారు ఎందుకు? సినిమాలలో గొప్పగా చూపుతారు

జ సంస్కారం లేనివారు అసహ్యించుకున్నందు వలన ప్రేమికులకు కలిగే నష్టం ఎముంది?'

ఎ శ్రీదర్ సికిందరాబాద్

ప్ర డాక్టర్ ఇన్ లవ్‌లో డాక్టరు పాత్ర మీరేనా'

జ కాదు!

కె జయంతి ఆదోని

ప్ర పెళ్లి కట్నం చేతిలో హత్య చేయబడుతుంటె మీ సందేశం ఎమిటి?

జ కట్నం సమస్య సందేశాల వలన సాల్వ్ అయేది కాదు ప్రజలలో మార్పు వస్తే కాని పరిష్కారం వుండదు

ఎం త్రివేణి రంగారెడ్డి జిల్లా

ప్ర పెద్దలకు అనుకూలంగా పిల్లలు మారాలా పిల్లలకు అనుకూలంగాపెద్దలు మారాలా?

జ చిన్నవయిసులో తల్లితండ్రులను ప్రేమిస్తారు యుక్త వయసులో ఎదురు తిరుగుతారు నడి వయసు దాటాక తల్లితండ్రు లకు గౌరవిస్తారు కాని సమన్వయ దృక్పథం వున్నప్పుడే సంసారం సజావుగా నడుస్తుంది

హెచ్ ఆర్ వి రాజకుమార్ బళ్లారి

ప్ర కామన్ టాపిక్ తీసుకున్నారెందుకు?

జ నవల చివర వరకు చదవండి

ప్ర ఈనాటి నవలలపై మీ అబిప్రాయం?

జ ఇదివరలో చెప్పాను

ఎ మల్లిక్ కళ్యాణదుర్గం

ప్ర రచయితకు వూహ విషయజ్ఞత ముఖ్యమా లేక అనుబవం ముఖ్యమా?

జ వూహ విషయజ్ఞతలకు అనుబవం తోడయితే బాగుంటుంది

ఎస్ వెంకటేశ్వరరావు అమరావతి

ప్ర మీ నవలలో శృంగారం శృతి మించకుండా వున్నది సీరియల్ బాగుంది

జ థాంక్యూ

ఉత్తమ ప్రశ్న

కె సునంద బొంబాయి

ప్ర రచయిత తన ప్రతిభను చూపటానికఎలాటి నియమాలు పాటించాలి?

జ వివిద బాషలలోని ఉత్తమ రచనలు చదవడం జీవితంలో ఎదురయ్యే సమస్యలను వ్యక్తులను సునిశితంగా పరిశీలించడం ప్రకృతి పరిసరాలు గమనించినప్పుడు పొందే అనుబూతులను కాగితం మీద నిక్షిప్తం చేయడం చూసిన విన్న చదివిన వాటిని గూర్చి నిశితంగా ఆలోచించడం సహృదయులైన స్నేహితులతో వివిద విషయాలపై చర్చించటం నిరుత్సాహం అనేది నిఘంటువు నుండి తొలగించి రాస్తూ వుండడం - నిరంతర కృషి వలన పలితం వుంటుంది

పూజారి లక్ష్మి విజయనగరం

ప్ర మీ మొదటి నవల ఎది?

జ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో సీరియల్‌గా వచ్చిన జలకన్య

వి జితేంద్రరావు రాయపూర్

ప్ర మేనత్త మేనమామ బిడ్డలు వివాహం చేసుకోవచ్చా?

జ కేవలం రక్త సంబంధం వుంది అని బందువు లలో పెళ్లిళ్లు చెయ్యడం మంచిదికాదు అలాగే పరస్పరం ప్రేమించుకుంటున్న జంటను మేనత్త మేనమామ బిడ్డలని విడదీయడమూ మంచిది కాదు □

ముందుకు వెళ్లారు దీప్ విలూ!

మదించిన గజరాజు లోపలి ప్రాకారం ముందు నిలబడి వుంది యాత్రికులు కొందరు అరటికాయలు లడ్డూ అందిస్తే తొండంతో అందుకొని స్వాహా చేస్తున్నది

దేవాలయం లోపల ఒక చోట పెద్ద మామిడి చెట్టు వుండడం చూసారు

ఆచుట్టుప్రక్కల అనేక శివలింగాలు వున్నట్లు గమనించి విలూ! ఇవేకాబోలు ఆ మూడు వందల ఎనిమిది లింగాలు అన్నాడు దీప్

అదుగో! అక్కడ ప్రసాదం పెడుతున్నారు అంది విలూ

ప్రసాదం అనగానే కడుపులో నకనక మండింది దీప్‌కు ఉదయం పిషూ వాళ్ల ఫ్లాట్‌లో విలూ చపాతీలు తయారు చేస్తుండగా అర్ధాంతరంగా హడావిడిగా పారిపోయి వచ్చింది మొదలు యిప్పటి వరకు కడుపులోకి ఏమీ పోలేదని గుర్తురాగానే విపరీతమైన ఆకలి వేసిందతనికి

ప్రసాదం వడపప్పు కొబ్బరి ముక్కలు గుప్పెడు గుప్పెడు పెట్టగా అవురుమని తినేసారు దీప్ విలూ ఆకలితీరక మళ్ళీ రెండోసారి ప్రసాదం పెట్టించుకుని తిన్నారువాళ్ళు

కడుపు మంట తగ్గాక ఉస్సురంటూ స్తంబాలకు చేరగిల బడిపోయారిద్దరూ!

విలూ!

ఊ

ఇలా యీ దేవాలయంలో పెట్టిన ప్రసాదం తింటూ చల్లగా యీ మండపం వరండాలో నిద్రిస్తూ కాలం గడిపితే ఎంత బాగుండును!

వరదరాజస్వామి కోవెలలో దద్ధోజనం చక్రపొంగలి ప్రసాదం పెడతారు! అంది విలూ బదులుగా

మీరామం చెప్పాడా? అంటూ పక్కున నవ్వాడు దీప్

దీప్! ప్రసాదం అంటే నవ్వులాటగా వుందినీకు! చాలా రుచిగా వుంటుంది సుమా?

విలూ! కాసేపు యీ చల్లటి నేల మీద పడుకుని నిద్రపోవాలని వుంది అంటూ చాచిన ఆమె కాళ్ళ మీద తల ఆనించి నిద్రపోయాడు దీప్

నిద్ర సుఖమెరుగదన్నారు! కటిక నేల మీద పడుకుని హాయిగా నిద్రపోతున్నాడు దీప్' అనుకుంటూ వరండాలలోని దారుశిల్పాలను చూడసాగింది విలూ మదపుటేనుగులు నెమళ్ళు డేగలు వృషబాలు పడగ విప్పిన త్రాచుపాములు చెక్కపై అత్యంత సహజంగా వుండేట్లు చెక్కారు శిల్పులు!

ఈ దారుశిల్పాలు చెక్కిన శిల్పులు మరణించి అనేక శతాబ్దాలు గడచి పోయి వుండవచ్చు! కాని యీ శిల్పాలు మాత్రం సజీవ మూర్తులలాగా ప్రతి రోజూ వేలాది ప్రజలను ఆహ్లాద పరుస్తూ వున్నాయి! అని మనసులో అనుకోసాగింది విలూ

హాయ్! విలూ అక్కా!

ఉలిక్కి పడింది విలూ

మెడలో రుద్రాక్ష మాలలు నుదుట విబూది షర్ట్‌పై శంబో శంకర సాంబశివా అని ప్రింట్ చేసిన అక్షరాలు అడ్డదిడ్డంగా పెరిగిన జుట్టు పెరిగిన గడ్డాలు మీసాలు ఆడా మగా షుమారు పదిహేను యిరవై మంది బక్తి పారవశ్యంతో గుంపుగా వరండాలో వెళుతున్నారు

"నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతిగా హెచ్.ఎం.టి. చేతి గడియారం పొందిన వ్యాసం

మా పెద్దన్నగారు

ఆయన్ని ఇంట్లో పెద్దబ్బాయని - బైట దీక్షితులని పిలుస్తారు పేరు అమ్మన్న దీక్షితులు మాతాతగారి పేరు కూడా అమ్మన్న దీక్షితులే మాతాతగారు నిత్యాగ్నిహోత్రులు కర్మిష్ఠి నిరతాన్న దానం వల్ల తాతగారి నలభై ఎకరాల మాగాణి ఖర్చయిపోగా - మానాయన గారికి శివపూజ -నమకం చమకం పారాయణ- మోకాళ్ల మీదికి పంచకట్టు - పెద్ద కుటుంబమూ సంక్రమించాయి తీగ కదిపితే డొంకంతా కదిలినట్లుంది కదిలినా అదంతా అడివి మల్లెపూలగుబాళింపు ఆనాటి సమిష్టి కుటుంబాలు బంగారు పిచ్చుక గూళ్ళు పద్మ సరోవరాలు కల్పవృక్ష చ్ఛాయలు

మా దీక్షితులు అన్నయ్య పాకుతున్న రోజుల్లో ఎవరో పుణ్యస్త్రీ ఎత్తి ముద్దాడి - వీడు డాక్టరు అవుతాడన్నారుట ఆమె ఆశీస్సు పలించి ఈయన డాక్టరైనారు

ఇది కలియుగంకదా! నిరంతర సుఖాన్వేషణ దానికి పరమావది మాయలో మునిగి తేలుతూ ఉంటాడు మానవుడు కాని మనదేశంలో జ్యేష్ఠులెందరో పేదకుటుంబాలకో- మద్య తరగతి కుటుంబాలకో చెందిన వాళ్లయినా నిత్య జీవితంలో స్వర్ణసోపానాలు కట్టారు- చాలామంది సమిష్టి కుటుంబాల్లోని వాళ్ళెందరో ఆ బంగారు మెట్లెక్కి సుఖపడ్డారు మా అన్నయ్య ఆకోవకు చెందిన ఆదర్శమూర్తి మరి మావొదినో! ఆయనకు తగిన భార్య ఆమె ఇప్పుడు లేరు

ఇపుడు మా పెద్దన్నగారి వయస్సు ఎనభై ఏళ్ళుపైన ఆతరంవాళ్ళనుభవించిన పల్లె పట్టుల సౌభాగ్యం ఇప్పుడు కొరత బడింది మాట వరసకి శ్రీ దేవులపల్లి కృష్ణ శాస్త్రిగారనేవారు- పంట్లాము కాళ్ళల్లో ఈ పట్నవాసం రోడ్లేమిటని అదలాఉండగా - అన్నదమ్ముల ఆప్యాయతకు మా అన్న వరవడి శ్రీ విశ్వనాద సత్యనారాయణ గారు కూడా ఒక పద్యంలో - రామచంద్రునకు తమ్ములు- దర్మ రాజునకు తమ్ములు నాకును దమ్ములు అన్నారు అతిశయోక్తి కాదు

పుత్రం ప్రథమ జంలబ్ధ్వా జననీ నాభ్యనందతి అన్నరామాయణ శ్లోకానికి భారత దేశంలోని తల్లులెందరో పెట్టని కోటలు ఆ కోటలకు పెద్ద కొడుకులు కోట బురుజాలు అయారు

కాల చక్రం తిరుగుతూంటే కుటుంబాల్లోను - సంఘంలోను ప్రవర్తించే పెద్ద కొడుకు దర్మ చక్రానికి ఇరుసులాంటి వాడయాడు అటువంటి ఆదర్శ మూర్తి అనిపించుకుంటూన్న మా పెద్ద అన్నగారికి ఉన్నతాసనం వేసి స్వర్ణకిరీటం పెట్టి గౌరవించుదామంటే ఎప్పటి నించో ముళ్ళ కిరీటం ఉండనే ఉందాయె

తండ్రి తరవాత తండ్రి లాంటివాడు జ్యేష్ఠుడు సాదారణంగా పెద్ద కొడుకులు శుభాశుభ కర్మలకతీతుల్లా మసులు కుంటూ ఉంటారు- నిత్య జీవితంలో

బందువర్గం బాద్యతలు- మందుకి మాకుకి వచ్చే పోయే వాళ్లకష్టసుఖాలు- ఇంకా ఎన్నెన్నో బరువులు మోసే ఎడారి ఒంటె జ్ఞాపకానికి వస్తుంది మా అన్నయ్యని తలుచుకుంటే ఇది స్వోత్కర్ష అనుకునేరు కాదు సాంఘిక సౌభాగ్యంలో మా అన్నయ్యదినచర్య ఒక అద్యాయము నిత్య నూతనము మేము ఆయన్ని చిరుదివ్వె అనుకుంటే ఇరుగు పొరుగు వారాయనను కరదీపిక అన్నారు

ఆయనతో పని -మాటలు తక్కువ- చేత లెక్కువ ఎన్ననిరాయను పోనీ నిష్ఠనియమాలు చూదామా అంటే - ఎవరో ఒకాయన తల్లిలేదని జీవితం అంతా తీపి తినడం మానేశాడుట అలా అని తీపి తక్కువ కాదు సుమండీ మా అన్న చూపులో

దీక్షితులుగారి కృషి పలితాలు- నందనవనాలు- తియ్యనీటి కాల్వలు- చలవ పందిళ్లు- ఆకుచాటున వినిపించే - కోకిల కూజితములూను

—పిలకాలక్ష్మీ నరసింహమూర్తి

ప్రేమసాగర మథనం

వాళ్ళ మధ్య నుండి పరుగేత్తుకు వచ్చింది రాణి

రాణీ! నువ్వా? అంది విలూ ఆశ్చర్యంగా

అక్కా! నువ్విక్కడున్నావే! ఎవరితను? సిల్వెస్టర్ స్టాలోన్ లా వున్నాడు! రాణి మాటలకు మెలకువ వచ్చి లేచి కూర్చున్నాడు దీప్

హాయ్! సిల్వెస్టర్ స్టాలోన్! రాంబో సినిమాలో హీరో హీరోయిన్ కాళ్ళ మీద తల పెట్టుకుని నిద్రపోతాడు! అంది రాణి

దీప్! ఈ అమ్మాయి నా చెల్లెలు రాణి! అంది విలూ పరిచయం చేస్తూ

నమస్తే! అన్నాడు దీప్

నమస్తే ఏమిటి? పాతకాలం పద్ధతి! ఎంచక్కా హాయ్ అనాలి! అంది రాణి

దీప్ మాట్లాడక పోయేసరికి నువ్వు విలూఅక్క మేనమామ కొడుకువి గదూ! అంది రాణి

ఉలిక్కి పడ్డాడు దీప్

రాణీ! విలూ ఏదో చెప్పబోయే లోపల రుద్రాక్ష మాలలు దరించిన వ్యక్తి వచ్చి రాణితో

వాయ్ బేబీ! ఇటీస్ టైమ్ టుగో! అన్నాడు

సాంబశివా! హియర్ యీజ్ మై సిస్టర్ విలాసిని అండ్ హి యీజ్ హర్ కజిన్! అంటూ పరిచయం చేసింది రాణి

శంబో శంకర సాంబశివా! వెల్‌కమ్ టు అవర్ డివైన్ గ్రూప్! అన్నాడు సాంబశివా!

రా అక్కా వెళదాం! అంది రాణి

ఏం చేద్దాం? అన్నట్లు చూచింది విలూ దీప్ వంక

వద్దు అన్నట్లు సైగ చేసాడు దీప్

రాణీ! మేము యిక్కడ చూడ వలసిన నాలుగు ప్రదేశాలూ చూసి బయల్దేరి విజయవాడ వెళ్ళి పోవాలి! అంది విలూ!

అన్నీ వుత్తదే! మీరు విజయవాడ వెళ్ళరు! డాడీ మిమ్మల్ని పట్టుకురమ్మని కింగ్‌కాంగ్‌తో అంటుండగా విన్నాను! నువ్వెందుకు రావడం లేదో నాకు తెలుసులే! ఈ సిల్వెస్టర్ స్టాలోన్ ప్రేమలో పడి చెల్లెల్ని మర్చి పోయావు నీతో నేనుచ్చి! పో!

అంటూ సాంబశివ వెంట వెళ్ళిపోయింది రాణి

ఆ అమ్మాయి నీ సవతి చెల్లెలు గదూ! అన్నాడు దీప్ అవునన్నట్లు తలూపింది విలూ చిన్నప్పుడు ఎత్తుకుని పెంచాను! అందుకే పిన్ని నా మీద విషం నూరిపోసి నా కొంత అబిమానం చూపుతుంది రాణి క్రమ శిక్షణ లేకపోవటంతో విచ్చల విడిగా పెరిగింది! సినిమా పిచ్చి ఎక్కువ!

ఒక పక్క అంతులేని తెలివీ వుంది! మరో పక్క వెర్రి బాగుల తనమూ వుంది! అందామె

విలూ! శంబో శంకర సాంబశివా మిషన్ వాళ్ళల్లో నానా దేశస్థులు వున్నారు హరేరామ మిషన్‌కు పోటీగా స్థాపించారీ సంస్థను! గంజాయి దమ్ములాగే వాళ్ళు గూడచారులు మతి భ్రమించిన వాళ్ళు హిప్పీలు బయంకర మైన నేరాలు చేసిన వాళ్ళు అన్ని రకాల మనుషులు అందులో వున్నారు! రాణిని వాళ్ళ నుండి విడదీయడం మంచిది! అన్నాడు దీప్

(ఇంకా ఉంది)

బి ఎల్ తిరుపతి

★ తెలివిని అతి తెలివిగా ప్రదర్శించేవాళ్ళు ఎందుకూ కొరగాకుండా తయారవుతారా?

● ఎలా? మీలాగా?! నాలాగా?!

టి సిహెచ్ అంబుసోలి

★ బగవంతుడు మనిషిని సృష్టించాడు
మరి మనిషి ఏం సృష్టించాడు?

● అశాంతిని

అనారా ఖర్గపూర్

★ జీవితం ప్రతి క్షణం బయం బయంగా వుంది మేడమ్

● అంత పని ఏం చేసారు సార్?!

ఎస్ ఎస్ ఆర్ ఖర్గపూర్

★ ఏమిటండీ రామలక్ష్మిగారూ ఈ సమాజం ఎక్కడ చూసినా స్వార్ధాలూ హత్యలూ నేరాలూ చూస్తుంటే అసహ్యం వేస్తుంది

● హాయిగా డిటెక్టివ్ నవలలు చదువుకో బాబూ ఇక అసహ్యం పోతుంది–

★ లోకం మిమ్మల్ని ద్వేషిస్తే ఏరేమనుకొంటారు??

● ద్వేషించనీ– నాకేం పోయింది అనుకుంటా

★ దశమగ్రహం వలన మీ అబిప్రాయం?

● నాకు గ్రహాలే లేవు– ఇక దశమ గ్రహం గురించి ఆలోచన దేనికి?!

పి హెచ్ ఎస్ కొవ్వూరు

★ నిరుద్యోగులకు మీరిచ్చే సలహా??

● ధైర్యం సడలనీయకండి ఒక్కసారి అది పోతే– మరీ కృంగి పోవడం ప్రారంబిస్తారు

ఎన్ ఎమ్ ఆర్ జగ్గయ్యపేట

★ అర్ధరాత్రి క్షేమంగా స్త్రీ యింటికి తిరిగి రాగలిగినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అంటారు అర్ధరాత్రి ఏ పని వుండి ఆడది రోడ్డుపై నడుస్తుంది??

● ఏం? ఏదైనా ప్రమాదం ఎదురైనప్పుడు ఎవరి సహాయం అందనప్పుడు ఆడది అర్ధరాత్రి అయినా అపరాత్రి అయినా రోడ్డున పడక తప్పదే అయినవారే ఆదుకోని రోజుల్లో యిరుగు పొరుగులు ఆదుకుంటారని వూరుకోవాలా? తన ప్రయత్నం తను చేయాలా? పగలే రక్షణలేని స్త్రీ యీ దేశంలో అర్ధరాత్రి రక్షణ కోరడం హాస్యాస్పదమే!

ఎస్ ఎం ఆర్ కోటబొమ్మాళి

★ మాతృదేశాన్ని ప్రేమించవలెను అని పెద్దవాళ్ళు అంటారు కాని వాళ్ళే దేశ విద్రోహ శక్తులుగా మారుతున్నారు దీనిపై మీ అబిప్రాయం?

● పెద్దల మాటలు చెవొగ్గి వినండి కాని వారిలా ప్రవర్తించకండి! అనేగా దాని అర్థం

పి వి ఎస్ కె హనుమాన్ జంక్షన్

★ ఉగ్రవాదులకు మీరిచ్చే సలహా ఏమిటి?

● సలహాలు పాటిస్తే ఉగ్రవాది ఎలా అవుతాడయ్యా కుమార్ కాని నా కొక్కటే అర్థం కాదు అసలు రాజకీయం జోలికి పోని సాదా సీదా మనుష్యుల నెందుకు కసిగా చంపడం? ఎవరినో బయ పెట్టడానికి వీరిని బలి చేయడంలో నే– తెలియడం లేదా వారి బలహీనత?

టి జె ఆర్ విజయవాడ

★ వివాహ ప్రకటనలపై మీ అబిప్రాయం ఎమిటి?

● మంచిదే కాని ప్రతి మంచి పనినీ అవహేళనకు గురి చేస్తున్నట్టే వీటినీ ఆడపిల్లల ఫోటోల సేకరణ కన్నట్టు చేస్తుంటారు కొందరు ప్రబుద్ధులు ఆడపిల్లల తల్లి తండ్రులు– తొందర పడకూడదు అని నా అబిప్రాయం

రాము, గుంటూరు

★ తృప్తి ఎందులో వుంది?

● తృప్తిలోనే!

జి వి విశాఖపట్నం

★ శత్రుత్వం మరిచి పోవాలంటే ఎమి చెయ్యాలి కె రా గారు?

● శత్రుత్వాన్ని నిజంగానే తవ్వి పాతేయ దల్చుకుంటే– ఇక్కడే మా శత్రుత్వం కప్పెట్టాం అని ఓ రాయి పాత కూడదు

పి కె హెచ్ ఆదోని

★ నేటి తెలుగు పత్రికలపై మీ అబిప్రాయం?

● నేను అన్నీ చూడను

రాజు, నారాయణపేట

★ అక్కయ్యా!! మీరు ఊహించి తెలుగు గంగ బవిష్యత్తు చెప్పరూ?

● నాకు చిలక జోస్యం రాదు మిడతం బొట్లు గారి గెస్ వర్క్ రాదు అయినా గంగ గురించే తెలియదు నాకు– ఇంక తెలుగు గంగ గురించి ఎం చెప్పను స్వామీ?!

టి హెచ్ కొండగట్టు

★ స్త్రీ మగాళ్ళతో సమానం డబ్బు సంపాదిస్తోంది ఉద్యోగం చేస్తోంది ఆడవాళ్ళంటే మగవారి కెందుకు చులకన?

● అది వాళ్ళ రక్తంలో జీర్ణించుకు పోయిన పాడు సంప్రదాయానికి చిహ్నం ఉద్యోగాలు ఒకటే అయినా– విలువలు వేరను కుంటారు! రూపాయి విలువ ఒకటే అయినా అది ఆడది సంపాదిస్తే దాని విలువ తక్కువగా కన్పిస్తుంది వాళ్ళకి!

పి సిహెచ్ చిలకలూరిపేట

★ బర్తతో విబేదాలు వచ్చిన బార్య విడాకులు తీసుకొన్నప్పుడే అతడు కట్టిన తాళి తీసివేయక ఎందుకుంచుకుంటుంది?దీని అర్థం– తాళిబొట్టు అంటే యిష్టమా? లేక విడాకులు తీసుకున్న స్త్రీని మన సమాజం చిన్న చూపు చూస్తుందని బయమా?


● విడాకులు తీసుకున్న స్త్రీకి సమాజం విలువ యివ్వదన్న బయం– కావచ్చు మెళ్ళో ఏదో తాడుంటే కాస్త రక్షణ అన్న బావం కావచ్చు ఏది ఎమైనా– పిరికితనమే అది

జి జె కె శ్రీకాకుళం

★ ఒంటిమీద గుడ్డ నిలవదు నగ్నంగా తిరగాలని అబిలాష రజనీష్ ఆశ్రయంలో చేరాలని అనుకుంటున్నా చిల్లిగవ్వ ఆస్థిలేదు ఏదైనా ఉపాయం చెప్పరూ?

● దగ్గరలోనే వున్నావు నాయనా తక్షణం విశాఖ వెళ్ళి ఎ జయానాగరాజ్‌గారినో సంప్రదించు పిచ్చి ముదరకుండా వైద్యం ప్రారంబించడం నయం □





బంగారు పాప

మందరపు ఉమాలక్ష్మి



ఆఫీసు నుండి వస్తూనే, జోళ్ళు విప్పి, నిస్త్రాణగా కుర్చీలో కూలబడ్డాడు అనంత్

ఏమండీ! ఈ రోజు ఆఫీసు నుండి త్వరగా వచ్చేసారు అలా సరదాగా బీచ్‌కి వెళ్దామండి అంది కాఫీ కలిపి తీసుకు వస్తూ రేవతి

నాకు తలనొప్పిగా వుంది కాసేపు రెస్టు తీసుకుంటే గాని, ఈ తలనొప్పి తగ్గేట్టు లేదు అన్నాడు కాఫీసిప్ చేస్తూ!

తలనొప్పా! అయితే కాఫీతో ఈ మాత్ర వేసుకోండి అని మాత్ర తెచ్చి అతడికిచ్చింది

"థ్యాంక్యూ రేవతీ! నన్నర్థం చేసుకునే భార్యవి దొరికావు ఈ రోజు నీ కోరిక తీర్చలేక పోతున్నందుకు నన్ను మన్నించు అన్నాడు

'ఛ! ఛ! అవేం మాటలండి మీకు ఒంట్లో బాగులేక పోతే, నాకు షికారుకి వెళ్ళాలనుంటుందేమిటి? మీరొక గంట సేపు రెస్టు తీసుకోండి ఈలోగా వంట పూర్తి చేస్తాను అంది

"అది సరేగాని వచ్చిన దగ్గర నుండి చూస్తున్నాను విజ్జి కనబడదేం? ఆశ్చర్యంగా అడిగాడు

ఆఁ ఎక్కడో ఉంటుంది లెద్దురూ! ఇక్కడున్న నాలుగు ఇళ్ళ వాళ్ళకీ అదేకదా ముద్దు బిడ్డ ఎవరి ఇంట్లోనో ఆడుకుంటూ ఉంటుంది అంది రేవతి తేలిగ్గా

రేవతీ! నీకెన్ని సార్లు చెప్పాను? నేను వచ్చేసరికి విజ్జిని ఎక్కడికీ పంపవద్దని రోజంతా ఆఫీసు పనితో అలిసి పోయి వస్తాను ఇంటికి రావడంతోనే విజ్జి కనబడక పోతే, నాకదో లాగ ఉంటుంది

వస్తుంది లెండి మీగారాల కూతురు ఎక్కడికీ తప్పిపోదు అంది రేవతి వెటకారంగా

నేనేమన్నా అంటే అలా కొట్టి పారేస్తావుగాని, నామాట వినిపించుకోవేం? రేపటి నుండి నేను వచ్చే వేళకి విజ్జిని ఎక్కడికి పంపకు'

'నేను పంపేదేమిటండీ! అదే టింగుటింగుమనుకొని నాలుగిళ్ళలోకి వెళ్ళిపోతుంది అన్నం తినిపించాలన్నా, స్నానం చేయించాలన్నా దాన్ని వెతకలేక ఛస్తున్నాను

అది నువ్వు చేసిందే! దాన్ని చిన్నప్పటి నుండి అందరి ఇళ్ళదగ్గర వదిలెయ్యడం అలవాటు చేసావు ఇప్పుడది నిన్ను, నన్ను ఏడిపిస్తుంది

చాల్లెండి మీ మాటలు పసిదానికి నిండా నాలుగేళ్ళు లేవు అది మిమ్మల్ని, నన్ను ఏడిపించడమేమిటి? ఎవరన్నా వింటే నవ్వుపోతారు నేను వంట చేసే లోగా అదే తిరిగి వస్తుంది మీరు

వినాయకా! నీకు వేడి పానకం

వినాయకా నీ చవితి అంటే
ఎవరికీ లెక్క లేదు ఎందుకంటే
ఆ పేరు గల దొంగలు ఎక్కువైనారు

గణేశ్ చతుర్థి అంటాం
ఈసారి నీకు వేడిపానకం
ఇస్తున్నాను దేశంలో
జలకాలుష్యం ఎక్కువైంది

ఇటీవలనే ప్రారంబించాం
గంగా యమునల
పరి శుద్ధ కార్యక్రమం

మద్య తరగతి బక్తుడు
మతి చెడి కూర్చున్నాడు
అసత్యానికి విలువ పెరిగింది
సత్యం పలాయన మంత్రం
చెప్పింది అహింస అవినీతి అంతా చీకటి
వినియోగదారుడు బలహీనుడు
గరికపత్రి మృణ్మయపాత్ర
ఉండ్రాళ్ళు కుడుములు
మాత్రం సిద్ధంచేశా ఆరగించు

పట్టు పరిశ్రమ మా ఊళ్లో
రాష్ట్రంలో లోకంలో
అబివృద్ధి చెందింది
అదే సెరికల్చర్ కాదు క్రోకాచింగ్

నేను నీకు 25 పైసలు
గొడుగు పట్టు తాను
అది పాతదే ఇంకా ఉన్నది
క్రొత్తది కొనలేను
రక్షించి మముబ్రోవ
రావయ్య రావయ్య
పార్వతీ పుత్ర

చంద్రులు కలి వంద్రులు
ఇంద్రులూ రవీంద్రులు
నవ్వితే మీ నాన్న నడిగి
త్రిశూలం విసురు

బాద్రపదం వచ్చినా
దేశంలో కొన్ని చోట్ల
పట్టలేదు ఇంకా ముసురు
చెరువులు నిండ లేదు
కలువలు కరవైనాయి

— ఎం ఎస్ ఎం

బంగారు పాప

కాస్సేపు కళ్ళు మూసుకొని పడుకోండి అని వంట ఇంట్లోకి నడిచింది రేవతి

ఒక గంటలో వంట పూర్తి చేసింది

అనంత్‌కి తలనొప్పి తగ్గటంతో లేచి వేడినీళ్ళు స్నానం చేసాడు స్నానం చెయ్యడంతో అలసటమాయమై ఒళ్ళు తేలిగ్గా అయినట్లనిపించింది

ఏమండీ! వంట అయిపోయింది విజ్జీ ఇంకారాలేదు ఎవరింటికి వెళ్ళిందో ఒకసారి చూసి వస్తారూ! అంది రేవతి

తప్పుతుందా నాకు! అని విజ్జికోసం బయలు దేరాడు

డైనింగ్ టేబుల్ మీద అన్నీ అమర్చి బర్త రాకకోసం ఎదురు చూడసాగింది రేవతి

ఒక పావుగంట పోయాక ముఖం వ్రేలాడేసుకొని వచ్చిన బర్తని చూసి ఏమండీ! విజ్జీ ఏదండీ? మీరొక్కరే వచ్చారేం? అంది కంగారుగా!

విజ్జి ఈ నాలుగిళ్ళలోను లేదు

మరి మరి ఎక్కడికి వెళ్ళిందండి గొంతునిండా ఆందోళన నిండగా అంది రేవతి

ఏమో! నాకేం తెలుసు? అసలు దాన్ని అంత బాద్యతా రహితంగా పైవాళ్ళ ఇళ్ళల్లో వదిలెయ్యడం నీది తప్పు

ఇప్పుడు తప్పొప్పులు ఎంచుకు కూర్చుంటే పలిత మేమిటి? అసలు విజ్జీ ఏమైందండీ! అంది ఆందోళనగా

నాలుగిళ్ళకు వెళ్ళాను ఎవరి ఇంట్లోనూ లేదు ఎంత సేపూ నీ పని నీదేగాని దాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్న ఆలోచనలేదు అదిప్పుడు ఎటు వెళ్ళి పోయిందో ఏమిటో! అన్నాడు అనంత్ బాధగా

వద్దండీ! అలా అనకండి విజ్జి విజ్జి ఎక్కడికీ పోదు ఇక్కడే ఎక్కడో ఉంటుంది పదండి నేను వస్తాను దాన్ని వెతుకుదాం అంది రేవతి కళ్ళల్లో తిరిగిన కన్నీటిని తుడుచుకుంటూ!

అప్పటికే రాత్రి ఏడు గంటలవడంతో చీకటి బాగా అలముకుంది అనంత్ రేవతి చుట్టు ప్రక్కల వాళ్ళందరి ఇళ్ళకు వెళ్ళి విజ్జి ఉందేమోనని అడిగారు కానీ ఎక్కడా విజ్జి కనిపించక పోవడంతో మతి పోయిన వాళ్ళలాగ ఇంట్లో అడుగు పెట్టారు

విజ్జి కనిపించడం లేదన్న వార్త ఆ చుట్టు ప్రక్కల దావానలంలా వ్యాపించి పోయింది

రేవతికి దుఖం ఆగడం లేదు అనంత్ మతి పోయిన వాడిలాగ కూర్చుండి పోయాడు

చుట్టు ప్రక్కల వాళ్ళంతా అనంత్ ఇంట్లో గుమిగూడారు

విజ్జి బొద్దుగా తెల్లగా మిలమిలలాడే కళ్ళతో దొరబిడ్డలాగుంటుంది అందుకే ఆ చుట్టు ప్రక్కల వాళ్ళంతా విజ్జిని బంగారు పాప అనిపిలిచేవారు

చూడమ్మా! రేవతీ! ఇలా పాపకోసం ఎంతసేపు కూర్చుంటావు కాస్త ఎంగిలిపడమ్మా! అసలే నువ్వు ఒట్టి మనిషివి కూడాకాదు అందొక ఇల్లాలు

నేనేమై పోయినా ఫర్వాలేదు పిన్నిగారూ! నావిజ్జి నా బంగారు తల్లి కనబడాలి ఇంత రాత్రి వరకు ఎక్కడుండి పోయిందో ఏమిటో! దాని ఒంటి మీద ఒక బంగారం గొలుసు చిన్న ఉంగరం కూడా ఉన్నాయి ఆ బంగారాని కాశపడి ఏ దొంగ వెధవైనా దాన్ని ఎత్తుకు పోయాడేమోనని బయంగా వుంది అంది రేవతి ఏడుస్తూ

అమ్మా! చెల్లెమ్మా! నువ్విలా బెంబేలు పడితే లాబం లేదు ఇప్పుడే పోలీసు రిపోర్టు ఇస్తాం మన బంగారు పాప మరొక గంటలో మన ఇంట్లో ఉంటుంది దాని కోసం నువ్వు బెంగ పడి అన్నంతినడం మానెయ్యొద్దు నచ్చజెప్తున్నట్టు అన్నాడు కిషోర్!

వద్దు నాకేమి వద్దు నా పాప నాకు కావాలి ఏడుస్తూ వెక్కిళ్ళ మద్య అంది రేవతి

పదండి అనంత్‌గారూ! పాప ఎక్కడుందో మనమూ వెతుకుదాం అన్నాడు రవివర్మ

రేవతిని మేము చూస్తుంటాం మీరు త్వరగా వెళ్ళి పాపని వెతకండి అంది కిషోర్ బార్య పద్మావతి

నలుగురు మగవాళ్ళూ జట్టుగా విజ్జిని వెతకడానికి బయలుదేరారు

★ ★ ★ ★ ★

రేవతిని ఒక్కదాన్ని వదలి ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు రేవతి చేత అన్నంతినిపించ లేక విసిగి పోయి ఎవరి ఇళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు అమ్మలక్కలు

ఆ ఇంట్లో రేవతి ఒక్కతే శోకదేవతలా ఏడుస్తూ కూర్చుంది పాపని వెతకడానికి వెళ్ళిన అనంత్ కిషోర్ రవివర్మ ఎవ్వరూ తిరిగి రాలేదు

గడియారం తొమ్మిది గంటలు కొట్టడంతో ఉలిక్కిపడి అమ్మో! అప్పుడే తొమ్మిదై పోయింది ఇంత వరకు పాప జాడ తెలియలేదు అసలే ఆకలికి ఆగలేదు ఆ చిన్ని కడుపుకి కాసిన్ని పాలైనా ఎవరు పడతారు అనుకుంది మనసులో

ఎక్కువ సేపు ఏడవడం వల్ల రేవతి కళ్ళు ఉబ్బిపోయాయి గొంతులో నుండి సన్నగా వెక్కిళ్ళు వినిపిస్తున్నాయి అంత వరకుఏమీ తినక పోవడం వల్ల కడుపు రాయిలాగ అయిపోయినట్లనిపిస్తోంది

కానీ ఇప్పుడామెకు ఏదీ తినాలని లేదు కనీసం మంచినీళ్ళైనా ముట్టుకో బుద్ధి వెయ్యడం లేదు ఆమె మనసంతా చిన్నారి పాపే నిండిపోయి వుంది ఇదంతా తన అశ్రద్ధ వల్ల తన నిర్లక్ష్యం వల్లే జరిగిందనుకుంటుంటే గుండె పిండినట్లనిపించసాగింది

అసలు కామాక్షమ్మ ఊర్లో ఉంటే ఇంత అనర్థం జరిగేది కాదు ఆమె మనసు ఒకసారి గతంలోకి తొంగి చూసింది

అవి తనకి పెళ్ళైన కొత్త రోజులు తను అనంత్ జీవిత భాగస్వామిగా ఆ ఇంట్లో అడుగు పెట్టిందో లేదో అనంత్‌కి ప్రమోషన్ రావడం ఆ ఊరు నుండి ట్రాన్స్ఫర్ అవడం జరిగి పోయింది

అనంత్ తండ్రి ఉన్న ఊర్లో పొలాన్ని ఇంటిని

వదిలి, కొడుకు వెంట వెళ్లేందుకు అంగీకరించక పోవడంతో, ఆయన తనని తీసుకొని ఈ ఊరు వచ్చేసారు

తనకి ఒంటరిగా ఉండాలంటే చచ్చేటంత భయం అందుకే నాలుగు వాటాలు కలిసి ఉన్న ఇంట్లో కాపురం పెట్టారు ఆయన ఆఫీసుకి వెళ్ళి పోయినా, ఒకటి రెండు రోజులు కాంప్ వెళ్ళిపోయినా, తను ధైర్యంగా ఉండగలిగేది

ఈ ఇంటి గలావిడ కామాక్షమ్మ తనని స్వంత బిడ్డలాగ చూసుకునేది ఆయన ఊర్లో లేనప్పుడు, తనకి సహాయంగా, రాత్రి వేళ తన దగ్గరే పడుకునేది

ఈ ఊరు వచ్చిన కొద్ది రోజులకే తను నెల తప్పడం జరిగింది తను నెలతప్పిన దగ్గరనుండి, ఆయన ఎన్నోరకాల పళ్ళు, మందులు తెచ్చి పడేసే వారు పళ్ళ రసం తియ్యడం దగ్గర నుండి, మందులు వేసుకోవడం వరకు, అన్నీ కామాక్షమ్మ గారే చూసుకునే వారు

చిన్నతనంలో తల్లి పోయి, సవతి తల్లి పెంపకంలో ప్రేమ, అభిమానం అంటే ఏమిటో తెలియకుండా పెరిగిన తనకి కామాక్షమ్మని చూస్తుంటే, చచ్చిపోయిన అమ్మ తిరిగి వచ్చిందా అనిపించేది

అందుకే తను ఎనిమిది నెలల వరకు, పురిటికి కన్నవారింటికి వెళ్ళలేదు అసలు తను ఇక్కడే ఆస్పత్రిలో పురుడు పోసుకోవాలనుకుంది కానీ నాన్న బలవంతం మీద అక్కడికి వెళ్ళక తప్పలేదు



నాట్య గణపతి
(చిత్రం బి వెంకటేశ్వరరావు)

నాన్న మనసు బాధ పెట్టడం ఇష్టంలేక, తను అక్కడికి వెళ్ళింది గాని, తను అక్కడ ఏం సుఖపడింది? వెళ్ళిన దగ్గర నుండి, పిన్ని సాధింపులు, తమ్ముడు, చెల్లెళ్ల నిర్లక్ష్యం, తనని ఎంతో వేదనకి గురి చేసేవి

ఇంత డబ్బు పెట్టి పెళ్ళి చేసాం ఇంకా పురుళ్ళు, పుణ్యాలు అని నానెత్తి మీద కెక్కితే, ఇంక నాకూ, నా పిల్లలకు దారేది? అని పిన్ని, నాన్నదగ్గర విసుక్కునేది

కొంతం కాస్త నోరు తగ్గించవే'అదివింటే బాధ పడుతుంది తొలి పురుడు కన్న వారింట్లో పోసుకోకపోతే, అత్తవారింట్లో పోసు కుంటుందా' అని నాన్న మందలించేవారు.

ఔను లెండి అది మీ కూతురుగా' అన్ని వైభోగాలు దానికే జరగాలి నేను, నా బిడ్డలు అడుక్కు తినాలి అనేది ఉక్రోషంగా'


ఆమాట వినడంతోనే నాన్న పిన్ని చెంప ఛెళ్ళు మనిపించారు చిన్నప్పటి నుండి తనంటే ముద్దు ఎక్కువ నాన్నకి అందుకే తనని ఎవరేమన్నా భరించ లేక పోయేవారు

అప్పటికే పాప పుట్టి నెలరోజులై పోయింది

ఇంకా ఆ ఇంట్లో ఉండి, నాన్నకి, పిన్నికి మధ్య గొడవలు సృష్టించడం ఇష్టం లేక, ఆయన్ని వచ్చి తీసుకు వెళ్ళవలసిందని ఉత్తరం వ్రాసింది

తనని వదలి రెండు నెలలు ఉండడమే ఆయనకెంతో కష్టమై పోయింది తన ఉత్తరం అందడంతోనే రెక్కలు కట్టుకొని వాలారు

పాపకి నామకరణం, బారసాల క్లుప్తంగా జరిపించి, తనని తీసుకొని ఈఊరు వచ్చేసారు



పాప బోసి నోటితో బొద్దుగా అందంగా ఉండేది

పాపకి నెల నిండకుండానే తను ఆ ఇంట్లో అడుగుపెట్టింది చిన్న పిల్లకి ఎలా సంరక్షణ చెయ్యాలో తనకి బొత్తిగా తెలియదు

తన అవస్థ గమనించి అన్నీ కామాక్షమ్మ గారే చూసుకునేవారు పాపకి ఒళ్ళు రుద్దటం నీళ్ళు పొయ్యటం అన్నీ ఆవిడే స్వయంగా చేసేవారు

పాపకి మూడు నెలలు నిండిన దగ్గరనుండి ఇక ఆవిడను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక తనే నీళ్ళు పోస్తాననేది కానీ ఆమె ఒప్పుకుంటేనా!

అమ్మాయ్! నువ్వింకా చిన్నపిల్లవి దానికి నీళ్ళు ఎలాపొయ్యాలో నీకు తెలియదు ఏ ముక్కులోనో పోశావంటే దాని ప్రాణం ఏమైపోతుంది? అని దెబ్బలాడి మరీ తన చేత నీళ్ళు పొయ్యనిచ్చేది కాదు

పాపకి కామాక్షమ్మ దగ్గర బాగా చేరిక అయ్యింది

పాపకి నెలలు నిండుతున్న కొద్దీ పూర్ణచంద్రుడిలా అందంగా తయారవ సాగింది

కామాక్షమ్మ పాపని వదలి ఒక్కక్షణం ఉండేదికాదు ఆ చుట్టుప్రక్కల వాళ్ళంతా పాపని తీసుకొని వెళ్ళి ఆడించేవారు

తను ఎవరినీ ఏమీ అనేదికాదు ఆ చుట్టు ప్రక్కల ఎవరింట్లోనూ అంత చిన్న పిల్లలు లేక పోవడం వల్ల విజ్జిని అందరూ అపురూపంగా చూసుకునే వారు

ఎవరైనా వచ్చి విజ్జిని తీసుసుకు వెళ్తానంటే తను కాదన లేక పోయేది ఇంట్లో తన పనికి అడ్డు తగలకుండా ఉంటుందని తనూ విజ్జిని స్వేచ్ఛగా వదిలేసింది విజ్జికి అక్కడున్న నాలుగిళ్ళల్లోనూ బాగా చనువు పెరగడంతో అది తెల్లవారే సరికి ఎవరింటికో ఒకళ్ళింటికి వెళ్ళి పోయేది

కిషోర్ అన్నయ్యగారి పిల్లలు స్వప్న రాజేంద్ర అయితే విజ్జిని ఒక్కనిముషం వదలి ఉండేవారు కాదు ఆ ప్రక్క పోర్షన్‌లో ఉండే పిల్లలు మదన్ రాజీవ్‌కి కూడా విజ్జి అంటే ముద్దే!

అందరూ విజ్జిని బంగారుపాప బంగారుపాప అని పిలుస్తుంటే తను ఎంతో సరదా పడేది తన్ని

బంగారు పాప

అంత అందమైన అమ్మాయిని ప్రసాదించినందుకు ఆ భగవంతుడికి మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకునేది

విజ్జి అందరి దగ్గర చనువుగా తిరుగుతుంటే తను ఆనందించేదే తప్ప అడ్డు చెప్పేది కాదు నిద్రలేచింది మొదలు ఎక్కడెక్కడో ఆటలు ఆడి చీకటి పడేసరికి ఇంటికి వచ్చేసేది అటు వంటిది ఈ రోజు పాప కనబడకుండా పోయిందంటే ఏ దొంగవెధవో వచ్చి పాపని ఎత్తుకు పోయి ఉండాలి దాన్ని కన్నది తనే అయినా ఈ చుట్టు ప్రక్కల వాళ్ళందరికీ అది కంటి పాప అయిపోయింది

అసలు దాని మీద అందరూ అంత ప్రేమ పెంచుకోవడం వల్లే ఆ దేవుడు పాపని తనకి దూరం చేసాడు భగవాన్! నా పాపని నాకు దక్కించు అది మళ్ళీ నా కళ్ళముందుంటే నీకు నాతల నీలాలిస్తాను అస్పష్టంగా గొణుక్కుంటూ ఎదురుగా ఉన్న వెంకటేశ్వరుడి పటానికి దణ్ణం పెట్టుకుంది రేవతి

ఇంతలో అనంత్ రావడంతో దిగ్గున లేచింది రేవతి

ఎమండీ! పాప కనిపించిందా! అంది ఆత్రంగా!

లేదు రేవతీ! ఇంతసేపూ ఊరంతా తిరిగి తిరిగి వచ్చాం పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చాం విజ్జి సంగతి రేపటికి గాని తెలియదు అన్నాడు అనంత్ నిస్త్రాణ గా

అయ్యో! నేనెంత పాపిష్టి దాన్నండీ! నావల్లే పాప మనకి దూరం అయ్యింది అని తల బాదుకొని ఏడ్వసాగింది రేవతి

ఇంతలో వీది తలుపు శబ్దం అవడంతో ఆత్రంగా లేచి వెళ్ళి తలుపు తీసాడు అనంత్!

ఎదురుగా మాదవ్ భుజాల మీద విజ్జి

ఇక ఆనందం పట్టలేక విజ్జీ! మా విజ్జీయేనా! అన్నాడు

ఔనండీ! పొరపాటు జరిగిపోయింది నన్ను మన్నించండి అన్నాడు మాదవ్ విజ్జిని అతడి కందిస్తూ

ఏం జరిగిందండీ! అసలు మా విజ్జి ఇంతసేపు ఎక్కడుంది మేమంతా ఎంత గాబరా పడ్డామనుకున్నారు ఆఖరికి పోలీసురిపోర్టు కూడా ఇచ్చాం

విజ్జీ సాయంత్రం మా ఇంటి కొచ్చింది అప్పటికే మేము సినిమాకి వెళ్ళడానికి తయారుగా ఉన్నాం విజ్జీని మీ ఇంటి దగ్గర అప్పజెప్దామంటే విజ్జి రానని పేచీ పెట్టింది మా పిల్లలు సుదీర్ రమ్య కూడా ఎన్నాళ్ళ బట్టో విజ్జిని సినిమాకు తీసుకు వెళ్ళాలని ఆశపడుతున్నారు

డాడీ! విజ్జిని సినిమాకి తీసుకు వెళ్దాం అంది రమ్య

ఐతే! వాళ్ళమ్మగారికి చెప్పిరండి అని నేను ఆటో పిలవ డానికి వెళ్ళి పోయాను

వాళ్ళు సినిమా హడావిడిలో మీతో చెప్పడం మరచి పోయారట! ఇలా జరుగుతుందనుకో లేదు ఐయామ్ వెరీ సారీ! అన్నాడు మాదవ్!

భర్త చేతిలోంచి పాపని అందుకొని విజ్జీ! నా బంగారు తల్లీ ఇంతసేపూ ఎమై పోయావోనని అలమటించి పోయాను అని పాప బుగ్గలు పుణికి ముద్దుపెట్టుకుంది రేవతి

పాప బిస్కట్లు పాలు తీసుకొని ఇప్పుడే పడుకుంది ఇక నేను వెళ్ళొస్తాను అని మాధవ్ లేచాడు

చూసావా! రేవతీ! విజ్జీ ప్రక్క వీధిలోకి కూడా వెళ్ళిపోయింది అసలు దాన్ని ఇకనుండైనా జాగ్రత్తగా చూసుకో! ఆ మాదవ్‌గారింటికి వెళ్ళింది కాబట్టి సరిపోయింది లేకపోతే ఏమైపోను? అన్నాడు అనంత్!

నాకు ఇంకేం చెప్పకండి ఇక నుండి దాన్ని జాగ్రత్తగా చూసుకుంటాను ఈ రోజు ఎంత గండం గడిచింది అని పాపని మంచం మీద పడుకో బెట్టింది రేవతి □

స్వతంత్ర భారతదేశం నలభై సంవత్సరాలలో సాధించిన విజయాలు

గత నాలుగు దశాబ్దాల కాలంలో స్వతంత్ర భారత దేశం అన్ని రంగాలలోను పురోగమించింది.
భారతదేశాన్ని అత్యున్నత స్థానాన ఉంచడమనే లక్ష్య సాధన కోసం మనమందరం కలిసి కృషి చేస్తున్నాము.

మన విజయాలను తిలకించండి


- ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధత, ఉత్పత్తి మూడు రెట్లు పెరిగింది.
- 70 శాతం గ్రామాల విద్యుదీకరణము
- సేద్యపు నీటి సదుపాయాల కల్పనలో అద్భుత ప్రగతి
- ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలతో సహా బలహీన వర్గాల ఉద్ధరణకు ప్రత్యేక కార్యక్రమాలు
- గత కొద్ది సంవత్సరాలలోనే ఏడి కోట్ల మంది ప్రజలను దారిద్ర్య రేఖకి పైగా తేవడమైనది
- మసూచి, ప్లేగు రోగాలు సంపూర్తిగా నిర్మూలింపబడ్డాయి ఆరోగ్య సదుపాయాలను విశేషంగా పెంచడమైనది
- జనన కాలమప్పుడు ఊహించే ఆయుఃప్రమాణము 32 నుంచి 55 సంవత్సరాలకు పెరిగింది
- స్కూళ్ళ సంఖ్య, వాటిలో చదివే విద్యార్థుల సంఖ్య విశేషంగా పెరగడంతో అక్షరాస్యతా రేటు రెట్టింపైంది

- రవాణా, కమ్యూనికేషన్ సదుపాయాలలో అద్భుతమైన పురోగతి
- ఉక్కు ఉత్పత్తి తొమ్మిది రెట్ల కంటె కూడా ఎక్కువ పెరిగింది : అల్యూమినియం ఉత్పత్తి పెరుగుదల డెబ్బయి రెట్లు
- ముడి తైలపు ఉత్పత్తి 120 రెట్లు అధికం
- బొగ్గు ఉత్పత్తిలో అయిదింతలు వృద్ధి
- అణు ఇంధన టెక్నాలజీలో పూర్తి నైపుణ్యం గల ఒకే ఒక వర్ధమాన దేశం మరియు ప్రపంచంలోని మొత్తం ఏడెనిమిది దేశాలలో భారతదేశం ఒకటి
- తమ స్వంత రాకెట్టుతో తమ స్వంత ఉపగ్రహాన్ని పంపిన భారతదేశం ప్రపంచ దేశాలలో ఏడవది
- ప్రపంచంలోని మొట్టమొదటి పది పారిశ్రామిక దేశాలలో భారతదేశానికి నేడు స్థానం ఉంది

మనమెంతో ముందుకి వెళ్ళాము అయినా ప్రతీ కంటి నుండి కన్నీటిని తుడిచివేయాలన్న మహాత్మాగాంధీ కన్న కలలు
మన మింకా తీర్చవలసి ఉంది వెళ్ళవలసిన దూరం ఇంకా ఎంతగానో ఉంది అయితే సాధించిన
విజయాలను మనం చూసుకొని సమంజసంగానే తలెత్తుకొని తిరగవచ్చు


సాధించిన పురోగతి మనకు గర్వకారణం.

davp 87/222



ఇవి చిన్న సమస్యలా?

బాలల రామాయణం (దీన) వ్రాయాలంటే మరో వాల్మీకి జన్మించాలి! మళ్ళీ ఒకసారి శ్రీరామచంద్రమూర్తి ఆవిర్భవించి యీ బాలల కష్టాలు గట్టెక్కించాలి! మన దేశంలో అన్ని రకాల కష్టాలున్నాయి యీ పసివారికి ఈ రోజుల్లో చిన్నా పెద్దా ఆడ మగ వయసుతో నిమిత్తం లేకుండా అందరూ హొటల్స్‌కు వెళ్తున్న వారే! పెద్ద పెద్ద హొటల్సులోనే కాదు రోడ్డు ప రగా వుండే చిన్న కాఫీ టీస్టాల్స్‌లో కూడా అనేక మంది పసివాళ్ళు ఎనిమిది సంవత్సరాల వయసుగల వాళ్ళు కూడా క్లీనర్స్‌గా పని చేస్తుంటారు మీ అందరి దృష్టి ముఖ్యంగా వీళ్ళ మీదే



పడుతుంది యజమాని దగ్గర నుంచీ కస్టమర్స్ దాకా రేయ్ యిటు రా ఈ టేబుల్ శుభ్రం చేయి అని గదమా యిస్తూనే వుంటారు


మాసిన తలలతో మురికి బట్టలతో కాళ్ళకు చెప్పులు లేకుండా వుసూరు మంటూ మనకు దర్శనమిస్తుంటారు సిల్వర్ ట్రేని పొట్టకానించుకుని నల్లని తడి బట్ట ఒక చేత్తో ప్యాసింజర్సు తిన్న యెంగిలి పళ్ళాలు మరో చేత్తో తీసికెళ్తుంటారు ఉదయం లేచింది మొదలు పడుకోబోయేదాకా చేసిన పనే చేసి అలసిపోతారు యీ అబాగ్యులు వీరి ముఖంలో చిరు నవ్వు వుండదు! నెలంతా కష్టపడి సంపాయించినా ఫలితం చాలా మంది చిన్నారులకు దక్కదుట ఈ పసి వాళ్ళ తల్లి కాని తండ్రి కాని పస్టు తారీక్కల్లా వచ్చి జీతం తీసికెళ్తారుట ఎదుగూ బొదుగూ లేని జీవితం అందరి దృష్టిలో చులకనగా చూడబడటం తమ యీడు పిల్లలు దర్జాగా వచ్చి తింటుంటే ఆ పసి వాళ్ళ మనసులు బాధ పడకుండా వుంటాయా ఈ శ్రమ జీవులు వయసు వచ్చిన తరువాత చదువు కుంటే మంచి వుద్యోగం వస్తుందని తెలుసుకుంటారే అనుకోండి- ఏం లాభం? రెక్కాడితేగాని డొక్కాడదు తల్లి తండ్రి వూరుకోరు సంపాయించక పోతే! ఇంకా కొన్ని సంఘటనలు చూస్తున్నాం కొన్ని హొటల్స్‌కి దగ్గర దగ్గర షాపుల వాళ్ళు ఖాతా దార్లుంటారు ఖాతాదార్లకి యీ పసి వాళ్ళే ఆ వేళకి కాఫీ టిఫెన్లు అందచేయాలి విపరీతమైన రద్దీలో రెండు చేతుల్తోనూ వేడి కాఫీలు తీసి కెళ్తుంటారు ఏ సైకిలో ఈ కుర్రాడికి డీ కొడ్తుంది వేడి కాఫీలు వంటి మీద పడటం గ్లాసులు పగలటం- ఫలితంగా యజమాని చేత చీవాట్లు చూసుకు నడవక్కర్లా ఈసారి గ్లాసులు ఖరీదు నీ జీతంలో విరగ్గోస్తా అన్న బెదిరింపు ఇంకా చెప్పాలంటే సభ్య సమాజం వినలేని చూడలేని- కొన్ని దారుణమైన పనులకు కూడా యీ చిన్నారి బాలలనే వుపయోగించుకుంటారు అవినీతి పనులకు! లాడ్జీల్లాంటి వాటిల్లో! వీరి మెదడులో దనముంటే అన్నీ సుఖాలే అని ముద్ర పడ్తుంది ఫలితంగా మాట్కా పేకాటలు ఆడటం యింకా దనార్జనకు దేశ ద్రోహులుగా మారటం- మనం వింటూనే వున్నాము ఇలాంటి దీన బాలల సమస్యలు ఎవరు తీరుస్తారు? ఎవరికి పట్టింది? పాలకులకేమో యీ సమస్యలు చాలా చిన్నవిగా కన్పిస్తాయి! అదిక సంతానం, దరిద్రం నిరక్ష రాస్యత ముఖ్య కారణాలు చిన్నారి బాలల కష్టాలకు! చిన్నారి బాలలకు సుఖమయ జీవితం రావాలని కాంక్షిద్దాం!

-మంటసాల సరళాదేవి,
విజయవాడ

భగవంతుడే అవతరించాలి

బంగారు బాట మాట దేవు డెరుగును కాని ముళ్ళూ రాళ్ళూ లేని యేదో ఒక మంచి దారిని చూపిస్తే చాలు బావి బారత పౌరులకు ఈ కలి కాల విశేషం యేమిటో కాని ప్రతివారు ఉచిత సలహాలిచ్చేవారూ శ్రీరంగ నీతుల్ని చెప్పే వారే యెక్కడ చూసినా సొంతానికి లక్షలు ఖర్చు పెడతారు తమ స్వార్థాన్ని ఆశించి అందువల్ల పైసా విలువ కల పలితం లేకున్నా సరిపెట్టు కుంటారు

వాడి తల్లిదండ్రు లెవరో యెవరికీ తెలియదు తన హోటల్లో కప్పులు సాసర్లు గ్లాసులు కడిగే ఆ చిన్నారి బాలుణ్ణి తెచ్చిన హోటలు యజమానికే



తెలుసు మగడు కొడితే మదూకరం వాడూ కొట్టాడు అన్న సామెతలా కనీసం ఆ పిల్లవాడి పేరు కూడా ఎవరికీ తెలీదు వాణ్ణి హోటలు యజమాని దొంగ అంటాడు ఊరంతా ఒరే! దొంగోడ! అంటారు

ఎవరినీ విసుక్కుని కొట్టడం గాని కనీసం పల్లెత్తు తప్పు మాట పల్కటం కాని ఆ దొంగోడు ఎరుగడు వాడు పూచిక పుల్ల కూడ దొంగతనం చేసిన వాడు కాడు అదొ కబిరుదు అయింది

ఇలాంటి దిక్కు మొక్కు లేని అనాదులైన చిన్నారి బాలలీ ప్రపంచంలో ఎంత మందీ కలి కాలానికి అలంకారాలుగా ఉన్నారో! వారి బ్రతుకుల్ని బాగు చేయడానికి మళ్ళీ ఆ బగవంతుడు అవతరించాలి

—ఆకెళ్ళ సుబ్బారావు,
కపిలేశ్వరపురం (తూ గో) □

కూపన్


ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

ఎన్ కోడ్



TEMPTED?



Luscious, juicy, soft Gulab Jamoons. That just melt in the mouth. Tempt you to keep on picking!

The real taste of Gulab Jamoon—as only ORKAY Instant Gulab Jamoon mix can give

Also available ORKAY Idli Vada, Dosa Jilebi Rava Idly Puliyogare Bisibele Bhath Instant Mixes and Masalas



ORKAY®

INSTANT GULAB JAMOONS

ORKAY® – *a delicious tradition.*

Dattaram/RK/10 86

ఫాల్గుణి డైరీ

మరో కట్నం మరణం!

అలీనకాపాలెం గ్రామానికి చెందిన మీర్జా హుస్సేన్ అనె ఆయన తన తల్లిదండ్రులతో కలసి, తన భార్య జహిరాబేగంను నానా బాదలూ పెట్టేవాడట మొన్న పదవతేదిన ఆమె శవం కనికేలమడుగు అనే వో కాలువలో దొరికిందట ఆమె సోదరుడు తన చెల్లిని అత్తవారు, బర్త కలిసి చంపి వుంటారని పోలీసు పిర్యాదు యిచ్చాడట ఆమెను పెట్టిన బాదలను గురించి కూడా ఆయన పోలీసులకు నివేదించాడట

ఏడేళ్ల బాలిక మానభంగం!

కర్నాటకకు చెందిన కావేరి అనే గ్రామంలో వీరబద్రయ్య అనే అతని ఏడేళ్ళ కూతురు గౌరి అనే అమ్మాయిని మామిడిపళ్ళు యిస్తానని భీమణ్ణ అనే అతను పిలిచి, ఆ పిల్ల మీద తన కామ వాంచ తీర్చుకున్నాడట అంతేగాక, ఆమె చెవుల దుద్దులు కూడా వొలిచేసుకున్నాడట

రోడ్డుపై నోట్లు!


పిలిప్పైన్స్‌కు చెందిన మబాలాకాట్‌లో కొందరు దొంగలు వో బ్యాంకును ఎంచక్కా దోచి, కారులో పారిపోతూండగా వారి కారును పోలీసు జీపు తరుముకుంటూ కూడా పడ్డదట జీపు వేగం చూస్తే అది తమను పట్టేస్తుందేమోనని భయపడిన దొంగల్లో వో చాణుక్యుడు గమ్మున తాము దొంగతనం చేసిన నోట్లలో వో కట్ట తీసుకుని నోట్లను రోడ్డు మీద విసిరాడట దాంతో జనం హావురావురంటూ ఆ నోట్ల కోసం రోడ్డు కడ్డం పడడం, తత్ఫలితంగా పోలీసు జీపు హారను నొక్కుకుంటూ ఆగిపోవటం జరిగాయట

ఎడమచేత్తో వ్రాస్తే బడి నుంచి బహిష్కరణ!

కలకత్తాలోని వో కాన్వెంటులో విద్య అనే అమ్మాయి చదువుతోందట ఆ పిల్లకు ఎడమచేయి వాటం వల్ల ప్రతి పనీ ఎడమ చేతితోనే చేయటమే గాక, వ్రాత కూడా ఎడమ చేత్తో వ్రాస్తోందట ఎన్నిసార్లు చెప్పినా అలవాటు మాననందువల్ల ఆ కాన్వెంటు హెడ్ మిస్ట్రెస్ ఆమెను స్కూలు నుంచి బహిష్కరించిందట

స్థూలకాయునిగా గిన్నిస్ బుక్‌లోకి ఎక్కిన చిన్నారి బాబు!

ప్రపంచంలో కెల్లా అల్బర్ట్ జాక్సన్ అనే నీగ్రో అతి లావుపాటి వ్యక్తిగా గిన్నిస్ బుక్‌లోకి ఎక్కాడట పుట్టినప్పుడే 9న్నర కిలోల బరువున్న ఆ భీమబలుడు శుక్లపక్ష చంద్రునిలా 14 ఏళ్లకే 290 కిలోల బరువెక్కి ఆనక 385 కిలోలకి అతి సునాయాసంగా చేరిపోయాడట ఈతడు తన స్థూలకాయాన్ని చూసి మురిసిపోతూ తాను వెయ్యి పౌనుల బరువుకు ఎదగాలన్నదే తన కాంక్ష అని శలవిచ్చాడట ఈ బాబు పొట్ట చుట్టు కొలత 255 సెంటి మీటర్లట - అనగా 8 1/2 అడుగులు అన్నమాట - బాబ్రోయ్! □


కలియుగ బొజ్జలు
బాపు
నేను లంచం తీసుకున్న వెంటనే తినిపారేస్తాను! ఇహ నన్ను పట్టుకునేదెవరు!
పెద్దవాళ్లని పనిమీద కలవటానికి వొచ్చినపుడు - ఏదైనా తినటానికి తేవాలని తెలీదట్రా!
ఏంట్రా వీడు దుక్కలా వున్నాడు - ఏదైనా పనిచేసుకోకూడదా అని మీరనుకోవచ్చు తల్లీ! పని చేస్తూనేవున్నాను - కానీ ఆ డబ్బు తిండికే చాలటం లేదు!
ఈ సారి మా ఇంట్లో వారంకంటే ఎక్కువ వుండనయ్యా! నిజం - నామాట నమ్ము!
... అయితే నువ్వు వాడ్నే ప్రేమిస్తున్నావన్న మాట!

హైదరాబాద్ నోట్‌బుక్

అత్యద్భుత ధనుర్విద్యా ప్రదర్శనం

ఇండియన్ నేషనల్ థియేటర్స్ తన 36వ వార్షికోత్సవంలో అభినవ ద్రోణ, దనురాచార్య శ్రీ ఎల్ వేంకటేశ్వరరావు గారి అత్యద్భుతమైన దనుర్విద్యా ప్రదర్శనం ఏర్పాటుచేసి జంటనగరాల ప్రేక్షకులను ఆశ్చర్యానందాలతో ముంచివేసింది శ్రీ వేంకటేశ్వరరావు గారు 70 సంవత్సరాలు దాటిన వృద్ధులు దనుర్వేదంలో నిర్వచించిన చల, అచల, చలాచలాది లక్ష్యాలను, మత్స్య యంత్ర చేదనం, సప్తసాల విచ్చేదనం, శబ్దవేది మున్నగు అపూర్వ కృత్యాలు జరిపి ప్రేక్షకుల మన్ననలు పొందారు తన కుమారుని కంటిపై రెండు రూపాయలు పెట్టి రెండు బాణాలతో కొట్టినప్పుడు కుమారుని తలపై ఉన్న లక్ష్యాన్ని చేదించినప్పుడు ప్రేక్షకుల ముఖ్యంగా బాల మహిళల హృదయాలు కుమారునికి ఏమవుతుందో ఏమో అనే ఆవేదనోద్వేగాలతో తల్లడిల్లి పోయాయి అతనికి ఎమీ కాకూడదు స్వామీ ఏమిటీ ముసలాయన ఇలాటి అమాయిత్యాలు చేస్తున్నాడు అనే ఆక్రోశాలు వినిపించాయి శబ్దవేది లక్ష్యాన్ని కొట్టడం మరీ వింత శ్రీ వేంకటేశ్వరరావు కళ్ళకుగంతలు కట్టుకొని శబ్దం వినవస్తున్న వైపు బాణం ప్రయోగించడానికి ముందు ప్రేక్షకుల వైపు తిరిగి క్రమంగా చక్రాకారంగా తిరుగుతూ ధ్వని స్థలం గుర్తించి బాణం ప్రయోగించేటప్పుడు ఆ బాణం తమపై ఎక్కడ పడుతుందో అని తల్లడిల్లి పోయారు సప్తసాల విచ్ఛేదనంలో దూర దూరంగా అస్తవ్యస్తంగా నాటిన ఏడు కర్రలను ఒక వరసులో లేని వాటిని ఒకే బాణంతో కూలదోయడం ఆశ్చర్యకరమే శ్రీ వేంకటేశ్వరరావు దనుర్విద్యా నైపుణ్యం చూచిన పిదప పురాణాలలో చెప్పిన మన వీరుల పరాక్రమ గాథలు ఏమాత్రం అవిశ్వసనీయాలు కావని ఎవరికైనాదృడ బావం కలుగుతుంది శ్రీరావు తమ విద్య తమతోనే తమలోనే సమసి పోకుండా తమ కుమారునికి, మరికొందరు శిష్యులకు నేర్పడం చాల ప్రశంసనీయం మనదేశంలో ఆనువంశికమైన కళలు, విద్యలు నశించడానికి మూల కారణం తండ్రి కొడుకుల వృత్తులు వేరయి పోవడమే తండ్రి మహాపండితుడో గొప్ప కళాకారుడో అయి వుంటాడు కాని కుమారునికి ఎ కలెక్టరో మరొకటో అవుదామని వుంటుంది అప్పుడు వస్తుంది సంఘర్షణ కాని వృత్తి ఎధైనా ఈతరం వారు తమ పాత విద్యలనూ నేర్చితే ఎక్కువ కీర్తిమంతులవుతారు కొన్ని కళలతో నేడు జీవనయాత్ర జరగడం కష్టమనడం వాస్తవమే అందువలన అలాటి వారు ఇతర వృత్తులు చేపట్టినా తండ్రి తాతల విద్యలనూ కళలనూ నేర్చితే అవి నశించకుండా వుంటాయి వారికి దానిపై ఆదారపడవలసిన అవసరం లేక అదనంగా పేరు ప్రఖ్యాతులూ వస్తాయి శ్రీ వేంకటేశ్వరరావును వారి కుమారుణ్ణి మనసారా అబినందిస్తున్నాను ఈ ఇండియన్ నేషనల్ థియేటర్ వార్షికోత్సవం జులై 30 31 తేదీలలో త్యాగరాజ గాన సభలో జరిగింది ప్రారంభంలో ప్రదాన కార్యదర్శి శ్రీ కె కామేశ్వరరావు స్వాగతం చెబుతూ తమ సంస్థ కార్యకలాపాలు వివరించారు మొదటి రోజు కుమారి ఎం వేణుగంగాదర రావు హిందూస్థానీ సంగీత ప్రదర్శనం మృత్యుపేాల నాటక ప్రదర్శనం జరిగాయి రెండవనాడు మీరేమంటారు నాటక ప్రదర్శనం నవీన బాలానంద సంఘం బాలికల బృంద నాట్యం శ్రీ వేంకటేశ్వరరావు దనుర్విద్యా ప్రదర్శనం జరిగాయి ప్రేక్షకులకు ఉత్తమ దనుర్విద్యా ప్రదర్శనం చూచే అవకాశం కలిగించినందుకు ఇండియన్ నేషనల్ థియేటర్‌ను అబినందిస్తున్నాను

ఏకతాకీ ఆవాజ్:-

దేశ సమైక్య బావాన్ని దేశ ప్రజల హృదయాలలో పదిలం చేసే ఉద్దేశ్యంతో స్థానిక కళా సాంస్కృతిక సంస్థ బారత బారతి రాజ్యంలోని 14 బాషలలోను ఏకతాకీ ఆవాజ్ అనే గీతం క్యాసెట్టు సిద్ధపరచింది ఈ కాసెట్లను కేంద్ర ప్రభుత్వం హ్యూమన్ రిసోర్సెస్ మంత్రిత్వ శాఖకు ఉచితంగా అందజేశారు వీటిని హ్యూమన్ రిసోర్సెస్ శాఖా మంత్రి శ్రీ పి వి నరసింహారావు అద్యక్షతన ఆగస్టు 5వ తేదీన న్యూఢిల్లీలోని విజ్ఞాన బవన్‌లో జరిగిన సమావేశంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఆవిష్కరించారు బారత బారతి సంస్థ అద్యక్షులు మహారాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ కోన ప్రబాకరరావు ఈ గీతాన్ని సుప్రసిద్ధ చలనచిత్ర సంగీత దర్శకుడు శ్రీ రమేశ్‌నాయుడు స్వరపరచారు కొత్త తరం వారికే కాదు పాత తరంలో జాతీయోద్యమంలో పాల్గొన్న వారికి కూడా పలువురికి ఇంకా ప్రాంతీయ బావాలు పోలేదు జాతీయ బావాలు అలవాటు కాలేదు ప్రాంతీయ బావం గురజాడ అప్పారావన్నట్టు మనం అబివృద్ధి చెందడానికి జరిగే పోటీల వరకే వుండాలి కాని మాత్సర్యంగా ద్వేషంగా మారరాదు కనుక ఇలాటి ఎకతాకీ ఆవాజ్ గీతాల గానం చాల అవసరమూ ప్రయోజనకరమూను కాని ఇది తమ పార్టీ ప్రభుత్వాన్ని సమర్థించేది కారాదు పార్టీ ప్రభుత్వమూ దేశమూ ఒక్కటేననే బ్రాంతి చాలామందికి వుంది అలాటి బ్రాంతి తొలగాలి ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యంగా పార్టీ ద్వయ పరిపాలన పద్ధతిగల అమెరికా వంటి దేశం కాని మనదేశం రాజకీయ వ్యవస్థలో ఎ పక్షమైనా అదికారానికి రావచ్చు వస్తుంది అది దేశ ద్రోహమని తమ పార్టీయే దేశబక్తి కలదని రాజకీయ వాదులు బావించడం తదనుగుణంగా ప్రచారం చేయడం మానుకోవాలి అప్పుడే నిజమైన సమైక్య బావన పెంపొందుతుంది

ఉపశ్రుతి -

ఎమి సార్! 20 నంబరు బస్సు ఎక్కి గాందీనగర్ మీదుగా సికిందలాబాద్‌కు నెల రోజులు పయనిస్తే కథక్కళి నాట్యం వస్తుందని వ్రాశారే న్యాయమా? అని జామియా ఉస్మానియా ప్రాంతంవారు నన్ను నిలవదీశారు నేను కొంచెం గాబరాపడి పొరపాటు వ్రాశానా?- అనడిగాను పొరపాటు కాకపోవచ్చు ననుకోండి మా 86వ రూటులో 15 రోజులు బస్సులో తిరిగితేనే చాలు ఆ నాట్యం వస్తుంది కదా! మమ్మల్ని మరచారే అని నొచ్చుకున్నాం- అన్నారు వారు

-తిరుమల రామచంద్ర

చెవి ముక్కు గొంతు బాదలు వ్యాదులు అన్న శ్రీ టి వి కృష్ణారావు రాసిన పుస్తకాన్ని ఇటీవల హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఎ పి ఐ డి సి చైర్మన్ డా బానుప్రసాద్ ఆవిష్కరించిన సందర్భంలో వేదికపై డా కృష్ణారావు పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీమతి రాజ్యలక్ష్మి సభకు అద్యక్షత వహించిన జస్టిస్ ఎ గంగాదరరావు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి డా పి యల్ సంజీవరెడ్డి



కథలు

చిత్ర ముఖ చిత్రంతో వెలువడిన సంచికలో ఇదే లోక నీతి కథ ఎంతగానో బాగుంది మగవాడికి భార్య పోతే అతడిని పునర్వివాహం చేసుకోమని శతవిధాల పోరుతుంది లోకం'

కాని భర్త పోయిన స్త్రీ మరో పెళ్ళికి ఇష్టపడినా ఆమెను వివాహమాడటానికి ముందుకు వచ్చే పురుష పుంగవులు చాలా అరుదు అలాఎవరయినా సహృదయులు ముందుకు వచ్చినా ఆతడు చెయి అందుకుని మరో కొత్త జీవితం ఆరంభించటానికి ఆ స్త్రీ'కి శతకోటి అడ్డంకులు ఆమె పునర్వివాహాని అయినవాళ్ళు కూడా అభినందించలేరు నిజమె ఇదే ప్రస్తుత లోకనీతి' ఈ నీతిని గోతిలో పూడ్చే శుభదినం ఎప్పుడో"

-పళ్ళలంక రామారావు మానేపల్లి

★ ★ ★

ఇవి లోక నీతి రాక్షసి' నాన్నగారి ప్రేయసి కథలు బాగున్నాయి -పండెం రాజయ్య, వోర్కల్

★ ★ ★

ఉత్తరాలు

(8 వ పేజీ తరువాయి)

ఆశ్రయం ఇదీ లోక నీతి, రాక్షసి నాన్నగారి ప్రేయసి జాలి కథ ఈ కథలు చాలా బాగున్నాయి నన్ను జాలి కథ చాలా ఆకర్షించింది రచయితలకు నా ధన్యవాదాలు

-జె వి కోటేశ్వరరావు, మాచెర్ల

★ ★ ★

పులికంటి కృష్ణారెడ్డిగారి బంగళా కుక్కలు కథ మరోసారి చదివింపజేసేలా కొంగ్రొత్తగా ఉంది

-కొల్లి శివరామిరెడ్డి నందివెలుగు

★ ★ ★

పులికంటి కృష్ణారెడ్డి గారి బంగళా కుక్కలు కథ చాలా బాగుంది జాలి కథ మామూలుగాఉన్నది

-కె ఎస్ వి రవికుమార్, మైలవరం

★ ★ ★

శ్రీ పులికంటి కృష్ణారెడ్డి గారి కథ బంగళా కుక్కలు ఆలోచన రేకెత్తించేవిధంగా ఉంది లక్షాధికారులతో ఉన్న కుక్కలతో పోలిస్తే సగటు నేటిరచయిత (త్రు)ల జీవితం కుక్క కన్నా హీనం'

-బందిగి బాలరాజు నారాయణపేట

★ ★ ★

జాలి కథ అన్న కథ గొప్పగా వుంది అలాగే రాక్షసి' నాన్నగారి ప్రేయసి' అన్న కథ కూడా బావుంది

- చోడవరపు నాగేశ్వరరావు, రమాదేవి, హైదరాబాద్


శీర్షికలు

పత్రిక అందుకోగానే మేమంతా ముందుగా చదివేది - డా జయ్యుదుబాషీగారి న్యూఢిల్లీ లేఖ తర్వాత రామలక్ష్మిగారి ప్రశ్నావళి శీర్షిక మమ్మల్నెంతో ఆకట్టుకుంది ధర్మపథం , ఇవే మన పద్యాలు , వ్యక్తిగతం శీర్షికలు మిస్సవకుండా చదువుతాం చిన్నారి బాలల దీనగాథలు చదువుతుంటే, కరిగిపోతున్న పసివాళ్ల జీవితాలకు ఈ శీర్షిక వెలుగు నివ్వగలదా? అన్న బాధ కలుగుతుంది ఈ మధ్య ప్రారంభించిన సుమలత సమాధానాలు బాగానే ఉంటున్నాయి

-నల్లం సత్యనారాయణరావు, కొత్తపేట □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada . 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial 75667

వరిపైరు పిలకలు వేసే సమయం నాగార్జున యూరియకిదే సమయం



పైరు మొక్కల పోషణకు మంచి దిగుబడులకు కీలకమైన పోషక పదార్థం నత్రజని దీనిని సాధారణంగా యూరియ ద్వారా మొక్కలకు అందిస్తున్నాం

పైరుకు ముఖ్యంగా మాగాణి వరికి అవసరమైన మొత్తం యూరియ ఎరువును ఒకేసారి వేయకుండా రెండు లేదా మూడు దఫాలుగా వేస్తే వృదా కాకుండా మొక్కలు సమర్థవంతంగా వినియోగించుకుంటాయి

ప్రతి ఏటా వరిపైరు చేసే పొలాల్లో దమ్ము చేసి నాట్లు వేసేటప్పుడు నత్రజని (యూరియ) వేస్తే అది వృదా అవడమే తప్ప క్రొత్తగా నాటిన మొక్కలు వినియోగించుకోలేవు అందుచేత మొక్కలు వేళ్ళూని పోషక పదార్థాలను సమర్థవంతంగా వినియోగించుకొనే దశలో యూరియ వేయాలి నాట్టిన 20-25 రోజులకు వరి మొక్కలు వేళ్ళూని దుబ్బు చేసే (పిలకలు వేసే) సమయం ఈ సమయంలో సిఫార్సు చేసిన మోతాదులో సగబాగం యూరియనే వేయడం మంచిది లాబదాయకం కూడా అటు తరువాత 20 25 రోజులకు వరి మొక్కలు చిరుపొట్టు దశకు వచ్చినప్పుడు మిగతా సగబాగం యూరియ వేయాలి

యూరియ వృదా కాకుండా మంచి దిగుబడులను పొందాలంటే
- నీరు నిలువ ఉండకుండా బురదగా ఉన్న పొలంలో చల్లాలి
- చల్లేముందు ప్రతి 5 కిలోల యూరియతో 1 కిలో వేప పిండిని కలపండి
- మొక్కలకు దగ్గరగా పడేటట్లు చూడండి
- చల్లిన 24 36 గంటల తర్వాత నీరు కట్టండ

యూరియ ఎంత వేసామని కాదు ఎట్లా వేసామనేది ముఖ్యమని గుర్తించుకోండి నాణ్యతకు నమ్మికకు పేరెన్నిక గన్న నాగార్జున యూరియనే వాడండి

ఇతర వివరాలకు

నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్
NFC కెమికల్స్ లిమిటెడ్

నాగార్జున హిల్స్ హైదరాబాద్ 500 482

పైరుకు పసిమి-రైతుకు కలిమి నాగార్జున యూరియ





దూరదర్శనం

లత

రామాయణ్

రామానందసాగర్ – ఈ వారం బరతుడు చిత్రకూటంలో రాముని దర్శిస్తాడు – అన్నదమ్ముల ప్రేమాబిమానాలు ఎలా ఉండాలో ఇందులో స్పష్టంగా ఉంది

ఏమి రామకథ ఇది ఎన్ని వేల సంవత్సరాల ఇతిహాసం ఇది దీనికి నేటికీ ఈ అద్భుత ప్రాచుర్యం దేనికి? అన్నదమ్ముల అన్యోన్యతకా? బార్యా బర్తల అనురాగానికా? త్యాగానికా? అన్నిటికీ అన్నిటికీ – అహో ఏమి ఈ ఇతిహాస మాదుర్యం – ఏమి ఈ కవితా సౌందర్యం – శ్రీరామనామమే ఎంత తీయన

ప్రథమ ప్రతిశ్రుతి

ఆశాపూర్ణాదేవి రచన రామకాళీ వైద్యుడు అల్లుడిని తెచ్చుకోలేక పోతాడు కారణం జబ్బు కాబోలు ఏమిటో చాలా కారెక్టర్స్ వలన ఇంకా పాత్రల పరిచయం అయోమయంగా ఉంది – ఇంతకూ ఎం జరిగిందో గాని కూతురు నాన్న అన్యాయం చేశాడు అంటుండగా ఈ బాగం అయిపోయింది–

సింహాసన బత్తీజా

విక్రమార్కుడి సాల బంజికల సింహాసనం కథ అంటే బారతీయు లందరికీ అబిమానం – సాలబంజిక కథ ప్రారంబించింది – విక్రమాదిత్యుడు ఎద్దులు చనిపోయి భూమి దున్నుతున్న రైతుని చూసి ఎద్దు స్థానంలో తను నాగలి మోపి పొలం దున్నుతాడు. అలాగే తులా లగ్నంలో ఒక మంచి పని చేయమని బ్రాహ్మణుడు చెపితే ఒక రాజసౌదం నిర్మించి ఆ బ్రాహ్మణుడికే దానం ఇస్తాడు – ఆ రాత్రి లక్ష్మిదేవి వచ్చి ఆ మహల్లో తిరుగుతుంటే బయపడ్డ బ్రాహ్మణుడు తెల్లవారి రాజు దగ్గర యక్షిణి బాబోయ్ అని గోల పెడతాడు ఆ రాత్రి విక్రమాదిత్యుడు ఆ బవనంలో నిద్ర పోతే లక్ష్మి మళ్లీ వచ్చి నీకేం కావాలంటుంది తల్లీ పేదవాళ్ళని కరుణించు అంటాడు ప్రతి పేద ఇంట్లోనూ స్వర్ణ వర్షం కురుస్తుంది – బోజమహారాజా నీవు అలా చేయగలవా? అంటుంది సాల బంజిక బోజుడు వెనుతిరిగి వెడతాడు హేతువాదులు ఈ మైథాలజీలోని మానవత్వాన్ని అంగీకరిస్తారనే అనుకుంటాను ఈ సీరియల్ చాలా బాగుంది

స్వర రాగసుధ

మాస్కోనగర సూర్య దర్శనంతో హనుమతోడి రాగం ఆలాపించారుట మురళీగారు ఈ రాగం మోహ కరుణ బక్తి వేదాంత బావాలు ఈ రాగంలో ఉన్నాయి– స్వయంకృతం తన హితవే తన మతమూ– తన సఖుడె తరణి

తను వలచినదే వనితా
తను తలచినదే కవితా
తనకు తానెదుగువరకే వైరము
తనను తానెరిగిన అద్వైతము
కాలగమనమే కాల జ్ఞానమను మూల మెరుగుటే

మురళీనాదము– గానసుధాకరుని స్వర రాగసుధ ఇది.

విశ్వనాథ నాయకుడు

రచన: వెంకటప్పయ్య.

ఉద్భటుడు నాగమ నాయకుని బుర్రలో విషబీజాలు నాటాడు. అసలు చరిత్ర చూస్తుంటే ఏ రాజు తరువాతయినా సేనాధిపతులే రాజ్యాధికారం తీసుకున్నట్లున్నది. ఈ నాయక రాజుల చరిత్ర దీనికి భిన్నం కాదు. నాటకం బాగుంది. నటుల ఉచ్చారణ చక్కగా ఉంది. తెలుగు నాటకాల్లో కాస్త మంచి నాటకం– అదీ చరిత్రాత్మక నాటకం చూస్తున్నామన్న తృప్తి కలుగుతున్నది

★★★★★★★★★★

విశ్వనాద ప్రతాప్‌సింగ్ ప్రబృతులని కాంగ్రెసు బహిష్కరించింది ప్రస్తుతం పరిస్థితి చూస్తుంటే వి పి సింగ్ రాజబరణాల్ని రద్దు చేసిన ఇందిరాజీ మీద కోపం రాజీవ్ గాంధీ మీద తీర్చుకుంటున్నట్లున్నది ఆయన రాజవంశీయుడే– పాపం మెత్తనివాడు రాజీవుడు అది అసమర్థత అనుకుంటే పొరపాటు– క్రిష్ణా గోదావరి తీరంలోనూ సముద్ర తీరంలోనూ చమురూ సహజవాయువు బయటపడి చాలా యుగాలైంది కాని ఎన్నికలూ కుట్రలూ ప్రదానిని పడగొట్టటం లాటి మీద ఉన్న ఇంట్రెస్టు మంత్రులకి లేదు జపాను మనకి ఆదర్శం ఎప్పుడవుతుందో గదా బగవంతుడా! రక్షించు నా దేశాన్ని కుట్రల నించీ కుహనా నాయకుల నించీ

అమృత

బాలకృష్ణ శర్మ (నవీన్) హిందీ కావ్య జగత్తులో ఆయనకి ఉన్నతమైన దేశబక్తి గల కవి అని హిందీ సాహిత్య చరిత్రలో ఆయన పేరు ఉల్లేఖించారు క్యూంబజాయే బాన్సురి ఎవరు మ్రోగిస్తున్నారు మోహనవంశీ– అని అర్థం కాబోలు– అలాగే వియోగం సమర్పణ పురుషుడి అలక ఆడపిల్ల అత్తవారింటికి వెళ్ళడం ఇవన్నీ ఈయన గీతాల్లో చోటు చేసుకున్నయ్ కాని మన రాయప్రోలు క్రిష్ణశాస్త్రులతో పోల్చలేక పోతున్నాను క్షమించాలి

వెన్నెల వేట

ఆ ఎస్టేటులోకి డిటెక్టివు లొచ్చారు వాళ్ళకి లెక్కలు రావు హిడింబి లాటి స్త్రీ సమాజం వ్యక్తి ఒచ్చింది జమీందారు కూతురు నవల వ్రాసింది కన్య అనే అటుగ్గింజ హీరోయిన్ అసలు దీప్‌చంద్ బార్యని పిలిపిస్తుంది జమీందారు వాగుడు దుర్భరం నకిలీ రచయితా నకిలీ డైరెక్టరు కన్యని ప్రేమిస్తారు ఇన్ని పాత్రలూ ఇంత ఉల్టా సీదా నాటకం ఓపిగ్గా చూస్తున్న ప్రేక్షకులకు దన్యవాదాలు

చునౌతి

విద్యా విదానం– ఎన్నికలూ– బ్రౌన్ షుగర్ అలవాటయిన వాళ్ళు లాబ్‌లో దొంగతనం చేయటం– తీరా పట్టుకుంటే లెక్చరర్ కొడుకు దొరకటం బ్మాగానే ఉంది మద్యలో జర్నలిస్టు ఎడిటర్ల సంబాషణ నాకు బాగుంది □

"సత్యజిత్ రే సమర్పణ-11"లో ఆలంకార్, శశికపూర్, పంకజ్‌కపూర్





సుప్రీమ్ వక్కలు

సుప్రీమ్ సుగంధద్రవ్యాలు





సుప్రీమ్ ఫార్ములా

మేలు రకములైన పీటి వక్కలు, విలువైన యాలుక్కాయలు,లవంగాలు, జాజికాయ, జాపత్రి, మెంథాలు, పచ్చ కర్పూరం మొదలైన సుగంధ ద్రవ్యాలు, వక్కపొడి తయారీలో మాకున్న అనుభవం, మీకు అత్యుత్తమ మైన వక్కపొడి అందించాలనే మా 30 సంవత్సరముల అహర్నిశ కృషి, అన్నిటికి మించిన మీ అభిమానం, వీటి అన్నిటి కలయికల ఫలితమే

క్రేన్

వక్కపొడి

సుప్రీమ్ క్వాలిటి



దీనికి సాటి మరొకటి లేదు.

TARA-CBNP-774

ప్రపంచ ప్రసిద్ధ ఫుట్‌బాల్ ఆటగాళ్ళు పీలే, స్టాన్లీ మాథ్యూస్‌లకు ప్రత్యేక గుర్తింపు!

ప్రపంచ అగ్రగామి ఫుట్‌బాల్ ఆటగాళ్ళు యిద్దరికి ఇటీవల అఖండ గౌరవము లభించినది క్రీడారంగ చరిత్రలో యిటువంటి ఖ్యాతి లభించుట చాలా అరుదు ఫుట్‌బాల్ మాంత్రికుడు (విజార్డ్)గా పేరుపొందిన పీలే నకు హిజ్ ఎక్సలెన్సీ బిరుదు బ్రెజిల్ ప్రభుత్వ టూరిజం రాయబారిగా నియామకము లభించినది ఇంగ్లాండు మాజీ ఆటగాడు వింగ్ విజార్డ్ గా ఖ్యాతిగల సర్ స్టాన్లీ మా థ్యూస్‌నకు ఇంటర్నేషనల్ పెయి ర్ ప్లే అవార్డు ప్రకటించబడినది ఇద్దరు మేటి ఫుట్‌బాల్ ఆటగాళ్ళు ఫుట్‌బాల్ ఆట నుంచి విరమించుకొన్న వీరిలాంటి అగ్రగాములు యింతవరకు సాక్కర్ ఎలు లో కనిపించ లేదు మరువలేని అద్భుత ఆటగాళ్ళు వారు

పీలే ప్రపంచ ఫుట్‌బాల్ రంగం మరువరాని గొప్ప ఆటగాడు అసలుపేరు ఎడిసన్ అరంటస్ డి నాస్కిమెంటో 1940లో అతిసామాన్య కుటుంబములో బ్రెజిల్‌లో పుట్టాడు 17వ ఏట 1958 వరల్ కప్ ఫుట్‌బాల్ ఫైనల్స్‌లో రెండు గోలులు చేసి బ్రెజిల్‌కు అఖండవిజయం చేకూర్చాడు 1962 1966 వరల్డ్‌కప్ పోటీలలో గాయమువలన పాలొనలేదు 1970 మెక్సికో వరల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలలో పాలొని తన దేశ జట్టునకు విజయం చేకూర్చాడు 1969 నవంబరు 19న రియోడి జెనిరో మార్కెస్ స్టేడియంలో వాస్కోడిగామా జట్టుపై శాంటాజ్ జట్టులో ఆడి పెనాల్టీ గోలుచేసి ప్రదమశ్రేణి పోటీలలో 1000 గోలులు చేసి రికార్డు నెలకొల్పాడు ప్రపంచ ఫుట్‌బాల్ రంగములో యిది అద్భుతము ఒక వ్యక్తి ఫుట్‌బాల్ ప్రదమశ్రేణి పోటీలో 1000 గోలులు చేయుట క్రికెట్‌లో 10 000 పరుగులు చేయుటకన్నా ఎంతో కష్టము అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య సహితము ఈ విజయాన్ని అభినందిస్తూ రూయిూస్ టిస్టిమోనియల్ యిచ్చి సత్కరించినది పీలే అనగా నల్ల ముత్యం ఫుట్‌బాల్ రంగములో యీ నల్లని యువకుడు నల్లని ముత్యముగా కొనియాడబడ్డాడు అభిమానులకు పీలే అయ్యాడు 47 ఏళ్ళ యీ యువకుడు యిప్పుడు బ్రహ్మచారి పలే అంటే యిష్టపడే అమ్మాయిలు ప్రపంచములో లక్షల మంది గలరు కాని అతనితో కలసియుండే అవకాశం స్నేహితురాలు25 ఏళ్ళ సుజాకు లభించినది మొదటి భార్యకు ఎనిమిది ఏళ్ళక్రితం విడాకులు ఇచ్చాడు వారికి ముగు రు పిల్లలు వున్నారు

పీలే నేడు ప్రపంచంములో అతి గౌరవమైన క్రీడాకారుడు ఆస్తిపరుడు కోటీశ్వరుడు పీలే గోలు సాధించినట్లే ఆస్తి సంపాదించాడు అతను ఎప్పుడూ ఏ యింటిలో నివసించాలి అనేది సమస్య అతనికి ఎనిమిది భవంతులున్నాయి అందులో గువర్జలో 15 పడక గదులు ఉన్న భవంతి అంటే ఎంతో యిష్టము అది కట్టటానికి 1 ౧ మిలియన్ డాలర్లు ఖర్చు అయ్యాయి సముద్రతీరానికి 20 అడుగుల దగ్గరలో ఆధునికముగా కట్టబడినది ఈత కొలను సినిమా టి వి థియేటర్లు మినీ ఫుట్‌బాల్ ఎచ్ జిమ్నాజియం విందు వినోద గదులు ఆ యింటిలో యున్నవి ఇంటి కప్పుపై

పీలే మరడోనా(అర్జెంటీనా) ఆల్బోబిల్లీ





1983లో మంచి ఆటగాని బహుమతి నందుకున్న స్టాన్లీ మాథ్యూస్

టెన్నిసు కోర్టు ఒక అద్భుతము 30 ఏళ్ళు తనను పెంచి పెద చేసి యింతటి గౌరవము ధనము చేకూర్చిన శాంటోజ్‌లో మరొక భవంతి అక్కడే 100 ఎకరముల వ్యవసాయక్షేత్రము మూడు చెరువులు యున్నవి సావో పౌలో లో ఒకటి రియోలో మరొక భవంతి కలవు న్యూ యార్క్ యూస్టేషైర్ సర్ట్రాన్‌ప్యాలెస్ సమీపమున రెండు భవంతులు యున్నవి ఈస్ట్ హాంప్టన్ లాంగ్‌బీచ్‌లో అయిదు పడక గదులు యున్న విశ్రాంతి భవనము యున్నది అన్ని కలిపి అయిదు మిలియను డాలర్ల విలువ ఉంటుంది రియోఫ్యూ సంసలో భాగస్వామి వార్నర్‌కమ్యూనికేషన్ ప్రజా సంబంధ విభాగము ప్యూమా క్రీడా సామగ్రిల ప్రచారమునకు పీలే బొమ్మలు ప్రచారముచేసుకొనుటకు కాంట్రాక్టు గలవు లాస్‌ఏంజిల్స్ అ ట్లాంటాలలో పోర్చువారి ఫుట్‌బాల్ పాఠశాలలు న్యూయార్క్‌లో స్వత శిక్షణశిబిరముల నిర్వాహణ యున్నది బ్రెజిలియన్ మామిడిపళ్ళను పశ్చిమ జర్మనీ ఎగుమతి వ్యాపారము కూడా పీలే చేస్తాడు

సల్వెస్టర్‌స్టలోన్ జాన్ హడ్సన్‌లతో చలనచిత్రములలో కూడా నటించాడు

బ్రెజిల్ ప్రభుత్వము పీలేను పర్యటనశాఖ రాయబారిగా నియమించి గౌరవించినది హిజ్ ఎక్సలెన్సీ బిరుదు ప్రదానముచేసినది అందుకు పీలే ఎమిపుచ్చుకొనుటలేదు తన దేశం గురించి విదేశస్థులకు తెలియచేసి వారిని తన దేశానికి ఆహ్వానించుటయే అతని ఉద్దేశము బ్రెజిల్ అంటే ఫుట్‌బాల్ ఒక్కటే కాదు అనేక రంగాలలో రాణించిన

ప్రగతిని ప్రపంచానికి చాటుటకు విదేశస్థులు తన దేశాన్ని పర్యటించాలి అని కోరుకుంటాడు

పీలే ప్రపంచములోని ఫుట్‌బాల్ ఆడు అగ్రగామిదేశాలు అన్నిటిలో పర్యటించి తన ప్రతిబ చూపాడు అందరి మెప్పుపొందాడు


సర్ స్టాన్లీ మా ద్యూస్ పేరు వినని ఫుట్‌బాల్ అబిమానిలేడు ఇతని ఆట చూడని ఆంగ్లేయుడు అరుదు 1915 ఫిబ్రవరి 1న పుట్టాడు

క్రీ శ 1314లో ఆంగ్ల రాజు రెండవ ఎడ్వర్డు ఇంగ్లాండు దేశములో ఫుట్‌బాల్ ఆట నిషేదిస్తూ ఉత్తర్వులు చేసాడు ఫుట్‌బాల్ ఆట యందు ఆసక్తి చూపినా ఆడినా యావత్తు జీవిత జైలుశిక్ష మరణం విదించబడేది మూడవ ఎడ్వర్డు రెండవ రిచ్చర్డు కాలములో కూడా అనుమతించలేదు ఫుట్‌బాల్ పుట్టిన దేశములోనే ఆ ఆట నిషేదించబడుట ఆశ్చర్యము కలిగించినది నాల్గవ హెన్రీ కూడా ఫుట్‌బాల్ ఆడుటకు వ్యతిరేకి యువశక్తి వృదా అగుటకు యిష్టపడక విలువిద్యను ప్రోత్సహించాడు అటువంటి రాజ వంశమునకు చెందిన రెండవ ఎలిజిబెత్‌రాణి 1965లో స్టాన్లీ మాద్యూస్ ఆట ప్రతిబకు మెచ్చి నైట్‌హుడ్ ప్రదానముచేసి గౌరవించుట వింత అనిపించవచ్చు కాని ఆమెను అంతగా ఆకర్షించినది మాద్యూస్ ఆడే విదానము క్రీడాంగణములో ప్రవర్తన ఇటువంటి బిరుదు క్రీడాకారులకు లబించుట చాలా అరుదు 35 ఏళ్ళ సుదీర్ఘ ఫుట్‌బాల్ చరిత్రగల మాద్యూస్ స్టోన్ సిటీ జట్టులో 15వ ఏట ప్రదమముగా ఆడాడు అప్పటినుండి నేటివరకు ఆ జట్టు సభ్యునిగా యున్నాడు బ్లాక్‌పూల్ ఇంగ్లాడు జట్లలో ఆడాడు ఫుట్‌బాల్ చరిత్రలో నైపుణ్యముగల డ్రిబ్లింగ్ వింగర్ గా పేరు గలదు పరిస్థితులు అనుకూలించక స్కూలు వదలి 14వ ఏట స్టోన్‌సిటీ క్లబ్‌లో గ్రౌండ్స్ మెన్ గా చేరాడు 15వ ఏట అవకాశము లబించి ఆ క్లబ్ జట్టులో సెంట్రల్ లీగ్ పోటీలలో పాల్గొన్నాడు 17వ ఏట ప్రొఫెషనల్ ఆటగానిగా నమోదు అయ్యాడు 1932 – 33 నుండి ప్రదమశ్రేణి పోటీలలో పాల్గొన్నాడు 17 ఏళ్ళ బాలుడు సీనియర్ పోటీలలో ఆడుట ఆ రోజులో కొనియాడబడింది అప్పటినుండి 50వ ఏట వరకు ప్రతిబావంతముగా ఆడి అందరి ప్రశంసలుపొందాడు 1965 ఫిబ్రవరి 6న తనను తీర్చిదిద్ది అగ్రగామి ఆటగానిగా చేసిన స్టోన్‌సిటీక్లబ్‌నకు ఆఖరిసారిగా ఆడి పల్‌హామ్ జట్టుపై విజయానికి సహకరించాడు 35 ఏళ్ళ ఫుట్‌బాల్ రంగ అనుబవములో మాద్యూస్ 886 ప్రదమశ్రేణి పోటీలలో ఆడాడు 54 సార్లు ఇంగ్లాడు జాతీయ జట్టుతో అంతర్జాతీయ పోటీలలో ఆడాడు ఇన్ని గుర్తింపుపొందిన పోటీలలో ఆడిన ఆటగాడు ఎవరు లేరు అనవచ్చును అప్పుడు 72 ఏళ్ళ వయసులో కూడా తన మాతృక్లబ్ స్టోన్‌సిటీక్లబ్‌కు సరదాగా ఆడాతాడు దీనికి కారణము యిప్పటికి ఎంతో ఆరోగ్యముగా యుండుటయే ఫ్రీడమ్ ఆప్ ది సిటీ ఆప్ స్టోక్ నైట్‌హుడ్ సర్ యింకా అనేక రాజ బిరుదులు పొందాడు ఇన్ని పోటీలలో పాల్గొన్న మాద్యూస్ కనీసము ఒకసారి కూడా ఫౌల్ చేయలేదు ఎదుటి జట్టు ఆటగానికి అసౌకర్యముచేయలేదు అంపైర్‌పై తిరగబడుట వాదనచేయుట జరగలేదు ఇది ఒక విశేషముగా కొనియాడబడినది అందుకు మెచ్చి 1983లో ఈ శతాబ్దపు ఉత్తమ ఆటగాళ్ళు అయిన 260 మందిలో బెస్ట్ ఆప్ బెస్ట్ లబించినది

ఈ ఏడు జూన్ 17న పారీస్‌లో ఫైర్ ప్లే అంతర్జాతీయ సమాఖ్య సమావేశమై ఉత్తమ ఆటగానిగా మంచి ఆటగానిగా ఎంపికచేసి ఆదునిక అంతర్జాతీయ ఒలింపిక్ ఉద్యమము పితామహుడు పేర నెలకొల్పబడిన ఇంటర్నేషనల్ పిరిడ్ కౌబర్టిన్ ట్రోపీకి అర్హునిగా ఎంపికచేసినది ఇదే సమాఖ్య వరల్డ్‌కప్ స్కీ ఛాంపియన్ ఎరికాహెస్ (స్విట్జర్లాండ్) దూరపు పరుగు (లాంగ్ డిస్టెన్స్) చాంపియన్ కారల్ విస్‌మెంట్ (బెల్జియం) డిప్లమోలు బహూకరించినది

ప్రతిబగల ఆటగాళ్ళను గుర్తించి ప్రోత్సాహక బిరుదులు గౌరవ పదవులు యిచ్చుటవలన యువతరానికి వర్ధమాన క్రీడాకారులకు రాబోవుతరమువారికి క్రీడలయందు ఆసక్తి కల్గును మనలో కూడా రాష్ట్ర జాతీయస్థాయిలో యిటువంటి పద్ధతి ప్రవేశపెట్టుటగురించి క్రీడారంగ మేదావులు ఆలోచించాల్సిన అవసరం వున్నది

—ముకరమ్


ఆంప్రో మిల్క్ బేస్
బడిపిల్లల బిస్కట్
ampro
Milk Base
Sista's-EIPL-141/87 TEL.A
పాలలోని పౌష్టికత పరిపూర్ణంగా గలది.



నైసర్గిక పుష్పాలతో ఏది కాదో సాధ్యం
నైసర్గికమైన స్వస్తిక్ శీకేకాయ్ సబ్బుతో అది సాధ్యం
అధికమవుతుంది మీ కేశ సౌందర్యం
SWASTIK
SHIKAKAI
BEAUTY SOAP FOR THE HAIR
స్వస్తిక్ శీకేకాయ్ సబ్బు ఇప్పుడు మళ్లీ లభిస్తోంది.
Shilpi DM 1/87

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

అధికార స్థాయిలో జరుగుతున్న దోపిడీ!

ప్రతి ఒక్కరూ చెపుతున్నట్టుగా బోఫోర్స్ వ్యవహారం సముద్రంలో పైకి తేలిన మంచుకొండ శిఖరం వంటిదే అయితే, నీటిలో మునిగి ఉన్నటువంటి మంచుకొండ ఎంత పెద్దదో? ఇటువంటి వ్యవహారాలు ఇంకా ఎన్నిటి గురించో తనకు ఒకటి రెండు విషయాలు తెలుసునని శ్రీ విశ్వనాథ ప్రతాపసింగ్ సూచించారు గాని విదేశాలలో పోగుపడిన లూటీ పరిమాణం ఎంతో ఊహించే తీరిక ఆయినకులేదు ఐతే ఇటువంటి ఇతర లూటీలను, ముఖ్యంగా మార్కోస్ కుటుంబం లూటీ చేసుకు పోగలిగిన నిధులను చూసి మనం ఒక అంచనాకు రావచ్చు కాని నిజంగా తాము ఎంత దొంగిలించ గలిగారో వాళ్ళకు మాత్రమే తెలుస్తుందనుకోండి


మూడో ప్రపంచ దేశాల నాయకులకు తమ దేశాలను దోపిడి చెయ్యకుండా పాలించడం ఎందుకు అసాధ్యమవుతున్నది? ఘనాలో ఎన్క్రూమా అయినా ఉగాండాలో ఇదీ అమీన్ అయినా పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ అయినా ఫిలిప్పైన్స్‌లో ఫెర్డినాండ్ మార్కోస్ అయినా— వాళ్ళందరూ చివరికి ఏదో ఒక స్విస్ బ్యాంక్‌కే చేరేటట్టు కనబడుతున్నారు అర్జెంటీనా మెక్సికో వంటి లాటిన్ అమెరికన్ దేశాలు ప్రపంచ బ్యాంకు నుంచి ఋణంగా పొందిన డబ్బు అంతా ఆయాదేశాల పాలకుల చేత స్విస్ బ్యాంకులలో నిలువ వేయబడిందని అంచనా వేశారు ప్రపంచ బ్యాంకుకు ఈ విషయం తెలుసు వాస్తవంగా ఈ డబ్బు సమకూర్చేటటువంటి దేశాలు అంటే అమెరికా కెనడా తదితర దేశాల ప్రభుత్వాలకు కూడా ఈ విషయం తెలుసు ఐనా ఈ దాగుడు మూతలాట సాగి పోతూనే ఉంటుంది

మార్కోస్‌ల గురించి ఈ మధ్యనే ప్రచురిత మయినటువంటి ఒక పుస్తకం ప్రకారం ఆ దంపతులు ప్రతి సంవత్సరం దేశం నుంచి 500 కోట్ల రూపాయల నుంచి 1000 కోట్ల రూపాయల వరకు బైటికి తీసుకు వెళ్తూ ఉండేవారని అందులో చాలా ఎక్కువగా లంచాలు కమిషన్లేనని తెలుస్తున్నది 12 సంవత్సరాలకు మించిన కాలంలో మొత్తం లూటీ 10 వేల కోట్ల రూపాయల దాకా ఉండి ఉంటుంది కచ్చితమైన సంఖ్య ఎవరికీ తెలియదనుకోండి చివరికి మార్కోస్ లకు కూడా తెలియకపోవచ్చు ఎందుకంటే అటువంటి విషయాలలో లెక్కలు ఉంచుకోవడం సాధ్యం కాదు వాళ్ళు తమ దేశం నుంచి పారిపోవలసి వచ్చినప్పుడు వాళ్ళకు స్విస్ ఖాతాల్లో 1500 కోట్ల రూపాయలున్నాయని న్యూయార్క్ లోను లాస్ ఏంజెల్స్ లోను వెయ్యికోట్ల రూపాయల విలువ చేసే స్థలాలు, భవనాలు ఉన్నాయని తేలింది ఇవన్నీ బినామి పేర్లమీదనే అనుకోండి అట్లాగే వాళ్ళ దగ్గర వెయ్యి కోట్ల రూపాయలు విలువ చేసే బంగారు బిస్కట్లు కూడా ఉన్నాయని తేలింది నిజానికి ఫిలిప్పైన్స్‌లో ఒక కుహనా సాయుధ తిరుగుబాటు జరిపి తిరిగి తాను అక్కడికి వెళ్ళేటటువంటి ప్రయత్నంలో ఆయుధాల కొనుగోలు కోసం ఫెర్డినాండ్ మార్కోస్ బంగారం అమ్మజూపినట్టు తెలిసింది ఇటువంటి పథకాలన్నిటి లాగనే ఈ పథకమూ విఫలమయింది కాని దీనితో వెలికి వచ్చిన వాస్తవమేమంటే మార్కోస్‌కు చెందినటువంటి స్విస్ ఖాతాలను స్తంభింప జేసినప్పటికీ ఆయన మరెక్కడో పెద్ద ఎత్తున సంపద పోగు చేసుకునే ఉండి ఉంటాడు బంగారం నిధి అందులో ఒక చిన్న భాగం మాత్రమె అయిఉంటుంది

ఫిలిప్పైన్స్ భారతదేశం కంటే చాలా చిన్నదేశం దాని జనాభా దాదాపు 5 కోట్లు అది మహారాష్ట్ర కన్న చిన్నది కాని అక్కడి తలసరి ఆదాయం మన తలసరి ఆదాయానికి రెట్టింపు అయితే మన గాంధీల కుటుంబానికి జాగ్రతగా వ్యవహరించ వలసిన ప్రతిపక్షం ఒకటి ఉండగా మార్కోస్ మాత్రం తన రాజ్యంలో రాజులాగ ఉండేవాడు గాంధీలకు అట్లా ఇష్టారాజ్యంగా సాగించుకునే వీలుండేది కాదు కానీ విదేశీయులతో లావాదేవీలు నడిపేటప్పుడు వాళ్ళు విదేశీ కంపెనీలయినా ఆయుధ సరఫరా దార్లయినా మార్కోస్ మధ్యవర్తులను పెట్టుకునే వాడుకాదు అందువల్ల ఆయనకు చాలా గిట్టుబాటయ్యేది భారతదేశంలో గాంధీలు మాత్రం తమ స్వంత మధ్యవర్తులను ఠాపర్‌లను స్వరాజ్‌పాల్‌లను తదితరులను వాడుకుంటూ ఉన్నారు అయితే ప్రతి ఒక్కరూ తమ తమ వాటా అడుగుతారు గనుక, వాళ్ళ లూటీలో కొంత భాగాన్ని వదులుకోవలసి వచ్చేది మార్కోస్‌కు ఇటువంటి అవసరం ఉండేది కాదు ఐనాసరే, నీటిలో మునిగిఉన్న మంచుకొండ చాలా పెద్దదే అయి ఉంటుంది!

రహస్య విదేశీ ఖాతాలలో ఉన్న నిధులు మొత్తం దాదాపు 40 వేల కోట్ల రూపాయలు ఉండవచ్చునని విశ్వనాథ్ ప్రతాపసింగ్ అన్నారు ఆయన ఆ మాట అంటున్నప్పుడు కచ్చితంగా తెలిసే అని ఉంటారు నేను ఆ సంఖ్యను 30 వేల కోట్ల రూపాయలుగా అంచనా వేశాను కానీ వి పి సింగ్ గారి అంచనా నా అంచనా కంటే సరైనదయి ఉంటుంది దీనిలో ఎంత భాగం సరాసరిగా గాంధీ కుటుంబానికి చెందినదయి ఉంటుంది? వి పి సింగ్‌కు ఆవిషయం కూడా తెలిసి ఉంటుందనడంలో నాకేమి సందేహం లేదు కానీ ఆయన చెప్పరు ఎయిర్ బాక్స్ వ్యవహారం బహిర్గతం కాగానే ఆయనను ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి తొలగించడానికి అదే కారణం దీన్ని మనం మరో రకంగా చెప్పుకుందాం భారతీయ దిగుమతులు సాలీనా ఇరవై వేల కోట్ల రూపాయల విలువ కలిగిన వై ఉంటాయి వీటిలో సగం మామూలు రకానికి చెందినటువంటివే మిగిలిన వాటిలో అధికారంలో ఉన్న వ్యక్తులకి ఏదో ఒక కమిషన్ అందుతూనే ఉంటుంది ఎందుకంటే వాటిలో చాలా భాగం కొత్త పథకాల కోసమో క్రూడ్ ఆయిల్ కొనుగోలు కోసమో కుదుర్చుకున్న కంట్రాక్టులయి ఉంటాయి ఇవన్నీ ప్రధాన మంత్రి కార్యాలయం ద్వారానే వస్తాయి బోఫోర్స్ వ్యవహారంలో కమిషన్ మూడు శాతం అన్నారు అది చాలా తక్కువ కాని అదట్లా ఉండనివ్వండి రెండుశాతం లంచం చొప్పున లెక్క కట్టినా చేసుకోగలిగిన సొమ్ము సంవత్సరానికి రెండువందల కోట్ల రూపాయలవుతుంది గత పదిహేను సంవత్సరాలుగా అంటే బంగ్లాదేశ్ యుద్ధంలో శ్రీమతి ఇందిరాగాంధీ పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నప్పటి నుంచి 1972 నుంచి ఇటువంటి వ్యవహారం నడుస్తూ ఉంది ఉంటే ప్రస్తుతానికి ఈ ముడుపులు 1500 కోట్ల రూపాయలయి ఉంటాయి ఈ నిధి జూరిచ్‌లోనో బహామాస్ లోనో జాగ్రత్తగా పోగుపడి ఉంటుంది మార్కోస్ సంపద కంటే ఇది చాలా తక్కువని మీరు గుర్తించే ఉంటారు కాని గాంధీల కుటుంబం ఈ పనిలోకి చాలా ఆలస్యంగా దిగింది పైగా విషయాలు వేగాన్ని అందుకోక ముందే సంజయ్ గాంధీ చనిపోయాడు

పదిహేను వందల కోట్ల రూపాయలంటే చాలా పెద్ద సంపదే దానితో గాంధీలు ఆసియాలో కెల్లా కాకపోయినా కనీసం బారతదేశంలో అతి సంపన్న కుటుంబం అవుతారు ఆసియా మొత్తం మీద చూస్తే మార్కోస్‌లు బ్రూనీ సుల్తాన్ బహుశా మినహాయింపు కావచ్చు ఏమైనా వాళ్ళు కచ్చితంగా బారత దేశంలోని సంపన్న మైన కుటుంబమే ఎంత సంపన్న మైన కుటుంబమో కచ్చితంగా విశ్వనాద ప్రతాప్ సింగ్ మాత్రమే చెప్పగలరు దీనిలో కొంత డబ్బు అప్పుడప్పుడు కొంచెం కొంచెంగా బైటికి వెలువడుతూ ఉంటుంది లండన్ నుంచో లేదా మరొక చోటినుంచి చేతిలో ఒ కరెన్సీ నోట్ల కట్ట పట్టుకుని వచ్చి కొన్ని కంపెనీలను కొనేయడానికి అది కూడా చాలామంది పారిశ్రామిక వేత్తల లాగ గుట్టుచప్పుడు కాకుండా కాక బహిరంగంగా కొనడానికి ప్రయత్నించేటటువంటి సమయంలో ఆ



డబ్బు కొద్ది కొద్దిగా వెదజల్లుతూ పోతాడు యూరప్‌లోని నేల మాళిగల్లో నిరుపయోగంగా పడిఉండే కరెన్సీకట్టల కన్నా మీరు ఎప్పుడూ ఒక కన్నేసి ఉండేలా ఉండగలిగి నటువంటి పద్ధతిలో దేశంలో పలే ఉండడం సురక్షితం కదా!

ఈ లూటీని ఎన్నికల సమయంలో వాడడం జరిగిందని, కనుక దీనికీ మార్కోస్ లూటీకి పోలిక లేదని చాలా మంది కాంగ్రెస్ వాదులు నమ్ముతున్నారు కాని ఎన్నికలనేవి ఒక సాకు మాత్రమే ఎన్నికలలో పోటీ చేయడానికి వేలాది కోట్ల రూపాయలు అవసరం లేదు ఈ లూటీ అంతా దనకాంక్షకు వ్యక్తీకరణే తప్ప మరేమీ కాదు ఎందుకంటే మార్కోస్ నుంచి రాజీవ్ గాంధీ వరకూ మూడో ప్రపంచ దేశాల నాయకులందరికీ ఆకలి చాలా ఎక్కువ మరీ ముఖ్యంగా పన్ను చెల్లింపు దార్ల డబ్బు విషయంలో వాళ్ళకు ఆకలి ఎక్కువ ఇవాళ మనదేశంలో ఉన్నది ఒక మాపియా లాంటిది ఇది అమెరికాలో వలె పూర్తిగా ప్రైవేట్ సంస్థలా నడుస్తున్నటువంటిది కాదు ఈ మూకుమ్మడి దోపిడీలో ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరూ బాగం పంచుకుంటోన్నటువంటి అదికార స్థాయిలో జరుగుతున్నటువంటిది పదిహేను వందల కోట్లతో పోల్చినప్పుడు యాభై కోట్ల విలువెంత? అందుకే బోఫోర్స్ వ్యవహారం అంతపెద్ద విషయం కాదు కాని మనం ఈ విషయా లన్నిటినీ లోతుల్లోకి వెళ్ళి అర్థం చేసుకోక పోతే మనం ఎటువంటి పద్ధతిలో దోపిడీకి గురవుతున్నామో మనకెప్పటికీ తెలిసి రాదు □

